



# మనసులో మాట

KANCHARLA


సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర:- సంపుటి:1 సంచిక: 137 మంగళవారం 6 జనవరి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు24:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్

# తెలుగు రాష్ట్రాల మధ్య విభేదాలు
# సరికాదు

## ప్రపంచంలో తెలుగుజాతి నంబర్ వన్‌గా ఉండాలి

### ఎన్టీఆర్ వచ్చాకనే ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులు రాక

కాళేశ్వరం కట్టినా తాము అడ్డుచెప్పలేదు


వృథా జలాలను ఉపయోగిస్తేనే మేలు

కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు నేనే పూర్తి చేశా

ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

**గుంటూరు :** తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రపంచంలో తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలని వ్యాఖ్యానించారు. దీనికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలంటే... మనలో ఐకమత్యంగా ఉండాలని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలు ఉన్నా... తెలుగే మాతృభాష అని తెలిపారు. రెండు రాష్ట్రాలు కలిసి ఉంటే ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ సీఎం అయ్యాకే... సాగర్ జలాలను ఉపయోగించుకునేలా

మిగతా 2 లో



### ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఏపీ కీలక మైలురాయి

విశాఖపట్నం రిఫైనరీ అందుబాటులోకి కొత్త రెసిడ్యూ అప్‌గ్రేడేషన్

కేంద్రమంత్రి హర్దీపు సింగ్ పరి ట్వీట్‌కు సీఎం చంద్రబాబు రీ ట్వీట్

### మారిషస్ అధ్యక్షుడితో సీఎం చంద్రబాబు మర్యాద పూర్వక భేటీ...

వివరాలు 2లో

# మాతృభాషే మన శ్వాస కావాలి

## అమ్మ భాషను మరచిపోవడం సరికాదు

తెలుగు మహాసభల్లో వెంకయ్యనాయుడు



**గుంటూరు :** తెలుగు భాష సజీవంగా ఉంచేందుకు ఎంతో మంది కృషి చేశారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కొనియాడారు. మనమంతా తెలుగువారమై ఉండికూడా తెలుగు మాట్లాడక పోవడం సరికాదన్నారు. తెలుగు అమ్మ భాషని అన్నారు. గుంటూరులో మూడో తెలుగు మహాసభల్లో ఆయన పాల్గొన్నారు. గొప్పవారంతా తమ మాతృభాషలో

మిగతా 2 లో

## మాతృభాష పరిరక్షణ మనందరి బాధ్యత

ఇంగ్లీష్ మోజులో అమ్మభాషను మరవరాదు

సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ



2

## జలప్రవేశం చేసిన సముద్ర ప్రతాప్ నౌక

గోవాలో ప్రారంభించిన రక్షణమంత్రి రాజ్‌నాథ్



2

# ఎంపీపీ ఎన్నికల్లో సైతం ప్రజాస్వామ్యం ఖూనీ

కూటమి ప్రభుత్వంపై జగన్ ఆగ్రహం

ఉదయగిరి, రాయదుర్గంలో ఎంపీపీ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆరోపణ

వైసీపీ ఎంపీటీసీలపై దాడులు, కిడ్నాప్‌లకు పాల్పడ్డారని విమర్శ

పోలీసులు టీడీపీకి కీలు బొమ్మలుగా మారారంటూ ధ్వజం

రాష్ట్రాన్ని అరాచక రాజ్యంగా మార్చారంటూ కూటమి ప్రభుత్వంపై ఫైర్

2





విద్యాశాఖ ఉన్నతాధికారుల

## తీరుపై సీరియస్

కోర్టులతో ఘర్షణ పడాలని చూస్తున్నారా?

హైకోర్టు తీవ్ర ఆగ్రహం

2

పరకామణిపై హైకోర్టుకు

## టీటీడీ నివేదిక

అన్నీ పరిశీలించాకే ఉత్తర్వులు ఇస్తామన్న కోర్టు

ఓఎన్జీసీ పైపులైన్‌లో

# గ్యాస్ లీక్

భారీగా ఎగిసిపడ్డ మంటలు

అప్రమత్తం అయిన అధికారులు



**అంబేడ్కర్ కోనసీమ :** మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ పైపులైన్ నుంచి గ్యాస్ లీకై భారీగా మంటలు ఎగసిపడ్డాయి. గ్యాస్ గాలిలోకి ఎగజిమ్మడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అది చూసి గ్రామస్థులు ప్రాణ భయంతో పరుగులు తీశారు. అధికారులకు సమాచారం ఇవ్వడంతో మండల తహశీల్దార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్యాస్ లీక్ అవుతున్న ప్రదేశాన్ని పరిశీలించి వెంటనే ఓఎన్జీసీ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న

మిగతా 3 లో

### గ్యాస్ లీక్ ఘటనపై చంద్రబాబు ఆరా

తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశం

3

## సీమకు ద్రోహం చేసిందే జగన్

జగన్ హయాంలోనే రాయలసీమ లిఫ్ట్‌కు బ్రేక్

ఘాటు విమర్శలు చేసిన మంత్రులు అచ్చన్న, బిసి జనార్దన్ రెడ్డి



**అమరావతి :** రాయలసీమకు ద్రోహం చేసిందే జగన్ అని వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీ సచివాలయంలో మీడియా

మిగతా 3 లో



## 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

రైతుల ఖాతాల్లో 9 వేల 300 కోట్ల రూపాయలు జమ

వైసీపీ దళారీ వ్యవస్థతో రైతులకు అనేక ఇబ్బందులు

పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి :** రాష్ట్ర వ్యాప్తంగా ఎవరూ ఊహించని విధంగా ఈరోజు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధాన్యం కొనుగోలు

మిగతా 3 లో

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# తెలుగు రాష్ట్రాల మధ్య విభేదాలు సరికాదు

మొదటి పేజీ తరువాయి

ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులు తెచ్చారని ప్రస్తావించారు. సోమవారం గుంటూరు జిల్లాలో జరిగిన తెలుగు మహాసభ లో పాల్గొని ప్రసంగించారు సీఎం చంద్రబాబు. కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను తాను పూర్తి చేశానని స్పష్టం చేశారు. కృష్ణా డెల్టా మోడరైజేషన్ పేరుతో నీటిని పొదుపు చేసి... ఆ నీటిని తెలంగాణకు కేటాయించి బీమా లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేశామని వెల్లడించారు. గోదావరి నదిపై గుత్ప, అలీసాగర్, దేవాదుల ఎత్తిపోతల వంటి పథకాలను చేపట్టామని వివరించారు. ఆంధ్ర ప్రాంతంలో చాగల్నాడు, పుష్కర, తాటిపూడి వంటి లిఫ్ట్ ప్రాజెక్టులు తీసుకువచ్చామని తెలిపారు. పట్టిసీమ ప్రాజెక్టుతో కృష్ణా డెల్టాకు నీరిచ్చామని అన్నారు. విభజన తర్వాత కేంద్ర ప్రభుత్వం పోలవరానికి ప్రత్యేక నిధులు ఇచ్చిందని వివరించారు, ప్రత్యేక చట్టం రూపొందించిందని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు. గతేడాది సుమారు కృష్ణా, గోదావరి నదుల నుంచి 6,282 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి నీళ్లు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. గోదావరి నీళ్లను తెలంగాణ వాడుకున్నా తాను ఏనాడు అడ్డు చెప్పలేదని స్పష్టం చేశారు. విభజన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా అభ్యంతరం చెప్పలేదని అన్నారు. ప్రతి ఏడాది గోదావరి నుంచి సముద్రంలోకి మూడువేల టీఎంసీల నీళ్లు వృథాగా పోతున్నాయని చెప్పుకొచ్చారు. కృష్ణా-గోదావరి నదులు అనుసంధానం జరుగుతుందని వెల్లడించారు. ఏపీలోని నదులన్నింటినీ అనుసంధానించాలని సూచించారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని అన్నారు. ఇది రాజకీయ వేదిక కాదు కాబట్టి... అన్ని మాట్లాడటం లేదని అన్నారు..ఐక్యత గురించే తాను మాట్లాడతానని చెప్పుకొచ్చారు. నీటి విషయంలోనైనా, సహకారం విషయంలోనైనా తెలుగువారంతా కలిసి ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినప్పుడు తాను అడ్డుపడలేదని అన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు కాదు.. సమైక్యత అవసరమని చెప్పుకొచ్చారు. నీటి విషయంతో పాటు ఇతర అంశాల్లో తెలుగువారు కలిసే ఉండాలని సూచించారు. గంగా-కావేరి కలవాలని.. దేశంలో నీటి సమస్య పూర్తిగా తీరాలని.. అదే తన కోరిక అని చెప్పుకొచ్చారు. గోదావరి-పెన్నా నదుల అనుసంధానం కావాలని అన్నారు. గోదావరి నీటిని తెలంగాణ వాడుకుంటే ఎప్పుడూ అడ్డుచెప్పలేదని వ్యాఖ్యానించారు. కృష్ణా డెల్టా అభివృద్ధి పేరుతో నీటిని తెలంగాణకు అందించామని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో తన హయాంలో.. తెలంగాణలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు చేపట్టామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.




## ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఏపీ కీలక మైలురాయి

### కేంద్రమంత్రి హర్దీపు సింగ్ పరి ట్వీట్‌కు సీఎం చంద్రబాబు రీ ట్వీట్

ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఏపీ కీలక మైలురాయి సాధించిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విశాఖపట్నం రిఫైనరీ ఆధునికీకరణ ప్రాజెక్టు లో కొత్త రెసిడ్యూ అప్‌గ్రెడేషన్ సదుపాయం అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మూడు రియాక్టర్లలో ఒకటిగా ఏర్పాటు అయిందని వెల్లడించారు. ప్రాంతీయ ఇంధన అవసరాలకు ఇది సమగ్ర పరిష్కారమని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. సామాజిక, ఆర్థిక అభివృద్ధికి మరింత ఊతమిస్తోందని తెలిపారు. దేశ ఇంధన భద్రత బలోపేతమే లక్ష్యంగా పని చేస్తోందని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి, నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తూర్పు తీర ప్రాంతం ప్రపంచస్థాయి ర్గి÷ల్గ÷నింగ్ హబ్‌గా అవతరించనుందని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'వేదికగా కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి పెట్టిన ట్వీట్‌ను రీట్వీట్ పెట్టారు సీఎం చంద్రబాబు. విశాఖపట్నం ర్గి÷నైరీలో రెసిడ్యూ అప్‌గ్రెడేషన్ ఫెసిలిటీ విజయవంతంగా ప్రారంభమైందని కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి వ్యాఖ్యానించారు. దేశ ఇంధన భద్రత దిశగా భారత్ మరో కీలక మైలురాయి సాధించిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఈ కీలక మౌలిక వసతి ప్రాజెక్టు ఆత్మనిర్భర్ భారత్‌కు బలమైన అడుగని చెప్పుకొచ్చారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో ఈ ప్రాజెక్టు అమలు అయిందని వివరించారు. పూర్తిగా దేశీయ సాంకేతికతతో నిర్మితమైన రెసిడ్యూ అప్‌గ్రెడేషన్ ఫెసిలిటీ అత్యాధునిక ఇంజినీరింగ్ అద్భుతమని హర్దీప్ సింగ్ పూరి చెప్పుకొచ్చారు. ప్రపంచంలోనే అత్యంత భారీ ఇంజినీరింగ్ బ్లాక్స్‌లో ఒకటని వెల్లడించారు. రియాక్టర్ల తయారీ, అసెంబ్లింగ్ పూర్తిగా భారత్‌లోనే జరిగిందని వివరించారు. సంవత్సరానికి 3.55 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో పనిచేస్తుందని తెలిపారు. ఆధునిక రెసిడ్యూ హైడ్రోక్రాకింగ్ టెక్నాలజీ ద్వారా 93 శాతం దిగువ స్థాయి చమురును విలువైన ఉత్పత్తులుగా మారుస్తుందని అన్నారు. ప్రతి బ్యారెల్‌ను పూర్తిస్థాయిలో వినియోగించి దేశ అభివృద్ధికి ఇంధనంగా వినియోగించవచ్చని తెలిపారు. తూర్పు తీరాన్ని ప్రపంచ స్థాయి రిఫైనింగ్ హబ్‌గా నిలబెట్టే కీలక ప్రాజెక్టు ఇదని వెల్లడించారు.

## మారిషస్ అధ్యక్షుడితో సీఎం చంద్రబాబు మర్యాద పూర్వక భేటీ



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్‌తో సోమవారం మర్యాదపూర్వకంగా సమావేశమ-య్యారు. గుంటూరులో జరుగుతున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమం ముగిసిన అనంతరం వీరి భేటీ జరిగింది. ఈ సమావేశంలో ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించుకున్నారు. మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ నేడు ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మారిషస్ అధ్యక్షుడికి వివరించారు. అలాగే, మారిషస్‌లో నివసిస్తున్న తెలుగు ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. దీనికి స్పందించిన ధరమ్ బీర్ గోకుల్, గతంలో చంద్రబాబు మారిషస్‌లో పర్యటించిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరయ్యేందుకే మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగానే ఆయన ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు.

## మాతృభాషే మన శ్వాస కావాలి

మొదటి పేజీ తరువాయి



చదువుకొనే ఉన్నత స్థానాలకు చేరుకున్నారని వెంకయ్యనాయుడు తెలిపారు. రామాయణ కాలంలోనూ తెలుగు భాష ఉందని ఇటీవల కొన్ని ఆధారాలను గుర్తించారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. 'నన్నయ్య, తిక్కన్న, వేమన, కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, గిడుగు రామ్మూర్తి, ఉన్నవ లక్ష్మీనారాయణ, సురవరం ప్రతాపరెడ్డి, ఎన్టీ రామారావు, రామోజీరావు.. ఇలా చాలా మంది మహనీయులు తెలుగు భాష ఉన్నతి కోసం శ్రమించారు. తెలుగువారు అయ్యుండి తెలుగు మాట్లాడకపోతే ఏదో లోపం ఉన్నట్లే లెక్క. అమ్మ అంటే అంతరాళం నుంచి వస్తుంది. అదే మమ్మీ అంటే నోటి నుంచి మాత్రమే వస్తుంది. మాతృభూమిని, మాతృదేశాన్ని, మాతృమూర్తిని మరచినవారు పరిపూర్ణ మానవుడు కాదు. ఈతరంలో తెలుగు భాష నేర్చుకోవాల్సిన అవసరం లేదని తల్లిదండ్రులు భావిస్తున్నారు. గుడి, బడి, అమ్మ ఒడిలో మాతృభాషనే మాట్లాడాలన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కూడా మాతృభాషలోనే చదువుకున్నారు. మాతృభాషను మరిచిపోతే శ్వాస పోయినట్టే. తెలుగు భాషను కాపాడుకోవాలంటే తెలుగులో మాట్లాడితే చాలు. తెలుగు భాషాభిమానులు, కవులు, రచయితలు, కళాకారులు చేసిన త్యాగాన్ని గుర్తించాలి. ఇతర దేశాల్లో సాంకేతిక విద్య, ఇతర విద్యా కోర్సులు వారి మాతృభాషలోనే ఉంటున్నాయి. మన దేశంలోనూ ప్రధాని మోదీ మాతృభాషలోనే సాంకేతిక కోర్సులు అందుబాటులోకి తీసుకురానున్నారు. స్థానిక ప్రభుత్వాలు కూడా మాతృభాషలోనే ఉత్తర్వులు ఇవ్వాలి. తెలుగు రాష్ట్రాల్లో పరిపాలనా భాషగా తెలుగు అమలు చేయాలి. న్యాయస్థానాల్లో తెలుగు భాషను అమలు చేస్తే చాలా బాగుంటుందని వెంకయ్య నాయుడు తెలిపారు.

## మాతృభాష పరిరక్షణ మనందరి బాధ్యత

### ఇంగ్లీష్ మోజులో అమ్మభాషను మరవరాదు

### సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ



**గుంటూరు :** మాతృభాష పరిరక్షణ మనందరి బాధ్యత అని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. మన భాషను మనమే కలసి రక్షించుకోవాలన్నారు. ఇందుకోసం దీర్ఘకాల పోరాటం చేయాలని, ఈ ఉద్యమంలో పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి రావాలని జస్టిస్ ఎన్వీ రమణ పిలుపునిచ్చారు. గుంటూరులో జరుగుతోన్న మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలుగు భాషతో మనకు సామాజిక బంధం, సాంస్కృతిక అనుబంధం ఉంది. ప్రస్తుతం ఆంగ్లభాష మాట్లాడితేనే గొప్ప అనే పరిస్థితి ఉంది. మన సాహిత్యాన్ని మనమే తక్కువ చేసుకుంటున్నాం. సంస్కృతి, చరిత్ర, నాగరికతను మనమే బలోపేతం చేసుకోవాలి. భాష అంతరిస్తే ఆ జాతి అంతరించినట్లేనని భావించాలి. తెలుగును రక్షించుకోవడం మన మౌలిక బాధ్యత, సాంస్కృతిక అవసరం. మన విద్యా విధానం వల్లే తెలుగు భాషకు కష్టాలు వచ్చాయి. మాతృభాష రాకుంటే మన పద్యం, గేయం, సాహిత్యాన్ని ఆస్వాదించలేం. మన సామెతలు, చతురోక్తులు మరిచిపోకూడదు. అభివృద్ధి చెందిన దేశాలన్నీ వారి భాషలోనే పనులు చేసుకుంటున్నాయి. చైనా, రష్యా, జపాన్, జర్మనీని చూసి అందరూ నేర్చుకోవాలి. ఆంగ్ల భాష వల్లే ఉద్యోగాలు వస్తాయన్న అపోహలు వీడాలి. తెలుగులో చదువుకున్న వారు కూడా ఉన్నతస్థితికి వెళ్లారు. పిల్లలకు మాతృభాషను దూరం చేయొద్దని తల్లిదండ్రులను కోరుతున్నా. ఆంగ్ల భాష వినియోగం పెరిగితే మళ్లీ మనం బానిసలమవుతాం అని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. మన మూలాలను మరచిపోతామని అన్నారు. అమ్మభాష కమ్మదనం గుర్తించి మనమంతా తెలుగును పరిరక్షించుకోవాలన్నారు.

# ఎంపీపీ ఎన్నికల్లో సైతం ప్రజాస్వామ్యం ఖూనీ

### కూటమి ప్రభుత్వంపై జగన్ ఆగ్రహం



**అమరావతి :** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్, కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సాధారణ ఎంపీపీ ఎన్నికల్లో సైతం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, ఎన్నికలను బలప్రదర్శన వేదికగా మార్చారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఉదయగిరి, రాయదుర్గం నియోజకవర్గాల్లో జరిగిన ఎంపీపీ ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న ఘటనలను ఉదాహరిస్తూ, కూటమి ప్రభుత్వ దురహంకారాన్ని, ప్రమాదకర స్వభావాన్ని ఈ పరిణామాలు బట్టబయలు చేస్తున్నాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరు మండలంలో ఎంపీపీ ఎన్నికలో ఓటు వేసేందుకు వెళుతున్న తమ పార్టీ ఎంపీటీసీలను నడిరోడ్డుపై అడ్డగించి, దాడులకు పాల్పడ్డారని జగన్ ఆరోపించారు. cఈ దాడిలో ఒక మహిళా ఎంపీటీసీ తీవ్రంగా గాయపడ్డారు. ఒక సభ్యుడిని కిడ్నాప్ చేశారు. మరొకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీటన్నింటి వెనుక ఉన్న ఏకైక ఉద్దేశం, వారు ఓటు వేయకుండా అడ్డుకోవడమే. భయాందోళనలు సృష్టించి, బలప్రయోగంతో వారి ఓటు హక్కును కాలరాయడం ద్వారా ప్రజాస్వామ్య స్ఫూర్తిని పాతేయడానికి పథకం ప్రకారం ప్రయత్నించారుc అని జగన్ వివరించారు. ఈ అప్రజాస్వామిక చర్యల సమయంలో పోలీసులు టీడీపీకి కీలుబొమ్మల్లా వ్యవహరిస్తూ, అధికార పార్టీకి మద్దతు పలికారని ఆయన విమర్శించారు. రాయదుర్గం నియోజకవర్గంలోని బొమ్మనహాల్ మండలంలో కూడా ఇదే తరహా పరిస్థితి చోటుచేసుకుందని జగన్ పేర్కొన్నారు. cఅక్కడ కూడా మా వైసీపీ ఎంపీటీసీలను నిర్బంధించి దూరంగా ఉంచారు. ఇంత జరుగుతున్నా పోలీసులు, ఎన్నికల అధికారులు మూగ ప్రేక్షకుల్లా ఉండిపోయారు. వారి అండతోనే అక్కడ ఎంపీపీ ఎన్నికను బలవంతంగా పూర్తి చేశారుc అని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను కిడ్నాప్ చేయడం, వారిపై దాడులు చేయడం, పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేయడం వంటి చర్యలు కూటమి ప్రభుత్వంలో సర్వసాధారణమైపోయాయని జగన్ విమర్శించారు. cదేశానికి ప్రజాస్వామ్యం గురించి నీతులు చెప్పే చంద్రబాబునాయుడు, రాష్ట్రాన్ని అరాచక, ఆటవిక రాజ్యంగా మార్చినందుకు సమాధానం చెప్పాలి. ఒక చిన్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనే పరిస్థితి ఇంత దారుణంగా ఉందంటే, ఈ ప్రభుత్వం ఎంతగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందో, ఎంత ప్రజాస్వామ్య వ్యతిరేకంగా మారిందో స్పష్టమవుతోందిc అని జగన్ వ్యాఖ్యానించారు.

## విద్యాశాఖ ఉన్నతాధికారుల తీరుపై సీరియస్

### కోర్టులతో ఘర్షణ పడాలని చూస్తున్నారా? : హైకోర్టు తీవ్ర ఆగ్రహం

**అమరావతి :** విద్యాశాఖలోని ఉన్నతాధికారుల వ్యవహారశైలిపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీరియస్ అయింది. కోర్టు ఉత్తర్వులంటే విద్యాశాఖ అధికారులకు కనీస మర్యాద లేకుండా పోయిందంటూ కాస్త ఘాటుగా వ్యాఖ్యానించింది. పవర్ ఫుల్ వ్యక్తుల కింద పనిచేస్తునందున ఎవరు ఏమి చేయలేరనే భావనతో ఉన్నట్లు ఉన్నారని ఉన్నతాధికారుల తీరుపై హైకోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుత ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు.. కోర్టుతో ఘర్షణ పడాలని ఆశిస్తున్నారా? అంటూ నిలదీసింది. ఆలోచన అదే అయితే.. ఎలా డీల్ చేయాలో తమకు తెలుసునంటూ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో తదుపరి విచారణ నాటికి కోర్టుకు హాజరు కావాలంటూ ఐఏఎస్ అధికారి బి.శ్రీనివాసరావును ఆదేశించింది. సదరు ఐఏఎస్ అధికారికి సోమవారం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. సింగిల్ జడ్జి ఉత్తర్వులను అమలు చేయకపోవడంపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్‌పై కోర్టు ధిక్కరణ కేసును సుమోటోగా తీసుకుంది. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పార్ట్ టైమ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లుగా పనిచేస్తున్న తమను అర్ధాంతరంగా తొలగించడాన్ని సవాల్ చేస్తూ బాధితులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వారిని కొనసాగించాలని సింగిల్ జడ్జ్ ఇచ్చిన ఆదేశాలను 2024 జనవరిలో ధర్మాసనం ముందు అధికారులు అప్పీల్ చేశారు. ఈ ఉత్తర్వులను అమలు చేస్తామని గత విచారణ సందర్భంగా ప్రభుత్వ న్యాయవాది హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని కోర్టుకు పిటిషనర్ల తరఫు న్యాయవాది గుర్తు చేశారు. దాంతో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక విజయనగరం అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ చేసిన తప్పునకు స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్‌ను బాధ్యుడిగా చేయడం సరికాదని ప్రభుత్వం తరఫు న్యాయవాది రామచంద్రరావు కోర్టులో తన వాదనలు వినిపించారు. ఉన్నతాధికారి ఆదేశాలు ఇవ్వడమే కాదు... వాటిని అమలు చేయాల్సిన అవసరం కూడా ఉందని ఈ సందర్భంగా హైకోర్టు వ్యాఖ్యానించింది. అనంతరం ఈ కేసు విచారణను నెల రోజులకు ఏపీ హైకోర్టు వాయిదా వేసింది.

## పరకామణిపై హైకోర్టుకు టీటీడీ నివేదిక

### అన్నీ పరిశీలించాకే ఉత్తర్వులు ఇస్తామన్న కోర్టు

**అమరావతి :** తిరుమల శ్రీవారి పరకామణిలో వెంటనే చేపట్టనున్న సంస్కరణల నివేదికను పరిశీలించిన తరవాతనే ఉత్తర్వులు జారీ చేస్తామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. పరకామణిలో వెంటనే చేపట్టాల్సిన సంస్కరణలపై ఏపీ హైకోర్టుకు టీటీడీ సోమవారం నివేదిక అందజేసింది. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు పై విధంగా స్పందించింది. ఇక ఈ పరకామణి వ్యవహారంలో కేసుల నమోదు విషయంలో సుప్రీంకోర్టు తీర్పులను పరిశీలించి రావాలని సీఐడీ, ఏసీబీ డీజీలను హైకోర్టు ఆదేశించింది. శ్రీవారి పరకామణిలో హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపు విషయంలో తక్షణం చేపట్టనున్న సంస్కరణలపై హైకోర్టుకు టీటీడీ నివేదిక అందజేసింది. ఈ కేసు విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.సీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల పరకామణిలో నగదు చోరీ వ్యవహారానికి సంబంధించిన వీడియోలు వైరల్ అయినాయి. ఈ వ్యవహారంపై కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. అలాంటి వేళ.. ఈ కేసులో కీలకమైన టీటీడీ మాజీ ఎస్‌వీఓ అధికారి.. విచారణకు వస్తూ అనుమానాస్పద రీతిలో మరణించాడు. ఈ వ్యవహారంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇక పరకామణిలో సంస్కరణలు తీసుకు రావడం కోసం టీటీడీ పటిష్టమైన చర్యలు చేపట్టింది. అందుకు సంబంధించిన నివేదికను హైకోర్టుకు సమర్పించింది. దీనిపై హైకోర్టు పైవిధంగా స్పందించింది.

## గవర్నర్ నజీర్‌కు లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంచి ఆరోగ్యం ఆరోగ్యంతో మరింత కాలం జీవించాలన్నారు. దేశానికి మరిన్నీ ఏళ్ల పాటు సేవా చేయాలన్నారు. గవర్నర్ జస్టిస్ నజీర్ మరింత కాలం ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. రాజ్యాంగంపై లోతైన అవగాహన, జ్యూడిషియరీలో విశేష అనుభవం ఆయనకు ఉందన్నారు. గవర్నర్ గారి స్థిరమైన నాయకత్వంలో రాష్ట్రంలో సాధికారతతోపాటు ప్రజాస్వామిక సంస్థలు బలోపేతం అవుతాయని మంత్రి నారా లోకేశ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా గవర్నర్‌కు లోకేశ్ జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రధాని మోడీతో యోగి భేటీ

## యూపీ రాజకీయాలపైనే ఇరునేతల చర్చలు?



**న్యూఢిల్లీ :** ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని ఆయన నివాసంలో సోమవారంనాడు కలుసుకున్నారు. ప్రధానంగా యూపి రాజకీయాలపైనే వీరిద్దరు చర్చించినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ మంత్రివర్గ విస్తరణ, 2027లో జరుగనున్న యూపీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో ఇరువురు చర్చించారు. ఉత్తరప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికలు, రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన రాజకీయ వ్యూహాలపై కూడా ఉభయ నేతలు చర్చించినట్టు తెలుస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కూడా యోగి ఆదిత్యనాథ్ కలుసుకుంటారు. ఉత్తరప్రదేశ్‌లో మంత్రివర్గ విస్తరణ జరుగునుందనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ ఢిల్లీలో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉత్తరప్రదేశ్ బీజేపీ నూతన అధ్యక్షుడిగా పంకజ్ చౌదరిని ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో రాష్ట్ర మంత్రిమండలి విస్తరణ, సంస్థాగత మార్పులు అనేవి ప్రస్తుతం పార్టీ ఎజెండాలో ఉన్నాయి. జనవరి 14–15లో మకర సంక్రాతి పర్వదినం పూర్తి కాగానే మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశాలున్నాయి. దీంతో పాటు కమిషన్లు, బోర్డులు, కౌన్సిల్స్‌కు కూడా రాజకీయ నియామకాల ప్రక్రియ త్వరలో చేపడతారు. ఇటీవల కాలంలో బీజేపీలో పలు ఆసక్తికర మార్పులు చోటుచేసుకున్నాయి. బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్‌ను ఇటీవల ఎన్నుకోవడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ అధ్యక్షుడిగా పంకజ్ చౌదరిని ఎన్నుకున్నారు. ఆ పదవికి పంకజ్ చౌదరి ఒక్కరే నామినేషన్ వేశారు. దీనికితోడు పలువురు బీజేపీ బ్రాహ్మణ ఎమ్మెల్యేలు లక్నోలో కొద్దిరోజుల క్రితం పీఎన్ పాథక్ నివాసంలో సమావేశం కావడం ఆసక్తికరమైంది. కమ్యూనిటీ ఫీస్ట్ (సహభోజ్) కోసం 40 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాగా, గత డిసెంబర్ 30న యోగి ఆదిత్యనాథ్ లక్నో నివాసంలో బీజేపీ కోర్ కమిటీ సమావేశమైంది. మంత్రివర్గంలో ఎవరిని తీసుకోవాలనే దానిపై సమావేశంలో చర్చ జరిగింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పంకజ్ చౌదరి ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన ఢిల్లీలోని పార్టీ అగ్రనాయకత్వంతో మాట్లాడారు. యూపీ ప్రభుత్వంలో ప్రస్తుతం ముఖ్యమంత్రితో కలిపి 54 మంది మంత్రులున్నారు. గరిష్టంగా 60 మందిని మంత్రివర్గంలో తీసుకోవచ్చు. 2027 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇదే చివరి మంత్రివర్గ విస్తరణ కావచ్చని చెబుతున్నారు.

# జలప్రవేశం చేసిన సముద్ర ప్రతాప్ నౌక

## గోవాలో ప్రారంభించిన రక్షణమంత్రి రాజ్‌నాథ్



**పనాజీ :** సముద్ర జలాల్లో కాలుష్యాన్ని నియంత్రించే అధునాతన సాంకేతికతతో దేశీయంగా తయారు చేసిన 'సముద్ర ప్రతాప్' నౌకను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జలప్రవేశం చేయించారు. గోవా షిప్‌యార్డులో సోమవారం నాడు ఈ కార్యక్రమం జరిగింది. 114 మీటర్ల హైబ్రిడ్ పొల్యూషన్ కంట్రోల్ నౌకను ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా గోవా షిప్‌యార్ట్ లిమిటెడ్ నిర్మించింది. సముద్ర జలాల్లో కాలుష్యాన్ని, ముఖ్యంగా చమురు వ్యర్థాలను నిర్మూలించేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం ఇందులో ఉంది. ఇందులో 60 శాతానికి పైగా స్వదేశీ పరికరాలను వినియోగించారు. మారిటైం సవాళ్లను ఎదుర్కొనే రీతిలో సముద్ర ప్రతాప్ యుద్ధ నౌకను తయారు చేసినట్టు రాజ్‌నాథ్ సింగ్ ఈ సందర్భంగా తెలిపారు. మారిటైం పొల్యూషన్, ఫైర్ ఫైటింగ్, సముద్ర, పర్యావరణ రక్షణతోపాటు కోస్తా తీరప్రాంతాల్లో పెట్రోలింగ్ సైతం నిర్వహిస్తుందన్నారు. వాతావరణ మార్పులను ఎదుర్కొంటున్న తరుణంలో మెరైన్ బయోడైవర్సిటీని పరిరక్షించడం మన నైతిక బాధ్యత అని అన్నారు. భవిష్యత్తులో తయారు చేసే నౌకల్లో 90 శాతం స్వదేశీ సాంకేతికతను వాడేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.

# సీమకు ద్రోహం చేసిందే జగన్





మొదటి పేజీ తరువాయి

సమావేశంలో మాట్లాడారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై వైసీపీ నేతల విమర్శలకు ధీటుగా ఏపీ మంత్రులు సమాధానం ఇచ్చారు. వైసీపీ, సాక్షి మీడియా చేస్తోన్న తప్పుడు ప్రచారంపై దుయ్యబట్టారు. జగన్ హయాంలోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆగిపోయిందని స్పష్టం చేశారు అచ్చెన్నాయుడు. 2020లోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆగిపోయిందని తేల్చిచెప్పారు. వైసీపీ హయాంలోనే ఎవరో ఎన్జీటీకి వెళ్తే స్టే ఇచ్చిందని ప్రశ్నించారు. ఈరోజు తాము ఆపామంటూ వైసీపీ నేతలు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పుడు ఎవరి స్వార్థం కోసం వారు మాట్లాడుకుంటున్నారని విమర్శలు చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై వాస్తవాలను ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆగినట్లుగా ఒక్క ఆధారమైన చూపించాలని సవాల్ విసిరారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో తమకు ఉన్న రిలేషన్ వేరని, ఏపీ ప్రయోజనాలు వేరని క్లారిటీ ఇచ్చారు. రిలేషన్ కోసం ఏపీ ప్రయోజనాలను తాము ఎప్పుడూ పణంగా పెట్టమని స్పష్టం చేశారు అచ్చెన్నాయుడు. రాయలసీమ ద్రోహి ఎవరనే విషయం ప్రజలంతా తెలుసుకున్నారని ఏపీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. జగన్ రాయలసీమకు చేసిన ద్రోహం గురించి ప్రజలు తెలుసుకునే కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని వ్యాఖ్యానించారు. జగన్ రాయలసీమ వాసులకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. జగన్ రాయలసీమకు అన్యాయం చేయడంతోనే కూటమికి అక్కడ ఎక్కువగా సీట్లు వచ్చాయని తెలిపారు. రాయలసీమ ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

# అమెరికా దాడి.. 40మంది పౌరుల మృతి

### విద్యుత్ వ్యవస్థ దెబ్బతినడంతో పలుచోట్ల అంధకారం

### వెనెజువెలా అధికార వర్గాలు వెల్లడి



**వాషింగ్టన్ :** వెనెజువెలాపై అమెరికా సైన్యం చేసిన దాడిలో కనీసం 40 మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా వెనెజువెలాకు చెందిన ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. మృతుల్లో సైనికులతో పాటు సాధారణ పౌరులు కూడా ఉన్నారని చెప్పారు. వెనెజువెలాపై భారీ దాడి అనంతరం అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన సతీమణి సిలియా ఫ్లోరెస్‌ను అదుపులోకి తీసుకున్నట్లుగా పేర్కొన్నారు. కాగా, వెనెజువెలాపై చేసిన దాడిలో తమవైపు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. కేవలం కొద్దిమంది మాత్రమే గాయపడ్డారని తెలిపారు. ఇది అత్యంత సంక్లిష్టమైన ఆపరేషన్ అని పేర్కొన్నారు. మనవైపు ప్రాణనష్టం లేకుండా ఇంత పెద్ద ఆపరేషన్ పూర్తి కావడం ఆశ్చర్యకరమని వ్యాఖ్యానించారు. ఈ దాడిలో అనేక విమానాలు, హెలికాప్టర్లు, ఫైటర్ జెట్లు పాల్గొన్నాయని వెల్లడించారు. సాధారణంగా చొరబడలేని ప్రాంతాల్లోకి ప్రవేశించి, ఈ క్లిష్టమైన ఆపరేషన్ నిర్వహించామని చెప్పారు. వెనెజువెలా ప్రజలకు స్వేచ్ఛ కల్పించడమే అమెరికా లక్ష్యమని ట్రంప్ స్పష్టం చేశారు. వెనెజువెలా దేశంపై దాడి చేసి అధ్యక్షుడు నికొలస్ మదురో, అతని భార్య సిలియాను అగ్రరాజ్యం అమెరికా బందీగా పట్టుకుని న్యూయార్క్ నగరానికి తీసుకుపోయిన క్రమంలో ఆ దేశ రాజధాని కారకాస్, పొరుగున ఉన్న నగరాల్లో తీవ్ర భయం, ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి. ఆహారం కోసం పెద్దయెత్తున ప్రజలు బారులు తీరారు. పలు చోట్ల అంధకారం అలముకుంది. ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించింది. ఏ క్షణంలో ఏం జరుగుతుందో అన్న భయంతో చాలామంది ఇండ్లకే పరిమితమై పోయారు. చాలా సూపర్‌మార్కెట్లు మూతపడ్డాయి. తెరిచి ఉంచిన చిన్నచిన్న దుకాణాల వద్ద 500–600 మంది బారులు తీరారు. ముఖ్యంగా ముందు జాగ్రత్తగా బ్రెడ్ దుకాణాల వద్ద జనం పెద్దయెత్తున చేరుకున్నారు. అలాగే మందుల షాపుల వద్ద కూడా ప్రజలు ఎక్కువగా కన్పించారు. ఔషధాలతో పాటు అక్కడ అమ్మే కేన్డ్ ఫుడ్‌ను వారు కొనుగోలు చేయడం కన్పించింది. ప్రజలు తమ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల చార్జింగ్ కోసం ఎగబడ్డారు. కాగా, అక్కడ స్వల్ప సంఖ్యలో ఉన్న భారతీయ కమ్యూనిటీ కోసం భారత ఎంబసీ ఒక వాట్సాప్ గ్రూప్‌ను సృష్టించింది. దాని ద్వారా భారతీయులకు ఎప్పటికప్పుడు సూచనలు, ఆదేశాలు అందజేస్తున్నది. మెరికా దాడుల్లో పవర్ గ్రిడ్స్ దెబ్బ తినడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్తు లేక అంధకారం అలముకుంది. కమ్యూనికేషన్ వ్యవస్థకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అమెరికా దళాలు కారకాస్ ఎయిర్‌పోర్టుపై కూడా దాడి చేయడంతో రాజధాని నుంచి 100 కి.మీ వరకు ఎలాంటి వైమానిక ప్రయాణ సౌకర్యం లేకుండా పోయిందని భారత సంతతికి చెందిన సునీల్ మల్హోత్రా అనే స్థానికుడు తెలిపారు. ప్రజలు ఆహారం కోసం అల్లాడుతున్నారని, షాపుల వద్ద పెద్దపెద్ద క్యూలు ఏర్పడ్డాయని, పౌరుల్లో భయం, అనిశ్చితి, ఆందోళన నెలకొందని చెప్పారు. ఫ్యూర్టే ట్యూయనా వద్ద అధిక నష్టం వాటిల్లిందన్నారు.కాగా, విద్యుత్తు స్తంభాల నుంచి అక్రమంగా వైర్లను లాగి కొందరు ఫోన్లకు చార్జింగ్ చేసే వ్యాపారం ప్రారంభించారు. ప్రస్తుత పరిస్థితులపై స్థానిక సంస్థలు కానీ, ప్రభుత్వం కానీ ప్రజలకు ఎలాంటి ప్రకటనలు, సూచనలు చేయలేదు. అధికారులు కూడా పూర్తి అనిశ్చితి పరిస్థితుల్లో ఉన్నారు. అయితే అక్కడక్కడ పోలీసులు పరిస్థితులను నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పౌరులు బయటకు రావడానికే భయపడుతున్నారని మల్హోత్రా తెలిపారు.

# వెనెజువెలాపై అమెరికా బలప్రయోగం

### తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన చైనా

**బీజింగ్ :** వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను అమెరికా నిర్బంధించడంపై చైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి ఏకపక్ష వేధింపులు ఈ మధ్యకాలంలో ఎక్కువయ్యాయని అగ్రరాజ్యంపై మండిపడింది. ప్రపంచ పోలీస్ లేదా అంతర్జాతీయ న్యాయమూర్తిగా వ్యవహరించేందుకు ఏ దేశానికీ అధికారం లేదని పేర్కొంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా పరిస్థితులు అస్థిరంగా ఉన్నాయి. వెనెజువెలా పరిణామాలపై అంతర్జాతీయ సమాజం దృష్టిసారించింది. బలప్రయోగాన్ని చైనా ఎప్పుడూ వ్యతిరేకిస్తుంది. ఓ దేశం తమ ఇష్టాలను ఇంకో దేశంపై బలవంతంగా రుద్దకూడదు. అంతర్జాతీయ న్యాయమూర్తినంటూ తమను తాము సమర్థించుకోడం సరికాదు. అంతర్జాతీయ చట్టాలు దేశాల సార్వభౌమత్వాన్ని రక్షించాలి. అన్నిదేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించినప్పుడే ప్రపంచ శాంతి సాధ్యమవుతుంది. అని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ వెల్లడించారు. గత రెండు దశాబ్దాలుగా వెనెజువెలాకు అతి పెద్ద చమురు కొనుగోలుదారుగా చైనా ఉంది.

# 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

మొదటి పేజీ తరువాయి

జరుగుతోందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అన్నది ఓ చరిత్ర అని చెప్పుకొచ్చారు. రాష్ట్ర చరిత్రలో ఇలాంటిది ఏనాడూ జరగలేదని

తెలిపారు. ఈరోజు వరకు రాష్ట్ర వ్యాప్తంగా 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో వైసీపీ ప్రభుత్వం దళారీ వ్యవస్థను పెట్టి రైతులను అనేక ఇబ్బందులు పెట్టిందని ఈరోజుకీ రైతులు చెబుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జగన్మోహన్ రెడ్డి నేర్చుకోవాలని హితవుపలికారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతాంగం సంక్రాంతి, ఉగాది కూడా జరుపుకోలేని పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని పండగలను రాష్ట్రంలో రైతులు సంతోషంగా జరుపుకుంటున్నారన్నారు. గతంలో 6 నెలలు, 9 నెలల వరకు రైతులకు పేమెంట్లు చేసేవారు కాదని.. రైతుల ప్రభుత్వం మాదని అబద్దాలు చెప్పుకుంటూ పరిపాలించారని వ్యాఖ్యలు చేశారు. రైస్ మిల్లర్స్ ఎవరైనా పొరపాట్లు చేస్తే ఖచ్చితంగా వారి పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఎప్పుడైనా ఆరు నెలలలోపు రైతాంగానికి డబ్బులు వేశారా అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు చేసి బకాయిలు వదిలేసి వెళ్ళిపోయే వారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి చేసిన బకాయిలు 16 వందల 74 కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం వచ్చాక రైతాంగానికి బకాయిలు తీర్చిందని తెలిపారు.

# హిందూ మహిళపై లైంగిక దాడి

- చెట్టుకు కట్టేసి, జుట్టు కత్తిరించి దారుణం..
- వీడియో చిత్రీకరణ.. సోషల్‌మీడియాలో అప్‌లోడ్
- బంగ్లాదేశ్‌లో మరో ఘటన



**ఢిల్లీ :** బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఇప్పటికే పలువురు హిందువులను కొట్టి చంపిన ఉదంతాలు మరువక ముందే తాజాగా ఓ హిందూ మహిళపై సామూహిక లైంగికదాడికి పాల్పడిన ఘోరం వెలుగులోకి వచ్చింది. జాతీయ మీడియాలో వచ్చిన కథనం ప్రకారం బంగ్లాదేశ్‌లోని జ్నైదా జిల్లా కలిగంజ్ ప్రాంతంలో 40 ఏళ్ల హిందూ వితంతు మహిళపై ఇద్దరు స్థానికులు శనివారం లైంగికదాడికి పాల్పడ్డారు. అంతటితో ఆగకుండా ఆమెను చెట్టుకు కట్టేసి, జుట్టును కత్తిరించి, తీవ్రంగా హింసించారు. ఈ దారుణాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. మీడియాలో వెలువడిన కథనాల ప్రకారం.. బాధితురాలు కాలిగంజ్ మున్సిపాలిటీలోని వార్డు నంబర్ 7లో షాహిన్, అతని సోదరుడి నుంచి కొంత భూమిని, ఇంటిని కొనుగోలు చేసింది. ఈ కొనుగోలు తర్వాత షాహిన్ ఆమెకు అసభ్యకరమైన ప్రతిపాదనలు చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నాట్లు బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. అతడి వేధింపులను మౌనంగా భరిస్తూ అతడి ప్రతిపాదనను నిరాకరించానని అయితే గత శనివారం సాయంత్రం తన ఇంటికి ఇద్దరు బంధువులు వచ్చిన సమయంలో షాహిన్ అతడి సహచరుడు హసన్ ఇంట్లోకి ప్రవేశించి తనపై అత్యాచారానికి ఒడిగట్టారని పేర్కొంది. ఆ తర్వాత ఆమె నుంచి రూ. 37 వేలు డిమాండ్ చేశారని డబ్బు ఇవ్వడానికి నిరాకరించడంతో ఆమె బంధువులను దాడి చేసి తరిమికొట్టారని ఫిర్యాదు చేసింది. వారి చర్యలతో కేకలు వేయడంతో తనను చెట్టుకు కట్టేసి ఆమె జుట్టును కత్తిరించి చిత్రహింసలకు గురి చేశారని పేర్కొంది. ఈ ఘటనలో స్పృహకోల్పోయిన బాధితురాలిని స్థానికులు రక్షించి జునైదా సదర్ ఆసుపత్రిలో చేర్చారు. కాగా ఆమెపై దాడి చేసిన దురాగతానంతటిని నిందితులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేసినట్లు బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది.

# ఓఎన్జీసీ పైపులైన్‌లో గ్యాస్ లీక్



మొదటి పేజీ తరువాయి

ఓఎన్జీసీ టెక్నికల్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే పని మొదలు పెట్టారు. మలికిపురం మండలంలో గ్యాస్ లీకేజ్ విషయంపై మంత్రి సుభాష్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్, కంపెనీ ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. గత ఏడాది ఆగస్టులోనూ ఇదే గ్రామంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ అయ్యింది. ఇక్కడ తరుచూ గ్యాస్ లీక్ అవుతున్న సంఘటనలు జరుగుతుండడంతో గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా దీని వల్ల తీవ్ర ప్రమాదం జరగొచ్చని, తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లీకేజీలు కాకుండా చర్యలు తీసుకోవాలని.. లేదంటే గ్రామ ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ లీక్ ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్‌కి ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఓఎన్‌జీసీ సిబ్బంది, ÷ర్ ఇంజన్లతో మంటలు కంట్రోల్ చేస్తున్నారు.

# గ్యాస్ లీక్ ఘటనపై చంద్రబాబు ఆరా

### తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశం

**అమరావతి :** అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ డ్రిల్ సైట్ నుంచి గ్యాస్ లీకేజీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఈ విషయంపై మంత్రులు అచ్చెన్నాయుడు, వాసంశెట్టి సుభాష్, అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. తాము ఇప్పటికే లీకేజీ ఘటనపై స్థానిక అధికారులతో మాట్లాడామని.. సహాయ చర్యలను ముమ్మరం చేయాలని సూచించినట్లు సీఎంకు మంత్రులు వివరించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని... సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంటలను వెంటనే అదుపులోకి తెచ్చేలా చూడాలన్నారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీ ప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని మంత్రులకు, అధికారులకు సీఎం సూచించారు. పరిస్థితిపై తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. కాగా.. అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ గ్యాస్ లీకేజ్ అవడంతో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ డా.ఆర్.మహేశ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పరిస్థితిపై అధికారులతో కలిసి సమీక్ష జరిపారు. భద్రతా చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## సంపాదకీయం

# సవాళ్లతో ఎంతకాలమీ మోసాలు!

ప్రభుత్వాలు నడపడమంటే సవాళ్లు విసురుకోవడంలా ఉంది. కృష్ణా, గోదావరి జలాలపై తెలంగాణలో రాజకీయం తారాస్థాయికి చేరింది. అసెంబ్లీలో ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తే..దానిని బహిష్కరించి, అసెంబ్లీకి రాకుండాపోయిన బీఆర్ఎస్ ఆదివారం ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఎవరి కోసం అన్నది చెప్పాలి. అసెంబ్లీలో చర్చించాల్సిన విషయంపై పార్టీ ఆఫీసులో కూర్చుని కాకమ్మ కబుర్లు చెప్పడం ఎవరిని మోసం చేయడానికి అన్నదే ప్రశ్న. అదే విషయం అసెంబ్లీలో ఎందుకు చెప్పలేక పోయారు. గత పదేళ్లలో చేసిన దుర్మార్గాలను కప్పిపుచ్చి, తెలంగాణ ప్రజలక చేసిన ద్రోహాన్ని మరచి పోయి, తెలంగాణను దోచుకుని అప్పులకుప్ప చేసిన బిఆర్ఎస్ ముందు.. పదేళ్ల పాపాలపై చర్చించాలి. ప్రజలకు సమాధానం చెప్పాలి. తప్పులు చేయడం, అప్పులు చేయడం సవాళ్లు విసురుకోవడం అన్నది పరిపాటిగా మారింది. ఇది కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ వ్యవహారం కాదు. ఇది తెలంగాణ ప్రజల వ్యవహారం. ఇరు పార్టీలు సవాళ్లతో సాగడం వల్ల నష్టపోయేది ప్రజలు తప్ప వీరు కాదని గుర్తించాలి. ఉచిత పథకాలు, సంక్షేమం పేరుతో ఖజానాను లూటీ చేయడంలో ఇద్దరూ పోటీ పడ్డారు. అప్పుడు బిఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ పోటీ పడుతూనే ఉంది. రాష్ట్రంలో కనీసం కొత్తగా రోడ్లు లేకున్నా దెబ్బతిన్న రోడ్డు వేయకుండా చోద్యం చూస్తున్నారు. కాళేశ్వరం, దరణి, ఫోన్ ట్యాపింట్ కేసుల్లో రెండేళ్లు గడిచినా గుండుసూది మొనంత కూడా ముందుకు సాగడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఆర్థిక పరిస్థితిపై అవగాహన లేకుండా హామీలు ఇచ్చి, ఇప్పుడు ఆ హామీలను అమలు చేయలేక దిక్కులు చూస్తోంది. దీంతో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. అయితే, ఈ విషయంలో ఆ పార్టీని తప్పు పట్టాల్సింది కూడా లేదు. నాడు కేసీఆర్ అయినా, నేడు రేవంత్ రెడ్డి అయినా తమ సొంత ఆస్తులు అమ్మి పథకాలను అమలు చేయడం లేదు. అందుకే హామీలపైనా సవాళ్లు విసురుతున్నారు. ఈ ఇరువురు కూడా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్న తీరు దారుణం కాక మరోటికాదు. జీతాలకు కూడా సక్రమంగా లేని దుస్థితికి తెలంగాణను తీసుకుని వచ్చారు.. అందుకే ప్రజలు కూడా గత కొన్నేళ్లుగా అమలవుతున్న పథకాలను తమ హక్కుగా భావిస్తున్నారు. ఉచిత పథకాలకు ప్రజలు బానిసలు కావడంతో వీరి ఆటలు సాగుతున్నాయి. అధికారం నిలబెట్టుకోవడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ఎన్నికల రేసులో వెనుకబడి పోకూడదని రాజకీయ పార్టీలు పథకాల ప్రకటనలో పోటీ పడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇది చూడవచ్చు. అప్పుల కారణంగా అవసరమైన మౌలిక వసతులు ఏమాత్రం మెరుగుపడ్డం లేదు. రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది. తెలంగాణకు అయినా, ఆంధ్రప్రదేశ్‌కు అయినా ఇంతకన్నా తలవంపు మరోటి ఉండదు. ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలకు నిధులు ఉండవు. సంక్షేమ వసతి గృహాల మెస్ బిల్లులు కూడా సకాలంలో చెల్లించరు. దీంతో ఆహార నాణ్యత లోపిస్తోంది. ప్రభుత్వ ఆస్పత్రులలో సిబ్బంది కొరత ఉండనే ఉంది. అత్యవసరమైన మందులు ఉండవు. ఇలా చెప్పుకొంటూ పోతే లెక్కలేదు. ఇవన్నీ ఇప్పుడు అధికారం కోల్పోయిన బిఆర్ఎస్, వైకాపాలకు విమర్శల అస్త్రాలకుగా మారాయి. తాము అధికారంలో ఉన్నప్పుడు ఈ రంగాలను ఉద్ధరించినట్లు మాట్లాడుతున్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు కూడా పేరుకుపోతున్నాయి. పదవీ విరమణ సందర్భంగా ఉద్యోగులకు చెల్లించాల్సిన మొత్తాలను చెల్లించలేక పదవీ విరమణ వయసు పెంచుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇవే పరిస్థితులు దాపురించాయి. సూపర్ సిక్స్ అమలు చేయడం లేదుని కూటమిపై మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఒత్తిడి తెస్తున్నారు. నిన్నటిదాకా జగన్‌రెడ్డి అప్పులు చేయడం, తాకట్టు పెట్టడం చేశారు. ఇప్పుడు చంద్రబాబు అదే పని చేస్తారు. అంతిమంగా మునిగిపోయేది రాష్ట్రమే. చంద్రబాబు కంపెనీలుగానీ, జగన్‌రెడ్డి కంపెనీలుగానీ ఆ నష్టాలను భరించవు. ఈ ఇద్దరు తమ వ్యాపారాల నుంచి ప్రజలకు పంచరు. రెండు రాష్ట్రాల్లోనూ ప్రభుత్వాలు చెల్లించాల్సిన బకాయిలు లక్షల కోట్లకు చేరాయి. చిన్నా చితకా పనులు చేసిన వారు సకాలంలో బిల్లులు పొందలేక నలిగిపోతున్నారు. ఇప్పుడు బిల్లులు చెల్లించడానికి కూడా కమీషన్లు తీసుకోవడం ప్రారంభించారన్న విమర్శలు వస్తున్నాయి. ఒకరిద్దరు మంత్రులు అదేపనిగా వసూళ్ల దందాకు తెరలేపారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఇటీవల ఆరోపించారు. వారిపై నిఘా పెట్టామన్నారు. సంక్షేమం పేరిట పంపకాలకు పాల్పడుతూ మరో వైపు అవినీతికి గేట్లు ఎత్తుతున్నారు. ఈ అవినీతి సొమ్ములో కొంత మొత్తాన్ని ఎన్నికల సమయంలో ప్రజలకు పంచుతున్నారు. రైతులకు ఉచిత విద్యుత్, ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు అమలు చేసినా ఫలితం దక్కడం లేదు. అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసినా, బటన్లు నొక్కినా 2024 ఎన్నికల్లో జగన్‌రెడ్డికి 11 సీట్లు మాత్రమే వచ్చాయి. తెలంగాణలో కేసీఆర్‌ను గానీ, ఆంధప్రదేశ్‌లో జగన్‌రెడ్డిని గానీ సంక్షేమ పథకాలు కాపాడలేదు. ఈ వాస్తవాన్ని విస్మరించిన ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2024లో 'సూపర్ సిక్స్' పేరిట సరికొత్త హామీలు ఇచ్చారు. వృద్ధాప్య పెన్షన్ల మొత్తాన్ని ఏకంగా నాలుగు వేలకు పెంచారు. వాటిని పంచడానికి హెలికాప్టర్లు వేసుకుని ఊరేగుతున్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించగా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తోందని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా నాడు జగన్మోహన్ రెడ్డి పది లక్షల కోట్లు అప్పులు చేశారని తెలుగుదేశం పార్టీ విమర్శించగా, ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న అప్పులు చూసి జగన్ అండ్ కో గుండెలు బాదుకుంటున్నారు. ప్రభుత్వాలకు ఆదాయం ఇబ్బడి ముబ్బడిగా పెరిగి నిధులు మూలుగుతుంటే ప్రజలకు పంచి పెట్టడంలో తప్పు లేదు. కానీ అప్పులు చేసి పథకాలు అమలు చేయడం, చేయని వాటిపై సవాళ్లు విసరడం మామూలయ్యింది. సవాళ్ల ప్రజలను మభ్య పెట్టలేరు. ప్రజలు చైతన్యం అయితే తప్ప ఈ దుర్మార్గాల నుంచి బయటపడలేము.



కంచర్ల అచ్యుత్ రావు
ఎడిటర్

# ఉద్యోగుల సహకారంతోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది

**విద్యుత్ సంస్థల పునర్వైభవానికి ఉద్యోగులు సహకరించాలి**

**అందరూ కష్టపడినందుకే ట్రూ డౌన్ సాధ్యమయ్యింది**

**6,000 మెగావాట్ల రికార్డు స్థాయి ఉత్పత్తి గర్వ కారణం**

**కూటమి ప్రభుత్వంలోనే ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం**

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**






**విజయవాడ:** విద్యుత్ రంగం ప్రైవేటీకరణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పూర్తి వ్యతిరేకమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. స్థానిక వెన్యూ కన్వెన్షన్ హాల్లో ఏపీ ఎస్ఈబీ ఇంజనీర్స్ అసోసియేషన్ 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సోమవారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరయి డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. ఉద్యోగుల సహకారంతోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఏఈ ల కొరతకు సంబంధించి కూటమి ప్రభుత్వం నుంచి త్వరలోనే ఉద్యోగులు శుభవార్త వింటారని మంత్రి హామీ ఇచ్చారు. అదే విధంగా పీఆర్సీతో పాటు ఇంజనీర్ల కొరత అంశాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లానని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యుత్ రంగానికి సంబంధించి లైన్ మెన్ నుంచి ఇంజనీర్ వరకు అందరూ కష్టపడితేనే ప్రజలకు ట్రూ డౌన్ రూపంలో ఊరట లభించిందన్నారు. దేశంలో మొదటిసారి విద్యుత్ ఛార్జీలను ట్రూ డౌన్ చేసిన చరిత్ర సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మరోవైపు గత ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పేరుతో బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం చేసిందని మంత్రి విమర్శించారు. అవసరంలేని పవర్ పర్చేజ్ లతో గత ప్రభుత్వం 9 సార్లు కరంటు చార్జీలను పెంచి ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపిందని ఆయన ఆరోపించారు. విద్యుత్ ఉద్యోగులకు సంబంధించిన మెడికల్ ఇన్సూరెన్స్ సమస్యను రెండు రోజుల్లో పరిష్కరిస్తానని మంత్రి గొట్టిపాటి ఉద్యోగులకు హామీ ఇచ్చారు. విద్యుత్ రంగం గొప్పదనాన్ని ప్రభుత్వం గర్వంగా చెప్పుకోవడానికి ప్రధాన కారణం ఉద్యోగుల కష్టమే అని ఆయన గుర్తు చేశారు. ఏపీ జన్ కోలో రికార్డు స్థాయిలో 6,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రానికే గర్వకారణమని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు అమలు చేసిన విద్యుత్ సంస్కరణలతోనే 7, 8 గంటల విద్యుత్ అంతరాయాల నుంచి 24 గంటలూ నిరంతర విద్యుత్ సరఫరా అందించే స్థాయికి వచ్చామన్నారు. అదే విధంగా శ్రీకాకుళంలో నూతన పవర్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి సానుకూల నిర్ణయం వచ్చేలా స్థానికులతో చర్చిస్తామని చెప్పారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. ఉద్యోగులకు అన్ని సమయాల్లో అండగా ఉంటానని, సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని ఆయన ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ఏపీసీపీడీసిఎల్ సీఎండీ పి. పుల్లా రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు బాగా పనిచేసి విద్యుత్ సెక్టార్ ఉద్యోగులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి ఆశయాల మేరకు పనిచేస్తే భవిష్యత్తులో ప్రైవేటీకరణ అనే సమస్య తలెత్తదు అని అన్నారు. అంతేకాకుండా ఉద్యోగులకు రావాల్సినవన్నీ కూడా సాధించుకోగల్గుతామన్నారు. ఉద్యోగులు బాగా పనిచేయడం వల్ల దేశంలోనే మంచి సంస్థలుగా జెన్ కో, ట్రాన్స్ కోలు గుర్తింపు పొందాయన్నారు. దేశంలో మొదఅబశ్రీశ్రీటిసారి విద్యుత్ ఛార్జీలఅబశ్రీశ్రీను ట్రూ డౌన్ చేసిన చరిత్ర విద్యుత్ ఉద్యోగులకే దక్కుతుందన్నారు. వినియోగదారులకు నిరంతర సేవలు అందిస్తూ, నాణ్యమైన విద్యుత్ అందిస్తూ, విద్యుత్ సరఫరా లాస్ ను తగ్గించడం ద్వారా వినియోగదారులకు విద్యుత్ రేట్లు తగ్గే అవకాశం ఉందన్నారు. ఎపీఎస్ఈబి ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. శామ్యూల్ మాట్లాడుతూ ఎన్నో యేళ్లుగా పరిష్కారం కాని విద్యుత్ ఉద్యోగుల సమస్యలను హామీ ఇచ్చిన ఆరు నెలల్లోనే చాలా వరకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరిష్కరించారన్నారు. తమ అసోసియేషన్ కు దాదాపు 50 సంవత్సరాలపైబడి చరిత్ర ఉందన్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ లాంటి వ్యక్తులు విద్యుత్ శాఖ మంత్రిగా రావడం ఉద్యోగులకు సంతోషదాయకమన్నారు. గత ప్రభుత్వంలో పే రివిజన్ లో అందరికీ జీతాలు పెరిగితే మాకు తగ్గాయని, రాబోయే పే రివిజన్ లో అయినా మాకు న్యాయం చేయాలని కోరారు. ఏపీఎస్ఈబి ఇంజనీర్స్ జనరల్ సెక్రటరీ కే. నాగ ప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల కోసం ఎపీఎస్ఈబి ఇంజనీర్స్ అసోసియేషన్ 1959 వ సంవత్సరం నుంచి పనిచేస్తుందన్నారు. ఈ అసోసియేషన్ లో ఎంతోమంది ఉద్దండులు ఉద్యోగుల హక్కుల కోసం పనిచేసారన్నారు. పే రివిజన్ అంటే ఇప్పుడు ఉద్యోగులు భయపడుతున్నారని, గత ప్రభుత్వం లో ఇచ్చిన పే రివిజన్ లో విద్యుత్ ఉద్యోగులకు అన్యాయం జరగటమే కారణమన్నారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగులకు అండగా ఉంటూ సహకరించాలన్నారు. ఎపీఎస్ఈబి ఇంజనీర్స్ అసోసియేట్ ప్రెసిడెంట్ కే.వి రామారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమైన తక్కువ రేట్లకు నాణ్యమైన విద్యుత్ ను ప్రజలకు అందించేందుకు మా వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీసీపీడీసిఎల్ డైరెక్టర్ టీవీఎస్ఎన్ మూర్తి, ఏపీసీపీడీసిఎల్ ఆపరేషన్స్ డైరెక్టర్ మురళీ కృష్ణ యాదవ్, ఆల్ ఇండియా పవర్ ఇంజనీర్స్ ఫెడరేషన్ చైర్మన్ సైలేంద్ర దూబే, తదితరులు పాల్గొన్నారు.

# ఈ మార్గదర్శి వేసిన బాట.. భావితరాలకు బంగారు బాట

**రూ. కోటి ఖర్చుతో పీ4 కింద వెల్వడంలో రహదారి**

**డా. లకిరెడ్డి హనిమిరెడ్డి సామాజిక సేవ**

**ఈ సేవాతత్పరత పేదల కుటుంబాలకు కొత్త వెలుగు**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



మైలవరం: 2029 నాటికి పేదరికాన్ని పూర్తిగా దూరంచేసే గొప్ప లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్) కార్యక్రమం ద్వారా ఇచ్చిన పిలుపుతో బంగారు కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎందరో మార్గదర్శులుగా ముందుకొస్తున్నారు. సామాజిక సేవకు సై అంటూ పేద కుటుంబాల జీవన స్థితిగతులను మార్చే మౌలిక వసతుల కల్పనకు సైతం మరికొందరు కృచేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా, మండల పరిధిలోని వెల్వడం గ్రామంలో రూ.కోటితో డా. లకిరెడ్డి హనిమిరెడ్డి పీ4 కార్యక్రమం కింద 750 మీటర్ల పొడవైన సిమెంటు రహదారిని నిర్మింపజేశారు. వరవకట్ట నుంచి తోలుకొడు వెళ్లే రోడ్డు వరకు వేసిన ఈ రహదారిని స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. డా. లకిరెడ్డి హనిమిరెడ్డికి పీ4 ధ్రువీకరణపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ డా. లకిరెడ్డి హనిమిరెడ్డి కుటుంబం ఇప్పటికే గ్రామంలో మూడు కిలోమీటర్ల మేర సీసీ రహదారులు, నాలుగు కిలోమీటర్ల మేర డ్రెయిన్ల ఏర్పాటుకు నిధులు వెచ్చించిందన్నారు. అదే విధంగా పాఠశాలలు, కళ్యాణమండపం, బస్ షెల్టర్, రెవెన్యూ భవన్.. ఇలా వివిధ నిర్మాణాలకు దాదాపు రూ. 20 కోట్లతో చేయూతనిచ్చి సేవాతత్పరతను చాటుకున్నారన్నారు. తాజాగా రూ.కోటి ఖర్చుతో మరో రహదారిని నిర్మింపజేసి పెద్ద మనసు చాటుకున్నారన్నారు. ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ పారిశ్రామికవేత్తలు, ఎన్నారైలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు మరింత మంది ముందుకురావాలని కోరారు. కేవలం ఆర్థిక వనరులే కాదు.. బంగారు కుటుంబాల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, స్వయం ఉపాధి, ఆరోగ్య అవసరాలు వంటివాటి విషయంలో మార్గదర్శులు వేసే ఓ చిన్న అడుగు పేద కుటుంబాలు ఎదిగేందుకు దోహదం చేస్తాయని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో లకిరెడ్డి జయప్రకాశ్‌రెడ్డి, సిద్ధార్థరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయం

**ఆరోగ్య ఆంధ్ర సాకారానికి కలిసికట్టుగా కృషిచేయాలి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ:** ఆరోగ్య ఆంధ్ర సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తోందని.. ఈ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా వైద్యాధికారులు, సిబ్బంది కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సోమవారం మైలవరంలోని 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, రోగులకు అందిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రి వార్డులు, ప్రసూతి విభాగం, ల్యాబ్, ఫార్మసీ తదితరాలను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది నిబద్ధతతో సేవలందించాలని.. రోగులకు మెరుగైన వైద్యం అందించడంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
మంగళవారం 6 జనవరి 2026


# అడ్డురోడ్డు జంక్షన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని సందర్శించిన రాష్ట్ర మంత్రులు



**ఎస్. రాయవరం, జనవరి 5,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం అడ్డురోడ్డు జంక్షన్ లో గత నెల 31 న నూతనంగా ప్రారంభమైన రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని సోమవారం రాష్ట్ర మంత్రులు సందర్శించారు. రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, ఎక్సైజ్ శాఖమంత్రి కొల్లురవీంద్ర, హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తోపాటు అనకాపల్లి ఎంపి సి ఎం రమేష్ అర్డీఓ కార్యాలయాన్ని సందర్శించి, కొత్త రెవెన్యూ డివిజన్ వివరాలును అడగితెలుసుకున్నారు. మంత్రులు బృందానికి స్థానిక టిడిపి కార్యకర్తలు, మహిళలు భారీగా స్వాగతం పలికారు. అడ్డురోడ్డు జంక్షన్ నుండి ర్యాలీగా వచ్చిన మంత్రులుకు భారీగజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రులు కొత్త రెవెన్యూ డివిజన్ మ్యాప్ ను పరిశీలించారు. కొత్త డివిజన్ జనాభా, మండలాలు, ఓటర్లు వివరాలును అర్డీఓ వివిరమణ రెవెన్యూమంత్రి సత్య ప్రసాద్ కు వివరించారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు తో పాలన సులభతరం అవుతుందిని, సమస్యలు వేగంగా పరిష్కారం అవుతాయని హోంమంత్రి అనిత అన్నారు. అనంతరం ఎంపి, మంత్రులుకు అర్డీఓ రమణ జ్ఞాపికలు అందచేసారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయుకులు గెడ్డంబుజ్జి, తోటనగేష్, టిడిపి నేతలు కె. వేకటేష్, అబద్దం, రామకృష్ణ, వినోద్ రాజు, వెంకట్రాజు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దొంగతనం కేసులో నిందితుడు అరెస్టు...

### చోరీ సొత్తు స్వాధీనం

**ఎస్. రాయవరం, జనవరి 5,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం తిమ్మాపురం గ్రామంలో ఈ నెల ఒకటవ తేదీన చర్చి లో జరిగిన దొంగతనం కేసులోలక్ష పదివేల రూపాయులువిలవ గల వస్తువులును స్వాధీనంచేసుకుని, నిందితుడు చలం శెట్టి దుర్గా ప్రసాద్ ను అరెస్టు చేసామని నర్సీపట్నం డిఎస్పీ పి. శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం అడ్డురోడ్డు సర్కిల్ కార్యలయం ఏర్పాటు చేసిన సమావేశంలోకేసు వివరాలును డిఎస్పీ తెలిపారు. తిమ్మాపురం చర్చి లో ఉన్న పబ్లిక్ అడ్రస్ ఇన్ సిస్టమ్ సౌండ్ మిక్చర్, లాంగ్ పియానో అనే రెడువస్తువులు ఈనెల 1వతే దీన చోరీ జరిగినట్లు పాస్టర్ బోడపాటి డేవిడ్ కిరణ్ కుమార్ ఫిర్యాదు చేసారన్నారు. దీనితో ఎస్. రాయవరం పోలీసులు కేసు నమోదుచేసి, దర్యాప్తుజరిపి నిందితుడును గుర్తించి అదుపులోకి తీసుకుని చోరీవస్తువులను స్వాధీనం చేసుకున్నారని డిఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో సి ఐ రామకృష్ణ, ఎస్ ఐ విభీషణరావు పాల్గొన్నారు.

## ధాన్యం గిట్టుబాటు ధరతో రైతుల్లో ఆనందం

- ప్రభుత్వం కొనుగోలుతో రైతులకు నగదు జమ
- ప్రైవేటు వ్యాపారులు ముమ్మరంగా ధాన్యం కొనుగోలు

గొలుగొండ, జనవరి 5,(మనసులో మాట ): ఈ ఏడాది వరి పంట అధిక దిగుబడి రావటంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. తుఫాను వర్షాలకు వరి ఏ విధంగానూ పాడకపోవడంతో నాణ్యత ఉన్నాయి. రైతులందరూ ఒక్కసారిగా వరి కోతలు మొదలుపెట్టి అక్కడే నూర్పిళ్ళు చేసి అమ్మకానికి సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వం కూడా వారికి సరైన గిట్టుబాటు ధర ఇవ్వడంతో పాటు నగదును 48 గంటల్లో వారి అకౌంట్లోకి జమ చేయడంతో రైతులు ఎంతో సంతోషిస్తున్నారు ప్రస్తుతం ప్రభుత్వం ముతక రకాలైన ఆర్జియల్, 1064, తో పాటు మరికొన్ని రకాలకు 100 కేజీలు 2369 రూపాయల వరకు ఇవ్వటంతో పాటు సమరగాలైన వరి ధాన్యానికి 2389 రూపాయలు ఇస్తున్నారు. దీనితో చాలామంది రైతులు ఈ ఏడాది నేరుగా రైస్ మిల్లులకు తమ ధాన్యాన్ని అమ్మకానికి తీసుకువెళుతున్నారు. ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా రైస్ మిల్ యజమానులు కూడా ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ప్రైవేట్ వ్యాపారులు కూడా ప్రభుత్వ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ముందుకు వస్తున్నారు దీనితో రైతులు తమకు నచ్చిన చోట గిట్టుబాటు ధర ఎక్కడ వస్తుంది అక్కడ అమ్మకాలు చేస్తున్నారు. ప్రతి ఆట తడిసిన ధాన్యాన్ని అమ్మి చాలావరకు నష్టపోతూ ఉండేవారు. కానీ గోల్కొండ మండలంలో ఏడాది ఎక్కడ తడవకపోవడంతో ధాన్యాన్ని తమకు నచ్చిన ధరకు అమ్ముకొని రైతులు లాభశీ పొందుతున్నారు. ఇప్పటికే చాలావరకు ముతక సన్న రకాల ధాన్యాన్ని రైతులు వ్యాపారులకు అమ్మకాలు చేసి లాభం పొందుతున్నారు. ఒకవైపు అనుకున్న దిగుబడి రావటం, మద్దతు ధర కలిసి రావటం, ధాన్యం నాణ్యత తగ్గకపోవడంతో రైతులకు అనుకున్న ధర లభిస్తుంది. ఈ ఏడాది రైతులు ధాన్యం నూర్చడం కోసం యంత్రాలను వాడటంతో తక్కువ ఖర్చుతోటే ధాన్యం అమ్మకానికి సిద్ధమయ్యాయి. అన్ని రకాలుగావరి పంట ఈ ఏడాది రైతులకు లాభం చేకూరుతుందని చెప్పవచ్చు. ప్రతి ఆట నష్టాలతోటే రైతు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న, ఈ ఏడాది మాత్రం అనుకున్న దిగుబడి ధర రావటం రైతులకు మేలు చేసిందని చెప్పొచ్చు.

## తెలుగు భాష, సంస్కృతుల పరిరక్షణే

# మనందరి బాధ్యత

- పాఠశాలల్లో తెలుగు తప్పనిసరి కావాలినిని
- అమ్మ-నాన్న' పిలుపులోని మాధుర్యం 'మమ్మీ-డాడీ'లో ఉండదు
- అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- గుంటూరులో ఘనంగా ముగిసిన 3వ ప్రపంచ తెలుగు మహాసభలు





**నర్సీపట్నం / గుంటూరు, జనవరి 5, ( మనసులో మాట) :** తెలుగు భాషను పరిరక్షించుకోవడం, మన సంస్కృతి సంప్రదాయాలను భావి తరాలకు అందించడం ప్రతి తెలుగువాడి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. గుంటూరు వేదికగా మూడు రోజుల పాటు అట్టహాసంగా సాగిన 3వ ప్రపంచ తెలుగు మహాసభలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రసంగించారు. కార్యక్రమంలో గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, ఈ మహాసభల వేదికకు స్వర్గీయ 'నందమూరి తారక రామారావు' పేరు పెట్టడంపై హర్షం వ్యక్తం చేశారు. విశ్వవ్యాప్తంగా తెలుగువాడి గొప్పతనాన్ని చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు సమక్షంలోనూ తెలుగువారి ఆత్మగౌరవం విషయంలో ఎన్టీఆర్ రాజీపడలేదని, పార్టీ పేరులోనే 'తెలుగు'ను పెట్టుకున్న మహోన్నత వ్యక్తి అని స్పీకర్ ప్రశంసించారు. నిపరభాషా వ్యామోహం వీడాలి ప్రస్తుత సమాజంలో పిల్లలు పరభాషా వ్యామోహంలో పడి మాతృభాషకు దూరమవుతున్నారని స్పీకర్ ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మానాన్న పిలుపులో ఉన్న కమ్మదనం 'మమ్మీ-డాడీ' అనే పిలుపుల్లో ఉండదని తల్లిదండ్రులు గ్రహించాలన్నారు. ఇంట్లో పిల్లలతో తెలుగులోనే మాట్లాడాలని, భోజన సమయంలో సెల్ ఫోన్లను పక్కనపెట్టి కుటుంబ సభ్యులతో గడపాలని హితవు పలికారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం సంక్రాంతి, ఉగాది, శ్రీరామనవమి వంటి పండుగల ప్రాభవం తగ్గుతుండడం, మన తెలుగు సంవత్సరాదిని మర్చిపోయి డిసెంబర్ 31 వేడుకలకు ప్రాధాన్యత ఇవ్వడం విచారకరమన్నారు. అలాగే కనుమరుగవుతున్న సత్యహరిశ్చంద్ర, రామాంజనేయ యుద్ధం వంటి పద్య నాటకాలను పునరుద్ధరించాల్సిన ఆవశ్యకత ఉందని నొక్కి చెప్పారు. ౧విద్యార్థులకు సమగ్ర వికాసం అవసరంనిరాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్, కాన్వెంట్ అనే తేడా లేకుండా ప్రతి పాఠశాలలో తెలుగు భాషను తప్పనిసరి పాఠ్యాంశం చేయాలని స్పీకర్ అభిప్రాయ పడ్డారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడలు, యోగా, ఎన్.సి.సి, రెడ్ క్రాస్ వంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ౧సుమారు 35-40 దేశాల నుండి ప్రతినిధులను రప్పించి, ఈ మహాసభలను విజయవంతం చేసిన నిర్వాహకులు గజల్ శ్రీనివాస్ మరియు వారి బృందాన్ని స్పీకర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ముఖ్యంగా అమరావతి గీతాలాపన నృత్య ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకుంది.

### వికసిత్ భారత్ రోజ్‌గార్, ఆజీవికా మిషన్ ద్వారా

## జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 125 రోజులు ఉపాధి కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశాలు**



**(రంపచోడవరం) పాడేరు రూరల్ జనవరి 5 (మనసులో మాట)...** జిల్లాలో వికసిత్ భారత్ రోజ్‌గార్ మరియు ఆజీవికా మిషన్ (గ్రామీణ) (వీబీజీఆర్ఏఎమ్‌జీ) కార్యక్రమం ద్వారా జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 125 రోజుల ఉపాధి పనులు కల్పించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, పోలవరం జిల్లా రంపచోడవరం ఇన్‌చార్జ్ కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ రోజ్‌గార్, ఆజీవికా మిషన్ (గ్రామీణ) నూతన చట్టం2025పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబానికి 125 రోజుల ఉపాధి కల్పనపై రూపొందించిన అవగాహన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్‌తో పాటు జాయింట్ కలెక్టర్ శ్రీపూజ తిరుమణి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, సబ్ కలెక్టర్ సాహిత్, ఎస్టీ కమిషన్ సభ్యులు గొర్లె సునీత, జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం జాబ్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి తప్పనిసరిగా 125 రోజుల ఉపాధి పనులు కల్పించాలని, అలాగే ప్రతి గ్రామంలో 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచిన ఉపాధి పనులపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించి గ్రామసభల్లో తీర్మానాలు చేసి, ప్రతిపాదనలను నివేదికల రూపంలో సమర్పిస్తే వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించి అభివృద్ధి పనులు చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ శ్రీనివాస్ విశ్వనాథ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నర్సీపట్నం శ్రీ స్వామి అయ్యప్ప ఆలయంలో

## మకరజ్యోతి మహోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

**ముహూర్తపు రాట వేసి పనులను ప్రారంభించిన కౌన్సిలర్ చింతకాయల రాజేష్**





**నర్సీపట్నం, జనవరి 5, ( మనసులో మాట) :** స్థానిక శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయంలో 'మకరజ్యోతి మహోత్సవాల' నిర్వహణకు రంగం సిద్ధమైంది. జనవరి 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరగనున్న ఈ ఉత్సవాల ఏర్పాట్లను కౌన్సిలర్ చింతకాయల రాజేష్ సోమవారం రాట వేసి లాంఛనంగా ప్రారంభించారు. ఆలయంలో విశేష పూజలు నిర్వహించిన అనంతరం, ఉత్సవ పనులకు ముహూర్తపు రాట వేసి, కరపత్రాలను ఆవిష్కరించారు. ౧ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, 1983 నుంచి అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తుండటం అభినందనీయమని, భక్తులందరూ ఈ వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జనవరి 14 నుండి 16 వరకు మూడు రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం స్వామివారికి విశేష పూజలు, పంచామృతాభిషేకాలు జరుగుతాయని, ముఖ్యంగా 15వ తేదీ గురువారం సాయంత్రం 5 గంటలకు కేరళ వాయిద్యాలు, భజన బృందాలతో స్వామివారి రథయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని, అదే రోజు రాత్రి 7 గంటలకు జాయింట్ కలెక్టర్, ఐజీ సత్యనారాయణతో పాటు.. ప్రముఖ సంగీత దర్శకుడు కోటి, గాయకుడు మనో, సినీ నటుడు శ్రీ సత్యసాయి శ్రీనివాస్ తదితరులను సన్మానించనున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం రోషన్ లాల్ ఆర్కెస్ట్రా సంగీత విభావరి, గజముఖ నృత్య అకాడమీ వారి క్లాసికల్ డ్యాన్స్ ప్రదర్శనలు భక్తులను అలరించనున్నాయని, నిఉత్సవాల్లో చివరి రోజైన 16వ తేదీ శుక్రవారం రాత్రి, ప్రముఖ కొరియోగ్రాఫర్ పండు మాస్టర్, జబర్దస్త్ మరియు ఢీ-షో ఫేమ్ ఆర్టిస్టులతో బాలు రైడర్స్ ఆధ్వర్యంలో "డాన్స్ బేబీ డాన్స్" అనే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశామని కమిటీ సభ్యులు తెలిపారు. ౧ఈ మూడు రోజుల మహోత్సవాలకు ముఖ్య అతిథులుగా [illegible] అయ్యన్నపాత్రుడు దంపతులు, టి.డి.పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ దంపతులు, కౌన్సిలర్ రాజేష్ దంపతులు హాజరుకానునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక టిడిపి నాయకులు, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.



## మర్రిపాలెంలో ఘనంగా పల్లె పండుగ 2.0 గ్రామసభ

నాతవరం, జనవరి 5, ( మనసులో మాట) మండలంలోని మర్రిపాలెం గ్రామంలో సోమవారం నిర్వహించిన పల్లె పండుగ 2.0 గ్రామ సభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ రాజాన వీర సూర్య చంద్ర, తాండవ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కరక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, వీబీజీ రాంజీ పథకం పై అవగాహన కల్పించడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో గ్రామ సభలు జరుగుతున్నాయన్నారు. వీ బీ జీ రాంజీ పథకం ప్రకారం వంద రోజులు ఉన్న పని దినాలని 125 రోజులకి పెంచాలన్నదే నరేంద్ర మోడీ సంకల్పమన్నారు. ఈ సందర్భంగా ఇటీవల జారీ చేసిన రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను భూ యజమానులకు అందజేశారు. మర్రిపాలెం, వెన్నలపాలెం గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, పంచాయతీ రాజ్ జె ఈ వెంకటేశ్వరమ్మ, ఈపీవో కొండాజి, ఈపీఎం, ఎలక్ట్రికల్ ఏ ఈ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కోరుబెల్లి మణి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు ఇనపసప్పల సత్యవతి, మర్రిపాలెం పార్టీ ప్రెసిడెంట్ బొత్స రామూర్తి నాయుడు, ఎంపీటీసీ పోతల అప్పలనాయుడు, రంభ సత్యనారాయణ, అల్లు స్వామి నాయుడు, జీడీ ఉత్పత్తి దారుల మండల అధ్యక్షుడు పప్పల అప్పలనాయుడు, పంచాయతీ సెక్రటరీ బి.చిన్నోడు, వీఆర్వో, వి ఆర్ పి, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**

**ఏపిఎస్పి 5వ బెటాలియన్ 37వ క్రీడా పోటీలు ప్రారంభం**



**విజయనగరం, (మనసులోమాట) జనవరి 05..** గెలుపు ఓటమితో సంబంధం లేకుండా ప్రతీఒక్కరూ క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక చింతలవలస ఎపిఎస్పి 5 వ బెటాలియన్ లో 37వ క్రీడా పోటీలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలవల్ల సమిష్టితత్వం అలవడుతుందని అన్నారు. సమిష్టిగా కృషి చేసినప్పుడే అద్భుత విజయాలను సాధించగలమని పేర్కొన్నారు. ప్రతీఏటా పోటీలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నిరంతర సాధన ద్వారానే ఏ పనిలోనైనా, క్రీడల్లోనైనా ప్రావీణ్యాన్ని పొందగలమని స్పష్టం చేశారు. అందువల్ల ఎల్లప్పుడూ క్రీడా సాధన చేయాలని సూచించారు. దీనివల్ల పనివత్తిడి తగ్గడమే కాకుండా, శారీక ధారుఢ్యాన్ని సాధించగలమని చెప్పారు. బెటాలియన్ కమాండెంట్ వై.రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతీఒక్కరూ నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఐకమత్యంగా కృషి చేయడం ద్వారా మంచి విజయాలను పొందగలమని అన్నారు. పోలీసులే కాకుండా వారి పిల్లలు, కుటుంబ సభ్యులు కూడా క్రీడలల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ప్రైడ్ ఆఫ్ ది ఈస్ట్ కోస్ట్‌గా పేరుగాంచిన 5వ బెటాలియన్‌లో క్రీడాపోటీలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ముందుగా కవాతును తిలకించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా 9 బెటాలియన్ బృందాలు మధ్యలో బ్యాండు మేళంతో కన్నుల పండువగా కవాతు ప్రదర్శనను నిర్వహించాయి. క్రీడాపోటీలను ప్రారంభిస్తున్నట్లుగా కలెక్టర్ ప్రకటించారు. ఐక్యతకు చిహ్నంగా రంగురంగుల బెలూన్లను ఎగురవేశారు. బృందాల జట్ల కెప్టెన్లు ప్రతిజ్ఞ చేశారు. 800 మీటర్ల పరుగుపందెం పోటీని తుపాకి పేల్చి కలెక్టర్ ప్రారంభించారు. ఈ పోటీలో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన సురేష్, సత్యారావు, దివాకర్‌లకు కలెక్టర్ చేతులమీదుగా మెడల్స్, ప్రశంసా పత్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ రాజారెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్లు ప్రభాకర్, రమణమూర్తి, లక్ష్మీనారాయణ, బాపూజి, గోపాలకృష్ణ, టీం కెప్టెన్లు, పోలీసు అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తం 11 వ్యక్తిగత, సామూహిక క్రీడా పోటీలు నిర్వహించగా, సుమారు 207 మంది క్రీడాకారులు పోటీ పడ్డారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా ఋణాలు పొందిన లబ్ధిదారుల వడ్డీ మాఫీ

**- ఎస్.సి. కార్పోరేషను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి. వెంకటేశ్వరరావు**

విజయనగరం, (మనసులోమాట) జనవరి, 05: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 319 (తేదీ: 31-12-2025) ప్రకారం విజయనగరం జిల్లాలోని ఎస్.సి. కార్పొరేషన్ లబ్ధిదారుల రుణాలకు వడ్డీ మాఫీ సౌకర్యం వర్తింపజేయడం జరగుతుందని, ఈ అద్భుత అవకాశాన్ని ఎస్.సి. లబ్ధిదారులు వినియోగించుకోవాలని ఎస్.సి. కార్పోరేషను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి. వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పథకం ద్వారా రుణాలు పొందిన 297 మందికి సంబంధించి రూ. 96.60 లక్షల వడ్డీ మాఫీ చేయబడుతుందని, చీూఖఖీణజ పథకం ద్వారా రుణాలు పొందిన 173 మందికి సంబంధించి రూ. 47.18 లక్షల వడ్డీ మాఫీ చేయబడుతుందని తెలిపారు. ఈ వడ్డీ మాఫీ సౌకర్యం పొందాలనుకునే లబ్ధిదారులు, తమ బకాయి పడిన అసలు మొత్తాన్ని నాలుగు (4) నెలల్లోపు జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార సంస్థ, విజయనగరం కార్యాలయంలో పూర్తిగా చెల్లించాలన్నారు. కేవలం అసలు మొత్తాన్ని నిర్ణీత సమయంలోగా చెల్లించిన వారికి మాత్రమే వడ్డీ మాఫీ సౌకర్యం వర్తిస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ అద్భుత అవకాశాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి. వెంకటేశ్వరరావు ఆ ప్రకటనలో కోరారు.

# పెద్ద పల్లకి వాహనము పై ఉమాక వెంకటేశ్వరుడు





**నక్కపల్లి జనవరి 5 మనసులో మాట..** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతము పై స్వయం వ్యక్తంగా వేంచేసి యున్న తిరుమల తిరుపతి దేవస్థానం వారి అనుబంధ దేవాలయమైన శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస అధ్యయన ఉత్సవములలో భాగంగా ఆదివారం ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో ఉదయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారిని సర్వాలంకృత శోభితముగా అలంకరించి పెద్ద పల్లకి వాహనము పై మాడవీధులలో తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి సన్నిధి వద్ద విశేష ప్రసాద నివేదనలు పూర్తిచేసి 21వ పాశురముతో ప్రత్యేక నీరాజనములు సమర్పించారు. అనంతరము తీర్థ గోష్టి ప్రసాద వినియోగము జరిగింది. రాపత్తు అధ్యయన ఉత్సవములలో భాగంగా రాత్రి ఏడవ రోజు రోజు స్వామివారి ఉత్సవమూర్తులను పెద్ద పల్లకిలో అధిష్టింప చేసి తిరువిది సేవ నిర్వహించారు. అధ్యాపక స్వామి తిరువాయి మొజి ఇయర్పా నాలాగేరా సేవాకాలములు పూర్తి చేసిన తర్వాత విశేష ప్రసాదనివేదనలు తీర్థ గోష్టి భక్తుల అందరికీ ప్రసాద వినియోగము నిర్వహించారు. శ్రీవైష్ణవ గోష్టి మహిళా సభ్యులు ద్రవిడ వేద ప్రబంధ పారాయణ నిర్వహించారు.

# నైతిక విలువలబలోపేతానికి వర్క్ షాప్




**విజయనగరం (మనసులోమాట ): జనవరి 5:** కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం లో పరిశోధన ప్రమాణాలు, మార్గదర్శకత్వం అకాడమిక్ నైతిక విలువలను మరింత బలోపేతం చేసే దిశగా "మెంటార్‌షిప్ మరియు స్కాలర్‌షిప్ ఇన్ డాక్టరల్ స్టడీస్: డిజైన్ యాన్ ఐడియల్ పి హెచ్ డి" అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రముఖ విద్యావేత్త, డెహ్రాడూన్‌లో ఉన్నహిమగిరి జీ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి మరియు హెచ్.ఎన్.బీ. గర్వాల్ విశ్వవిద్యాలయం, సిఎమ్‌టిహెచ్‌ఎస్ విభాగం ప్రొఫెసర్ ఎస్.సి. బాగ్రీ రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ప్రారంభ ఉపన్యాసం లో భాగంగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొ. జితేంద్ర మోహన్ మిశ్రా మాట్లాడుతూ, సీటీయూ లో పరిశోధన ప్రమాణాలను పరిరక్షించేందుకు మరియు ప్రోత్సహించేందుకు విశ్వవిద్యాలయం అనేక కీలక చర్యలు తీసుకుంటోందని వివరించారు. పరిశోధనలో నాణ్యత, పారదర్శకత, బాధ్యత మరియు అకాడమిక్ క్రెడిబిలిటీ అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా పీహెచ్‌డీ విద్యార్థులు పరిశోధన ప్రారంభ దశ నుంచే అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తమ పనిని రూపొందించుకోవాలని, పరిశోధన విద్యార్థిగా ఉన్న కాలం కేవలం పట్టా సాధించడానికి మాత్రమే కాకుండా, పరిశోధన నైతికత, సమగ్రత, బాధ్యతాయుతమైన డేటా వినియోగం వంటి విలువలను నేర్చుకునే అత్యంత కీలక దశ అని అన్నారు. విశ్వవిద్యాలయం పరిశోధకులకు అవసరమైన మార్గదర్శకత్వం, సదుపాయాలు మరియు సహకార వాతావరణాన్ని కల్పించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. రిసోర్స్ పర్సన్ ప్రొ. ఎస్.సి. బాగ్రీ మాట్లాడుతూ పరిశోధన ప్రక్రియలోని వివిధ దశలను విశదంగా వివరించారు. ఒక ఆదర్శవంతమైన పీహెచ్‌డీ పరిశోధన కోసం స్పష్టమైన పరిశోధన సమస్య ఎంపిక, లక్ష్యాల నిర్ధారణ, సాహిత్య సమీక్ష, పరిశోధన రూపకల్పన ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. గుణాత్మక మరియు పరిమాణాత్మక పరిశోధన పద్ధతుల మధ్య తేడాలు, వాటి వినియోగ సందర్భాలను కూడా ఉదాహరణలతో వివరించారు. అదేవిధంగా, ప్రాథమిక డేటా, ద్వితీయ డేటా, ఫీల్డ్ వర్క్, సర్వేలు, ఇంటర్వ్యూలు, రిఫరెన్స్ వనరులు, డిజిటల్ డేటాబేసులు వంటి వివిధ విషయాల గురించి అవగాహన కల్పించారు. పరిశోధనలో సరైన డేటా ఎంపిక, విశ్లేషణ పద్ధతులు మరియు ఫలితాల అర్థవంతమైన వ్యాఖ్యానం ఎలా చేయాలో వివరిస్తు పరిశోధన అనేది కేవలం కొత్త సమాచారాన్ని సేకరించడం మాత్రమే కాకుండా, సమాజానికి ఉపయోగపడే జ్ఞానాన్ని సృష్టించడమేనని, పరిశోధన ద్వారా సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక సమస్యలకు పరిష్కార మార్గాలు కనుగొనవచ్చని, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన పరిశోధనలకు సీటీయూ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, నైతిక విలువలు, సామాజిక బాధ్యత మరియు శాస్త్రీయ ఖచ్చితత్వంతో కూడిన పరిశోధన మాత్రమే నిజమైన విజ్ఞానాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో వివిధ విభాగాల పరిశోధకులు, అధ్యాపకులు మరియు పీహెచ్‌డీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, చర్చల్లో చురుకుగా పాల్గొన్నారు.

# కొవ్వూరులో మన ఊరు స్వచ్ఛ సంక్రాంతి




**రోలుగుంట మనసులో మాట, జనవరి 05.** అనకాపల్లి జిల్లా, రోలుగుంట మండలం కొవ్వూరు గ్రామంలో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం గొప్ప ఉత్సాహంతో జరిగింది. గ్రామ సర్పంచ్ కాంతమ్మ ఆధ్వర్యంలో ఎంపీడీవో నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా, ఎంపీపీ వై శ్రీనివాసరావు పర్యవేక్షణలో నిర్వహించారు. పారిశుధ్య కార్మికులకు సన్మానాలు అందించి, సంక్రాంతి పండుగ సమయంలో ఊరు. శుభ్రతను ప్రోత్సహించారు. ఎంపీడీవో నాగేశ్వరరావు మాట్లాడుతూ... "స్వచ్ఛ సంక్రాంతి మన గ్రామ అభివృద్ధికి మొదటి దశ. ప్రతి ఇల్లు, ప్రతి రోడ్డు శుభ్రంగా ఉండాలి. స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలు ఇక్కడ నుంచి సాకారం కావాలి" అని, మండలంలోని కొవ్వూరు పంచాయతీ సెక్రెటరీ విజయకుమార్ కు ఉత్తమ సెక్రెటరీగా అవార్డు వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సర్పంచ్ కాంతమ్మ మాట్లాడుతూ... "మన ఊరు స్వచ్ఛంగా, సంక్రాంతి సమయంలో పరిసరాలు కలుషితం కాకుండా చూసుకోవాలి. మా గ్రామస్తుల సహకారంతో ఆదర్శ గ్రామంగా మారుతాం" అని తెలిపారు. ఎంపీపీ వై శ్రీనివాసరావు మాట్లాడుతూ... "పర్యవేక్షణలో ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకం. భోగి మంటలకు ముందు శుభ్రత అవసరం. మనం కలిసి పనిచేస్తే గ్రామం మారుతుంది" అన్నారు. ఐటీడీపీ ప్రెసిడెంట్ బంటు రాజు మాట్లాడుతూ... "వికసిత్ భారత్లో స్వచ్ఛత ముఖ్యం. సంక్రాంతి పండుగలో పర్యావరణ రక్షణకు మా గ్రామం ముందంజలో ఉండాలి. అందరూ చేరుకుని పాల్గొనాలి" అని ప్రోత్సహించారు . సన్మానాలు కార్యక్రమం సందర్భంగా గ్రామంలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు గౌరవం పూర్వకంగా సన్మానాలు అందజేశారు. వారి కృషి ప్రతి సంక్రాంతి సమయంలో గుర్తించాలని నాయకులు నిర్ణయించారు. ఈ కార్యక్రమం గ్రామంలో స్వచ్ఛతా భావనను మరింత పెంచింది కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ విజయకుమార్, సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు ప్రజలు పాల్గొన్నారు.

# కొంతలం గ్రామసభలో కొత్త ఉపాధి పథకం చట్టం పై కార్మికుల ఆందోళన

**- పంచాయితీ కార్యదర్శికి వినతిపత్రం**



**రోలుగుంట మనసులో మాట, జనవరి 05.** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం కొంతలం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో తెలుగుదేశం పార్టీ నాయకులు మజ్జి నూకరాజు గరుకులు వెంగళరావు మెలిపి శ్రీను చేతుల మీదుగా పంచాయతీ కార్యదర్శి వంగల గోవిందకు మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ కేంద్రం ప్రతిపాదించిన 'వికసిత్ భారత్ – ఉపాధి, జీవనోపాధి హామీ మిషన్ (గ్రామీణ) చట్టం, 2025' ( వి బి జి రామ్ జి)పై స్థానిక ఎంధీ జీఎన్ ఆర్ ఇగా కార్మికులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని,. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక గ్రామసభలో పాల్గొన్న కార్మికులు, ఈ కొత్త చట్టం వల్ల తమ ఉపాధి హక్కు, గ్రామ స్వయంపాలన దెబ్బతింటుందని ఆరోపించారు. ఇప్పటి ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఏ చట్టం క్రింద పని పొందడం ఒక చట్టబద్ధ హక్కు కాగా, కొత్త విబి జి రామ్ జి లో పని కల్పన ప్రభుత్వ నిర్ణయాధికారానికి లోబడి ఉండడం ఆ హక్కును బలహీనపరుస్తోందని పేర్కొన్నారు. బిల్లోని కొన్ని నిబంధనలు పని డిమాండ్ చేసుకునే వ్యవస్థను తగ్గించి, "స్కీమ్ ఇచ్చినా ఇవ్వకపోయినా ప్రభుత్వమే నిర్ణయిస్తుంది" అన్న స్థాయికి తీసుకెళ్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 125 రోజుల హామీ.కానీ అనిశ్చితి కొత్త చట్టం ప్రకారం రూరల్ హౌసోల్డుకి సంవత్సరానికి 125 రోజుల ఉపాధి హామీ ఉందని కేంద్రం చెబుతోందని, కానీ అన్ని గ్రామాలకూ, అన్ని కుటుంబాలకూ ఇది తప్పనిసరి అని బిల్లులో స్పష్టంగా రాయలేదని కార్మికులు అభిప్రాయ పడ్డారు. నిధులు 'నార్మేటివ్ అలొకేషన్' పేరుతో రాష్ట్రాల వారీగా కేంద్రం నిర్ణయించడంతో, డబ్బులు తక్కువైతే పని రోజులు కూడా తగ్గే ప్రమాదం ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారువిత్తనం కోతకాలంలో 60 రోజుల నిషేధంపై తీవ్ర వ్యతిరేకత చూపారు. వి బి జి రామ్ జి లో వ్యవసాయ విత్తనాలు వేసే, కోత కోసే పీక్ సీజన్లో 60 రోజులపాటు పబ్లిక్ వర్క్స్ నిలిపివేయాలని ప్రతిపాదన ఉండటంపై కార్మికులు మండిపడ్డారు. మనకు ఎక్కువగా డబ్బు కావాల్సింది, ఖర్చులు పెరిగేది అదే సీజన్లోనే. అప్పుడే పనులు ఆపేస్తే మా ఇంటి పరిస్థితి ఎలా? అన్ని గ్రామసభలో పలువురు ప్రశ్నించారు. గ్రామసభ, పంచాయతీల పాత్ర తగ్గుతుందన్నారు. ఇప్పటి వరకు ఎం జి ఆర్ ఈ జి ఎస్ లో ఇగా పనులు, ప్రాధాన్యతలు గ్రామసభలే నిర్ణయించేలా చట్టంలో ఉన్నప్పటికీ, కొత్త చట్టం కింద నిధుల కేటాయింపు, పనుల ఎంపిక అధికంగా కేంద్ర, రాష్ట్ర స్థాయి కమిటీల చేతుల్లోనే ఉంటుందని కార్మికులు పేర్కొన్నారు. "గ్రామసభ నిర్ణయాలే పేపర్ మీద ఉండి, అసలు నిర్ణయాలు పైనుండి వస్తే గ్రామ స్వయంపాలన ఎక్కడుంది?" అని స్థానిక నాయకులు ప్రశ్నించారు. బయోమెట్రిక్, యాప్ ఆధారిత డిజిటల్ హాజరు, ఆన్లైన్ ప్లానింగ్, పేమెంట్లు తప్పనిసరి అవుతుండడంతో పేదలపై భారం పెరిగిందని కార్మికులు తెలిపారు. స్మార్ట్‌ఫోన్, నెట్వర్క్ సదుపాయం లేని వృద్ధులు, మహిళలు ఇప్పటికే పనికి దూరమవుతున్నారని, 'టెక్నాలజీ పేరుతో మిమ్మల్ని తొలగిస్తున్నారనే భావన కలుగుతోంద'ని వారు గ్రామసభలో వినిపించారు. "మా మీద ప్రభావం పడే చట్టం అయితే, ముందుగా మా మాట వినాలి" అంటూ కార్మికులు ప్రభుత్వాన్ని కోరారు. వి బి జి రామ్ జి అమలుకు ముందు గ్రామస్థాయి లో విస్తృతంగా ప్రజాభిప్రాయం సేకరించి,ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ లో ఉన్న ఉపాధి హక్కు, గ్రామసభఅధికారాలు ఏ మాత్రం తగ్గకుండా చట్టంలో స్పష్టమైన భద్రత కల్పించాలని వినతిపత్రంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రొంగల గోవింద, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజేష్ అగ్రికల్చర్ అసిస్టెంట్ గాలి ఉమా, సర్పంచ్ కుంచంగి హరిబాబు, ఎంపీటీసీ బంటు నానాజీ తెదేపా నాయకులు గూడుపు నానాజీ, మాజీ వైస్ సర్పంచ్ రాజాన రాజబాబు,పూడి సత్తిబాబు. జనసేన నాయకులు కేసరపూడి శివాజీ, కేశంశెట్టి వెంకటరమణ, సీనియర్ మేట్లు ఉపాధి కూలీలు నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపురంలో ప్రత్యేక పారిశుధ్య పనులు



**పాయకరావుపేట జనవరి 5 మనసులో మాట..** స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి వై.సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించారు. గ్రామంలోని రాజగోపాలపురానికి వెళ్లే రోడ్డులో ప్రభుత్వ పాఠశాలల వద్ద నిత్యం చెత్తా చెదారంతో నిండి ఉండేది. ఎన్నిసార్లు శుభ్రం చేయించిన ఆ ప్రాంత ప్రజలు అక్కడనే చెత్త వేసి,విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీనిపై స్పందించిన సర్పంచి,పంచాయతీ కార్యదర్శి అక్కడ చెత్తను తొలగించి, గ్రీన్ క్లాత్ లు ఏర్పాటు చేసి, చెత్త వెయ్యవద్దని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.



# రేపు కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నర్సీపట్నం రూరల్, జనవరి 5, ( మనసులో మాట) : నర్సీపట్నం విద్యుత్ డివిజన్ పరిధిలో బుధవారం కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని నర్సీపట్నం విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ ఏ వి ఎన్ ఎం అప్పారావు తెలిపారు. 132కెవి పెద్దాపురం నుండి పాయకరావుపేట లైన్ క్లియర్ సందర్భంగా ఈనెల 7వ తేదీ బుధవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు లైన్ పనులు జరుగుతాయని తెలిపారు. 3 ఫేజ్ వ్యవసాయ విద్యుత్ ఉదయం 4 గంటల నుండి 8 గంటల వరకు, మరలా సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు సరఫరా ఇవ్వబడుతుందన్నారు. ఈ కారణంగా నాతవరం, కోటవురట్ల, గొలుగొండ, రోలుగుంట, నర్సీపట్నం, మండలాల పరిధిలో వినియోగదారులకు బుధవారం ఉదయం 8 నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# కూలీలకు 125 రోజులు పని దినాలు




**కోటవురట్ల (మనసులో మాట) జనవరి 5:** ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం అనేకమార్పులు చేసి కొత్త చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చిందని కోటవురట్ల ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. వీబీ జీ రామ్ ఉపాధి చట్టంపై మండలంలో పలుచోట్ల గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా బీకే పల్లిలో జరిగిన గ్రామ సభలో ఎంపీడీవో పాల్గొని గోడపత్రికను టీడీపీ అధ్యక్షుడు లింగన్నాయుడుతో కలిసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ సమయంలో కూలీలకు 60 రోజులు విరామం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. 15 రోజుల్లోగా వేతనాలు చెల్లించకపోతే పరిహారం అందజేస్తారని అన్నారు. భూమి అభివృద్ధి నీటి సంరక్షణకు అవసరమైన పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. సంపన్న సుస్థిర గ్రామీణ భారత్ ను సాధించడమే దీని లక్ష్యం అన్నారు. పాములవాకలో జరిగిన గ్రామసభలో వైసీపీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రం కుట్రలు పలుకుతుందన్నారు. పాత విధానంలోనే ఈ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.ం

# సాత్యకి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



**పాయకరావుపేట జనవరి 5 మనసులో మాట :** సాత్యకి ఆధ్వర్యంలో పట్టణంలోని రఘుపతి ఫంక్షన్ హాల్ లో మహిళలకు వివిధ రకాల పోటీలు ఏర్పాటు చేసి,ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగోలి,శారీ కాంపిటీషన్,శారీ హౌస్ తదితర పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతిగా డ్రెస్సింగ్ టేబుల్,రెండవ బహుమతిగా స్మార్ట్ వాచ్,మూడవ బహుమతిగా 30 మందికి పట్టు చీరలు, వందమందికి పైగా లక్కీ డిప్ బహుమతులు, ప్రతి ఒక్కరికి ఒక బహుమతి వచ్చే విధంగా నిర్వాహకులు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంధి శ్రీనివాస్,కక్కిరాల నాని,పోలిశెట్టి రాజేష్,పురా సత్యనారాయణ,పోలిశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అరట్లకోటలో సప్త సప్తాహ వైభవ మహోత్సవం



పాయకరావుపేట జనవరి 5 మనసులో మాట. మండలంలోని అరట్లకోట గ్రామంలో రామాలయంలో సప్త సప్తాహ మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏట గ్రామంలో సప్తాహ మహోత్సవం నిర్వహిస్తూ వచ్చారు. ఈ ఏడాది సప్త సప్తాహం నిర్వహించాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు. ఈ మేరకు గత నెల 12వ తేదీ నుంచి ఈనెల 30వ తేదీ వరకు 49 రోజులపాటు శ్రీ భగవాన్నామ భజన మహోత్సవాలు రాత్రి, పగలు తేడా లేకుండా నిర్వహిస్తారు. సోమవారం నుండి కట్టా కుటుంబానికి చెందిన వారి ఆధ్వర్యంలో సప్త సప్తాహ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సప్తాహ మహోత్సవాలు నిర్వహించడం వల్ల గ్రామానికి మంచి జరుగుతుందని, గ్రామంలో ప్రజలు సుభిక్షంగా ఉంటున్నారని, ఎక్కువమంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కట్ట శ్రీను తెలిపారు.



## పలువురు కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన

### రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**హుకుంపేట, జనవరి 05 (మనసులో మాట):** హుకుంపేట మండలం సంతరి పంచాయతీ బూరుగుపూట్ గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ కూడేలి వెంకటరమణ అనారోగ్యంతో ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ వారి నివాసానికి వెళ్లి, సతీమణి కూడేలి కాంతమ్మను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే సంతరి గ్రామానికి చెందిన మాజీ కో–ఆపరేటివ్ డైరెక్టర్ టమికే నూకరాజు అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకుని ఆయనను పరామర్శించారు. వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కొట్నాపల్లి పంచాయతీ మత్స్యపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొర్ర రాంబాబు అనారోగ్యంతో ఇటీవల స్వర్గస్తులైన నేపథ్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. కుటుంబానికి ఎలాంటి సమస్యలు ఎదురైనా పార్టీ అండగా ఉంటుందని కిడారి శ్రావణ్ కుమార్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, గూడ సర్పంచ్ కంబిడి జ్ఞానప్రకాష్, మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరావు, అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజేషన్ సెక్రటరీ, మండల పీసా కమిటీ అధ్యక్షులు చప్పోలి శంకర్ రావు, పీసా కమిటీ ఉపాధ్యక్షులు జన్ని వెంకటరమణ, క్లస్టర్ ఇంచార్జి కూడేలి నూకరాజు, టీడీపీ యువ నాయకులు కర్జా అచ్చిబాబు, త్రినాథ్, మురళీరాజు తదితరులు పాల్గొన్నారు.

### టైపు3, టైపు4 కేజీబీవీల్లో నాన్‌టీచింగ్

## ఉద్యోగాల భర్తీ

### సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త డా. వి.ఏ. స్వామినాయుడు వెల్లడి

**పాడేరు రూరల్, జనవరి 05 (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష సొసైటీ (పాఠశాల విద్యాశాఖ) ఆధ్వర్యంలో జిల్లాలోని టైపు3, టైపు4కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధనేతర (నాన్‌టీచింగ్) సిబ్బంది పోస్టులను ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త డా. వి.ఏ. స్వామినాయుడు తెలిపారు. రాష్ట్ర పథక సంచాలకులు, సమగ్ర శిక్ష, ఆంధ్రప్రదేశ్ (అమరావతి) ఆదేశాల మేరకు గతంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో కొన్ని సవరణలు చేసినట్లు ఆయన తెలిపారు. సవరించిన నిబంధనలు ఇవేజిల్లాలో ఖాళీగా ఉన్న పార్ట్‌టైం టీచర్లు, వార్డెన్లు, అకౌంటెంట్లు, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లు, వొకేషనల్ ఇన్‌స్ట్రక్టర్లు, ఏఎన్‌ఎంల పోస్టులను ఒక జిల్లా యూనిట్గా పరిగణిస్తారు. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత మండల కేజీబీవీల్లో సమర్పించాలి. కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లాకు సంబంధించిన కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లు, వొకేషనల్ ఇన్‌స్ట్రక్టర్లు, ఏఎన్‌ఎంల పోస్టులను పోలవరం జిల్లా మహిళా అభ్యర్థులతోనే భర్తీ చేస్తారు. అదే విధంగా అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన పోస్టులు ఆ జిల్లా మహిళా అభ్యర్థులతోనే భర్తీ చేయబడతాయి. మిగిలిన నాన్‌టీచింగ్ పోస్టులను మండల యూనిట్గా పరిగణించి, ఆ మండలానికి చెందిన మహిళా అభ్యర్థులు తమ దరఖాస్తులను అదే మండలంలోని కేజీబీవీలోనే సమర్పించాలి. ఏదైనా కారణాల వల్ల మండల కేజీబీవీలో దరఖాస్తులు స్వీకరించని పక్షంలో, అభ్యర్థులు తమ దరఖాస్తులను నేరుగా జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో సమర్పించవచ్చని తెలిపారు. పోస్టుల భర్తీ విషయంలో స్థానికతకు ప్రాధాన్యత ఇస్తామని, కేజీబీవీలు ఉన్న మండలంలో నివసిస్తున్న మహిళా అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని స్పష్టం చేశారు. దరఖాస్తుల వివరాలుదరఖాస్తు పత్రాలను ఆయా మండల కేజీబీవీల్లో పొందవచ్చని, పూర్తిగా నింపిన దరఖాస్తులను అదే కేజీబీవీలో సమర్పించాలన్నారు. సందేహాల నివృత్తికి అభ్యర్థులు తమ సందేహాల నివృత్తి కోసం జిల్లా ప్రాజెక్టు కార్యాలయ ఫోన్ నెంబర్లు8179531960, 83091 10559, 9441141710లను సంప్రదించాలని డా. వి.ఏ. స్వామినాయుడు సూచించారు.

# మీది విధ్వంసం - మాది వికాసం

### భోగాపురం ఎయిర్‌పోర్టు వాస్తవాలు వెల్లడించిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**పాడేరు రూరల్, జనవరి 05 (మనసులో మాట):** పాడేరు కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సంబంధించిన వాస్తవాలను స్పష్టంగా వెల్లడించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సంబంధించిన ఆలోచన దశ నుంచి అనుమతులు, శంకుస్థాపన వరకు పూర్తిగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే కృషి చేసిందని ఆయన తెలిపారు. అనంతరం ఐదేళ్ల విరామం తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును తిరిగి పట్టాలెక్కించి, ప్రస్తుతం దాదాపు 95 శాతం పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. 201419 మధ్యకాలంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేసి, 2502 ఎకరాల భూసేకరణతో పాటు అవసరమైన అన్ని అనుమతులు అప్పుడే సాధించారని గుర్తుచేశారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అడ్డంకులు సృష్టించిందని విమర్శించారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భోగాపురం ఎయిర్‌పోర్టు పనులకు మళ్లీ ఊపొచ్చిందని, భూ వివాదాల పరిష్కారం, కేంద్ర ప్రభుత్వ అనుమతులు, జ×ాఖీ భద్రత, కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్ చెక్‌పోస్ట్ (ఐసీపీ) హోదా వంటి కీలక అంశాలు సాధ్యమయ్యాయని తెలిపారు. 2026 జనవరి 4న భోగాపురం ఎయిర్‌పోర్టులో తొలి విమానం ల్యాండ్ కావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణమని, మరో ఐదు నుంచి ఆరు నెలల్లో అధికారిక ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు చెప్పారు. భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం తమ వల్లేనని వైసీపీ నేతలు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని కిడారి శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు. ఒకప్పుడు "భోగాపురానికి ఎయిర్‌పోర్టు ఎందుకు?", "కోర్టులకు వెళ్లి ఆపేస్తాం" అంటూ చేసిన వ్యాఖ్యలను ఉత్తరాంధ్ర ప్రజలు మరిచిపోలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం నిరంతరంగా కొనసాగి ఉంటే ఇప్పటికే భోగాపురం నుంచి భారీగా విమాన రాకపోకలు జరిగేవని, విశాఖ కేంద్రంగా బలమైన ఎకోసిస్టమ్ ఏర్పడి, సర్వీస్ సెక్టార్ విస్తరించి, రాష్ట్ర ఆదాయం మరింత పెరిగేదని తెలిపారు. భోగాపురాన్ని అంతర్జాతీయ ఏవియేషన్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న స్పష్టమైన విజన్‌తోనే ఈ ప్రాజెక్టు రూపకల్పన జరిగిందని, భవిష్యత్తులో ఇది ఎమ్మార్వో లాజిస్టిక్స్, తయారీ, స్కిల్లింగ్ పరిశ్రమలతో కూడిన అభివృద్ధి కేంద్రంగా మారబోతోందని పేర్కొన్నారు. ఈ కీలక ప్రాజెక్టు ముందుకు సాగడంలో సహకరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లకు కిడారి శ్రావణ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్ర వికాసానికి మైలురాయిగా నిలవబోతోందని, ఇది కూటమి ప్రభుత్వ వికాస దృక్పథానికి స్పష్టమైన నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో దారెలా పాండు రంగ స్వామి, ఏఎంసి వైస్ చైర్మన్ జ్ఞాన ప్రకాష్, ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, టీడీపీ నాయకులు త్రినాథ్, మల్లేష్, మురళి, అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అందించే పాస్ పుస్తకాలతో రైతుల్లో ఆనందం

### వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగులనూకరాజు చేతుల మీదుగా పంపిణీ



మునగపాక, జనవరి 5, మనసులో మాటరెవెన్యూ పరంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి, వైసిపి పాలనలో జరిగిన ఒక తవకులను సరి చేయడానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని, గ్రామాల్లో రీ సర్వే చేసి రాజముద్ర తో కూడిన పాసుపుస్తకాలు రైతులకు అందించడం రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరాహ నర్సింగరావు అన్నారు. వాడ్రాపల్లి గ్రామంలో రైతులకు పట్టాదారి పాస్ పుస్తకాలు కూటమినేతల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ వైసిపి పాలనలో చేసిన తప్పులతో రెవిన్యూ పరమైన లక్షలాది సమస్యలు వెలుగులోకి రావడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో రైతులకు ప్రయోజనం చేకూర్చే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రజల సమస్యలు అయితే చాలా సంక్లిష్టంగా మారాయని అన్నారు. సర్వేల పేరుతో అనేక అవక తవకులకు పాల్పడి రైతులకు తీరని అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. తాత ముత్తాతల నుంచి వస్తున్న ఆస్తులపై హక్కును కాలదన్నేలా, రాజముద్రలతో ఇవ్వాల్సిన పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రజల కష్టార్జితాన్ని తన సొంత ఫోటోలతో తన పార్టీ రంగులద్ది తప్పు తడకలతో ఏదో జగన్ తన సొంత నిర్ణయంతో ప్రజలకు ఇచ్చి అవమానించారని నర్సింగరావుఆరోపించారు. గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, చీర రమణమ్మ, ఈ కార్యక్రమంలో కూటమి నేతలు మల్ల రాజేష్, మల్ల శేషు,నేతల ఆధ్వర్యంలో పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు.

# నాగాపురంలో గ్రామసభ గొలుగొండ



**జనవరి 5,(మనసులో మాట):** నాగాపురం గ్రామం లో సర్పంచ్ యలమంచిలి రఘురామ చంద్రరావు ఆధ్వర్యంలో సోమవారం గ్రామసభ ఆత్మీయ వాతావరణంలో జరిగింది. పల్లె జీవనానికి ప్రాణమైన ఐక్యత, బాధ్యతను గుర్తు చేస్తూ గ్రామ పరిశుభ్రతపై ఆయన మాట్లాడారు. "శుభ్రమైన గ్రామమే ఆరోగ్యకరమైన కుటుంబానికి పునాది" అని పేర్కొంటూ, ప్రతి వీధి, ప్రతి కాలనీ పరిశుభ్రంగా ఉండేలా గ్రామస్తులంతా ముందుకొచ్చి బాధ్యత తీసుకోవాలని కోరారు. అలాగే ముఖ్యంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం రూపుమారిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్' పేరుతో పథకం అమలుకు శ్రీకారశీచుడుతోందన్నారు. పనిదినాలు 100 నుంచి 125 వరకు పెంచడం శుభపరిణామమన్నారు. అలాగే సంక్రాంతి పండుగను నిజమైన ఆనందంతో జరుపుకోవాలంటే పరిశుభ్రత అనివార్యమని ఆయన స్పష్టంగా తెలిపారు. గ్రామ పరిశుభ్రతతోనే ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుందని, ఆరోగ్య సమస్యల నుంచి ప్రజలను కాపాడుకోవచ్చని వివరించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం లేకుండా పురోగతి సాధ్యం కాదని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ఫలప్రదం కావాలంటే ప్రతి గ్రామస్థుడి సహకారం అవసరమని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గ్రామసభ ద్వారా ప్రజల్లో అవగాహన, ఐక్యత మరింత బలపడిందని, పండుగ వేళ నాగాపురం మరింత అందంగా, శుభ్రంగా నిలవాలని గ్రామస్తులు సంకల్పం వ్యక్తం చేశారు.

## మునగపాక శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి 10 లక్షలు విరాళం

### అందజేస్తున్న కర్రి రామ జోగినాయుడు



**మునగపాక, జనవరి 5, మనసులో మాట..** శ్రీ వేంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి మునగపాక వాస్తవ్యులు స్వర్గీయ శ్రీమతి & శ్రీ కర్రి కేదారి, పార్వతమ్మ దంపతులు జ్ఞాపకార్థం వారి కుమారుడు అమ్మ పాల సెంటర్ అధినేత శ్రీ కర్రి రామ జోగినాయుడు గారు దేవస్థానం ఫ్లోరింగ్ ( టైల్స్ ) నిర్మాణం నిమిత్తం 10 లక్షల రూపాయలకు గాను మొదటవిడతగా 5 లక్ష రూపాయలు విరాళాన్ని ఇచ్చితిరి, వారికి వారి కుటుంబానికి శ్రీ శ్రీ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా కలగాలని కోరుకుంటూ నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు, ఎంపీటీసీ సభ్యుడు సూరి సెట్టు రాము,మునగపాక పిఎసిఎస్ పర్సన ఇన్చార్జ్ విల్లూరి నూకనరసింగరావు, కోనపల్లి రామ్మోహన్రావు, దాడి ముసిలి నాయుడు, వెలగ శ్రీనివాసరావు పలువురు పాల్గొన్నారు.

# హెచ్.ఎమ్ లతో సమీక్ష నిర్వహించిన డి.ఈ.వో



**నక్కపల్లి, జనవరి05 మనసులో మాట:** మార్చి నెలలో నిర్వహించ బోయే పదవతరగతి పరీక్షలపై విద్యార్థుల సంసిద్ధత కార్యాచరణ ఏవిధంగా అమలుచేస్తున్నారో సోమవారం మండలంలో అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా విద్యాశాఖ అధికారి జి అప్పారావు నాయుడు సమీక్షా సమావేశము నిర్వహించారు .ఈ సమావేశమునందు ప్రస్తుతం అమలు అవుతున్న పదవ తరగతి యాక్షన్ ప్లాన్ విద్యార్థుల ప్రగతి గురించి ప్రధానోపాధ్యాయులతో చర్చించి .గతేడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు, కృషిచేయాలన్నారు. చదివిన అంశాలను పదేపదే వ్రాయించాలన్నారు. ప్రతీపాఠశాలలో అదనపుతరగతులు నిర్వహణపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. రైజింగ్ స్టార్ లపై ప్రత్యేక శ్రద్ధ చూపించా లన్నారు. బడి మానివేసిన విద్యార్థులను హాజరయ్యేలా తల్లిదండ్రులతో మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది వెంకటేశ్వరరావు మండల విద్యాశాఖాధికారి1 కే.నరేష్, ఎంఈవో2 రుత్తల నాగన్నదొర హెచ్.ఎమ్. లు వేమగిరి నూకరాజు, కోడి శ్రీనివాసరావు, సత్యకుమార్ ,పి.విజయ,శ్రీలక్ష్మి, వరలక్ష్మి, ఎస్.జయశ్రీ, బషీర్ నిషా,వి బాలాజీ, సంధ్యారాణి, ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్. ఆచార్యులు, టి.వి.రమణ, సి.ఆర్.పి. డి.అప్పారావులు పాల్గొన్నారు



### టాలెంట్ టెస్ట్ లతోనే

## విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు

### విశ్రాంత అధ్యాపకులు రామ్మోహన్రావు

**అనకాపల్లి, జనవరి 5 (మనసు లో మాట):** విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్ట్ లు ఎంతో దోహదపడతాయని ఏఎంఏఎల్ కళాశాల కెమిస్ట్రీ హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ విశ్రాంత అధ్యాపకులు కే. రామ్మోహన్రావు అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థులకు ఈ ప్రతిభ పరీక్షలను నిర్వహించడం అభినందనీయ మన్నారు. ప్రభుత్వం కూడా ఇటువంటి పరీక్షలు నిర్వహిస్తే విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. స్థానిక రెప్లికాన్ ఐఐటి నీట్ అకాడమీ పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించింది. ఈ సందర్భంగా విశ్రాంత అధ్యాపకులు రామ్మోహన్ రావు, అధ్యాపకులు ఎం.వి రామకృష్ణ, ఈ.వి. బి చంద్రశేఖర్, వి. కామేష్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఇటువంటి టాలెంట్ టెస్టుల్లో పాల్గొని తమ ప్రతిభను మరింత మెరుగు పరుచుకోవాలన్నారు. ఉత్తమ విద్యా బోధన అందించే విద్యాసంస్థలను ఎంచుకొని ఉన్నతమైన విద్యనభ్యసించి భవిష్యత్తు కు బంగారు బాట వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో రెప్లీ కాన్ సంస్థ ఫౌండర్ డాక్టర్ డి.పి.ఎన్ రామకృష్ణ, డైరెక్టర్ డి.శివ నాయుడు, అధ్యాపకులు జీ.వీ రమణమూర్తి, వంశి, కే పవన్, తేజస్విని, ఎం.రామకృష్ణ, ఎం.కృష్ణారావు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి..

### రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు...



**దుంబ్రిగుడ, జనవరి 5 (మనసులో మాట):** – రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ టి. సుబ్బారావు అన్నారు. మండలంలోని కంద్రుం, ఒంబి గ్రామాలలో మండల తాసిల్దార్ త్రివేణి ఆధ్వర్యంలో రైతులకు పట్టా పాస్ బుక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కూటమి ప్రభుత్వం రాజముద్రత కూడిన పాస్ పుస్తకాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. వీటిని ప్రతి ఒక్క రైతులు భద్రపరిచి వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్, తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి స్వామి, తెలుగుదేశం పార్టీ పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు భాస్కరరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి కుటుంబాలకు రగ్గులు పంపిణీ..



**దుంబ్రిగుడ, జనవరి 5, (మనసులో మాట):** – ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో 80 మంది ఆదివాసి కుటుంబాలకు ఉచితంగా రగ్గులు పంపిణీ చేయడం జరిగిందని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సూర్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో మండలంలోని సాగర పంచాయతీ అడప వలస, తూటంగి పంచాయితీ లా సేరు, బల్లకట్టు, బూసిపుట్టు, బల్ద గడ్డ, గ్రామాలలో ఉచితంగా నిరుపేద గిరిజన కుటుంబాలకు 350 రగ్గులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రాపౌట్ విద్యార్థితో ముఖాముఖి నిర్వహించిన డి.ఈ.వో




**నక్కపల్లి జనవరి 5 మనసులో మాట..** గతకొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో పాటు అనారోగ్యం కారణంగా బడికి హాజరుకాని పెదబోదుగల్లం హైస్కూల్ విద్యార్థి వై.వెంకటేష్ (సీతంపాలెం గ్రామం) తో సోమవారం జిల్లా విద్యాశాఖాధికారి జి.అప్పారావు నాయుడు కౌన్సిలింగు నిర్వహించారు .సోమవారం స్థానిక బాలుర హైస్కూల్ లో పదవతరగతి విద్యార్థులకు గౌరవ హోంశాఖా మంత్రి వి.అనిత చేతులమీదుగా సైకిళ్ళు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరయిన పదవతరగతి విద్యార్థి వై.వెంకటేష్ తో ఆయన మాట్లాడుతూ పదవతరగతి చదువుకుంటే కలిగే ప్రయోజనాలను ఆయన తెలియజేశారు. తప్పనిసరిగా పాఠశాలకూ హాజరవుతానని విద్యార్థి తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎమ్.ఎస్.జయశ్రీ, ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.ఫాల్గుణరావు లు ఉన్నారు

# పాయకరావుపేటలో మంత్రుల పర్యటనకు స్వాగతం

## అడ్డరోడ్డు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ప్రజల కృతజ్ఞతలు





నక్కపల్లి జనవరి 5 మనసులో మాట.అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట నియోజకవర్గంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, హోం మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ పర్యటన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అడ్డరోడ్డు జంక్షన్ వద్ద ఎన్డీఏ కూటమి నాయకులు మంత్రులకు ఘన స్వాగతం పలికారు. గజమాలలు, పూలమాలలతో నేతలు ఆహ్వానించగా, వేలాది మంది మహిళలు అడుగడుగునా పూల వర్షం కురిపించారు. అడ్డరోడ్డులో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంతో పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అడ్డరోడ్డు రూపురేఖలు మారనున్న నేపథ్యంలో సుమారు 3 వేల మంది స్థానికులు మంత్రులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు, అనకాపల్లి ఎంపీ అడ్డరోడ్డు రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని సందర్శించారు.కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం హాస్టల్ ప్రారంభం=మీూూ నిధులతో రూ.3 కోట్ల 44 వేల వ్యయంతో నిర్మించిన నక్కపల్లి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం టైప్-4 హాస్టల్‌ను మంత్రులు అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు మంత్రులకు ఘన స్వాగతం పలికారు. హాస్టల్‌లోని వివిధ గదులను పరిశీలించిన మంత్రులు విద్యార్థులతో కలిసి దింసా నృత్యంలో పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.గ్రామ సచివాలయం ప్రారంభం బైక్ ర్యాలీఅనంతరం వీ+చీ=జు+ూ నిధులు రూ.35 లక్షలతో నిర్మించిన ఉపమాక గ్రామ సచివాలయాన్ని మంత్రులు ప్రారంభించారు. ఉపమాక ఆర్చ్ నుంచి నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో మంత్రులు స్వయంగా బైకులు నడిపారు. ఈ ర్యాలీలో నాయకులు, యువకులు భారీగా పాల్గొన్నారు.పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీనక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అర్హులకి రాజ ముద్రలతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు మంత్రులు, ఎంపీ అందచేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ గతంలో రైతులు రెవెన్యూ సమస్యలతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ ముందుకు వచ్చిందని చెప్పారు. వంద అర్జీల్లో 80 భూ సమస్యలేనని తెలిపారు.గత ప్రభుత్వంలో పాస్ పుస్తకాలపై మాజీ సీఎం ఫోటో వేసి, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను ఇప్పుడు అందిస్తున్నామని తెలిపారు. ఈ పాస్ పుస్తకాలపై క్యూఆర్ కోడ్ ఉండటంతో ఎలాంటి మోసాలకు అవకాశం ఉండదన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని, స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్, బొమ్మల పరిశ్రమలు రానున్నాయని చెప్పారు. ఈ సంవత్సరాన్ని రెవెన్యూ ప్రక్షాళన సంవత్సరంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అడ్డరోడ్డు జంక్షన్‌లో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే పాయకరావుపేట నియోజకవర్గంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సిఎస్ఆర్ నిధులతో 2,600 సైకిళ్ళు అందిస్తున్నామని చెప్పారు. ఎవరూ చదువులు మధ్యలో ఆపకూడదని, ఉన్నతంగా చదువుకొని మహోన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని



సూచించారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలో 2600 మంది విద్యార్థులకు మంత్రులు సైకిల్ పంపిణీ చేశారు.



### పంచ కర్మ ఆయుర్వేదం పై

# అవగాహన సదస్సు

### - ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ సి. గణేష్

**అనకాపల్లి, జనవరి 5 (మనసు లో మాట):** అనకాపల్లి గవరపాలెం రైతుభారతి హాల్ లో జిల్లా వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్వర్యంలో పంచకర్మ ఆయుర్వేదం పై అవగాహన సదస్సు జరిగింది. వయోవృద్ధుల సంఘ అధ్యక్షులు కాండ్రేగుల అప్పారావు (కెప్టెన్) అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిధి డాక్టర్ సి.గణేష్ మాట్లాడుతూ ఈ శుద్ధ ప్రక్రియ లోని వాత, పిత, కఫ దోషాలను, వాటి నివారణ మార్గాలను వివరించారు. అనంతరం డాక్టర్ గణేష్ ను ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమం లోఏ.ఎమ్.ఏ.ఎల్. కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నూకరాజు త్రినాథ్ , విశ్వేశ్వరరావు, బి.అప్పారావు, సన్నింటి సూర్యారావు, సాంబమూర్తి రాజు, మాణిక్యాలరావు, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు .

## దేమునిగుమ్మం వెంకటేశ్వర స్వామి

# హుండీ లెక్కింపు

### పన్నెండు రోజులకు ఆదాయం 4,0258 రూపాయలు



**అనకాపల్లి, జనవరి 5 (మనసు లో మాట):** అనకాపల్లి దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ హుండీ లెక్కింపు జరిగింది. ముక్కోటి ఏకాదశి పర్వదినాల 12 రోజులకు రికార్డ్ స్థాయిలో నాలుగు లక్షల 258 రూపాయలు ఆదాయం సమకూరింది. దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్ పర్యవేక్షణలో శ్రీవారి భక్తులు లెక్కించడం జరిగిందని దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, ఈవో బి. మురళీకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాలయం అర్చకులు పులకండం ప్రసాదు, ధర్మకర్తలు గోలి మురళి, పోలీస్ శాఖ డిపార్ట్మెంట్ తదితరులు పాల్గొన్నారు.

### హరిత ఫౌండేషన్, ప్రగతి సిరి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో

# పక్షుల దినోత్సవం

- పక్షుల ఆహార భద్రత లో భాగంగా వరి కుంచెలు ఏర్పాటు
- పర్యావరణ పరిరక్షణ అవార్డు గ్రహీత గెద్దం శ్రీనివాస్



**నర్సీపట్నంరూరల్, జనవరి 5, (మనసులో మాట) :** హరిత ఫౌండేషన్ ప్రగతి సిరి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పక్షుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ అవార్డు గ్రహీత గెద్దం శ్రీనివాస్ పక్షుల జీవన విధానంపై మాట్లాడుతూ పక్షుల సంరక్షణ పర్యావరణ సంరక్షణకు కీలకమని పక్షులను రక్షించడం ప్రతి మనిషి బాధ్యతని కొన్ని పక్షులు కనుమరుగవుతున్న పరిస్థితులలో వాటి జీవన ప్రదేశాలను కాపాడడం. ఆహార భద్రతను కల్పించడం. పచ్చదనం పెంచడం మన బాధ్యత అని. కృత్రిమ రసాయనాల వాడకము తగ్గించాలని, విజ్ఞప్తి చేశారు. పక్షులు పంటలకు హాని చేసే పురుగులను తిని పంటలను రక్షిస్థాయని, ఈ ప్రక్రియ పంటల ఉత్పాదకను పెంచుతుందన్నారు. పక్షులు వ్యవసాయానికి సహజ మిత్రులని , మనిషికి ప్రకృతికి వ్యవసాయానికి విడదీయరాని అనుబంధం ఉందని, ఇప్పటికే అంతరించిపోతున్న అడవులతో అనేక పక్షులు అంతరించి పోతున్నాయని, పక్షులను కాపాడడం అంటే ప్రకృతిని కాపాడడమేనని, భవిష్యత్తు తరాలకు ఈ వాతావరణాన్ని మనం అందజేయాలని పిల్లలకు పక్షుల పట్ల వాతావరణం పట్ల ఇంటి వద్ద తల్లిదండ్రులు ,పాఠశాలల్లో ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని స్వచ్ఛంద సంస్థలు ఎన్నో సంవత్సరాలుగా జీవవైవిధ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడడానికి కృషి చేస్తున్నాయని, పక్షులను కాపాడడం మన బాధ్యత అని ఆయన తెలిపారు. అనంతరం నర్సీపట్నం ఆర్ డి ఓ ఆఫీస్, ఎమ్మార్వో ఆఫీస్, ఎన్టీఆర్ స్టేడియం, నీటిపారుదల శాఖ, మందిరాలలో వరి కుంచె లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హరిత ఫౌండేషన్ డైరెక్టర్, రిటైర్డ్ టీచర్ దాలినాయుడు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తున్నారని. ముఖ్యంగా వరి కుంచెలు కట్టడంలో మహిళలకు శిక్షణ ఇచ్చి ఎంతో మంది రైతులను ప్రోత్సహిస్తూ ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారన్నారు.

### కూటమి పాలనలో తిమ్మరాజుపేట ను

# ఆదర్శవంతంగా తీర్చిదిద్దుదాం

### రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు




**మునగపాక, జనవరి 5, మనసులో మాట...** మండలంలో గల తిమ్మరాజుపేట గ్రామాన్ని కూటమి ప్రభుత్వం హయాంలో అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి గ్రామస్తులంతా సహకారం అందించాలని రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు అన్నారు. గ్రామ ఉపసర్పంచ్ కాండ్రేగులు జగన్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు మౌలి కంగా అన్ని వసతులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడానికి గ్రామస్తులు సహకారం ఎంతో అవసరమని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ పారిశుధ్య కార్మికుడిగా ముప్పిడి నాగరాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము, పచ్చి కోరి నర్సింగరావు, బివి రమణ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

### టిడిపి కార్యక్రమాల నిర్వహణలో

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన అనురాధ

### మాజీ ఎంపీ పప్పల చలపతిరావు చేతుల మీదుగా అవార్డు తీసుకుంటున్న కడియం అనురాధ



**మునగపాక, జనవరి 5, మనసులో మాట..** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అప్పుజెప్పిన కార్యక్రమాల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండలంలో మండలంలో వెంకటాపురం గ్రామానికి చెందిన రాష్ట్ర తెలుగు మహిళ ఆర్గనైజింగ్ కార్యదర్శి కడియం అనురాధకు ఉత్తమ ప్రతిభ అవార్డు మాజీ ఎంపీ పప్పల సలపతిరావు, ఎలమంచిలి నియోజకవర్గ టిడిపి పరిశీలకులు బొండా జగన్నాథం చేతుల మీదగా సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్నానని అధిష్టానం గుర్తించి గవర్నమెంట్ నామినేటెడ్ పోస్ట్ ఇప్పించాలని ఈ సందర్భంగా నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యవర్గ కార్యదర్శి కర్రి సాయికృష్ణ, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, మునగపాక మాజీ వైస్ ఎంపీపీ ఉల్లింగల గోవిందా,మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్, పెంటకోట శ్రీరామ్మూర్తి పలువురు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలి- సిపిఎం



**అచ్చుతాపురం మనసులో మాట జనవరి 5 :** ఉపాధి హామీ పథకం పై కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పద్ధతులు అమలు చేసేందుకు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తుంది అందులో భాగంగా మడుతూరు ,తిమ్మరాజుపేట, పెదపాడు గ్రామాల్లో సెక్రటరీలకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం అచ్చుతాపురం కన్వీనర్ రాము, సీనియర్ నాయకులు కరీ అప్పారావు ,మండల కమిటీ సభ్యులు కె సోము నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును మార్చి వికసిత భారత్ జి రామ్ జి గా మార్చింది దీనివలన ఉపాధి కూలీలకు ఉపయోగం లేదని జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని యధాతంగా కొనసాగించాలని పని కోరే హక్కు గ్రామసభకు అధికారులు గతంలో వలె కొనసాగించాలని ఉపాధి హామీ మార్పులు చేయాలనుకుంటే ప్రజలతో విస్తృత చర్చలు 200 రోజులు పని 600 రూపాయలు కూలి వంటి ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ శ్రామికులు కిల్లి లక్ష్మి, గుదేపార్వతి, రెడ్డి సత్యవతి, జనపరెడ్డి సత్యనారాయణ, నాగులపల్లి చిన్నమ్మలు, కె దేవి, పి నూకరత్నం, ఎం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# సి ఎం ఆర్ ఎఫ్ లబ్ధిదారులకు రూ.6,లక్షల విలువైన చెక్కులను అందించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం, (మనసులోమాట), జనవరి 5** ఆపదలో ఉన్న బాధితులను అదుకోవడంలో తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సీఎం సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన రూ. 6,00,122ల విలువైన తొమ్మిది చెక్కులను లబ్ధిదారులకు సోమవారం మంత్రి శ్రీనివాస్ అందజేశారు. గజపతినగరం మండలం కొనిస గ్రామానికి చెందిన సిరికి సన్యాసప్పడు కు రూ. 1,20,624లు బొండపల్లి మండలం కొండకిండాం గ్రామానికి చెందిన నక్కాన అప్పలనాయుడు రూ. 1,06,746లు గజపతినగరం మండలం ఎం కొత్తవలస గ్రామానికి చెందిన జమ్మున యశ్వంత్ రూ. 90,000లు గజపతినగరం మండలం కలంరాజుపేట గ్రామానికి చెందిన గవర అప్పలనరసమ్మ రూ. 35,000లు గజపతినగరం మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన సనపతి తమ్మి నాయుడు రూ. 50,000లు గణపతి నగరం మండలం ఎం గుమడాం గ్రామానికి చెందిన సుంకరి సూర్యనారాయణ రూ. 51,365లు గణపతి నగరం మండలం కొనిస గ్రామానికి చెందిన వాసిరెడ్డి పైడిపు నాయుడు రూ. 70,000లు దత్తిరాజేరు మండలం దాసుపేట గ్రామానికి చెందిన మరడపు ఈశ్వరరావు రూ. 35,000లు బొండపల్లి మండలం ఎం కొత్తవలస గ్రామానికి చెందిన మజ్జి సీతమ్మ రూ. 41,387లువీరందరూ అనారోగ్య సమస్యతో వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందివున్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వీరికి రూ. 6,00,122లు ఆర్థిక సాయం మంజూరు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి జారీచేసిన తొమ్మిది చెక్కులను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా లబ్ధిదారులకు విజయనగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏయంసి చైర్మన్ గోపాలరాజు, గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మక్కువ శ్రీధర్, గంట్యాడ మాజీ మండల అధ్యక్షుడు కొండపల్లి కొండలరావు తోపాటు లబ్ధిదారులు వారి అనుయాయులు పాల్గొన్నారు.



## భోగాపురం ఎయిర్‌పోర్ట్ అభివృద్ధిలో వైఎస్సార్‌సీపీ పాత్రను

# విస్మరించలేరు

- వాస్తవాలు వక్రీకరిస్తే ఉత్తరాంధ్ర ప్రజలు నమ్మరు
- రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఏకపక్షంగా,రాజకీయ ప్రయోజనాల కోసమే
- అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

**అరకులోయ, జనవరి 5 (మనసులోమాట):** భోగాపురం ఎయిర్పోర్ట్ అభివృద్ధిలో వైఎస్ఆర్సిపి పాత్రను విమర్శించలేరని వాస్తవాలు వక్రీకరిస్తే ఉత్తరాంధ్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అరకులోయ ఎమ్మెల్యే రేగమచ్చలింగం అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మత్స్యలింగం మాట్లాడుతూచంద్రబాబు హయాంలో (201419)15 వేల ఎకరాలు కావాలంటూ అనవసర భూసేకరణ ప్రచారం చేశారని,రైతులు,ప్రతిపక్షం తీవ్ర వ్యతిరేకత రావడంతో5 వేల ఎకరాలకు తగ్గించరనిఅదే రైతుల పోరాట ఫలితమని ఎమ్మెల్యే మత్స్యలింగం గుర్తు చేశారు.నిబంధనలు పాటించకుండా నోటిఫికేషన్ విడుదల చేశారని,ఎకరాకు 12.50 లక్షల పరిహారంతో రైతుల తీవ్రంగా అసంతృప్తి వ్యక్తపరిచారని ఎమ్మెల్యే అన్నారు.నిర్వాసితులపై స్పష్టత లేదనిహైకోర్టులో కేసులుపరిష్కారం కూడా చేయకుండాఅనుమతులు లేకుండానే 14 ఫిబ్రవరి 2019న కొబ్బరికాయ కొట్టడం జరిగిందన్నారు.జగన్ పాలనలో (201924)4 ఏళ్లు నిరంతరంగా అనుమతుల కొరకు సాధన చేశారనిసుప్రీంకోర్టు,హైకోర్టు,గ్రీన్ ట్రిబ్యునల్ అడ్డంకులన్నీ అధికమించిఅవసరమైన 2,751 ఎకరాల భూమి సేకరణ పూర్తి చేశారని,ఎకరాకు 2836 లక్షల పరిహారం (రెట్టింపు) అందించి,నిర్వాసితులకు 80 కోట్లతో ఆధునిక కాలనీలు నిర్మించారని,2023 మే 3న అన్ని అనుమతులతో భూమిపూజ చేశారన్నారు.మాజీ సీఎం శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకించింది విమానాశ్రయాన్నికాదని,ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా విమానాశ్రయంకి 15వేల ఎకరాల భూసేకరణను మాత్రమే వ్యతిరేకించారని ఎమ్మెల్యే ప్రస్తావించారు.కూటమి ప్రభుత్వం పనులు పూర్తి చేసిందని చెప్పుకోవడంలో తప్పులేదనికానీ గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన కృషిని పూర్తిగా విస్మరించితామే అన్నీ చేసినట్టు చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని మత్స లింగం విమర్శించారు.భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభమైతే దానికి రాజకీయ రంగు ఫులుమకుండా , ఉత్తరాంధ్రప్రజలందరికీఉపయోగపడే విధంగా అభివృద్ధి జరగాలని వైఎస్సార్‌సీపీ కోరుకుంటుందని తెలిపారు.అభివృద్ధిని మేము ఎప్పుడూ స్వాగతిస్తామనికానీ మీది విధ్వంసం మాది వికాసం వంటి వ్యాఖ్యలు ప్రజల మధ్య విభేదాలు సృష్టించడమే తప్పవాస్తవాలను మార్చలేవని అన్నారు.భోగాపురం ఎయిర్‌పోర్టు విషయంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఏకపక్షంగారాజకీయ ప్రయోజనాల కోసం చేసినవేనని ఎమ్మెల్యే మత్స్య లింగం స్పష్టం చేశారు.

## మినీ గురుకులంలో అక్రమ డిప్యూటేషన్లు.

## విద్యార్థుల జీవితాల తో చెలగాటం....

### ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు: కృష్ణ



**పెదబయలు డిసెంబర్ మనసులో మాట :** పెదబయలు మండలం గోమంగి మినీ గురుకులం, మరియు ఆశ్రమ పాఠశాలలలో అక్రమ అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలని, ఇటీవల అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. అధికారులకు, అనేక మార్లు విన్నవించిన ప్రయోజనం లేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ: కొంతమంది ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధించకుండా, విద్యార్థులు సక్రమంగా మెనూ, విద్యార్థుల బాగోగులు చూసుకోకుండా, వార్డెన్, మరియు ఎస్ఓ, ప్రిన్సిపాల్ పోస్టులకు అదే పరమ వాదిగా ఎంచుకొని, కొంతమంది పెదబయలు మండలం గోమంగి మినీ గురుకులం లాంటి స్కూల్స్ ని ఎంచుకొని మాకు ఎవరు అడిగేది అన్న పద్ధతిలో కొంతమంది. అధికారులతో కుమ్మక్కై అధికారులకు ప్రలోభాలు చూపించి, అక్రమ డిప్యూటేషన్లు వేయించుకొని విద్యార్థుల జీవితాలు నాశనం చేస్తున్నారని, ఇలాంటి వాటిపై తక్షణమే జిల్లా కలెక్టర్ మరియు పాడేరు ఐటీడీఏ పిఓ స్పందించి అక్రమ డిప్యూటేషన్లు వేస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అదేవిధంగా గురుకులాలలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులనే మినీ గురుకుల పాఠశాలలకు ప్రిన్సిపాల్ గా నియమించాలని లేనిపక్షంలో అక్రమ డిప్యూటేషన్లపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు అన్నారు.:

## అనకాపల్లి ఆర్డీవో కార్యాలయ

# నూతన భవనం ప్రారంభం

### ముఖ్య అతిథిలుగా హాజరైన రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్





అనకాపల్లి, జనవరి 5 (మనసు లో మాట):అనకాపల్లి మండలం కొత్తూరు లో నూతనంగా నిర్మించిన ఆర్డీవో కార్యాలయ భవనాన్ని సోమవారం రాష్ట్ర హోం శాఖ వంగలపూడి అనిత, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడం జరిగిందన్నారు. 18 నెలల్లో రెవెన్యూ లో అనేక సంస్కరణలు తీసుకువచ్చామన్నారు, అవన్నీ క్షేత్రస్థాయిలో అమలు చేసే బాధ్యత అధికారులదేనన్నారు. పేద ప్రజల కాంక్షను కాపాడాలని వంశపారపర్య ఆస్తుల రిజిస్ట్రేషన్ ను తక్కువ ధర కేటాయించామన్నారు. గత ప్రభుత్వం ప్రజల నుండి భూమిని లాక్కోవడం తప్ప మంచి చేసిందేలేదన్నారు, గత ప్రభుత్వం చేపట్టిన ల్యాండ్ టైటిల్ ఆక్ట్ ను రద్దు చేశామన్నారు. నూతన సంస్కరణలతో ఎటువంటి వివాదాలకు తావులేకుండా చాలా పగడ్బందీగా రీ సర్వే 2.0 ను తీసుకువచ్చామన్నారు. ఈ సర్వే చేపడుతున్న గ్రామాల్లో గ్రామ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. అనంతరం రీసర్వే అతివేగంగా చేసి లబ్ధిదారుడు ఇంటికే పాస్ పుస్తకాలు అధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు . రాష్ట్రాన్ని అగ్రస్థానానికి తీసుకువెళ్లడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనేక కొత్తసంస్కరణలు చేపడుతున్నారన్నారు. ఉత్తరాంధ్ర ముఖద్వారం అనకాపల్లి జిల్లా కు అనేక పరిశ్రమలు రానున్న నేపథ్యంలో జిల్లా అద్భుతంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. 2014 లో రాష్ట్ర విభజన జరిగినప్పుడే రాష్ట్రంలో ఒక అద్భుతమైన విమానాశ్రయం ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పించారన్నారు, అప్పుడే భోగాపురం నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. అప్పటి ప్రభుత్వం ఎయిర్ పోర్టును ఆపడానికి కోర్టులో కేసులు వేయించి, భూములు ఇవ్వకుండా ఆపడానికి అక్కడ ప్రజలను రెచ్చగొట్టే చర్యలు చేపట్టారన్నారు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే 18 నెలల్లోనే 90 శాతం పనులు పూర్తి చేశామన్నారు. విశాఖ సమ్మిట్ లో వచ్చిన పెట్టుబడులు 2028 కల్లా ఇంప్లిమెంటేషన్ జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కూటమి పార్టీ నేతలు అంతా సమిష్టిగా కృషి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయానికి ఆనుకొని ఉన్న కోత్తురు గ్రామ పంచాయితీ పరిధి లోని డంపింగ్ యార్డ్ గా ఉన్న స్థలాన్ని లారస్ కంపెనీ వారి సహారకారంతో కార్పొరేట్ సామజిక బాధ్యత నిధుల (సి ఎస్ ఆర్ ) తో సుమారు 2.5 కోట్ల తో నిర్మించిన వాకింగ్ ట్రక్ ప్రారంభించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం వద్ద పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అనకాపల్లి మండలానికి చెందిన స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యన్నారాయణరావు, అనకాపల్లి ఆర్డీఓ షేక్ అయిషా, అనకాపల్లి డి.ఎస్పీ శ్రావణి, జిల్లా పంచాయతీ అధికారి సందీప్, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మెన్లు పీలా గోవిందా సత్యనారాయణ, బత్తుల తాతయ్య బాబు, మళ్ళ సురేంద్ర, పి. వి. జి కుమార్, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, రెవిన్యూ సిబ్బంది,కూటమి ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గబ్బంగిలో ఘనంగా 42 పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ

### - ఇన్‌చార్జ్ ఆర్డీఓ ఎంబీఎస్ లోకేశ్వరరావు



**పాడేరు రూరల్, జనవరి 05 (మనసులో మాట)** పాడేరు మండలం గబ్బంగి పంచాయతీ పరిధిలోని గబ్బంగి, దాలిపుట్టు రెవెన్యూ గ్రామాల రైతులకు సోమవారం ఘనంగా పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) ఎంబీఎస్ లోకేశ్వరరావు పాల్గొని, గ్రామ ప్రజాప్రతినిధులతో కలిసి 42 మంది రైతులకు రీసర్వే పట్టాదారు పాస్‌పుస్తకాలను రాజముద్రతో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొత్తం 42 మంది లబ్ధిదారులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేశామని, ముఖ్యంగా దాలిపుట్టు రెవెన్యూ గ్రామానికి చెందిన రైతుల భూమి హక్కులను ధృవీకరిస్తూ ఈ పత్రాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు.రైతులు తమ భూమి హక్కుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పారదర్శక విధానంలో ఈ పాస్‌పుస్తకాలను అందజేస్తోందని అధికారులు పేర్కొన్నారు. పాస్‌పుస్తకాలు అందుకున్న రైతులు, ఏవైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు.పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఇవి ప్రభుత్వ పథకాలు పొందేందుకు, బ్యాంకు రుణాల కోసం ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. అలాగే ప్రభుత్వం నుండి ఫోన్ కాల్ వచ్చినప్పుడు, లబ్ధి సంతృప్తిగా అందినట్లయితే 1 నొక్కాలని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే 2 నొక్కాలని అధికారులు వివరించారు. స్పందన ఇవ్వకపోతే లబ్ధి అందలేదన్న భావన ప్రభుత్వానికి వెళ్లే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, రాష్ట్ర తెలుగు యువజన కార్యదర్శి సురేష్, మండల తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, వీఆర్ఓ, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ క్లినిక్ ద్వారా భూ సంబంధిత సమస్య లను

# సత్వరమే పరిష్కరించాలి

### పి జిఆర్.ఎస్. మరియు రెవెన్యూ క్లినిక్ లకు 414 అర్జీలు

### జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



**అనకాపల్లి, జనవరి 05 (మనసు లో మాట):** భూ సంబంధిత సమస్యలను రెవిన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని. పి జి ఆర్ ఎస్ కు వచ్చే అర్జీదారుల సమస్యలను సంబంధిత అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని వివిధ శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం 1, 2 లలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. మరియు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాల ని తెలిపారు. అదేవిధంగా డివిజను, మండల, గ్రామస్థాయిలలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు హాజరై ఆయా స్థాయిల లోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించి ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాల ని సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని, గడువులోపల చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టరేట్ లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్ లో 155, మరియు రెవిన్యూ క్లినిక్ లో 259 అర్జీలు, మొత్తం 414 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ విజయ కృష్ణన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్ సుబ్బలక్ష్మి, మనోరమ, రామ మాణి, అనిత, సిపిఓ జి.రామారావు, డ్వామా, మెప్మా, గృహనిర్మాణ పథక సంచాలకులు పూర్ణిమదేవి, కె సరోజినీ, శ్రీనివాస్, జిల్లా రవాణా శాఖ అధికారి జి మనోహర్, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజా తదితరులు పాల్గొన్నారు.



## సూకూరుగూడలో రైతులకు


## కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

**అరకులోయ, జనవరి 5 (మనసులో మాట):** అరకులోయ మండలంలోని కొత్తబల్లుగుడ కూడా పంచాయితీ సూకురుగుడ గ్రామంలో గిరిజన రైతులకు సోమవారం నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ పొలిటిషియన్, అరకులోయ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు శెట్టి బాబురావు పాల్గొని రైతులకు ఆయన చేతుల మీదుగా కొత్త పట్టాదార్ పాసు పుస్తకాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకుల ముఖచిత్రాలు లేకుండా, ప్రభుత్వ రాజముద్రతో, క్యూ ఆర్ కోడ్ తో కూటమి ప్రభుత్వం పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.గత ప్రభుత్వ తప్పిదాలను ఈ ప్రభుత్వం సరిదిద్ది ప్రతి ఒక్కరూ మెచ్చుకునే విధంగా పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తుందని ఆయనతెలియజేశారు.పాసుపుస్తకాల్లో ఎటువంటి తప్పిదాలు లేకుండా రైతులకు ఇబ్బంది కలగకుండా ఈ పుస్తకాలు ముద్రించబడ్డాయని ఆయన అన్నారు.అంతేకాకుండా పుస్తకాల తయారీలో నాణ్యత కూడా ఉండడంతో ఎక్కువ కాలం భద్రతతో భద్రపరుచుకునే విధంగా పాస్ పుస్తకాలు ఉన్నాయని ఆయన తెలిపారు. కొత్తపాస్ పుస్తకాల పంపిణీతో రైతులు ఎంతో ఆనందంగా ఉన్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్,రెవిన్యూ సీనియర్ అసిస్టెంట్,వీఆర్వో,రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ఎంఎన్ఆర్ఈజీఎస్ పేరు మార్పు వలన

# కూలీలకు జరిగే లాభమేంటి?

### కేంద్ర ప్రభుత్వ తీరుపై సిపిఎం పార్టీ మండిపాటు



అరకులోయ, జనవరి 5 (మనసులో మాట): మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం పేరు మార్పు వల్ల ఎన్డీఏ బిజెపి కేంద్ర ప్రభుత్వానికి లాభమేంటని సిపిఎం పార్టీ అరకులోయమండల నాయకులు గత్తుం బుజ్జి బాబు అన్నారు.పనులు చేసి 4 నెలలు కావస్తున్న చెల్లించని ఉపాధి వేతనాలువిబి -జి రామ్- జి గ్రామసభలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పనులు కల్పించాలని బొండం పంచాయితీకార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.అరకులోయ మండలం బొండం పంచాయతీగ్రామసచివాలయంలో సోమవారంనిర్వహించిన వి బి జి రామ్ జి గ్రామ సభలో సిపిఎం మండల నాయకులు గత్తుం బుజ్జి బాబుమాట్లాడుతూకేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టంలో గతంలో ఉపాధి హామీ చట్టంలో ఉన్న అంశాలు తొలగించి ఉపాధి హామీ చట్టానికి నీరుగర్చే విదంగా నూతన చట్టం తీసుకొచ్చారన్నారు.ఈ చట్టం వలన రాష్ట్ర ప్రభుత్వం పై తీవ్రంగా ఆర్థిక భారంపడుతుందని ఆర్థిక భారం మోపుతూ, నిర్ణయాలు మాత్రం కేంద్రం చేతుల్లో పెట్టుకుందన్నారు.ఈ చట్టం అమలులోకి వస్తే గిరిజన ప్రాంతంలో ఉన్న ఉపాధి కూలీలకు తీవ్ర నష్టం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. గిరిజన ప్రాంతంలో రెండు పూటలా పని, ఫొటోస్ అప్లోడ్ చేయడం సాధ్యం కాదని కూలీ పని చేసిన హాజరు పడే పరిస్థితి లేదని దాంతో కూలీలు విరక్తి చెంది ఉపాధి పనులు విడిసి పెట్టివలస కూలీలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పేరు మార్పు కాదని ఉపాధి కూలీలకు సంవత్సరనికి ఒక కుటుంబానికి 200రోజులు పని కల్పించి, రోజుకు 6 వందల రూపాయలువేతనం చెల్లించాలని పని ప్రదేశంలోమౌలికసదుపాయం కల్పించి, మెట్ లకు సెల్ ఫోన్ ఇచ్చి ఫోన్ రీఛార్జ్ అదనపు వేతనం చెల్లించాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేస్తూ డిమాండ్స్ తో కూడిన మెమోరాండం పంచాయతీ కార్యదర్శి వై రామస్వామి అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు రేగాగ్రామ పెసా కార్యదర్శి కె అప్పన్న, జి డొంబు, బొండం గిరిజన సంఘం నాయకులు కె బుజ్జి బాబు, పెసా అధ్యక్షులు ఎస్ ఆనందరావు, డి అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**దేవరాపల్లి, జనవరి 5, (మనసులో మాట) :** కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో ఎం.వి సువర్ణరాజు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కూలీలతో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గతంలో ఉన్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరుకు బదులుగా వికసిత్ భారత్ ఉపాధి జీవనోపాధి హామీ మిషన్ వి బి జి రామ్ గా పేరును మారుస్తూ కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని అమలు చేసిందన్నారు. గ్రామీణ ఉపాధి హామీ వంద రోజుల పనులను 125 రోజులకు పెంచడం జరిగిందన్నారు. ఉపాధి కూలీలకు పని కల్పించిన పక్షంలో నిరుద్యోగ భృతి కింద లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని పని వేతనాలను ఆలస్యం చేస్తే పరిహారం చెల్లించే విధంగా చట్టంలో కీలక మార్పులు చేశారన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలో నిర్వహించడం జరుగుతుందన్నారు గ్రామసభల్లో గ్రామాల అభివృద్ధి ప్రణాళికలు, నీటి భద్రత గ్రామీణ మౌలిక వసతులు జీవనోపాధి, అభివృద్ధి అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. అనంతరం చెత్త సంపద తయారీ కేంద్రాలను, పారిశుద్ధ్య పనులను ఎంపీడీవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అలి వేణమ్మ, ఉపాధి హామీ ఎపిఓ రుక్మిణి దేవి, దేవరాపల్లి సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, పంచాయతీ కార్యదర్శి అనంత ఉమాదేవి, వార్డు నెంబర్లు కొల్లి ఈశ్వరరావు, కాటపల్లి సృజన, మండల స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ విపివి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## అనకాపల్లి మాతృభూమి సేవా సంఘం ఉదారత

### కొండకర్ల ఇచ్ఛా పౌండేషన్ మానసిక వికలాంగుల ఆశ్రమానికి నిత్యవసర సరుకులు అందజేత

అనకాపల్లి, జనవరి 5 (మనసులో మాట):అచ్యుతాపురం మండలం కొండకర్ల ఇచ్ఛా పౌండేషన్ మానసిక వికలాంగుల ఆశ్రమానికి సోమవారం అనకాపల్లి మాతృభూమి సేవా సంఘం నిత్యవసర సరుకులను అందజేశారు. దీంతో మాతృభూమి సేవా సంఘం సేవలకు పలువురు ప్రశంసిస్తున్నారు. కొండకర్ల లోని ఇచ్ఛా ఫౌండేషన్ మానసిక వికలాంగుల ఆశ్రమం కీ మాతృభూమి సేవా సంఘం అనకాపల్లి టీమ్ ద్వారా 365 రోజులు భోజనాలకు సరిపడ నిత్యవసర సరుకులు అందజేయలనే సంకల్పం లో భాగంగా ఆ సంస్థ సభ్యులైన చంద్రశేఖర్ పుట్టినరోజు పురస్కరించుకొని 4 రైస్ బస్తాలు, కందిపప్పు నిమిత్తం 5,000 రూపాయలు, సంస్థ నిధులతో ఒక రిఫెండ్ ఆయిల్ టిన్ కూడా ఇవ్వడం జరిగింది. కాగా మాతృభూమి సేవా సంఘం చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తిదాయ కమని పలువురి ప్రశంసలు అందుకుంటుంది.

## దిమిలి శ్రీ సంతోషిమాత ఉత్సవానికి ఏర్పాట్లు

**రాంబిల్లి జనవరి 5 (మనస్సులో మాట)..** మండలంలోని దిమిలి గ్రామంలో ఏం చేసియున్న శ్రీ సంతోషిమాత తీర్థ మహోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈనెల 15వ తేదీన సంక్రాంతి పండుగ రోజున గురువారం శ్రీ సంతోషిమాత తీర్థ మహోత్సవాన్ని ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సర్పంచ్ బంగారు చిలుకు ఇతర సభ్యులతో సమావేశమై ఉత్సవ కార్యాచరణ ప్రణాళిక ను రూపొందించారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు పసుపు కుంకాలు మొక్కులు చెల్లించడానికి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలను, పాటల పోటీలను, అఖండ భజన పోటీలు, డాన్స్ హంగామా పలు సంస్కృతి కార్యక్రమాలు జరుగుతాయని ఉత్సవ కమిటీ అడ్వైజర్ కొవిల వెంకట్రావు మాస్టారు, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు నగిరెడ్డి మురళీకృష్ణ తెలిపారు.

### దేశం లోనే తొలిసారి విద్యుత్ చార్జీల తగ్గింపు ఘనత

## సిఎం చంద్రబాబు దే

### రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్ర



**అనకాపల్లి, జనవరి 5 (మనసు లో మాట):** దేశం లోనే తొలిసారి విద్యుత్ చార్జీలు తగ్గించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దేననీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ళ సురేంద్ర సురేంద్ర అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ విధంగానే అధికారంలోకి వచ్చిన తర్వాత వేల కోట్ల భారాన్ని ఈ కూటమి ప్రభుత్వం పూర్తిగా భరించిందన్నారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో 4,498 కోట్ల ట్రూఅప్ చార్జీలు వసూలు చేసేందుకు ఏపీఆర్సి కూటమి ప్రభుత్వానికి లేఖ రాసింది కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ భారాన్ని ప్రభుత్వం భరిస్తుందని చెప్పడం ఒక చారిత్రాత్మక నిర్ణయమన్నారు. అంతేకాకుండా ట్రూ డౌన్ అమలు ద్వారా విద్యుత్ చార్జీల్లో యూనిట్ కు 13 పైసలు తగ్గించింది ఈ కూటమి ప్రభుత్వమని స్పష్టం చేశారు. గడిచిన ఐదేళ్లలో జగన్ రెడ్డి పాలనలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారని, ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ అనిశ్చితి, ఆర్థిక ఒత్తిడి, గందరగోళం వంటివి ఎదుర్కొందని దుయ్యబట్టారు. 2019 లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారం నుంచి దిగిపోయే నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపారని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రజల సంక్షేమం కోసం గాడిలో పెట్టినందుకు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు సురేంద్ర ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నాచు సాగుతో బహుళ ప్రయోజనాలు

### - జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్



**అచ్యుతాపురం, జనవరి 5..** మనసులో మాట:సముద్రపు నాచు సాగు ద్వారా విస్తృత ప్రయోజనాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ అన్నారు. సోమవారం తంతడి సముద్రతీరం వద్ద నాచు పెంపక కార్యక్రమాన్ని కలెక్టర్‌తో పాటు స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సముద్రపు నాచు ఉత్పత్తులకు భవిష్యత్తులో మంచి డిమాండ్ ఏర్పడుతుందని చెప్పారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ సాగును చేపట్టి మంచి ఆదాయాన్ని పొందుతున్నారని తెలిపారు. నాచు ద్వారా సేంద్రియ ఎరువులు, పశు గ్రాసం, చేపలుకోళ్లకు మేత, కాస్మోటిక్స్ వంటి పర్యావరణ హిత ఉత్పత్తులు తయారవుతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో ఔత్సాహిక స్వయం సహాయక సంఘాల మహిళలు, మత్స్యకార సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆస్పత్రిలో జరగని

## కుటుంబ నియంత్రణ చికిత్సలు

### సత్వరమే చర్యలు తీసుకోవాలనిసిపిఐ నేతలు వై. ఎన్ భద్రం, తాకాశి వెంకటేశ్వరరావు వినతి



అనకాపల్లి, జనవరి 5 (మనసు లో మాట):అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరగక పేద రోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ నేతలు వై.ఎన్.భద్రం, తాకాసి వెంకటేశ్వరరావులు తీవ్రంగా విమర్శించారు. కరోనా కాలం నుంచి ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో నడిచే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరగడంలేదని, దీనిపై జిల్లా ఉన్నతాధికారులు గాని, ప్రజా ప్రతినిధులు గాని దృష్టి సారించకపోవడం అన్యాయమన్నారు. గతంలో ప్రభుత్వాలు నగదు ప్రోత్సాహాలిచ్చి ఉచితంగా ఆపరేషన్ చేసి క్షేమంగా పంపేవారని కానీ ఈ సదుపాయం ఆసుపత్రిలో అందకపోవడంతో వేల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ నియంత్రణ విభాగానికి ఆపరేషన్ థియేటర్, దిగువ స్థాయి సిబ్బంది ఉన్నప్పటికీ డాక్టర్ లేక ఆపరేషన్లు జరగడంలేదని వారు ఆరోపించారు. వెంటనే జిల్లా అదికారులు చొరవ చూపి కుటుంబ నియంత్రణ విభాగానికి డాక్టర్ను నియమించి పేద రోగులకు ఉచిత కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి



**చీడి కాడ జనవరి 5, (మనసులో మాట)..** రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కోణం రిజర్వాయర్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్యాడ చిన్నంనాయుడు అన్నారు మండలంలో ఇంటి పాలెం గ్రామంలో సోమవారం రైతులకు పాసు పుస్తకాలను తహసిల్దార్ కిషోర్ లింకన్ తో కలిసి చిన్నంనాయుడు పంపిణీ చేసారు ఈ సందర్భంగా చిన్నంనాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన పుస్తకాలను తొలగించి రాజు ముద్రతో కూడిన పుస్తకాలను రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధర్మిశెట్టి స్వాతి కొండబాబు సర్పంచ్ పడాల హైమా శ్రీను టిడిపి నాయకులు పడాల తాతరావు విసారపు నాగేశ్వరరావు వైసిపి నాయకులు ధర్మ శెట్టి నాగేశ్వరరావు విసారపు నాగేశ్వరరావు జగ్గారావు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

### అచ్యుతాపురం టీడీపీ కార్యాలయంలో

## ప్రజా దర్బార్ సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**అచ్యుతాపురం: మనసులో మాట, జనవరి 5:** ఎలమంచిలి నియోజకవర్గ పరిధిలోని అచ్యుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్‌తో పాటు మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అర్హులకు పంపిణీ చేశారు.తంతడి గ్రామానికి చెందిన తుట్ట సన్యాసమ్మకు రూ.81,799, దోసూరు గ్రామానికి చెందిన పెదపాటి సీతారత్నంకు రూ.41,084 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. అలాగే నియోజవర్గంలో ఎలమంచిలి రాంబిల్లి అచ్చుతాపురం మునగపాక మండలాల్లో 12 లక్షల 42వేల 42 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ను పంపిణీ చేసిన పప్పల చలపతిరావుఈ ప్రజా దర్బార్‌లో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. నియోజకవర్గ పరిశీలకులు బోండా జగన్నాథం, రాష్ట్ర కార్యదర్శులు రాజాన రమేష్ కుమార్, దూళి రంగనాయకులు .మండల అధ్యక్షులు పీలా తులసిరామ్, లాలం భరత్, గొర్లి శివన్నారాయణమూర్తి, యువ నాయకులు ప్రగడ రాజు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, జిల్లా ఉపాధ్యక్షుడు కొలుకులూరి విజయరామరాజు, మాజీ మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి వెంకటరమణ, పొనమల్ల కొండబాబు, రాజాన నానాజీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రిజర్వేషన్ కౌంటర్ పున' ప్రారంభించాలంటూ ఎంపికి వినతి



**ఎస్. రాయవరం, జనవరి 5, (మనసులో మాట):** ఎస్ రాయవరం మండలంలోని నర్సీపట్నం రోడ్ రైల్వే స్టేషన్ లో రిజర్వేషన్ కేంద్రాన్ని పున' ప్రారంభించాలంటూ రైల్వే పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి ఎంపి సీఎం రమేష్ కు స్థానికులు వినతిపత్రం అందజేశారు. అడ్డ రోడ్డు జంక్షన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయం సందర్శన కోసం వచ్చిన ఎంపికి మండల బిజెపి అధ్యక్షుడు బాదంపల్లి జోగునాయుడు అధ్వర్యంలో స్థానికులు వినతిపత్రం అందజేశారు. నాలుగు మండలాల ప్రజలకు అందుబాటులో ఉండే నర్సీపట్నం రోడ్డు రైల్వే స్టేషన్ లో గత రెండు సంవత్సరాలు వరకు రిజర్వేషన్ కౌంటర్ ఉండేదని రిజర్వేషన్ కౌంటర్ ను మూసివేయడంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రిజర్వేషన్ కోసం తుని, యలమంచిలి కి వెళ్ళవలిసివస్తుందని తెలిపారువి. 100 గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండే నర్సీపట్నం రోడ్డు రైల్వే స్టేషన్ లో జన్మభూమి, రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళ కు హాల్ట్ ఏర్పాటు చేయాలని ఎంపీ కి అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

## చెట్టుపల్లిలో వికసిత భారత్ జి రాంజీ గ్రామసభ



**నర్సీపట్నం రూరల్, జనవరి 5, ( మనసులో మాట) :** మండలంలోని చెట్టుపల్లి గ్రామంలో వికసితభారత్ జిరాంజి పేరుతో గ్రామ సభ పంచాయతీ సెక్రటరీలు ఉపాధి హామీ పథకం సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన ఉపాధ్యక్షుడు చక్రవర్తి మాట్లాడుతూ, ఈ ప్రణాళిక ద్వారా నిరుద్యోగ భృతి కోసం మెరుగైన ఏర్పాటు, సమయానికి కూలి చెల్లింపు, పనిచేసిన దినానికి చెల్లింపులు ఆలస్యమైతే ఆలస్య పరిహారం, వీటితో పాటుగా వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామం తదితర కార్యక్రమాలు చేపడతారన్నారు. ఇప్పటివరకు వందరోజులే పని దినాలు ఉండేవని, ఇకనుండి 125 రోజులు పని కల్పించబడుతుందన్నారు. జాబ్ కార్డు లేని వారందరూ కూడా జాబ్ కార్డ్ చేయించుకుని ఉపాధి పొందడంతో పాటు, కుటుంబ ఉన్నతికి తోడ్పడాలని ఆయన కోరారు. ఈ సంవత్సరం అందరూ కష్టపడి గ్రామానికి స్వచ్ఛ అవార్డు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రావణి, ఫణి, గ్రామ సర్పంచ్ నాగరత్నం సూరిబాబు, వైస్ ఎంపీపీ రమణరత్నం, తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ కలిమి సత్తిబాబు, ఉపాధి హామీ పథకం విఆర్పి షేక్ జిలాని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాజన్న, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



## ఆంధ్ర ఊటీ అరకులోయ అందాలు అదరహో..

### మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం

**అరకులోయ, జనవరి 5 (మనసులో మాట ):** ప్రముఖ పర్యాటక కేంద్రం ఆంధ్ర ఊటీ అరకులోయ అందాలు అదరహో అంటూ శ్రీకాకుళం జిల్లా వైసీపీ పార్లమెంట్ సమన్వయకర్త,మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కొనియాడారు.ఆంధ్రఊటీ అరకులోయ అందాల వీక్షణకు వచ్చిన ఆయన రెండు రోజులు పాటు ఇక్కడే అరకులోయ ప్రకృతి సహజఅందాలమధ్యవిహరించారు.ఈ పర్యటనలో అరకులోయ అద్భుత అందాలను తిలకించి ఆయనమైమరచిపోయారు.డుంబ్రిగుడచాపరాయిజలవిహారి,మాడగడసన్రైజ్వ్యూపాయింట్,గిరిజన సాంస్కృతిక మ్యూజియం, పద్మాపురం ఉద్యానవన కేంద్రం, అనంతగిరి సుంకరమెట్ట కాఫీ తోటలు,గాలికొండ వ్యూ పాయింట్ తదితర సందర్శనయ్య ప్రాంతాలను తిలకించి ప్రకృతి సహజ సిద్ధంగా వెలిసిన అద్భుత అందాలనువీక్షించిఉప్పొంగిపోయారు.ఈ సందర్భంగా తనను కలిసిన మీడియాతో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అరకులోయ ఒక మణిహారమని,ఇక్కడి ప్రకృతి రమణీయ సుందర దృశ్యాలు ఆహా ఓహో అనిపిస్తున్నాయని తనను ఎంతో ఆనందానికి గురి చేయడమే కాకుండా ప్రశాంతతను కూడా చేకూర్చాయని ఆయన అన్నారు.ఈ సీజన్లో అరకులోయ పరిసర ప్రాంతాల అద్భుత అందాలు అమోఘంగా ఉన్నాయని,వెండి మబ్బులను తరిపించే మంచు కొండల పాల సముద్రాలు,గిరిజన ఆచార సాంప్రదాయాలను అద్దంపట్టే మ్యూజియం,ఔషధపల మొక్కలతో కూడిన పద్మాపురం ఉద్యానవన కేంద్రం, అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన అరకు కాఫీ తోటలు ఇంకా ఎన్ని వర్ణించిన తక్కువే అవుతుందని వర్ణించడానికి వీలులేని అందాలు అరకలోయ స్వంతమని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారామన్నారు.ఈ పర్యటనలో పలువురు వైసీపీ నాయకులు ఆయనను కలిసి సెల్ఫీలు దిగి మండలంలో వైసీపీ పార్టీ పురోగతిని వివరించారు.

## తామరబ్బాలో రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ




**దేవరాపల్లి, జనవరి 5, (మనసులో మాట) :** మండలంలోని తామరబ్బ గిరిజన పంచాయితీలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో పంచాయతీ పరిధిలో భూములకు రీసర్వే తర్వాత మంజూరు అయిన కొత్త పాసుపుస్తకాలను లబ్ధిదారులకు మండల రెవిన్యూ రీ సర్వే డీటీ సత్యవతి అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజబాబు, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి మంగరాజు, గ్రామ రెవెన్యూ అధికారి దేముడమ్మ, పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు, దెబరి రాజబాబు, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు ముసలి పైడిరాజు, స్కూల్ కమిటీ చైర్మన్ ఉప సర్పంచ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు,టిడిపి సీనియర్ నాయకులు కడారి శ్రీను, తోత్తడి మహేశ్వరరావు, వార్డు మెంబర్లు మూలగుమ్మి రామన్న దొర, టిడిపి గ్రామ కార్యదర్శులు దాకమారి జోగులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



దేవరాపల్లి, జనవరి 5, (మనసులో మాట) : పంచాయతీరాజ్ మినిస్ట్రియల్ అసోసియేషన్ కె. కోటపాడు యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నికయింది. యూనిట్‌మినిస్టీరియల్ ఉద్యోగ సంఘం అధ్యక్షుడిగా డి.వి. లక్ష్మీనారాయణ ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగ సంఘం ఎన్నిక కె.కోటపాడులో సోమవారం పిఐయు ఇంజనీరింగ్ కార్యాలయంలో జరిగింది. ఈ ఎన్నికలో సంఘ అధ్యక్షుడిగా దేవరాపల్లి ఎంపీడీవో కార్యాలయం పరిపాలనాధికారి డి.వి. లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా ఆర్.రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ ఈశ్వరరావు, సహాయ కార్యదర్శిగా శివప్రసాద్, కోసధికారిగా బి.మహేశ్వరి, జిల్లా కౌన్సిలర్ గా జి సుధారాణి, ఎన్. సాంబశివరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను మండల అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## గ్రామసభలు ద్వారానే సమస్యలు పరిష్కారం



**చీడికాడ జనవరి 5, (మనసులో మాట)** గ్రామసభల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని పీఏసీ ఎస్ అధ్యక్షులు గవిరెడ్డి జగన్నాథం అన్నారు మండలంలో అప్పలరాజు పురం సచివాలయంలో వికసిత్ భారత్ జి రామ్ జి అను కార్యక్రమం పై గ్రామసభ పంచాయతీ ఉపసర్పంచ్ కురచా కౌసల్య అధ్యక్షతన సోమవారం జరిగింది ఈ సందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉప ఉపాధి పథకాన్ని పేరు మార్చింది అన్నారు ఈ పథకం ప్రతి పేద వాడికి 125 రోజులు పని కల్పించడం జరుగుతుందన్నారు జాబ్ కార్డు కావలసినవారు సంబంధిత అధికారులను కలిసి దరఖాస్తు అందజేయాలని కోరారు తద్వారా జాబు కార్డు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గవిరెడ్డి శ్రీనివాసరావు కాళ్ళ అప్పలనాయుడు దేముడు నాయుడు రాళ్లపల్లి ఎర్రి నాయుడు గొర్లి దేముడుబాబు పంచాయతీ కార్యదర్శి వీర్రాజు ఉపాధ హామీ పథకం ఈసి సతీష్ కుమార్ పంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
మంగళవారం 6 జనవరి 2026



# కోనసీమలో మరో బ్లో అవుట్







- ▸▸ గ్యాస్ పొగ మంచులా వ్యాపించి ఒక్కసారిగా రిగ్గు నుండి పెద్ద శబ్దంతో చెలరేగిన అగ్ని మంటలు
- ▸▸ పరుగులు తీసిన ఓఎన్జిసి ఫైర్ సిబ్బంది - భయాందోళనతో స్థానికులు

**అమలాపురం (మనసులో మాట) జనవరి 5 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మల్కిపురం మండలం లక్కవరం ఇరుసుమండ గ్రామల సరిహద్దు వద్ద గల ఓఎన్జిసి గేయిల్ రిగ్గు నుండి సోమవారం మధ్యహ్నం గ్యాస్ భారీగా లీకై దట్టమైన పొగ మంచులా సుమారు కిలోమీటర్ల వరకూ వ్యాపించి ఉండటంతో స్థానికులు ఓఎన్జిసి అధికారులకు సమాచారం అందించారు. వారి సంఘటన స్థలానికి వచ్చిన కొద్దిసేపటికి ఓఎన్జిసి రిగ్గు పగిలిపోవడంతో పెద్ద శబ్దంతో మంటల ఎగసిపడి భారీ విస్పోటం సంభవించింది. దీంతో మంటలను అదుపు చేయడానికి వచ్చిన అధికారులు ఆ ప్రాంతం నుండి పరుగులు తీశారు. ఈ విస్పోటం జరిగిన చమురు బావికి 500 మీటర్ల దూరం వరకు ఎటువంటి నివాసాలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని పక్కనే ఉన్న గ్రామంలోని ప్రజలు భయాందోళనలతో ఇల్లు వదిలి పరుగులు తీశారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ హుటాహుటీనా సంఘటన స్థలానికి చేరుకొని ఓఎన్జిసి అధికారులతో మాట్లాడి ముందు మంటలను తక్షణమే అదుపు చేయడానికి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఇన్చార్జ్ మంత్రి కే అచ్చెన్న నాయుడు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సాంకేతి నిపుణులను రప్పించి వెంటనే మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్ ను ఆదేశించారు. అలాగే స్థానికులు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న ప్రజలు పొగను పీల్చకుండా వారికి మాస్కులు అందజేయాలని మంత్రి సూచించారు. కోనసీమ జిల్లాలో అమలాపురం ,రాజోలు, పి గన్నవరం నియోజవర్గాల్లో ఓఎన్జిసి గేయిల్ చమురు నిక్షేపాలు అధికంగా ఉన్నాయి. నివాస ప్రాంతాలకు దగ్గరగా పైప్ లైన్లు ఓఎన్జిసి బావులు ఉండటంతో ఆ నియోజకవర్గ ప్రజలు ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని నిత్యం భయాందోళనలతో ఉంటున్నారు. గతంలో మామిడికుదురు మండలం నగరం వద్ద అర్ధరాత్రి శీఅస్త్రషి బావి నుండి పైపు లికై సుమారు మూడు కిలోమీటర్ల వరకు గ్యాస్ వ్యాపించింది. అయితే రాత్రి సమయం కావడంతో ఎవరు దాన్ని గుర్తించకపోవడంతో స్థానికంగా హోటల్ నిర్వహిస్తున్న వ్యక్తి వచ్చి గ్యాస్ స్టవ్ ను వెలిగించిన మరుక్షణం ఆ ప్రాంతమంతా అగ్ని ఆహుతి అయింది. ఈ ఘటనకు సంబంధించి అప్పట్లో సుమారు 25 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఓఎన్జీసి పైపులు నివాస ప్రాంతాలకు దగ్గరగా ఉన్న వారంతా భయం భయంగా జీవనం సాగిస్తున్నారు. కోట్లాది రూపాయలు విలువచేసే గ్యాస్ చమురు చమురు నిక్షేపాలు ఇక్కడి నుండి ఓఎన్జీసి అధికారులు తీసుకెళ్తున్నా ఈ ప్రాంత అభివృద్ధికి మాత్రం కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని దీనివలన నిద్రాహారాలు లేక భయం భయంతో గడుపుతున్నామని ఇకపై ఓఎన్జిసి గేయిల్ అధికారులు పైప్ లైన్లు వద్దగానీ బావులు వద్ద గాని సురక్షితమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఈ ప్రాంతంలో ఓఎన్జిసి గేయిల్ చమురు నిక్షేపాల కార్యకలాపాలను నిలిపివేయడానికి ప్రత్యేక ఉద్యమం తీసుకుంటామని కోనసీమ వాసులు హెచ్చరిస్తున్నారు.

# పవన్ క్రేజ్ బారెడు సభా స్థలం మూరెడు



## స్టాల్స్ కోసం పచ్చని చెట్ల కొమ్మలు నరికివేత పై విమర్శలు

**పిఠాపురం, (మనసులో మాట) జనవరి 5:** పిఠాపురం పట్టణంలో ఈ నెల 9, 10, 11 తేదీల్లో నిర్వహించనున్న సంక్రాంతి వేడుకల నిర్వహణ వేదిక ఎంపిక ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశమైంది. స్థానిక రాజీవ్ గాంధీ పాఠశాల ఆవరణలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యే ఈ వేడుకలకు భారీ ఎత్తున జనసమీకరణ జరిగే అవకాశం ఉంది. అయితే, అధికారులు ఎంపిక చేసిన ఈ ప్రాంతం అత్యంత ఇరుకైనదిగా ఉండటం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కిక్కిరిసిపోయే అవకాశం: నియోజకవర్గం లోని 52 పంచాయతీల నుండి ఒక్కో గ్రామం నుండి వందలాది మంది, అలాగే పిఠాపురం, గొల్లప్రోలు పురపాలక సంఘాల మున్సిపల్ పరిధిలోని 50 వార్డుల నుండి భారీగా తరలివచ్చే అవకాశం ఉంది. పవన్ కళ్యాణ్ వంటి ప్రజాదరణ ఉన్న నాయకుడు వస్తున్నారంటే వేలాది మంది ప్రజలు తరలిరావడం సహజం. ఇంతటి భారీ జనసందోహానికి రాజీవ్ గాంధీ పాఠశాల మైదానం ఏమాత్రం సరిపోదని, అక్కడ తొక్కిసలాట వంటి ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. కేవలం సభా ప్రాంగణమే కాకుండా, వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్ కూడా అక్కడే ఏర్పాటు చేస్తుండటంతో ఖాళీ ప్రదేశం మరింత తగ్గిపోనుంది. పర్యావరణానికి విఘాతం:వేడుకల ఏర్పాట్లలో భాగంగా స్టాల్స్ నిర్మించేందుకు పాఠశాల ఆవరణలోని పచ్చని చెట్ల కొమ్మలను సోమవారం అధికారులు నిర్దాక్షిణ్యంగా నరికివేయడంపై పర్యావరణ ప్రేమికులు మండిపడుతున్నారు. సంబరాల పేరుతో పచ్చదనాన్ని నాశనం చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. పునరాలోచించాలివచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా, భద్రతా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా వేదికను విశాలమైన ప్రదేశానికి మార్చాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సభా స్థలంపై పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.





## పురాతన ఆలయాలకు శ్రీవాణి వైభవం

- మంత్రి కందుల దుర్గేష్
- శ్రీవాణి ట్రస్ట్ ద్వారా మంజూరైన రూ.9 లక్షల చెక్ ను కమిటీ సభ్యులకు అందించిన మంత్రి కందుల

**నిడదవోలు జనవరి 5 (మనసులో మాట)..** కూటమి ప్రభుత్వం ఆలయాల్లో అధ్యాత్మికతకు పెద్దపీట వేస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం నిడదవోలు రూరల్ మండలం విజ్జేశ్వరంలో కొలువైన గ్రామ దేవత మహాలక్ష్మీ అమ్మవారి ఆలయ నిర్మాణం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని శ్రీవాణి ట్రస్ట్ ద్వారా మంజూరైన 9,85,936 రూపాయల చెక్ ను క్యాంప్ కార్యాలయం వేదికగా మంత్రి కందుల దుర్గేష్ ఆలయ కమిటీకి అందించారు. హిందూ దేవాలయాల నిర్మాణం, పునరుద్ధరణకు, హిందూ ధార్మిక ప్రచార సేవా కార్యక్రమాలే లక్ష్యంగా టీటీడీ ద్వారా నిధులు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ నిధులతో మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో మరమ్మతులు చేస్తామన్నారు. ఆగమశాస్త్ర నిబంధనలకు అనుగుణంగా భక్తుల మనోభావాలకు పెద్దపీట వేస్తూ భక్తుల్లో అధ్యాత్మికతను పెంపొందించేందుకు టీటీడీ చేస్తున్న కృషిని మంత్రి దుర్గేష్ అభినందించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ అధ్యాత్మిక చింతన, భక్తిభావం అలవరుచుకుంటే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. రాష్ట్రంలో అధ్యాత్మిక పర్యటాకానికి విస్తృత అవకాశాలున్నాయని, ఆ క్రమంలో కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ఎస్సైలుగా పదోన్నతి పొందిన 12 మందికి ఎస్పీ అభినందన





రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 5:తూర్పుగోదావరి జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న 1989 బ్యాచ్ కు చెందిన 12 మందిని ఎస్పీ డీ నరసింహ కిషోర్ అభినందించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం పదోన్నతి పొందినడీ సమర్పణ రావు- డీసీఆర్బీ, డీ పోలరాజు, యూవీవీ సత్యనారాయణ, కేవీవీ సత్యనారాయణ, పీవీ సింహాచలం, వై శ్రీనివాస్, ఏ నాగేశ్వరరావు, వీవీవీ సత్యనారాయణ, ఎంవీఎస్ఆర్ నాయుడు, ఏవీ వెంకటేశ్వరరావు, ఎస్ కేఎఫ్ రెహమాన్, ఎస్ నాగేశ్వరరావు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ వారందరికీ రెండవ స్టార్ ను అలంకరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విజయ శంకర ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాలతొలి ప్రిన్సిపాల్ రంగనాయకమ్మ కు సత్కారం



రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 5:స్థానిక ఎస్పీ బాలు సాంస్కృతిక మందిరంలో రాకా సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం విజయ శంకర ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల ప్రథమ ప్రిన్సిపాల్ గా పనిచేసిన కేవీ రంగనాయకమ్మ, వేదాంతం శ్రీనివాసన్ దంపతులను సత్కరించారు. ఆనాటి సంగీత కళాశాల వైభవాన్ని, అలాగే శ్రీనార్నీ కేదారేశ్వరుడు చేసిన కళా సేవను, గుర్తు చేసుకుని ఉద్వేగ భరితమయ్యారు. వారు నాకు తండ్రి తర్వాత తండ్రిగా భావించే దాన్ని.. కేదారేశ్వరుడు త్యాగానికి రుణపడి ఉంటానన్నారు. నాటి విద్యార్థులు ఎంతో నిబద్ధతతో సంగీతం నేర్చుకునే వారని, స్వర్ణోత్సవాల సందర్భంగా తిలకించే అవకాశం కలిగిందన్నారు. త్వరలో తలపెట్టే నార్నీ కేదారేశ్వరుడు ప్రత్యేక సంచిక విడుదల సందర్భంగా తప్పక వస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాకా అధ్యక్షుడు డాక్టర్ కంటే వీరన్న చౌదరి, ప్రధాన కార్యదర్శి జీవీ రమణ, సురపరెడ్డి తాతారావు పాల్గొన్నారు.

# పవన్..మాట నిలబెట్టుకుంటారా?

- ఎంపీ మాటే ఖాయమవుతుందా?
- నోట్ల కట్టలతో 'చైర్మన్' గిరి సొంతం అవుతుందా..
- ఆర్యవైశ్యులకు నిర్వాహణా బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందా?
- ఎవరిది పై చేయి అవుతుంది?..
- ఇప్పుడు పిఠాపురంలో ఇదే హాట్ టాపిక్







**ఉమ్మడి గోదావరి జిల్లాల ప్రతినిధి, రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 5:** ప్రముఖ పుణ్యక్షేత్రం.. కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలోని శ్రీపాద శ్రీవల్లభ సంస్థానం చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందనే అంశంపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. ఎలాగైనా ఆ పదవిని దక్కించుకోవాలనే పట్టుదలతో అక్షరాలా యాభై లక్షలకు 'డీల్' కుదుర్చుకున్నట్టు పట్టణంలో విస్తృత ప్రచారమైతే జరుగుతోంది. సోషల్ మీడియా వేదికగా రకరకాల మెస్సేజ్ లు హల్ చల్ అవుతున్నాయి. అయితే అటువంటిదేమీ లేదని 'మనసులో మాట' పత్రిక ప్రతినిధికి ఫోన్ చేసి చెబుతున్నా.. లోపాయికారి ఒప్పందాలు జరిగాయని మరికొందరు చెబుతున్నారు. అయితే ఎవరి వద్ద ఎవరు డీల్ కుదుర్చుకున్నారనేది 'సీక్రెట్' గా ఉంది. బయట అయితే.. రకరకాల ఊహాగానాలు వినవస్తున్నాయి. ఇదిలా ఉంటే కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ఎన్నికల ముందు ఒకరికి మాట ఇచ్చారని, అతనినే నియమించవచ్చునని మరో ప్రచారం. ఇప్పుడు ఈ ఇద్దరిలో ఎవరికి చైర్మన్ పదవి దక్కుతుందో చూడాలనే ఉత్కంఠ పట్టణ వాసులతో పాటు, జనసైనికులలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

**మరి పవన్ ఆర్యవైశ్యులకు మాటిచ్చారే..**

ఇదిలా ఉంటే.. ఎన్నికల సమయంలో జనసేన అధినేత, పిఠాపురం ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్..పట్టణంలోని ఆర్యవైశ్యులకు మాటిచ్చారని చెబుతున్నారు. శ్రీపాద శ్రీవల్లభ సంస్థానాన్ని దశాబ్దాల కాలంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించి..తమ ఇంట్లో ఇలవేల్పుగా కొలిచిన ఆర్యవైశ్య సామాజిక వర్గీయులు ఎన్నికల ముందు పవన్ కళ్యాణ్ ను కలిసి..శ్రీపాద శ్రీవల్లభ సంస్థానం నిర్వాహణా బాధ్యతలు తమకు అప్పగించాలని కోరారు. దానికి పవన్ సానుకూలంగా స్పందించారని ఆర్యవైశ్యులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే శ్రీపాద శ్రీవల్లభ ఆలయం ఫౌండర్స్ సేవా ట్రస్టు ఆవిర్భవించింది. దేవుని సేవలో నీతి నిజాయితీకి కట్టుబడి ఆర్యవైశ్యులు పనిచేస్తారనే నమ్మకం పిఠాపురం ప్రజలలో బలంగా ఉంది. శ్రీపాద శ్రీవల్లభ సంస్థానాన్ని ఎండోమెంట్స్ ఆధీనంలోకి వచ్చే వరకూ ఆర్యవైశ్యులే ఒక పద్ధతిగా నిర్వహించారనే విషయం అందరికీ తెలిసిందే. ఎప్పుడైతే ప్రభుత్వ ఆధీనంలోకి వెళ్ళిందో ఆనాటి నుండి బయట వ్యక్తుల జోక్యం, రాజకీయ నీడలు, అనేక ఆరోపణలు గుప్పుమనడం ప్రారంభించాయి. ముఖ్యంగా శ్రీపాదుడి పేరు చెప్పుకుని కోట్లాది రూపాయలు కైంకర్యం అవుతున్నాయనే ప్రచారమైతే పిఠాపురం పట్టణంలో గట్టిగా వినిపిస్తోంది. దేవుడి సొమ్ములపై ఉన్న ధ్యాస..భక్తుల సౌకర్యాల ఏర్పాట్లపై నిర్వాహకులు చూపడం లేదనే ఆరోపణలు విస్తృతంగా వినవస్తున్నాయి. ఆర్యవైశ్యులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను, కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ను, ఎమ్మెల్సీ హరిప్రసాద్ ను కలిసి ఇప్పటికే వినతి పత్రాలు సమర్పించారు. అందరి నుండి సానుకూల స్పందన లభించిందని ఆర్యవైశ్య ప్రముఖులు చెబుతున్నారు. ఈ సమయంలో ఎవరికి వారు తమ ప్రయత్నాలను చాపకింద నీరులా కొనసాగిస్తున్నారు. ఎవరి ప్రయత్నం ఫలిస్తుందో చూడాలి. జనసేన పార్టీ పారదర్శకంగా వ్యవహరిస్తుందో, వత్తిడికి తలొగ్గుతుందో.. చూడాలి. ఏది ఏమైనా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ సమస్యకు సరైన న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

## ఆకట్టుకున్న 'అన్నమయ్య' సంగీత ప్రదర్శన

### ఘనంగా విజయ శంకర ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల స్వర్ణోత్సవం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 5:** స్థానిక విజయ శంకర ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల 50 వసంతాల స్వర్ణోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. నగరంలోని శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రం (శ్రీ నార్నీ కేదారేశ్వరుడు కళావేదిక)లో రాకా సాంస్కృతిక సంస్థ డాక్టర్ కంటే వీరన్న చౌదరి దర్శకత్వంలో 'అన్నమయ్య' సంగీత ప్రదర్శన సంగీతాభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అన్నమయ్యగా డాక్టర్ కంటే వీరన్న చౌదరి, వెంకటేశ్వర స్వామిగా డాక్టర్ పిడుగు విజయ భాస్కర్, అమ్మవార్లుగా డాక్టర్ రాణి ఐశ్వర్య, ప్రవీణ అభినయించి ప్రేక్షకుల కరతాళ ధ్వనులు అందుకున్నారు. ఈ కార్యక్రమం ఎంతో భక్తి తత్వంతో జరిగింది. శ్రోతల హర్షద్వానాల మధ్య చాలా అద్భుతంగా నిర్వహించారు. ఈ సంగీత ప్రదర్శన విచ్చేసిన కళాకారులు, కళాభిమానుల వీనులు విందు.. కనువిందు చేసింది.



## ఎమ్మెల్యే నానాజీకి వాకర్స్ సంఘం

# కృతజ్ఞతలు

**కాకినాడ (మనసులో మాట) జనవరి 5..** బోటు క్లబ్ ఉద్యానవనాన్ని ప్రైవేటీకరణ కాకుండా నగరపాలక సంస్థ ఆధీనంలోనే నిర్వహించడానికి కృషి చేసిన కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ అభినందనీయులని వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఉద్యానవనాలను ప్రైవేటీకరణ చేస్తే ప్రవేశ రుసుం వసూలు చేస్తూ దోచుకుంటారని అన్నారు. ఆరోగ్యం కోసం ఉదయం, సాయంత్రం వాకింగ్ చేసే వాకర్స్ తో పాటు సామాన్యుల పై ఆర్థిక భారం పడుతుందన్నారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని అందిస్తున్న బోటు క్లబ్ ఉద్యానవనాన్ని ప్రైవేటీకరణ చేయరాదు అంటూ ఎమ్మెల్యే నానాజీకి వాకర్స్ సంఘం తరఫున వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. దానిపై ఆయన స్పందిస్తూ ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రైవేటీకరణ కాకుండా నిలుపుదల చేయడానికి కృషి చేస్తానని ఇచ్చిన హామీ మేరకు నగరపాలక సంస్థ ఆధీనంలోనే నిర్వహించే దిశగా చర్యలు తీసుకోవడం పట్ల అడబాల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, ప్రసాద్ నాయుడు, కే. శ్రీరామరాజు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, పార్థసారథి, రేలింగి బాపిరాజు, చింతపల్లి సుబ్బారావు, సూర్యనారాయణ, అడబాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి బర్త్ డే తనయుడు బృందం రక్తదానం



**కాకినాడ (మనసులో మాట) జనవరి 5..** రోటరీ గోల్డెన్ జూబ్లీ సీనియర్ సభ్యులు బెస్ట్ ట్రెజరర్ అవార్డు గ్రహీత సత్తి రవి రెడ్డి జన్మదిన సందర్భంగా తనయుడు సత్తి వెంకటరెడ్డి మిత్ర బృందం రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. స్థానిక సిద్ధార్థ నగర్ లో రోటరీ బ్లడ్ బ్యాంక్ సంచార రక్త నిధి సేకరణ ప్రత్యేక వాహనంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కామరాజు ప్రారంభించారు .అనంతరం వెంకటరెడ్డి తోపాటు మిత్ర బృందం అందరూ కలిసి స్వచ్ఛంద రక్తదానం చేశారు. సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ తాను దుబాయిలో ఒక ప్రముఖ బ్యాంకులో బాధ్యతలు నిర్వహిస్తున్నానని అయితే తనకు జన్మనిచ్చిన తన అభివృద్ధికి మూల కారణమైన తండ్రి రవి రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్న ఉద్దేశంతో తన మిత్రులందరికీ సహకారంతో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. రక్తదానం చేయడం ద్వారా సమాజంలో పలువురికి ప్రాణదానం చేసిన అవకాశం లభిస్తుందన్న తండ్రి సూచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. వృద్ధాశ్రమాల్లో వృద్ధులకు సేవతో పాటు పలు ఆలయాల దర్శన కూడా చేసుకోవడం జరిగిందని వెంకటరెడ్డి చెప్పారు. డాక్టర్ కామరాజు మాట్లాడుతూ రక్త దానం చేయడం ద్వారా ఎంతో మందిని ప్రాణ పాయ స్థితి నుండి రక్షించిన వారవుతామని చెప్పారు. రోటరీ బ్లడ్ బ్యాంకు లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు బ్లడ్ బ్యాంక్ టీం అందిస్తున్న సహకారాన్ని ప్రస్తావిస్తూ స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహణకు అత్యాధునిక సాంకేతిక తో కూడిన సంచార వాహనం బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నామని దీని ద్వారా సకాలంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహణకు ఎంతో సదుపాయంగా ఉందన్నారు.రోటరీ బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో కాకినాడ తో పాటు పరిసర గ్రామాలలో శిబిరాలు నిర్వహించడమే కాక కోస్తా ఆంధ్రాలో రక్తం అవసరమైన వారికి సకాలంలో స్వీకరించి రోగుల ప్రాణాలు కాపాడుతున్నారని ఇది గొప్ప సేవగా డాక్టర్ కామరాజు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి న్యాయవాదుల మిత్ర బృందంతో పాటు పలువురు నగర ప్రముఖులు పాల్గొని సత్తి రవి రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు స్వచ్ఛంద రక్తనానం చేసిన దాతలు అందరికీ బ్లడ్ డొనేషన్ ప్రశంసా పత్రం తోపాటు ప్రత్యేక గిఫ్ట్ లను సత్తి రవి రెడ్డి డాక్టర్ కామరాజు చేతుల మీదుగా అందజేశారు.

### కాకినాడ నగరాన్ని క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు

# ప్రజలు భాగస్వాములు కావాలి

### - ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ



**కాకినాడ (మనసులో మాట) జనవరి 5:** కాకినాడ నగరాన్ని క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజలు కూడా భాగస్వాములుగా ముందుకు రావాలని కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని 35వ డివిజన్ పరిధిలో నూకాలమ్మ గుడి నుంచి దూసర్లపూడి వారి వీధి వరకు విస్తృతంగా పర్యటించిన ఆయన పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. దూసర్లపూడి వారి వీధిలో డ్రైనేజీపై కల్వర్ట్ సరిగా లేకపోవడాన్ని గుర్తించిన కమిషనర్, వెంటనే దానిని సరిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే రహదారులపై భవన నిర్మాణాలకు సంబంధించిన వ్యర్థాలు పేరుకుపోయిన ప్రాంతాలను పరిశీలించి, వాటిని తక్షణమే తొలగించాలని సూచించారు.అనంతరం రాజా ట్యాంక్ సమీపంలోని అన్న క్యాంటీన్‌ను సందర్శించిన ఇంచార్జ్ కమిషనర్, అక్కడ అల్పాహారం స్వయంగా రుచి చూసి ప్రజలను పలకరించారు. టిఫిన్ నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.డివిజన్ పర్యటన సందర్భంగా డివిజన్ నాయకులు బూరయ్య, డివిజన్‌లో నెలకొన్న సమస్యలను వివరించిన విన్నపత్రాన్ని కమిషనర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, కాకినాడను పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. డివిజన్లలో ఉన్న సమస్యల పరిష్కారానికి నాయకులు అందించిన వినతిపత్రాలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్, ఈఈ కనకరావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కాలాలలోనూ పానుగంటి రచనలు అవసరం



**కాకినాడ (మనసులో మాట) జనవరి 5..** పానుగంటి లక్ష్మీ నరసింహారావు సాహితీ సమాలోచన సభ పల్లిపాలెం ఆంధ్రీ కుటీరంలో మధుశ్రీ హాల్లో ఘనంగా జరిగింది. ముఖ్య వక్తలుగా డాక్టర్ పొన్నపల్లి శ్రీరామారావు ( నరసాపురం) , డా. వాడ్రేవు వీరలక్ష్మి దేవి ( కాకినాడ) పాల్గొని విలువైన ఉపన్యాసములు చేశారు. సభకు అధ్యక్షులుగా మధునా పంతుల సత్యనారాయణ మూర్తి వ్యవహరించగా,ప్రముఖ న్యాయవాది రామచంద్ర రావు, పానుగంటి జానకి అడ్వకేటు ఇరువురు అద్భుతంగా సభ ఏర్పాటు చేశారు. డాక్టర్ పొన్నపల్లి శ్రీరామారావు మాట్లాడుతూ రచనలను సూక్ష్మంగా పరిశీలిస్తే ట్రాజడీగాను స్థూలంగా చూస్తే కామెడీ గాను కనిపిస్తాయని చార్లీ చాప్లిన్ అన్న ట్రాజడీ ఇన్ క్లోజ్ షాట్ కామెడీ ఇన్ లాంగ్ షాట్ అన్న మాటలు గుర్తుకు వస్తాయని అన్నారు. వ్యాసాల్లో జంగాల శాస్త్రిగా తానే అవతరించి ఒక్కోసారి పొగిడి మరోసారి తెగిడి చావగొట్టి చెవులు మూసే ప్రయోగం ఒక్క పానుగంటి వల్లే సాధ్యమవుతుందని తెలిపారు. పానుగంటి లక్ష్మీ నరసింహారావు పేరే ఆయనకు ఒక బిరుదుని వారికి వేరే బిరుదులు అక్కర్లేదని అన్నారు. అండల్ని పట్టుకుని వేలాడడం మూర్ఖత్వంగా ఉండడం కంఠాభరణం నాటకంలో మనం చూస్తామని, వికటించిన రూపాలు ఎలా ఉంటాయో అలాంటి పాత్రలను పానుగంటి తన రచనల్లో చూపించారని అన్నారు. . పానుగంటి వారి ముని మనవరాలు అడ్వకేట్ పానుగంటి జానకి ప్రసంగిస్తూ వంద సంవత్సరాల నాడు భవిష్యత్తు ఎలా ఉంటుందో చిత్రీకరించారని అన్నారు. ఆయన వ్యాసాల్లో తెలిపిన హెయిర్ స్టైల్స్ ఈనాడు అదే విధంగా వెర్రి తలలు వేసేలా ఉండడం చూస్తే ఆయన నిశిత దృష్టి అర్థం చేసుకోవచ్చని తెలిపారు. న్యాయవాది కాకుళవరపు రామచందరావు (రామచంద్రాపురం) మాట్లాడుతూ పానుగంటి లక్ష్మీనరసింహారావు కుటుంబ సభ్యుల వివరాలు, రచించిన నాటకాలు ఏ ఏ సందర్భాల్లో రచించారు, వారి విద్యార్హతలు మొదలగు విషయాలు వివరించారు. కాకినాడ ఇండియన్ బ్యాంక్ విశ్రాంతి అధికారి పానుగంటి రామచంద్ర రావు మాట్లాడుతూ స్వర్గీయ పానుగంటి లక్ష్మీ నరసింహారావు మరణించి ఎనిమిదిన్నర దశాబ్దాలు అవుతున్నప్పటికీ ఆయన రచనలు నేటికీ స్మరించుకోవడమే కాక వాటిపై పుస్తకాలు కూడా రావడం అభినందనీయమన్నారు. కాలం మారుతున్నప్పటికీ వారి రచనలు నేటికి సజీవంగా ఉన్నాయని పలు అంశాలను ప్రస్తావించారు .నేటికీ ప్రజల్లోకి ఆయన రచనలు తీసుకురావడం మరియు చర్చించేందుకు, సమీక్ష చేయడం అంటే చాలా ఆశ్చర్యంగాను ఆనందంగా ను ఉందని అన్నారు. స్వర్గీయ పానుగంటి లక్ష్మీ నరసింహారావు భాష వ్యవహారిక గ్రాంథికంగా ఉంటుందని పలువురు ప్రస్తావించారు . అనంతరం కాకినాడ ఇండియన్ బ్యాంక్ విశ్రాంతి అధికారి పానుగంటి రామచంద్ర రావు ఘనంగా సత్కరించి జ్ఞాపకం అందజేశారు. ఈ వేదికపై వక్తలతోపాటు పలువురిని సన్మానించారు.అనంతరం సీతానగరం నుంచి వచ్చిన నరేంద్రనే యువకుడు పానుగంటి లక్ష్మీనరసింహారావు సంక్షిప్త జీవిత చరిత్ర అనే పుస్తకాన్ని ఆవిష్కరించి పుస్తకాల వితరణ చేశారు. శ్రీకాకుళవర రామచంద్ర రావు వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో కాకినాడ ఐడియల్ కాలేజ్ విశ్రాంతి అధ్యాపకురాలు పానుగంటి పద్మావతి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# విక్సిట్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ ఆజీవికా మిషన్ రద్దు

### ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కాకినాడ జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్



**కాకినాడ (మనసులో మాట) జనవరి 5..** విబిజిఆర్‌ఏఎంజి 2025 స్కీమును రద్దుచేసి ఎంజిఎన్ఆర్ ఈజిఏ 2005 ను కొనసాగించాలి. వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్. పేదలకు హక్కుగా ఉన్న 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్ర బీజేపీ ప్రభుత్వం రద్దుచేసి 2025 వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అజీవికా మిషన్ (గ్రామీణ్) అనే కొత్త స్కీమును తేవడం పేదల హక్కును కాలరాయడమేనని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కాకినాడ జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాస్ విమర్శించారు ఈరోజు కాకినాడ రూరల్ మండలం తోరంగి లో జరిగిన గ్రామసభలో శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు . ఈ చట్టంలో గ్రామీణ పేదలకు ఉన్నటువంటి గుండెకాయ లాంటి 'హక్కు' అనే పదాన్ని తొలగించి ప్రభుత్వము యొక్క దయాదాక్షిణ్యాలతో ఎప్పుడు పని కల్పిస్తే అప్పుడు, నోటిఫికేషన్ చేసిన ప్రాంతాల్లో మాత్రమే పని ఇవ్వాలని మార్చారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధును ఇచ్చేది. ఇప్పటినుండి అది 60 శాతానికి కుదించుకున్నది. 40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం భరించాలని మార్చారు. ఇప్పటికే అనేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఆంధ్రప్రదేశ్ కు ఇది పెను భారం.అలాగే వ్యవసాయ సీజన్లో 60 రోజులు పని చేయకూడదని నిషేధ విధించింది. గ్రామ పంచాయతీల, రాష్ట్ర హక్కులను హరించి వేసేసి మొత్తం సాంకేతికతనంతా కేంద్రం తన గుప్పెట్లో పెట్టుకుంది. ఒక్క మాటలో చెప్పాలంటే గ్రామీణ ఉపాధి హామీ చట్టం యొక్క స్ఫూర్తిని దెబ్బతీసింది. యావత్ భారతదేశం గర్వించే మహాత్మా గాంధీ పేరును తొలగించి గాంధీని హత్య చేసిన గాడ్సే పేరు వచ్చేలా జి రామ్ జి పేరుతో నూతన చట్టాన్ని చేయడం భారతదేశ ప్రజలను అవమానపరచడమే. కాబట్టి 2005లో తెచ్చినటువంటి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మరింత బలోపేతం చేసి యధావిధిగా అమలు చేయాలని, నూతనంగా తెచ్చిన 2025 చట్టాన్ని రద్దు చేయాలని గ్రామ సభలో తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని కోరారు. ఉపాధి కూలీలు గ్రామసభకు వినతి పత్రం సమర్పించారు.

# పేదల ఆకలి తీర్చడమే టిడిపి లక్ష్యం

### అన్నా క్యాంటీన్ లో ఉచిత అన్నదానంలో పాలచర్ల నాగేంద్ర చౌదరి



**జగ్గంపేట (మనసులోమాట) జనవరి 5..** స్థానిక ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కుఈ వారం దాత తిరుమల ఎలక్ట్రికల్ అధినేతలు జితేందర్ రాజ్ పురోహిత్ హితేష్ రాజ్ పురోహిత్ ఆర్థిక సహాయంతో అన్నా క్యాంటీన్ నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు ముఖ్యఅతిథిగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి అన్న క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్నాయి అన్న క్యాంటీన్ కి ఈ వారం జితేందర్ రాజ్ పురోహిత్, హితేజ్ రాజ్ పురోహిత్ ఆర్థిక సహాయంతో నిర్వహించబడిందని గత వైసిపి రాక్షస పాలనలో పేదవారి నోటికాడ అన్నం లాక్కుని విధంగా అన్నా క్యాంటీన్ రద్దు చేశారని మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్లు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమయ్యాయని జగ్గంపేటలో కూడా ప్రభుత్వ అన్న క్యాంటీన్ త్వరలోనే ప్రారంభించబడుతుందని ఎక్కడినుండో ఉపాధి కోసం వచ్చి కూడా మార్వాడీలు 6 సార్లు ఇక్కడ అన్న క్యాంటీన్ కి సహాయం అందించారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య రాష్ట్ర డైరెక్టర్ కొత్తకొండ బాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, మండపాక అప్పన్న దొర, వేములకొండ జోగారావు, దాపర్తి సీతారామయ్య,య ల్లమిల్లి సీఎం, పంచికట్ల రామకృష్ణ యాదవ్, కొత్త నాగ పండు, వాన శెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**కాకినాడ (మనసులో మాట) జనవరి 5..** స్థానిక రమణయ్యపేట అడబాల ట్రస్ట్ కార్యాలయంలో యశ్విన్ రుద్విక్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు, భోజన ప్యాకెట్లు పంపిణీ జరిగింది .ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జీ .కృష్ణమోహన్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ కార్యదర్శి శ్రీవాణి తన మనవడు రుద్విక్ రెండవ పుట్టినరోజును పురస్కరించుకుని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు .శీతాకాలంలో దుప్పట్లు వృద్ధులకు ఎంతో ఉపయుక్తమని అన్నారు. లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ అధ్యక్షురాలు శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ తమ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు శిక్షణ ఇస్తున్నట్లు ప్రస్తుతం ఉన్న బ్యాచ్ ఈ నెలాఖరుతో పూర్తవుతుందని ఫిబ్రవరి ఫస్ట్ నుంచి కొత్త బ్యాచ్ రానున్నట్లు తెలిపారు. ఈ నెల 9 తేది న సంక్రాంతి సంబరాలలో భాగంగా మహిళలకు ముగ్గులు తదితర పోటీలు నిర్వహిస్తున్నట్లు శ్రీదేవి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ ఎం వి ఎస్ ఎల్ ప్రసూన అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ఓం నమశ్శివాయ, ఎస్ .శ్రీ నగేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించండి - పితాని



**కాకినాడ (మనసులో మాట) జనవరి 5..** కాకినాడ నగర పరిధిలో ఫుట్ పాత్ మీద పాదచారులు నడవలేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని, వాటిపై ఆక్రమణలు తొలగించాలని జనసేన మాజీ ఎంపీటీసీ పితాని వెంకట రాము సోమవారం మున్సిపల్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. మెయిన్ రోడ్డు, టూ టౌన్ పోలీస్ స్టేషన్ మొదలు జగన్నాథపురం పాత వంతెన వరకు రహదారి ఇరువైపులా ఫుట్ పాత్ లను దుకాణ యజమానులు ఇష్టారాజ్యంగా ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారన్నారు. ట్రాఫిక్ పోలీసులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పట్టించుకోకపోవడం వల్ల నడిచే పాదచారులు మెయిన్ రోడ్ లో నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒకవేళ ట్రాఫిక్ రద్దీగా ఉన్న రహదారిపై నడిస్తే వేగంగా వచ్చే వాహనాలు కారణంగా ప్రమాదానికి గురై ఆస్కారం ఉందని ప్రజలు భయపడుతున్నారన్నారు. రోడ్లపై, డివైడర్ల మధ్యలో అనధికారిక, ఫ్రీ లెఫ్ట్ టర్నింగ్, ఫ్రీ రైట్ టర్నింగ్ లలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వలన వాహనదారులకు కానీ ప్రజలకు గాని ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని, కమిషనర్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

### పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా

# సంక్రాంతి సంబరాలు నిర్వహణ

### అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట (మనసులోమాట) జనవరి 5..** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తోంది. ఈ ఏడాది సంక్రాంతి వేడుకలను జగ్గంపేట నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అధికారులతో రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంబరాలు జనవరి 12వ తేదీ సోమవారం స్థానిక సెంటర్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించడానికి నిశ్చయించారు. ఈ వేడుకలలో తెలుగుతనం ఉట్టిపడేలా సంక్రాంతి ముగ్గులు గొబ్బెమ్మలు, భోగిమంట, హరిదాసులు, గంగిరెడ్లు, బుడబుక్కలాట, తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సంక్రాంతి సంబంధించిన పిండి వంటలు కూడా ఇక్కడ ప్రదర్శింపబడతాయని ఎమ్మెల్యే నెహ్రూ తెలియజేశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కే శ్రీనివాస్, ఎస్సై రఘునాథరావు, నాలుగు మండలాల ఎంపీడీవోలు, ఏపీవోలు, స్వర్ణాంధ్ర టీం సభ్యులు, ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## జంబూకేశ్వర జలలింగం పాతాళశంబు మురుగన్ ఆలయాలను దర్శించుకున్న తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట (మనసులో మాట) జనవరి 5..** తమిళనాడు రాష్ట్రం లో ప్రముఖ దేవాలయం తిరిచారపల్లి లో జంబూకేశ్వర జల లింగాన్ని,ప్రముఖ సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంపాతాళశంబులో మురుగన్ ఆలయాలను జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ దర్శించుకొన్నారు.ఈ సందర్భంగా ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అయన వెంట జిల్లా పార్టీ సంయుక్త కార్యదర్శి సూరంపాలెం బాలు, గండేపల్లి జనసేన నాయకులు మేడిబోయిన శ్రీను,నల్లల శివ, కిర్లంపూడి జనసేన నాయకులు దాడి చిన బుజ్జి, పాలెం బాబి, ఓంకార్,గట్టుం శ్రీనివాస్, శివ రాజు, గోనేడ రాజు ఇతర జనసేన నాయకులు పాల్గొన్నారు

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



జనసేన పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ మాజీ ఇంఛార్జ్ వరుపుల తమ్మయ్య బాబు

# ఆకస్మిక మృతి

**ఏలేశ్వరం (మనసులో మాట) జనవరి 05..** ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్ , మాజీ ఎంపీపీ, ఏలేశ్వరం మండలం, లింగంపర్తి గ్రామ వాసి అయిన వరుపుల తమ్మయ్య బాబు అకస్మాత్తుగా సోమవారం గుండెపోటుతో మరణించారు. తమ్మయ్య బాబు 2004 నుండి 2009 వరకు ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడుగా సేవలందించారు. అంతేకాకుండా తమ్మయ్య బాబు 2019 సంవత్సరంలో జనసేన పార్టీ తరుపున ఎమ్మెల్యే పదవికి ప్రత్తిపాడు నియోజకవర్గంలో పోటీ చేయడం జరిగింది. నాకు కష్టం వచ్చింది అని తన గుమ్మం తొక్కిన ప్రతి ఒక్కరికి, కులాలు, మతాలు, పార్టీలు అనేవి ఏమీ పట్టించు కోకుండా, ఎట్టి పరిస్థితుల్లోనూ న్యాయం చేస్తాడని ఆయనకు నియోజకవర్గ వ్యాప్తంగా మంచి పేరుంది. ఆయన మరణ వార్త విని ప్రత్తిపాడు నియోజకవర్గ వ్యాప్తంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా ఇటువంటి నాయకుడు మరి ఒకరు లేరని అనేకమంది వ్యాఖ్యానించడం ఈ సందర్భంగా విశేషం.

మొదటిసారిగా 2026 లో ఖేల్ ఇండియా గిరిజన క్రీడలు ఓపెన్ ఏజ్ క్యాటగిరిలో

# జాతీయ స్థాయి గిరిజన స్పోర్ట్స్ పోటీలు

- జిల్లా క్రీడాభివృద్ధి అధికారి వి. సతీష్ కుమార్

కాకినాడ( మనసులో మాట) జనవరి 5ఈ ఏడాది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు, సెంట్రల్ స్కీం పథకములో ట్రైబల్ క్రీడాకారులలో నైపుణ్యమును వెలికి తీసేందుకు మొదటి సారిగా ఖేలో ఇండియా ట్రైబల్ క్రీడలు–2026 పేరున ఓపెన్ ఏజ్ కేటగిరిలో జాతీయ స్థాయి ట్రైబల్ స్పోర్ట్స్ పోటీలు నిర్వహించుటకు జారీ చేసిన ఆదేశములను అనుసరించి ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ, విజయవాడ వారు జిల్లా క్రీడా ప్రాదికార సంస్థ, కాకినాడ జిల్లా, కాకినాడ నందు ఫేజ్–1 రాష్ట్ర స్థాయి ఎంపికలు 8 తేది నాడు ఓపెన్ ఏజ్ కేటగిరిలో పురుషులకు అండ్ మహిళలకు అథ్లటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, వెయిట్ లిఫ్టింగ్, రెజ్లింగ్, హాకి, ఫుట్ బాల్ పోటీలలో ఎంపికలు నిర్వహించు నిమిత్తము ఆదేశములు ఇచ్చారని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి వి సతీష్ కుమార్ ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు . ఈ క్రీడలకు సంబంధించిన వివరాలు ఆయన వివరిస్తూ ట్రైబల్ పురుషులు అండ్ మహిళల క్రీడాకారులకు ఓపెన్ ఏజ్ కేటగిరిలో, 7 క్రీడాంశములలో ఈ క్రీడా ఎంపికలు నిర్వహించబడతయాన్నారు .కావున కాకినాడ జిల్లాలో పై తెలిపిన క్రీడ ఎంపికలలో పాల్గొనుటకు ఆశక్తి గల ఓపెన్ ఏజ్ కేటగిరి ట్రైబల్ పురుషులు,మహిళల క్రీడాకారులు ఆయా క్రీడల ఎక్విప్ మెంట్ తో సహా జిల్లా క్రీడా ప్రాదికార సంస్థ, కాకినాడ జిల్లా, కాకినాడ క్రీడా ప్రాంగణములో 8 వ తేది నాడు ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయవలయును. ఈ ఎంపికలలో ఎంపిక కాబడిన క్రీడాకారులు ఫేజ్–2 మొదటి ఖేలో ఇండియా ట్రైబల్ క్రీడలు–2026 కు పంపబడతారు. ఈ ఎంపికలకు హాజరు కాబడు వారికి ఎటువంటి టి.ఎ అండ్ డి.ఎ. లు ఇవ్వబడవు. ఈ సమాచారము జిల్లా మొత్తము ప్రతీ మారుమూల ప్రాంతము లో చేరు విధముగా ప్రచురుణ చేయగలరు. తప్పనిసరిగా సమర్పించవలసిన పత్రములు రాష్ట్ర ప్రభుత్వము వారిచే జారి చేయబడిన ఎస్.టి. సర్టిఫికేట్ రాష్ట్ర ప్రభుత్వము వారిచే జారి చేయబడిన నివాస దృవీకరణ పత్రము రెండు పాస్ పోర్టు సైజ్ ఫోటోలు ఆధార్ కార్డు నకలు ఇతర వివరములకు సంప్రదించవలసిన వారి మొబైల్ నెం. 9985113210గా ఆయన తెలిపారు.

# పండుగ పూటా పస్తులేనా

- మూడు నెలలుగా జీతాలు లేక పారిశుధ్య కార్మికులు అర్ధాకలి
- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు తాటిపాక మధు
- తక్షణమే వేతనాలు మంజూరు చేయాలని కార్మికుల ధర్నా



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 5:** ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం రాజమండ్రి కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద మంగళవారం నిరసన చేపట్టారు. దీనికి ముఖ్య అతిథిగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు తాటిపాక మధు హాజరయ్యారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ హిందూ సాంప్రదాయ ప్రకారం తెలుగు పండుగలలో అతి పెద్ద పండుగలు భోగి, సంక్రాంతి. పండగ పూట పారిశుధ్య కార్మికుల కుటుంబాలు పస్తులుండే పరిస్థితి. కార్మికులు పండగ చేసుకునేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయి జీతాలు సంక్రాంతి లోపు మంజూరు చేయాలని ఆయన డిమాండు చేశారు. ఈ పండగలకు చంద్రన్న కానుకలు కరువయ్యాయని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు కొత్త బట్టలు, చెప్పులు, కొబ్బరి నూనె తదితర సామాగ్రి అందించే ఆనవాయితీ కరువైందని, తక్షణమే అందించాలని కోరారు. సంక్రాంతి లోపు పారిశుధ్య కార్మికులకు జీతాలు మంజూరు చేయకపోతే మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఆప్కాస్ లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు 60 సంవత్సరాలు పూర్తి కాగానే ఇంటికి పంపుతున్నారని, ఏ విధమైన రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింప చేయడం లేదని, వారి కుటుంబీకులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పర్మినెంట్ ఉద్యోగులకు ఇస్తున్న రాయితీలు అన్నీ వర్తింపచేయాలని కోరారు. రిటైర్మెంట్ అయినా, మృతి చెందిన వారి స్థానంలో సిబ్బంది నియమించలేకపోవడంతో ఆ పనిభారం ఇతర కార్మికులపై పడుతోందని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సిబ్బందిని పెంచాలని, పనిముట్లు కొరత తీర్చాలని కోరారు. మరణించిన కార్మిక కుటుంబాలకు తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. మున్సిపల్ కార్మికుల నివాసాలకు, కార్యాలయానికి స్థలం కేటాయించాలని మధు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు రెడ్డి రమణ, ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ధనాల దుర్గమ్మ, యానిమేటర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కే కనక, అధికార బాడీ నాయకులు బంగారు గిరి, గూడుపు గిరి, వెంకటలక్ష్మి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సంక్రాంతి, వికసిత్ భారత్ జి రామ్ జి పై గ్రామసభ



**ఏలేశ్వరం (మనసులో మాట) జనవరి 5..** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛ సంక్రాంతి పై గ్రామసభ సోమవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వీరంరెడ్డి సత్యరాణి నాగ భార్గవి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు పలువురు నాయకులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం పై మార్పులను అధికారులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును వికసిత్ భారత్ జి రామ్ జి గా మార్చారని తెలిపారు. ఇప్పటి వరకూ 100 రోజుల పని దినాలను 125 రోజులు పెంచారని అన్నారు. వికసిత్ భారత్ జి రామ్ జి కొత్త చట్టం ప్రకారం ఉపాధి కార్మికులకు సకాలంలో వేతనాలు అదేవిధంగా ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టిందని అన్నారు. శక్తి వంతమైన నిరుద్యోగ భృతి ఏర్పాటు, గ్రామ సభ ద్వారా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిశరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తూర్పు లక్ష్మీపురం గ్రామాన్ని చెత్త రహిత సుందర గ్రామంగా తీర్చి దిద్దేందుకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్ వీరాబాబు. ఎంపీటీసీ ఇజ్జనగిరి ప్రసాద్, ఉప సర్పంచ్ బూరెల అప్పారావు, వార్డు సభ్యులు రౌతు శ్రీనివాస్, నైనాలశెట్టి బృహత్, చందక వీరలక్ష్మి, కూటమి నాయకులు వీరంరెడ్డి దొరబాబు, పతివాడ వెంకటేశ్వరరావు, గంగిశెట్టి సత్యనారాయణ, వీరంరెడ్డి మంగాదేవి, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి, ఆశ, వెలుగు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు గుత్తుల సాయి



**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 5:** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ చార్జీలు పెంచకుండా ప్రజలపై భారం మోపకుండా విద్యుత్ చార్జీలు తగ్గించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుంది అని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి అధ్యక్షులు గుత్తుల సాయి సోమవారం విలేకరుల సమావేశంలో అన్నారు..2019 - 2024 లో జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నా అయిదు సంవత్సరాల కాలంలో 38 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై పెనుభారం మోపి వ్యవస్థలను భ్రష్టు పట్టించి వ్యవసాయ రంగాన్ని, విద్యుత్ రంగాన్ని నిరీవర్యం చేసాడని, 2019 2024లో జగనమోహనరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నా కాలంలో 4, 489 కోట్ల రూపాయలు ప్రజలు వద్ద నుండి ట్రూ అప్ చార్జీలు వసూలు చేసి ప్రజలపై భారం మోపడంతో పాటు ఎక్కవ ధరకు విద్యుత్తు కొనుగోలు చేసి కోట్ల ధనం కొల్లగొట్టడని విమర్శించారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు నాయుడు గారు ట్రూఅప్ చార్జీలను రద్దు చేసి, తక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేసి ప్రజలపై భారం పడకుండా యూనిట్పై 13 పైసలు ట్రూ డౌన్ చార్జీలు తగ్గించిన ఘనత చంద్రబాబు నాయుడు గారికే దక్కిందన్నారు. జగనమోహనరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నా కాలంలో ఆక్వా రైతులు దగ్గర నుండి యూనిట్ కి రూ 3.50 వసూలు చేస్తే,చీణూా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆక్వా రైతులకు యూనిట్ రూ 1.50 కి ఇచ్చి రైతులను ఆదుకున్నారు. రెన్యూబుల్ ఎనర్జీని ప్రోత్సహించలనే లక్ష్యంతో రాజ, రా లకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ లు, అందిస్తున్న ప్రభుత్వం చీణూా కూటమి ప్రభుత్వం అని, బీసీ లకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీతో పాటు మరో రూ. 20 వేల రూపాయలు రాయితీపై సోలార్ విధ్యుత్ అందిస్తున్న ఘనత కూడా చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుంది అని గుత్తుల సాయి తెలిపారు.

# మహాత్మా గాంధీ ఉపాధి పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

200 రోజులు పని కల్పించాలి - రోజుకు 600 కూలి ఇవ్వాలి - ఫ్లెక్సీలో గాంధీ ఫోటో లేకపోవడం తీవ్ర అభ్యంతరం




**కాకినాడ (మనసులో మాట )జనవరి 5..** వలసపాకల గ్రామసభలో వినతి పత్రం ఇచ్చిన సిఐటియు నాయకులు...కాకినాడ రూరల్ జనవరి 5: - మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, కొత్త చట్టాన్ని రద్దు చేయాలని, 200 రోజులు పని కల్పించాలని, రోజుకి 600 రూపాయలు కూలి ఇవ్వాలని, వలస పాకల గ్రామంలో ఉన్న డ్రైనేజ్, కల్వర్టు, రోడ్ల సమస్యలు పరిష్కరించాలని గ్రామసభలో రూరల్ ఎంపీడీవో పి. సతీష్ కి సిఐటియు నాయకులు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు కాకినాడ రూరల్ మండల కార్యదర్శి తొట్టిపూడి రాజా మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలు కార్మికులు సంబంధించిన చట్టాలను మార్పు చేస్తూ బడా పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తుందన్నారు. దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నిలుపుదల చేయడం కోసం 2005లో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పేరులో మార్పులతో పాటు పథకం లో కూడా పని హక్కును తీసివేసింది అన్నారు. గత 11 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం నిధులు తగ్గించుకుంటూ వచ్చి నేడు పూర్తిగా పథకాన్ని నెరవేరి చేయడం కోసం 125 రోజులకు పెంచుతున్నామని చూపించి గ్రామీణ పేదల హక్కులను హరించేస్తుంది. కేంద్ర ప్రభుత్వమే 90 శాతం నిధులు కేటాయించి పథకాన్ని అమలు చేసిన రోజుల్లోనే వంద రోజులు పని జరగలేదు. ఈ కొత్త చట్ట ప్రకారం కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వ 40 శాతం నిధులు వాటాతో ఉపాధి హామీ చట్టం అమలు కావాలని చెప్పడం అంటే పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడమే అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో నేటికే అనేక ఆర్థిక ఇబ్బందులతో ఉంటే మరోవైపు ఉపాధిక్కు కూడా నిధులు కేటాయించాలంటే మరింత అప్పుల పాలవడం ఖాయం అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి పథకం పేరు మారిస్తే కాకినాడ రూరల్ గాంధీ ఫొటో లేకుండానే ఫ్లెక్సీలు వేయించడం మరింత బాధాకరం అన్నారు. దేశ స్వతంత్రం కోసం పోరాడిన నాయకుడు, గ్రామ స్వరాజ్యం రావాలని కోరుకున్న వ్యక్తి గాంధీ అన్నారు. వలస పాకల గ్రామంలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు బకాయి జీతం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తారు. గ్రామంలో రోడ్లు వెడల్పు చేయాలని డ్రైనేజీలు, కల్వర్ట్ లు నిర్మించాలని, మంచినీటి సమస్య పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామకృష్ణ, విశ్వనాథ్, శ్రీను, దుర్గాప్రసాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు



సాధారణ న్యాయవాదుల హక్కులను గెలిపించిన రాజారామ్ కు

# అభినందనల వెల్లువ

'అలా' ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్

**రాజమహేంద్రవరం (మనసులో మాట) జనవరి 5:** ప్రశ్నించే న్యాయవాదుల గొంతును నొక్కాలనే కుట్రతో బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే న్యాయవాద అభ్యర్థులు రూ. 1 లక్షా, 25 వేలు దారావత్తు చెల్లించాలి అనే నిబంధనను సీనియర్ న్యాయవాది ఎంవీ రాజారామ్ "ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ (అలా) తరుపున న్యాయ పోరాటం చేసి తన ప్రతిభతో న్యాయవాదుల హక్కును, స్వేచ్ఛను వాజ్యం నెం.. 29216/2025 ద్వారా రూ.50 వేలు రుసుము చెల్లుంచుటకు న్యాయవాదులకు అనుకూలంగా సోమవారం న్యాయమూర్తుల ఆదేశాల మేరకు విజయం సాధించారు. సీనియర్ న్యాయవాది ఎంవీ రాజారామ్ కు ప్రతి జిల్లా నుండి న్యాయవాదులు అభినందనలు తెలిపారు. రాజమహేంద్రవరం నుండి బార్ కౌన్సిల్ మెంబెర్ గా పోటీ చేస్తున్న డీవీవీ త్రినాద్, విజయనగరం న్యాయవాది పీ భాగ్యరాణి, రాజమండ్రి నుండి మరో న్యాయవాది ఏవీఎల్ నరసింహారావు, విశాఖపట్నం నుండి దాడి మమతా వర్మ, జగన్నాద సూర్య ప్రభావతి, తణుకు నుండి ఓఎన్ కృష్ణ, గుంటూరు నుండి అవధానుల హరి, విజయవాడ నుండి ఆళ్ళ శ్రీహరి, తిరుపతి నుండి ఉడుం స్వాతి, కడప నుండి మల్లిఖార్జున రావు, కాకినాడ నుండి కట్టా ప్రతాప్ కుమార్, ముమ్మిడివరం నుండి బొండా వెంకట సుబ్రహ్మణ్యశ్వరరావు, అమలాపురం నుండి మనోజ్ వంటి ఎందరో న్యాయవాదులు రాష్ట్రం నలుమూలల నుండి రాజారామ్ కు ఫోన్ ల ద్వారా అభినందనలు తెలియజేసిన వారిలో వున్నారని మేడా తెలిపారు. ఈ విజయం న్యాయవాదుల విజయంగా భావించాలన్నారు. బార్ కౌన్సిల్ ఎన్నికల్లో రాజారామ్ ను అత్యధిక మెజార్టీ తో గెలిపించుకుంటే న్యాయవాదులకు మరిన్ని విజయాలు దరికి చేరుస్తారని , న్యాయవాదుల భద్రత, సంక్షేమం, అభివృద్ధి రాజారామ్ తోనే సాధ్యం అన్నారు. ఈ విషయాన్ని న్యాయవాదులు అంతా గుర్తించి రాజారామ్ విజయానికి యావత్ ఆంధ్ర రాష్ట్ర న్యాయవాదులంతా కృషి చేయాలని "ఆలా" ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

అరవై వసంతాల వేడుకను

# జయప్రదం చేయండి



**జగ్గంపేట (మనసులో మాట) జనవరి 5..** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో యేలేటి పెదవేరన్న మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 60 వసంతాల వేడుక ను విజయవంతం చేయాలని పులి ప్రసాద్ అన్నారు జనవరి 11వ తేదీన హైస్కూల్లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని స్కూల్ ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులను అందరినీ ఒక వేదిక మీదకి తీసుకురావడం జరుగుతుందని దీనికోసం వివిధ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలియజేసారు. ఆర్గనైజేషన్ కమిటీ చైర్మన్ గా యేలేటి రవిబాబు నియమించగా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ గా వేమగిరి రాజు, వత్సవాయి రవిబాబు చంద్రమౌళి చిట్టిబాబు,పిట్ట సుగుణ రావు, దంగేటి శ్రీనివాస్,ముత్యాల దుర్గారావు, ఊడ రఘుకుమార్, కొండేపూడి మల్లేశ్వరరావు,ముసిరెడ్డి శ్రీనివాసరావు, అల్లం నానాజీ, సలహా కమిటీ సుంకర సీతారామయ్య,కంటే రామారావు,ముసిరెడ్డి నాగేశ్వరరావు, యేలేటి బాబీ, పులి ప్రసాద్, బిక్కిన వెంకట్రావు, లంక సత్తిబాబు, ప్రచార కమిటీ సుంకర కృష్ణ, తాతపూడి సురేష్, కాకరపల్లి కామేశ్వరరావు, అరేంజ్మెంట్ కమిటీ పోలినటి యజ్ఞాశాస్త్రి, పుల్లా చలపతి, మరికొంత మందిని వివిధ కమిటీలలో నియమించారని పులి ప్రసాద్ అన్నారు.

# మధురస్మృతులను నెమరు వేసుకుంటూ.. ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**యానాం (మనసులో మాట), జనవరి 05:** వారంతా ఎక్కడెక్కడో స్థిరపడ్డారు. ఉద్యోగ, వ్యాపార రీత్యా దూర ప్రాంతాలలో ఉన్నారు. అయితే వారి బ్యాలం గుర్తుకు వచ్చి వారంతా కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. అనుకున్న తడవుగానే ఎక్కడెక్కడ ఉన్నవారందరినీ ఒక చోటకు చేరి ఆనాటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. యానాం మహాత్మా గాంధీ బాలుర ఉన్నత పాఠశాలలో 1982- 83వ సంవత్సరంలో టెన్త్ చదివిన పూర్వ విద్యార్థులందరూ యానంలో కలుసుకుని సరదాగా గడిపారు. వారి కలయికకు గుర్తుండిపోయేలా ఒక పేద కుటుంబానికి సుమారు మూడు నెలలకు సరిపడే నిత్యవసరసరుకులు అందించి ఆర్థిక సహాయాన్ని కూడా జేసి మానవత్వం చాటారు. ఒరేయ్ ఏంచేస్తున్నావు. ఎక్కడ ఉంటున్నావు. పిల్లలు ఎంతమంది, ఏం చదువుతున్నారు అంటూ ఒకరికొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటూ ఆనంద డోలికల్లో మునిగి తేలారు. చిన్ననాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా పాఠశాలలో వేసిన వేషాలను తలచుకుని ఆనంద పరవసులయ్యారు. రోజంతా ఆట పాటలతో, ఆనందంగా గడిపారు.



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## రైతు సోదరులందరికీ జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్ విజ్ఞప్తి

**కాకినాడ (మనసులో మాట) జనవరి 5..** రైతుల శ్రేయస్సు దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం పాత పాసు పుస్తకముల స్థానము లో ప్రభుత్వ రాజముద్రతో నూతనంగా అందుబాటులోకి తెచ్చిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని కాకినాడ ఇంచార్జి జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు.కావున జిల్లాలోని రైతులు అందరూ తమ పాసు పుస్తకాలు తమ గ్రామ రెవిన్యూ అధికారి వద్ద నుండి పొందవలసినదిగా ఆయన కోరారు. రైతులు తమ ఆధార్ కార్డ్ మరియు పాత పాసు పుస్తకము తీసుకొని వెంటనే తమ గ్రామ రెవిన్యూ అధికారిని సంప్రదించలని పేర్కొన్నారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణను అడ్డుకున్న అధికారులు



**అయినవిల్లి (మనసులో మాట) జనవరి 5 :** అయినవిల్లి మండలం కే జగన్నాధపురం లో గ్రామానికి చెందిన ఒక వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారని గ్రామస్తులు గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదు మేరకు అయినవిల్లి తహసిల్దార్ విద్యాపతి ఎస్సై జ్యోతి డ్రైనేజీ అధికారులు స్థానిక పంచాయతీ సిబ్బంది ఆదివారం ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిశీలించారు. అయితే నిర్మాణాలు చేస్తున్న భూమి ప్రభుత్వ భూమిగా వారి గుర్తించి వెంటనే కట్టడాలను నిలుపుదల చేసి ఆక్రమణకు సంబంధించిన భూమిలో ఎర్రజెండాల పాతి ఆ స్థలంలో ఏ విధమైన కట్టడాలు చేపట్టకుండా స్థానిక రెవెన్యూ సిబ్బందిని అధికారులు కాపలా పెట్టారు. ప్రభుత్వ భూమి ఆక్రములను అడ్డుకున్న మండల అధికారులను పీ గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణకు గ్రామస్తులు కూటమి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

### బోరుబావిలో డ్రిల్లింగ్ పనులు నిర్వహిస్తుండగా

## గ్యాస్ లీక్ అయింది

**- జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**



**అమలాపురం (మనసులో మాట) జనవరి 5..** మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలో ఓఎన్జిసి బోరుబావి నుండి మధ్యాహ్నం 12: 20 గంట లకు డ్రిల్లింగ్ జరుగుతున్న సందర్భంలో ఆకస్మికంగా బోరుబావి నుండి గ్యాస్ వ్యాపించి ఆ ప్రాంతమంతా కమ్మి వేసిందని తదుపరి 12:40 గంటలకు మంటలు వ్యాపించినట్లు ఓఎన్జిసి సిబ్బంది తెలిపారని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. ఈ బోరు బావి ఇన్సులేటెడ్ బోరు బావని 30 నుంచి 40 మిలియన్ టన్నుల నిక్షేపాలు నిల్వలు ఉన్నట్లుగా అధికారులు విశ్లేషించారన్నారు. ఈ బోరు బావి 1993లో ఓఎ న్జిసి వారు 2024 లో డీప్ ఇండస్ట్రీస్ వారికి అద్దెకి ఇచ్చినట్లు తెలిపారు. వారు డ్రిల్లింగ్ చేస్తుండగా ఈ సంఘటన జరిగిందని ఆయన వెల్లడించారు. ఓఎన్జిసి అధికారులు గ్యాస్ బావి వద్ద పరిస్థితిలను విశ్లేషించి చుట్టుపక్కల ఒక కిలోమీటరు పరిధిలో ఎవరు నివాసాలు లేకుండా చూడాలని ప్రభుత్వ యంత్రాంగం ప్రజలను ఖాళీ చేయించారన్నారు. అదేవిధంగా రెండు పాఠశాలలకు సెలవులు ప్రకటించామని ఈ బోరుబావి నుండి మంటలు సుమారు 20 మీటర్లు ఎత్తున 25 మీటర్లు వెడల్పుతో ఎగిసిపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. 200 మీటర్ల దూరంలో ఉన్న ప్రధాన పంట కాలువ నుండి మంటలను అదుపు చేసేందుకు నీటి సదుపాయం కల్పించినట్లువఆయన తెలిపారు. ఓఎన్జిసి అధికారులు ఈ ప్రాంత బ్లోఅవుట్ స్థితి గతులను విశ్లేషించడం జరిగిందని వారు మంట ల వ్యాప్తిని అరికడుతూ అదుపు చేసేందుకు కావలసిన ఎక్విప్మెంట్ ను సిద్ధం చేసుకుంటున్నారని ప్రభు త్వ పరంగా కూడా సహాయ సహకారాలు అందించడాని కి సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు. మరో 24 గంటల్లో ఈ బోరు బావి నుండి బ్లో అ వుట్ గ్యాస్ మంటల పరిస్థితి నియంత్రణపై స్పష్టత రానున్నదన్నారు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గంటి హరీష్ మాధుర్ ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ జిల్లా పోలీస్ సూపరింటెం డెంట్ రాహుల్ మీనా ఆర్డీవో కే మాధవి స్థానిక ప్రజాప్రతినిధులు తది తరులు పాల్గొన్నారు.

# 'కూటమి' ప్రభుత్వంలో అంతా అపచారమే

- హిందూ సనాతన ధర్మాన్ని పరిరక్షించండి..
- దేవాలయాలపై దాడులు, అసాంఘిక కార్యక్రమాలు చేసే వాళ్లను కఠినంగా శిక్షించాలి
- ఓటు చోరీ, క్రెడిట్ చోరీ మానండి
- భోగాపురం విమానాశ్రయం సాధించిన ఘనత కేవలం జగన్ కి మాత్రమే దక్కుతుంది..
- పాత్రికేయుల సమావేశంలో మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 5:** హిందూ దేవాలయాలపై అనేక ఘోరాలు, దాడులు జరుగుతున్నా 'కూటమి' ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంటోందో అర్థం కావడం లేదని, ఇంతకన్నా సిగ్గుచేటు మరొకటి లేదని మాజీ ఎంపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, ఆ పార్టీ సిటీ కోఆర్డినేటర్ మార్గాని భరత్ రామ్ వ్యాఖ్యానించారు. సోమవారం నగరంలోని వీఎల్ పురం మార్గాని ఎస్టేట్ లోగల వైసీపీ నగర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కూటమి ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు, రాష్ట్రంలో పవిత్ర దేవాలయాలపై జరుగుతున్న దాడులను ప్రస్తావిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హిందువులకు దేవాలయాలు ఎంతో పవిత్రమైనవని, కొన్ని వేల సంవత్సరాల క్రితం నిర్మించబడిన అనేక దేవాలయాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. వీటిని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం పైన ఉంటుందన్నారు. కలియుగ క్షేత్రమైన తిరుపతిలో గోవిందరాజుల స్వామివారి గుడి గోపురం పైన ఎక్కి ఒక ఉన్మాది చేసిన రాద్ధాంతం, మనం ఎంతో గౌరవంతో భక్తితో దేవాలయంలోకి చెప్పులు లేకుండా ప్రవేశిస్తాము అలాంటిది ఈ ఉన్మాది తన పాదాల కింద పవిత్ర దేవాలయాన్ని తొక్కుతూ చేసిన ఘాతుకం క్షమించరాని నేరమని భరత్ మండిపడ్డారు. అలాగే దక్షిణ కాశీగా పిలవబడే ద్రాక్షారామ ఆలయంలో శివలింగం ధ్వంసం చేసిన వ్యక్తి సాక్షాత్తు తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యుని సొంత తమ్ముడే అని తెలిసిందన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే, కృష్ణ పుష్కరాలలో 44 దేవాలయాల ధ్వంసం, గోదావరి పుష్కరాలలో 28 మంది తొక్కిసలాటలో దుర్మరణం, రాజమండ్రి సిటీ లో సుబ్రహ్మణ్య స్వామి వారి విగ్రహం చేతులు విరగగొట్టడం ఇలాంటి దారుణాలు కోకోల్లలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏమి చేస్తోంది, ఇన్ని అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుంటే.. ఉప ముఖ్యమంత్రి, సనాతినని పదేపదే చెప్పుకునే పవన్ కళ్యాణ్ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. కూటమి భాగస్వామ్య పార్టీ బీజేపీ ప్రభుత్వం, విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్, ఆర్ఎస్ఎస్ నోరు మెదపరు, ఇంక ఎవరు కాపాడతారు హిందూ ధర్మాన్ని అని సూటిగా ప్రశ్నించారు. రాజమహేంద్రవరంలో తీవ్ర వాతావరణ కాలుష్యం..“మనం ప్రతి రోజు ఢిల్లీలో వాతావరణ కాలుష్యం ఎక్కువ.. అక్కడ చాలా దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయి.. అని మాట్లాడుకుంటూ ఉంటాం కానీ.. మన రాజమహేంద్రవరం నగరంలో వాతావరణ కాలుష్యం చాలా తీవ్రంగా ఉందన్నారు. అత్యంత ప్రమాదకరంగా మారే పరిస్థితిలో మన నగరం ఉందన్నారు. 2021 లో దేశంలో కాలుష్యం లేని నగరాలలో మన రాజమండ్రి సిటీ 6 వ స్థానంలో ఉండేదని“ భరత్ గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే తమ పబ్లిసిటీ పిచ్చితో లోకేష్ పర్యటన సమయంలో నగరంలో ఫ్లెక్సీలు ఏర్పాటుకు డివైడర్ లోని మొక్కలను పెకిలించడం, పూసలతో గుచ్చడం ఎంత ఆటవిక సంస్కృతి అని ధ్వజమెత్తారు. తాను ఎంపీ గా ఉన్న సమయంలో నేషనల్ హై వే మీద రాజానగరం నుండి కడియం వరకు సుమారు 3,500 మొక్కలను నాటించడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే నగరంలో గోతులు పూడ్చడం, 2,300 గోతులు పూడ్చాను, గోతులు లేని నగరంగా తీర్చి దిద్దుతాను అనడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. గుంతలలో వేసే గ్రావెల్ మీద వాహనాలు వెల్లడం వలన రేగిన దుమ్ము..తీవ్ర కాలుష్యానికి మరొక కారణమని భరత్ అభిప్రాయపడ్డారు. అలాగే సిటీ లోని పేపర్ మిల్లు యాజమాన్యంతో చర్చించి కాలుష్య నియంత్రణకు వారు తీసుకుంటున్న చర్యలను కూడా పరిశీలిస్తామని భరత్ తెలిపారు.కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యలు హాస్యాస్పదం..భోగాపురం విమానాశ్రయానికి శంకుస్థాపన 2023వ సంవత్సరంలో చేసింది అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి..అయితే ఇప్పుడు ఇదంతా చేసింది చంద్రబాబునాయుడని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అనడం హాస్యాస్పదంగా ఉందని భరత్ వ్యాఖ్యానించారు. అప్పటి కేంద్ర మంత్రి నితిన్ ఘట్కరి స్వయంగా చెప్పడం జరిగింది.. ఈ విమానాశ్రయం శంకుస్థాపన ఘనత వైఎస్ జగన్ దే అని, అలాగే ఈ ఎయిర్ పోర్ట్ కి సీ పోర్ట్ కి అనుసంధానంగా 55 కిలో మీటర్ల పొడవునా సిక్స్ లేన్ రోడ్డుకి సుమారు రూ.6,300 కోట్లు శాంక్షన్ చేయమని అడగడం జరిగిందన్నారు. దీనికి ముఖ్య కారకులు కేవలం వైఎస్ జగన్ మాత్రమే అన్నారు. అలాగే జీఎంఆర్ అధినేత గ్రంధి మల్లికార్జున కూడా స్వయంగా తెలపడం జరిగిందన్నారు. రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ హైదరాబాద్ శంకుస్థాపన ప్రారంభోత్సవం చేసింది స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, అలాగే భోగాపురం ఎయిర్ పోర్ట్ శంకుస్థాపన చేసింది వైఎస్ జగన్ అని చెప్పారు. దేవుడి దయవల్ల పూర్తి చేసి మరల వైఎస్ జగన్ ప్రారంభోత్సవం చేయాలని మల్లికార్జున తెలపడం జరిగిందన్నారు. ఓట్ చోరీ..క్రెడిట్ చోరీ..కూటమి ప్రభుత్వం 'ఓట్ చోరీ క్రెడిట్ చోరీ'.. దీని మీదే పరిపాలన సాగుతోందని భరత్ ఆరోపించారు. ఈ సమావేశంలో భరత్ తో పాటు మాజీ ఎమ్మెల్యే, రుడా మాజీ చైర్మన్ రౌతు సూర్యప్రకాశ రావు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్‌లో 146, రెవెన్యూ క్లినిక్‌లో 141 అర్జీలు స్వీకరణ

**- జిల్లా కలెక్టర్ (పూర్తి అదనపు బాధ్యతలు) వై మేఘా స్వరూప్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 5:** కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ లో 146, రెవెన్యూ క్లినిక్ లో 141 అర్జీలు స్వీకరించబడినట్లు జిల్లా కలెక్టర్ (పూర్తి అదనపు బాధ్యతలు) వై మేఘా స్వరూప్ తెలిపారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను హేతుబద్ధతతో పరిశీలించి, సమస్యలు తిరిగి ఓపెన్ కాకుండా సమగ్ర పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పరిష్కరించిన అర్జీలపై అర్జీదారుల సంతృప్తి స్థాయిని ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయ సేకరణ చేయడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. పరిష్కారం సాధ్యమైన అర్జీలు తిరిగి ఓపెన్ కావడం వల్ల ప్రజల్లో అసంతృప్తి ఏర్పడుతోందని, పరిష్కారం కాని అంశాల విషయంలో స్పష్టమైన కారణాలను అర్జీదారులకు తెలియజేయడం అధికారుల బాధ్యతని తెలిపారు. పరిష్కారం లభించిన ప్రతి అర్జీకి సంబంధించి అర్జీదారుతో ఫొటో తీసి అప్ లోడ్ చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. అలాగే కాలపరిమితి పాటించడం, శాఖల మధ్య సమన్వయం, ఫీల్డ్ స్థాయిలో పరిశీలన, డాక్యుమెంటేషన్ పక్కాగా ఉండేలా మరికొన్ని ముఖ్య సూచనలు కూడా అధికారులకు చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ క్లినిక్‌లో స్వీకరించిన 141 దరఖాస్తుల్లో హక్కుల రికార్డు (ఆర్ఓఆర్) 27, 22(ఏ) నుండి తొలగింపు - 20, రీ-సర్వే ఫిర్యాదులు- 17, ఇతర అంశాలు -17, అసైన్‌మెంట్‌లు - 16, భూసేకరణపై ఫిర్యాదులు- 8, రీసర్వే (ఎస్ఎస్ఎల్ఆర్) -7, ఆక్రమణలు, సాధారణ సర్వే- 4, భూసేకరణ సమస్యలు- 4, నమోదు సేవలు - 3, జీఎస్డబ్ల్యూఎస్, మీ సేవా (ఆదాయం) -2 తదితర విభాగాలుగా నమోదయ్యాయి. అలాగే పీజీఆర్ఎస్‌లో మొత్తం 146 దరఖాస్తుల్లో 134 ఆన్‌లైన్, 12 ఆఫ్‌లైన్ గా స్వీకరించగా, శాఖల వారీగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి-82, హోమ్ -14, మహిళలు- పిల్లలు-వికలాంగులు-సీనియర్ సిటిజన్లు -6, పరిశ్రమలు, వాణిజ్యం-5గా అధికంగా ఉండగా, మిగిలిన శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు ఉమ్మడిగా నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామమూర్తి, సీపీఓ ఎల్ అప్పలకొండ, డీఎస్పీ బీ విద్య, డీఎల్డీవో ఏ స్లివా రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

### ఈ నెల 9 వ తేది న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

# పిఠాపురం పర్యటనకు పకడ్బంది ఏర్పాట్లు..

**సంక్రాంతి సంబరాలు సక్రమ నిర్వహణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి..**

**జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్**



**కాకినాడ (మనసులో మాట) జనవరి 5...** సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ నెల 09న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం పర్యటన సందర్భంగా ఇటువంటి లోటుపాట్లు లేకుండా పగడ్బంధిగా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. పిఠాపురంలో ఈనెల 09 నుంచి 11 వరకు జరగనున్న సంక్రాంతి సంబరాలు నిర్వహణ, ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను సోమవారం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్.. రెవెన్యూ, పోలీస్, టూరిజం, మున్సిపాలిటీ, పాడా, ఇతర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. పిఠాపురం ఆర్ఆర్బీహెచ్ఆర్ జూనియర్ కళాశాల మైదానంలో ఉన్న హెలిప్యాడ్, పాత బస్టాండ్ వద్ద ఉన్న మున్సిపల్ పాఠశాల ఆవరణంలో జరుగుతున్న సంక్రాంతి సంబరాల ఏర్పాటులను, పరిశీలించారు. సభా వేదిక, స్టాల్స్ ఏర్పాట్లు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ. పిఠాపురంలో ఈనెల 09 నుంచి 11 వరకు నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలు ఏర్పాట్లు వేగవంతం చేయాలన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ నెల 9 వ తేది న రాష్ట్ర ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం రానున్నారని ఆయన తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా ఎటువంటి లోటు పట్లు లేకుండా అధికారులు పగడ్బంధిగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని కోరారు. ఓబీసీ పాఠశాలలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా సాంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. సాధారణ ప్రజలకు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ అధికారులు పటిష్ట బందోబస్తు నిర్వహించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆయన వెంట ఏ ఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాసు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఇన్చార్జి కమిషనర్, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, పాడా పీడీ ఎ.శ్రీనివాసరావు, సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ ఆర్వీ ఎస్.రామచంద్రరావు, ఏఈఐఈ సీ.బాబురావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కానిస్టేబుల్ బాలరాజును సత్కరించిన ఎస్సై టి రామకృష్ణ

**కోటనందూరు (మనసులో మాట) జనవరి 5..** సాధారణ బదిలీలలో భాగంగా కోటనందూరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన కానిస్టేబుల్ బాలరాజు ఏలేశ్వరం పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయిన సందర్భంగా, కోటనందూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ టీ. రామ కృష్ణ మరియు తోటి పోలీసు సిబ్బంది సదరు కానిస్టేబుల్‌ను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, కోటనందూరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన సమయంలో కానిస్టేబుల్ బాలరాజు విధి నిబద్ధతతో, క్రమశిక్షణతో పనిచేశారని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఏలేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ప్రజల సేవలో నిబద్ధతతో విధులు నిర్వహించాలని శుభాకాంక్షలు తెలిపారు. కోటనందూరు పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీలను

## నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

**- జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్**



**కాకినాడ( మనసులో మాట) జనవరి 5..** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక జిల్లాస్థాయి కార్యక్రమంలో ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్, సీపీవో పీ. త్రినాథ్, జీజీహెచ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎన్. శ్రీధర్, డీఎంహెచ్ఓ డా.జె.నరసింహనాయక్, ఐసీడీఎస్ పీడీ శ్రీలక్ష్మి, డీఆర్డీఏ పీడీ జి.శ్రీనివాస రావు తదితర అధికారుల కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఇన్చార్జి కలెక్టర్.. అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డు లలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం వంటి అంశాలపై మొత్తం -441 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. వివిధ శాఖల్లో నమోదు అయిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అర్జీలకు నాణ్యమైన పరిష్కరం అందించాలన్నారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల స్థితిని తెలుసుకోవాడానికి 1100 నెంబరుకి నేరుగా ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి హాజరు కాలేని అర్జిదారులు, తమ యొక్క అర్జీలను వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.రెవెన్యూ క్లినిక్ కు 134 అర్జీలు. రెవిన్యూ అంశాల పరిష్కారం నిమిత్తం సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రెవిన్యూ క్లినిక్ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ డీఆర్వో వెంకటరావు, పెద్దాపురం ఆర్డీవో కె.శ్రీరమణితో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ రెవెన్యూ అంశాలపై 134 అర్జీలు అందాయని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెకటరావు తెలిపారు. అనంతరం పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలలో అందిన అర్జీల పరిష్కార పురోగతిని డీఆర్వో వెంకటరావు అధికారులతో సమీక్షించారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల తహాశీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోటనందూరు మండలంలో ప్రత్యేక గ్రామసభలు




కోటనందూరు (మనసులో మాట) జనవరి 5 కోటనందూరు మండలంలోని గ్రామపంచాయతీలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించబడ్డాయి. ఈ సభలో ఆయా గ్రామాల నాయకులు పంచాయితీ అధికారులు ప్రత్యేక గ్రామసభలలో భారత్ రోజ్గార్ మరియు ఆదివిక మిషన్, అలాగే గ్రామీణ జీవనోపాధి నూతన చట్టం అమలు గురించి ప్రజలకు వివరించారు.మండలంలోని మొత్తం 17 గ్రామపంచాయతీలలో ఈరోజు ప్రత్యేక గ్రామసభలు నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. వెంకటనారాయణ కోటనందూరు గ్రామంలో జరిగిన ప్రత్యేక గ్రామసభకు హాజరయ్యారు.గ్రామసభలో ఆయన అనేక ముఖ్యమైన అంశాలపై ప్రసంగించారు. ముఖ్యంగా, ఇప్పటివరకు ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా కూలీలకు లభిస్తున్న 100 రోజుల పనిని 125 రోజుల వరకు పెంచినట్లు ఆయన వివరించారు. ఈ నిర్ణయం ద్వారా గ్రామీణ కార్మికులకు మరింత ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని తెలిపారు.



వెనిజులాలో అమెరికా చేపడుతున్న

# చర్యలపై భారత్ తీవ్ర ఆందోళన

## కాకినాడ జిల్లా బిజెపి పూర్వ అధ్యక్షుడు చిలుకూరు రామ్ కుమార్

కాకినాడ (మనసులో మాట) జనవరి 5 మాదకద్రవ్యాలు అక్రమ రవాణా వంటి ఆరోపణలతో సర్వ స్వతంత్ర దేశమేనా వెనిజులా పై దాడి జరిపి ఆ దేశ అధ్యక్షుడిని అమెరికా తన దేశానికి తరలించకపోవడం ఎంత మాత్రం ఆమోదియోగం కాదని భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా పూర్వ అధ్యక్షుడు చిలుకూరు రామ్ కుమార్ అన్నారు . మాదక దవ్యాల అక్రమ రవాణా సాకును ప్రపంచ దేశాలకు చూపించి భారీగా చమురు నిల్వలు ఉన్న వెనిజులాను అమెరికా చేజెక్కించుకున్నట్లు కనిపిస్తోందని రామ్ కుమార్ ఆరోపించారు భారత ప్రభుత్వం ఇప్పటికే ఈ సంఘటన మీద ఆందోళన ప్రకటించిందని, అమెరికా పాల్పడిన ఈ దుందుడుకు చర్య తో ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఆందోళనలో ఉన్నాయని, 1939లో నాజీ సేనలు పోలాండ్ మీద దాడి జరిపి ఆక్రమించినప్పుడు రెండో ప్రపంచ యుద్ధం సంభవించిందని, నేడు వెనిజులా మీద దాడి జరిపి ఆ దేశ అధ్యక్షుడిని అమెరికా తన దేశానికి తరలించకపోవడం ఏ పరిస్థితులకు దారితీస్తుందో అనే ఆందోళన ప్రపంచ దేశాల్లో ఉందని ఆయన అన్నారు. నిరంతరం ఏదో దేశం మీద ఆర్థిక ఆంక్షలు విధిస్తూ అమెరికా నేడు అనేక దేశాలను బెదిరించడం తోపాటు కయ్యానికి కాలు దువ్వుతోందని సర్వ స్వతంత్ర సార్వభౌమాధికారం ఉన్న దేశాల మీద అమెరికా తీసుకుంటున్న మిలట్రీ చర్యలు పట్ల యునైటెడ్ నేషన్స్ సెక్యూరిటీ కౌన్సిల్ వంటి సంస్థలు మౌనం వహించటం మరింత ఆందోళన కలిగిస్తుందని ఆయన అన్నారు. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల మధ్య ఘర్షణ వాతావరణం ఉందని ఇజ్రాయిల్ ఇరాన్ సిరియాల మధ్య, రష్యా ఉక్రెయిన్ ల మధ్య, చైనా-తైవాన్ ల మధ్య, భారత్ పాకిస్తాన్ ల మధ్య ఉన్న ఉద్రిక్త వాతావరణం కి తోడు నేడు అమెరికా వెనిజులా పై చేసిన దాడి ఏ పరిస్థితులకు దారితీస్తుందో అని ఆందోళన సర్వత్ర వ్యక్తం అవుతుందని ఆయన అన్నారు.

## సారా విక్రయాలు చేస్తున్నాడంటూ కుల పెద్దల బహిష్కరణ

## ఆత్మహత్యకు పాల్పడుతున్నామంటూ బాధితులు వీడియో



**ఏలూరు జిల్లా ముసునూరు జనవరి 5 (మనసులో మాట)** ముసునూరు మండలం లోపూడి గ్రామంలో ఓ కుటుంబంపై విధించిన కుల బహిష్కరణ వ్యవహారం తీవ్ర కలకలం రేపింది. సారా విక్రయాలు నిలిపివేయాలని, లేదంటే రూ.లక్ష జరిమానా చెల్లించాలని కుల పెద్దలు ఆదేశించగా.. వాటిని ఖాతరు చేయలేదనే కారణంతో ఆ వ్యక్తితోపాటు అతని కుటుంబాన్ని సమాజం నుంచి వెలివేశారు. దీనికి మనస్తాపం చెందిన ఆ కుటుంబం ఆత్మహత్యకు పాల్పడుతున్నామని సెల్ఫీ వీడియో విడుదల చేయడం సంచలనంగా మారింది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన బోట్ల కనకరావు సారా విక్రయాలు చేస్తుండగా, ఎక్సైజ్ అధికారులు అతనిపై కేసు నమోదు చేసి జైలుకు పంపారు. ఇటీవలే జైలు నుంచి విడుదలైన కనకరావుపై పది రోజుల క్రితం కుల పెద్దలు పంచాయితీ పెట్టి, ఇకపై సారా విక్రయాలు మానేయాలని, లేదంటే రూ.లక్ష జరిమానా విధిస్తామని హెచ్చరించారు. జరిమానా చెల్లించకపోతే కుల బహిష్కరణ తప్పదని స్పష్టం చేశారు. ఈ ఆదేశాలను కనకరావు బేఖాతరు చేయడంతో ఆగ్రహించిన కుల పెద్దలు అతనితో పాటు అతని కుటుంబ సభ్యులను మోకాళ్లపై నిలబెట్టి కుల బహిష్కరణ విధించారు. ఈ నెల 3న గ్రామంలోని సామాజిక వర్గీయుల ఇళ్లకు వెళ్లిన కుల పెద్దలు, ఆ కుటుంబాన్ని వెలివేశామని, ఎవరూ వారితో మాట్లాడకూడదని హెచ్చరించినట్లు సమాచారం. ఈ అవమానంతో తీవ్ర మనస్తాపానికి గురైన కనకరావు తన భార్య, ఇద్దరు కుమారులతో కలిసి పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నామని చెబుతూ ఆదివారం సెల్ఫీ వీడియో విడుదల చేశారు. తమ పరిస్థితికి కుల పెద్దలు సుదగాని రాంబాబు, చలమాల వెంకటేశ్వరరావు, ఆరేపల్లి నాగేశ్వరరావు, వీరంకి గంగరాజు, పంది శ్రీనివాసరావు, తాళం శ్రీరాములు కారణమని వీడియోలో పేర్కొన్నారు. ప్రస్తుతం బాధిత కుటుంబం గ్రామంలో కనిపించకపోవడంతో ఆందోళన నెలకొంది. బాధితుడి తండ్రి బోట్ల నాగయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, పలువురు కుల పెద్దలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబ ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ఉచిత కంటి, ఆరోగ్య పరీక్షలుడి టి వో ఆర్ సురేష్



కాకినాడ (మనసులో మాట)జనవరి 5.. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం మండపేటలోని ది మండపేట లారీ ఓనర్స్ కల్చరల్ అసోసియేషన్ ప్రాంగణంలో గోదావరి ఐ నేత్రాలయము మరియు సుబ్బారాయుడు మెమోరియల్ హాస్పిటల్ వైద్య బృందాల సహకారంతో ఉచిత కంటి పరీక్షలు, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా వాహనచాలకులు కంటి చూపు సరిగా లేకుండా వాహనాలు నడపడం ప్రమాదాలకు దారితీస్తుందని, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహాతో మాత్రమే వాహనాలు నడపాలని, ప్రయాణ సమయంలో మద్యం సేవించరాదని, వేగ నియంత్రణ పాటించాలని, సీట్‌బెల్ట్ మరియు హెల్మెట్ తప్పని సరిగా వినియోగించాలని తెలిపారు. అలసటగా ఉన్నప్పుడు వాహనం నడపకుండా విరామం తీసుకోవడం కూడా రోడ్డు భద్రతకు అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా లారీ అసోసియేషన్ డ్రైవర్లు మరియు ఆటో యూనియన్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు, ఉచిత రక్తపోటు పరీక్షలు నిర్వహించగా, దాదాపు 100 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్‌తో పాటు వైద్య అధికారులు, వైద్యులు, అసోసియేషన్ సభ్యులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సిహెచ్. సంపత్ కుమార్, ఎం. రవికుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు బి. ఉమా మహేశ్వర రావు, జి. ప్రణీత్ కుమార్, జి. రాధికా దేవి, కె. చైతన్య సుమ, పి.వి.వి.డి. సాయి కుమార్, అలాగే వైద్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకంతో ఉపాధికి గ్యారంటీ

## రైతులకు రాజముద్రతో పాసు పుస్తకాలు పంపిణీ - ఎమ్మెల్యే బండారు



కొత్తపేట టమనసులో మాట )జనవరి 5.. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొత్త రూపును తీసుకువచ్చి నేటి పరిస్థితులకు అనుగుణంగా అందరికీ మేలు కలిగే విధంగా వికసిత్ భారత్ జిరామ్ జీ పథకం రూపుదిద్దుకుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. దీనితో ఉపాధికి మరింత గ్యారంటీ రాబోతోందని ఎమ్మెల్యే బండారు అన్నారు. కొత్తపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 125 రోజుల వేతన ఉపాధి హామీ తో పాటు నీటి భద్రత, రైతాంగానికి మేలు చేసేవిధంగా వికసిత్ భారత్ జీరామ్ జీ ఉండబోతుందని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ఆస్తులు ఏర్పాటు చేసే విధంగా, మౌలిక సదుపాయాల కోసం, రహదారుల అనుసంధానం కోసం, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాల గదుల నిర్మాణం, పారిశుద్ధ్య నిర్వహణ కోసం ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు. గతంలో 100 రోజులు ఉన్న పనిదినాల సంఖ్య నేడు 125 రోజులకు పెరగడం, వ్యవసాయ పనులకు ఆటంకం లేకుండా 60 రోజులు వ్యవసాయ పనుల సమయంలో విరామం ఉంటుందన్నారు. మిగిలిన రోజుల్లో 125 రోజులు ఉపాధిహామీ గ్యారంటీ లభించడం పేదప్రజలకు మేలు చేసేవిధంగా ఉందని తెలియజేశారు. జీవనోపాధి పెంచడం కూడా ఈ పథకంలో భాగం అన్నారు. కొత్తపేట అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. రూ.5లక్షలతో గవర్నమెంట్ హాస్పటల్ లో షెడ్ నిర్మించామని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం నిర్మాణానికి రూ.1.87కోట్లకు అంచనాలు రూపొందించి ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖా మంత్రులకు పంపడం జరిగిందన్నారు. వీఆర్వో ఆఫీసు సమీపంలో రెండు బస్ షెల్టర్లు ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ ఆఫీస్ తీసుకురావడం జరిగిందన్నారు. ఎక్సైజ్ కార్యాలయం బ్యాంక్ కాలనీకి షిఫ్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయం కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏనుగు మహల్ లో డ్రైన్లు, రహదారులు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కైలాసభూమి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. రూ.3 కోట్లతో నిర్మించనున్న కమ్మిరెడ్డి పాలెం - వాడపాలెం రహదారి పనులు త్వరలోనే మొదలుపెడతామన్నారు. వాడపాలెం పెదపేట రహదారి తారు రోడ్డుగా మార్చడానికి నిధులు మంజూరు చేయించానని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా రైతులకు పాసు పుస్తకాలు అందజేశారు. గత ప్రభుత్వ హయంలో జరిగిన అనేక రెవెన్యూ తప్పిదాలను సరిదిద్ది రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు అందివ్వడం జరుగుతుందన్నారు. ఇంకా రైతులకు కొన్ని సమస్యలు మిగిలి ఉన్నాయని వాటిని పరిష్కరించాల్సి ఉందన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం రెవెన్యూ శాఖలో అనేక మార్పులు చేయడం జరిగిందని, 17 అధికారాలు డీ సెంట్రలైజ్ చేయడం జరిగిందన్నారు. పరిసరాలు బాగుండాలంటే అందరూ పారిశుద్ధ్య కార్మికులకు సహకారం అందించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ని చెత్త రహిత రాష్ట్రంగా, కొత్తపేట చెత్త రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. మన ఇల్లు ఎంత బాగున్నా, మన వీధులు, గ్రామాలు, పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే మనం అనారోగ్యం పాలవడం గ్యారంటీ అన్నారు. అందుకే అందరూ పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 125 రోజుల పని కల్పనే లక్ష్యం ప్రభుత్వ పథకాలపై

# ప్రజలకు అవగాహన అవసరం

## - గ్రామ సచివాలయాలలో గ్రామ సభలు ఎంపీడీవో జే. రాంబాబు



కాజులూరు మనసులో మాట జనవరి 5.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల వరకు సమర్థవంతంగా చేరాలంటే అవగాహన ఎంతో అవసరమని ఈ లక్ష్యంతోనే 125 రోజుల పని కల్పన కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందనీ ఎంపీడీవో జి రాంబాబు తెలిపారు. సోమవారం మండలంలోని అన్ని సచివాలయంలో 125 రోజుల పని లక్ష్యంగా ఉపాధి కూలీలకు ,ప్రజలకు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు , డిప్యూటీ ఎంపీడీవోలు చక్రపాణిరావు , సత్యనారాయణమూర్తి ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించడమే కాకుండా, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం కూడా ప్రధాన ఉద్దేశంగా ఉందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామస్థాయిలో సేవలు ప్రజలకు దగ్గరయ్యాయనీ ఈ క్రమంలో గ్రామ సచివాలయాల్లో నిర్వహించే గ్రామ సభలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు .గ్రామ సభల ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాల వివరాలు, అర్హతలు, దరఖాస్తు విధానం వంటి విషయాలను స్పష్టంగా తెలియజేసరు .ఎంపీడీవో జే. రాంబాబు గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ గ్రామ సభలు ప్రజల్లో మంచి స్పందన పొందుతున్నాయి. 125 రోజుల పని కల్పన కార్యక్రమం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి లభిస్తోందనీ గ్రామీణ యువత, కూలీలు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. పనితో పాటు ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగించడం వల్ల ప్రజలు తమ హక్కుల గురించి తెలుసుకునే అవకాశం లభిస్తోందన్నారు ఇది గ్రామాల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతోం దన్నారు. గ్రామ సభల్లోప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను పూర్తిగా తెలుసుకుని అర్హులైన వారు తప్పకుండా లబ్ధి పొందాలని సూచించారు. గ్రామాభివృద్ధి అధికారుల సహకారంతో పథకాల అమలు పారదర్శకంగా జరుగుతోందని తెలిపారు. 125 రోజుల పని కల్పన కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక భద్రతను కల్పించడమే కాకుండా, ప్రజల్లో ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందిస్తోందన్నారు. గ్రామ సచివాలయాల్లో నిర్వహించే గ్రామ సభలు ఈ లక్ష్యాన్ని సాధించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయనీ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగితే గ్రామాల అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందనీ తెలిపారు. గద్యంలో ఏపీఎం డి .రాము , ఎపిఓ వెంకటలక్ష్మి, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది ,పంచాయతీ కార్యదర్శులు ,సర్పంచులు ,ఎంపీటీసీ సభ్యులు, ఉపాధి హామీ క్షేత్ర సిబ్బంది , ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## యువత సోషల్ మీడియా వల్ల సమయాన్ని

# వృధా చేస్తున్నారని ఇది బాధాకరం




ఏలూరు, జనవరి 05 (మనసులో మాట) రాష్ట్రన్యాయ సేవాధికారసంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఈ రోజు నుండి 12వ తేదీ వరకు "యువజన అవగాహన సదస్సులు" నిర్వహిస్తున్నామని అందులో భాగంగా సోమవారం స్థానిక సత్రంపాడులోని ఆదిత్య డిగ్రీకాలేజీ నందు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించామని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు అన్నారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు మాట్లాడుతూ నేటి యువత సోషల్ మీడియా వల్ల సమయాన్ని వృధా చేస్తున్నారని, సమయం డబ్బుకన్నా ఎంతో విలువైనదని విద్యార్థులు క్రమశిక్షణతో దేశ భవిష్యత్తుకు కృషి చెయ్యాలని సూచించారు. అలాగే నేటి సమాజంలో ర్యాగింగు, మాదకద్రవ్యాలు వినియోగం పెరిగిందని ఇటువంటి దురాచారాలను అరికట్టడంలో విద్యార్థులు సహకారం చాలా అవసరమని సూచించారు. యువత మంచి భవిష్యత్తు ఇవ్వడానికి ఎన్నో చట్టాలను తయారు చెయ్యడం జరిగిందని, ప్రతి వ్యక్తి చట్టానికి లోబడి జీవించాలని కోరారు. చట్టాన్ని అతిక్రమించడమే నేరముగా పరిగణిస్తామని కావున విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. నేటి సమాజంలో తరచుగా బాల్య వివాహాలు నిర్వహిస్తున్నారని వీటిని అరికట్టడానికి విద్యార్థులు సంబంధిత అధికారులకు సహకరించాలని సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన, షెడ్యూల్ కులాలు, తెగలు, బాలబాలికలకు, వృద్ధులకు, ప్రకృతి వైపరీత్యాల సంభవించినప్పుడు, మహిళలకు ఉచిత న్యాయ సహాయాన్ని న్యాయ సేవాధికార సంస్థలు అందించడం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవసరమైన వారు దగ్గర్లోని న్యాయ సేవాధికార సంస్థలను కాని 15100 ద్వారా అన్ని సంప్రదించాలని సూచించారు.



# బ్లో అవుట్ మంటలు అదుపు చేయడానికి ఇరుసుమండ చేరుకున్న ఓఎన్జిసి నిపుణులు

**అమలాపురం (మనసులో మాట) జనవరి 5 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమడలో జరిగిన ఓఎన్జిసి బ్లోఅవుట్ మంటలను అదుపు చేయడానికి విజయవాడ, రాజమండ్రి నుండి ఓఎన్జిసి నిపుణులు సాయంత్రం ఏడు గంటలకు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి ఓఎన్జిసి నిపుణులతో మంటలు అదుపు చేయడానికి తీసుకోవలసిన చర్యలు పట్ల చర్చించారు. వీరంతా బ్లోఅవుట్ ప్రాంతాన్ని పరిశీలిస్తే గాని ఏమైంది చెప్పలేమని ప్రస్తుతం మంటలు అదుపు చేసే పనిలో నిపుణులు నిమగ్నమైయ్యారు. మలికిపురం మండలంలో జరిగిన సంఘటన నుండి ఎంపీ హరీష్ బాలయోగి ఆ ప్రాంతంలో అధికారులతో బాధితులకు సహాయ సహకారాలకు చర్యలు తీసుకుంటున్నారు.


# 9న మండపేట రానున్న సీఎం

## - క్షేత్ర స్థాయి పరిశీలన చేసిన ఆర్డీవో కృష్ణ నాయక్




రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 5:పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 9న మండపేట నియోజకవర్గంలో నిర్వహించనున్న కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్ కృష్ణ నాయక్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వర రావు క్షేత్ర స్థాయిలో పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ ఈ నెల 9న ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా స్థానిక శాసన సభ్యుడితో కలిసి రాయవరం, చెల్లూరు గ్రామాల్లో సీఎం సభ ఏర్పాటు కోసం సభా స్థలం, హెలిప్యాడ్ తదితర ఏర్పాట్లపై పరిశీలన చేశామన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కార్యక్రమాల సలహాదారు పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలన నిర్వహించి, తుది స్థల నిర్ధారణ చేయనున్నట్లు ఆర్డీవో తెలిపారు.

# మాజీ కేంద్రమంత్రి పల్లంరాజు ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులకు సన్మానం



**కాకినాడ (మనసులో మాట) జనవరి 5..** కాకినాడ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు ఘనంగా సన్మానం కార్యక్రమం సూర్య కళామందిర్ వేదిక వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మాజీ కేంద్ర మంత్రి ఎం ఎం పల్లం రాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ తిరుపతి దేవస్థానం చైర్మన్ కనుమూరి బాపిరాజు హాజరైనారు. ప్రత్తిపాడు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కందిమల్ల సోమరాజు కి పల్లం రాజు , బాపిరాజు చేతుల మీదుగా ఈ యొక్క సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాదేపల్లి సత్యానంద రావు ప్రత్తిపాడు నియోజవర్గం నుండి పిసిసి సభ్యులు జిల్లా ఉపాధ్యక్షులు. ధరణాలకోట శ్రీను మండల కన్వీనర్ కొప్పన కోటేశ్వరరావు ఎస్సీ సెల్ అధ్యక్షులు మొయ్యేటి సూర్య ప్రకాష్ డి.చక్రం తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పిల్లలకు పౌష్టికాహారం బుక్స్ స్టేషనరీ బిర్యాని పంపిణీ




**అనపర్తి (మనసులో మాట) జనవరి 5:** అనపర్తి కి చెందిన సత్తి గంగి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా, రైజింగ్ హ్యాండ్స ఫర్ హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో, అనపర్తి భవిత సెంటర్ లో దివ్యాంగుల పిల్లలకు బిర్యాని, పుస్తకాలు స్టేషనరీ, పౌష్టికాహారం రొట్టెలు, రస్కులు, పాలు, బిస్కెట్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ నల్లమిల్లి ఆది రెడ్డి, మాస్టర్ సత్యనారాయణ తదితరులు పాలుగున్నారు.




## పిఠాపురంలో యువకుడి అనుమానాస్పద మృతి!



**పిఠాపురం, ( మనసులో మాట) జనవరి 5:** పిఠాపురం పట్టణంలోని స్థానిక పశువుల సంత ఆవరణలో సోమవారం రాత్రి చోటుచేసుకున్న ఘటన స్థానికంగా కలకలం రేపింది. పట్టణానికి చెందిన ముత్యాల మదన్ కళ్యాణ్ (22) అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు.వివరాల్లోకి వెళ్తే.. పశువుల సంత ఆవరణలో నిర్మాణంలో ఉన్న మున్సిపల్ భవనం వద్ద రాత్రి 10 గంటల ప్రాంతంలో ఓ యువకుడు పడి ఉండటాన్ని అక్కడి వాచ్‌మెన్ గమనించారు. వెంటనే సమీపంలోని కాలనీలో నివసించే మదన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అపస్మారక స్థితిలో ఉన్న మదన్ కళ్యాణ్‌ను కుటుంబ సభ్యులు హుటాహుటిన ఒక వాహనంలో పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే మదన్ కళ్యాణ్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.యువకుడి మరణంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుడి తండ్రి లోవరాజు ఇచ్చిన అనుమాన స్పద ఫిర్యాదు మేరకు పిఠాపురం పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇది హత్యా లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భద్రపరిచారు. చేతికి వచ్చిన కొడుకు అకాల మరణం చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## బి పి ఎస్,ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతిపై సమీక్ష



**పిఠాపురం, ( మనసులో మాట) జనవరి 5:** పిఠాపురం పురపాలక సంఘం కార్యాలయాన్ని రాజమహేంద్రవరం రీజినల్ డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ జి సుబ్బారావు సోమవారం సందర్శించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పట్టణ ప్రణాళిక విభాగంలోని పలు కీలక ఫైళ్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలో పెండింగ్‌లో ఉన్న బి.పి.ఎస్ ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి దరఖాస్తును వెనువెంటనే క్లియర్ చేసి, పురపాలక సంఘ ఆదాయానికి గండి పడకుండా చూడాలని సూచించారు.అనంతరం పిఠాపురం పట్టణ మాస్టర్ ప్లాన్ అమలు తీరుపై అధికారులతో చర్చించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పట్టణ విస్తరణ, రహదారుల అభివృద్ధి ఉండాలని, మాస్టర్ ప్లాన్ నిబంధనలను అతిక్రమించి చేపట్టే నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పిఠాపురం టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వల్లిప్రియ పాల్గొని, పట్టణ ప్రణాళిక విభాగం చేపడుతున్న పనులను, సాధించిన పురోగతిని ఆర్డీటీపీ వారికి వివరించారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా తమ విభాగం పనిచేస్తోందని వల్లి ప్రియ తెలిపారు. భవన ఖాళీ స్థల యజమానులంతా ఎల్ఆర్ఎస్ బిపిఎస్ సేవలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి సంక్రాంతికి ముగ్గుల పోటీలు నిర్వహిస్తాం

**- మహిళలను ఉత్సాహ పరుస్తాం - సంస్కృతి... సాంప్రదాయాలకు విలువ ఇస్తాం**

**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ - 4వ రోజు ఉత్సాహంగా జరిగిన ముగ్గుల పోటీలు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 5:** తాము అధికారంలో ఉన్నా... ప్రతిపక్షంలో ఉన్నా మహిళలను ఉత్సాహ పరిచేందుకు ఏటా సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. తాము, తమ పార్టీ సంస్కృతి... సాంప్రదాయాలకు విలువ ఇస్తుందన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భవానీ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి ముగ్గుల పోటీలు సోమవారం 4వ రోజు ఉత్సాహంగా జరిగాయి. స్థానిక 12, 13, 14, 15, 29, 30 డివిజన్లలో జరిగిన ఈ ముగ్గుల పోటీలకు అధిక సంఖ్యలో మహిళలు వచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయా డివిజన్లలోని ముగ్గులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కేవలం మహిళలను ఉత్సాహ పరిచేందుకే ప్రతి ఏటా తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజల ఆనందం కోసం, సమాజంలో సాంస్కృతిక విలువలను పెంపొందించడమే లక్ష్యం అన్నారు. ఈ సంవత్సరం బహుమతులను మరింత ఆకర్షణీయంగా ఇవ్వడం జరుగుతోందన్నారు. మొదటి బహుమతి డబుల్ కాట్ మంచం (పరుపు, దిండ్లుతో కలిపి), రెండవ బహుమతి త్రీ సీటర్ సోఫా సెట్, మూడవ బహుమతి వార్డ్ రోబ్ (బట్టల బీరువా), 4వ బహుమతి డ్రెస్సింగ్ టేబుల్, 5వ బహుమతిగా రెండు చెయిర్లు ఇస్తున్నట్టు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రకటించారు. 42 డివిజన్లలో ఎంపిక చేసిన విజేతలకు బహుమతులను జనవరి 10న పుష్కర్ ఘాట్‌లో సంక్రాంతి సంబరాల నడుమ ఘనంగా అందజేస్తామన్నారు. మహిళలకు ప్రోత్సాహం ఇవ్వడం, మన సంప్రదాయ ఆచారాలను కొనసాగించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమన్నారు. మహిళల భద్రత కోసం ప్రవేశపెట్టిన "మహిళా రక్షక్" కార్యక్రమం నగరంలో మంచి ఫలితాలు ఇస్తోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. అనుమానాస్పద వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడమే ఈ మహిళా రక్షక్ లక్ష్యమని తెలిపారు. ఇటీవల న్యూ ఇయర్ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడం ప్రజల చైతన్యానికి నిదర్శనమని చెప్పారు. "ప్రజల భాగస్వామ్యంతో రాజమహేంద్రవరం నగరం అభివృద్ధి దిశగా వేగంగా సాగుతోందన్నారు. స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ఈ క్రమంలో శుభ సూచకం" అని అభిప్రాయపడ్డారు. ముగ్గులు, పండుగలు, సాంప్రదాయ కార్యక్రమాల ద్వారా నగరానికి సాంస్కృతిక గౌరవం పెరుగుతుందని తెలిపారు. నగర అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలతో పనులు జరుగుతున్నాయని, బ్లేడ్, గంజాయిపై కఠిన చర్యలు తీసుకొని నియంత్రించినట్లు తెలిపారు. ప్రజల భద్రత తమ బాధ్యతగా తీసుకున్నామని, అవసరమైతే రౌడీ షీట్‌లు కూడా ఓపెన్ చేస్తున్నామని చెప్పారు. కాగా ఆయా డివిజన్లలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. కోడి పందాలు, గొబ్బెమ్మలు, హరి దాసులు, భోగి మంటలతో సంక్రాంతి శోభను ముందే తీసుకువచ్చారు. ఆయా కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# అత్యవసర సేవలపై వైసిపి దుష్ప్రచారం తగదు

**- 108, 104 వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వైసిపి**

**- కూటమి అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే గాడిలో అంబులెన్స్ వ్యవస్థ**

**- అత్తిలి ఏఎంసీ చైర్మన్ దాసం ప్రసాద్ వెల్లడి - తణుకులో అంబులెన్సుల పనితీరును పరిశీలించిన జనసేన నేతలు**



**తణుకు జనవరి 5 (మనసులో మాట)..** ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలుస్తున్న 108, 104 అంబులెన్స్ వ్యవస్థపై ప్రతిపక్ష వైఎస్ఆర్సిపి నాయకులు దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని అత్తిలి మార్కెట్ కమిటీ చైర్మన్ దాసం ప్రసాద్ మండిపడ్డారు. ఇటీవల శిథిలావస్థకు చేరిన అంబులెన్స్ ఫోటోలను చూపిస్తూ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తణుకు జిల్లా ప్రభుత్వ కేంద్ర ఆసుపత్రికి రోగులను తరలిస్తున్న 108 అంబులెన్సు వాహనాలను పరిశీలించి వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దాసం ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఆసుపత్రుల్లో, రోడ్ల పైన సుమారు 300 వరకు అంబులెన్సులు నిరుపయోగంగా ఉన్నాయని అప్పుడు ఎవరు ప్రశ్నించని నేతలు ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. అంబులెన్సుల నిర్వహణలో అనుభవం కూడా లేని అస్మదీయ కంపెనీ అరబిందోకు ఏడేళ్ల పాటు 104, 108 వాహనాల టెండర్లను అప్పగించడం మర్చిపోయారా అని ప్రశ్నించారు. అత్యవసర సేవల విషయంలో వైసీపీ చేసిన విధ్వంసాన్ని పూర్తిగా సరి చేయడానికి ఐదేళ్ళు కూడా సరిపోవని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది నరకాలంలోనే వ్యవస్థ గాడిలో పెట్టిందని చెప్పారు. పనికిరాని అంబులెన్స్ వాహనాలు మరమ్మత్తులు చేసి, అవసరమైన చోట కొత్త వాహనాలను కూటమి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చిందని పేర్కొన్నారు. తణుకు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణకు 70 వేల పైగా మెజారిటీ ఇచ్చి ప్రజలు ఇచ్చిన అధికారాన్ని తేలికగా తీసుకోకుండా ప్రతి ప్రాణాన్ని కాపాడే బాధ్యతను నాయకులు కార్యకర్తలు తీసుకున్నామని అన్నారు. కూటమిని ఆశీర్వదించి అధికారాన్ని అప్పగించిన ప్రజల రుణాన్ని నిజాయితీగా పూర్తిస్థాయిలో తీర్చుకుంటామని ఈ సందర్భంగా చెప్పారు. సాక్షితో పాటు మరికొన్ని పత్రికలు శిథిలమైన ఫోటోలను చూపిస్తూ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. 108, 104 అత్యవసర వాహనాలు ఇప్పుడు సజావుగా సమర్థవంతంగా సమయానికి సంఘటన స్థలానికి చేరుకునే విధంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా దూసుకెళుతోందని చెప్పారు. ఇప్పటికైనా దుష్ప్రచారాన్ని వైసీపీ నాయకులు మానుకోవాలని హితవు పలికారు. తణుకు పట్టణం, తణుకు మండలం, ఇరగవరం జనసేన పార్టీ అధ్యక్షులు కొమ్మిరెడ్డి శ్రీనివాస్, చిక్కాల వేణు, ఆకేటి కాశి, జనసేన పార్టీ నాయకులు బెజవాడ సూరి, మారిశెట్టి మురళి, కొండేటి విజయ, గారే తులసి, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ సుంకర ప్రసాద్, మొహమాటం సతీష్, నాగేందర్ పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

# పిఠాపురం పర్యటనకు పకడ్బంది ఏర్పాట్లు..

**- సంక్రాంతి సంబరాలు సక్రమ నిర్వహణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి..**

**- జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్**



**పిఠాపురం, ( మనసులో మాట) జనవరి 5 :** సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ నెల 09న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం పర్యటన సందర్భంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా పగడ్బంధిగా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. పిఠాపురంలో ఈనెల 09 నుంచి 11 వరకు జరగనున్న సంక్రాంతి సంబరాలు నిర్వహణ, ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను సోమవారం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్.. రెవెన్యూ, పోలీస్, టూరిజం, మున్సిపాలిటీ, పాడా, ఇతర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. పిఠాపురం ఆర్ఆర్బీహెచ్ఆర్ జూనియర్ కళాశాల మైదానంలో ఉన్న హెలిప్యాడ్, పాత బస్టాండ్ వద్ద ఉన్న మున్సిపల్ పాఠశాల ఆవరణంలో జరుగుతున్న సంక్రాంతి సంబరాల ఏర్పాటులను, పరిశీలించారు. సభా వేదిక, స్టాల్స్ ఏర్పాట్లు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. పిఠాపురంలో ఈనెల 09 నుంచి 11 వరకు నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలు ఏర్పాట్లు వేగవంతం చేయాలన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ నెల 09న గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం రానున్నారని ఆయన తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా ఎటువంటి లోటు పట్లు లేకుండా అధికారులు పగడ్బంధిగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని కోరారు. ఓబీసీ పాఠశాలలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు తెలుగు సంస్కృతిని ప్రతిబింబి ంచేలా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. సాధారణ ప్రజలకు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ అధికారులు పటిష్ట బందోబస్తు నిర్వహించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆయన వెంట ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాసు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి, జెడ్పీ సీఈవో



లక్ష్మణరావు, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఇన్చార్జి కమిషనర్, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, పాడా పీడీ ఎ.శ్రీనివాసరావు, సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ ఆర్వీఎన్.రామచంద్ర రావు, ఏఈఐఈ సీ.బాబురావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాజెక్ట్ విషయమై జిల్లా అధికారిని కలిసిన నాయకులు

**పల్నాడు, జనవరి 5,(మనసులో మాట):** పల్నాడు ప్రజల స్వప్నమైన వరికిపూడి శెల ప్రాజెక్టు గురించి పల్నాడు జిల్లా నీటిపారుదల శాఖ అధికారిని సోమవారం కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సహకారంతో ప్రాజెక్టు ముందుకు వెళ్ళే దిశగా ఉందన్నారు. అడవుల అడ్డంకులను తొలగించేయందు అనుమతులు వచ్చాయని, అదేవిధంగా మరికొంత అనుమతులు రావాల్సి ఉందన్నారు. దీనికి సంబంధించిన పనులు జరుగుతున్నాయని, ఈనెల 9వ తేదీన ప్రాజెక్టు సంబంధించిన సమావేశం జరుగుతుంది. దీంతో మరింత సమాచారం రావాల్సి ఉందన్నారు. మా దగ్గర ఏటువంటి పనులు పెండింగ్లో లేవు అన్నారు. పల్నాడు శ్రీను ప్రాజెక్టు సంబంధించిన సమాచార సేకరణ అడిగారు. దానికి సంబంధించిన ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోటా నాయక్, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీనునాయక్, నాయకుల బి.రాంబాబునాయక్‌తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మద్యం ప్రియుల జేబులు కి చిల్లు

**ప్రతి బాటిల్ పై పది రూపాయల అదనపు వసూళ్లు ..**



**పిఠాపురం, ( మనసులో మాట) జనవరి 5 :** పిఠాపురం నియోజకవర్గంలోని ప్రైవేట్ మద్యం దుకాణాల్లో నిబంధనలు గాలికొదిలేసి సాగుతున్న అక్రమ విక్రయాలపై మానవ హక్కుల కౌన్సిల్ డిఫెండర్ ఈగల త్రిమూర్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ అధికారుకి పిజిఆర్ఎస్ కార్యక్రమంలో కలిసి, ఎక్సైజ్ శాఖ పరిధిలో జరుగుతున్న అక్రమాలపై ఆయన లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిఠాపురంలో పలు మద్యం దుకాణాల్లో గత కొంతకాలంగా గరిష్ట చిల్లర ధర కంటే అదనపు రేట్లకు మద్యం విక్రయిస్తున్నారని ఆరోపించారు. వినియోగదారులు బిల్లులు అడిగితే నిరాకరిస్తున్నారని, రేట్లపై ప్రశ్నిస్తే దుకాణదారులు దురుసుగా సమాధానం చెబుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి దుకాణం వద్ద ఎంఆర్పీ ధరల పట్టిక (బోర్డు) ప్రదర్శించాల్సి ఉండగా, ఎక్కడా ఆ దాఖలాలు లేవని ఫిర్యాదులో పేర్కొన్నారు.సామాన్య ప్రజలను దోచుకుంటున్న మద్యం సిండికేట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే ఎక్సైజ్ శాఖ అధికారులతో క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయించి వినియోగదారులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. మానవ హక్కుల కౌన్సిల్ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు

# గోర్స రోడ్డు నిర్మించండి మహాప్రభో

**- చిద్రమైన రహదారితో నిత్యం ప్రయాణించే ప్రయాణికులకు తీవ్ర ఆటంకంగా మారిన ప్రయాణం**

**- సొంత స్థలంలో నిర్మాణాలు చెబట్టిన నిరుపేదలకు తక్షణమే బిల్లులు చెల్లించండి**

**- సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ డిమాండ్**



**పిఠాపురం, (మనసులో మాట) జనవరి 5:** పిఠాపురం నుండి నేమాం పరిధివరకు 12కిలోమీటర్ల రోడ్డు పూర్తిగాశిధిలావస్థలో ఉండడంతో ఆ రహదారి ఆనుకుని యున్న గ్రామప్రజలకుప్రయాణానికి ఇబ్బంది అవుతుందని తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. సొంత స్థలం కలిగి నిర్మాణదశలోఉన్న నిరుపేదలు ప్రభుత్వం సహాయం కోసం ఎదురుచూస్తున్నారని తక్షణమే బిల్లు చెల్లించాలని సోమవారం పాడా కార్యాలయంలో గల ప్రజాసమస్యల ఫిర్యాదుల పరిష్కార వేదికలో సిపిఐ నాయకులు గ్రామాలప్రజానికంతో ఫిర్యాదుచేసారు. ఈసందర్భంగా సిపిఐ పిఠాపురం కార్యదర్శి రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ గతంలో గుంతలు పూడ్చుడానికి బడ్జెట్ కేటాయించి మొక్కు బడికిగుంతలు పూడ్చరని నాలుగునెలల కాలంలో రోడ్డు గుంతలు యధావిధిస్థతికి చేరాయన్నారు. ప్రయాణికులు వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొకుంటన్నారన్నారు బడ్జెట్ కేటాయింపులు హడావుడి కనబడుతుంది గాని రోడ్డు వేసే ఆలోచన చేయడంలేదని మండ్డిపడ్డారు. నెలరోజుల్లో రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే ప్రజలను వాహనదారులను కలుపుకుని ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పేపకాల ప్రసాద్. బత్తిన సూర్యారావు. మెరుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# 9న మండపేట రానున్న సీఎం

**-క్షేత్ర స్థాయి పరిశీలన చేసిన ఆర్డీవో కృష్ణ నాయక్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 5:** పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 9న మండపేట నియోజకవర్గంలో నిర్వహించనున్న కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్ కృష్ణ నాయక్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వర రావు క్షేత్ర స్థాయిలో పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ ఈ నెల 9న ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా స్థానిక శాసన సభ్యుడితో కలిసి రాయవరం, చెల్లూరు గ్రామాల్లో సీఎం సభ ఏర్పాటు కోసం సభా స్థలం, హెలిప్యాడ్ తదితర ఏర్పాట్లపై పరిశీలన చేశామన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కార్యక్రమాల సలహాదారు పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలన నిర్వహించి, తుది స్థల నిర్ధారణ చేయనున్నట్లు ఆర్డీవో తెలిపారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## 18న ఖమ్మంలో ప్రజా ప్రదర్శన,బహిరంగ సభ

# విజయవంతం చేయాలి...

### - సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు...

**తణుకు, జనవరి 5 (మనసులో మాట)** సీపీఐ శతాబ్ధి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈనెల 18 న ఖమ్మం లో జరుగనున్న భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభల్లో పార్టీ, ప్రజా సంఘాల శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపునిచ్చారు.సోమవారం తణుకు వంక సత్యనారాయణ సురాజ్యభవన్లో సీపీఐ శతాబ్ధి ఉత్సవాల ఛలో ఖమ్మం కరపత్రాలను ఆవిష్కరించారు.ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ సీపీఐ శతాబ్ధి ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఖమ్మంలో దేశ వ్యాపితంగా అన్ని రాష్ట్రాల నుంచి విచ్చేసిన లక్షలాది మందితో భారీప్రజా ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు.సీపీఐ వందేళ్ళ ఉద్యమ పోరాట చరిత్ర త్యాగపూరితమన్నారు.దేశ స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో సీపీఐ వీరోచితంగా పోరాడి ఎందరో కమ్యూనిస్టులు ప్రాణాలర్పించారనన్నారు.బ్రిటీష్ ప్రభుత్వం కమ్యూనిస్టులపై అనేక కుట్రకేసులు బనాయించి



సంవత్సరాలు తరబడి జైళ్ళలో వుంచిందన్నారు. స్వాతంత్ర్యానంతరం దేశంలో కార్మికులు, కష్టజీవుల హక్కుల సాధనకు అవిశ్రాంత పోరాటాలు నిర్వహించిందన్నారు. జమిందారీ వ్యవస్థ, రాజాభరణాల రద్దు, భూసంస్కరణల చట్టం అమలు సీపీఐ పోరాట ఫలితమేనన్నారు. పేదలకు ఇళ్ళ స్థలాలు,ఇళ్ళు నిర్మాణం, కూలీ రేట్లు పెంపు,వృద్ధాప్య పెన్షన్ లు, నేడు అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలు,నిర్ణీత పనిగంటలు సీపీఐ పోరాడి సాధించనవేనన్నారు.దోపిడీ, పీడన లేని సమసమాజ స్థాపన లక్ష్యంగా వందేళ్ళుగా భారత శ్రామిక ప్రజల ఆశాదీపంగా సీపీఐ వెలుగొందుతోందన్నారు. సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, సీపీఐ తణుకు ఏరియా కార్యదర్శి సికిలే పుష్పకుమారి మాట్లాడుతూ మతతత్వ పాలనతో ప్రజల మధ్య వైషమ్యాలు, విద్వేషాలు పెంచుతూ రాజ్యాంగాన్ని నీరుగారుస్తూ బిజెపి సాగిస్తున్న నిరంకుశ, నియతృత్వ పాలనకు వ్యతిరేకంగా మతసామరస్యం,లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణకు సీపీఐ నిర్విరామంగా పోరాడుతుందన్నారు. ఖమ్మంలో ఈనెల 18 న జరుగుతున్న సీపీఐ శతాబ్ధి వేడుకల్లో శ్రమజీవులు అధికసంఖ్యలో పాల్గొని ప్రజా ప్రదర్శన, బహిరంగ సభలు విజయవంతం చేయాలన్నారు. సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు మందుల ముత్తయ్య, గంద్రాపు శ్రీను, కొంబత్తుల రవికుమార్, మార్లపూడి బర్న, బోడపాటి నారాయణ, గెద్దాడ అన్నపూర్ణ,గూడెల్లి వసంత, అర్జీ శివపార్వతి, సిర్రా వాణి, మందుల మంగమ్మ, కంకిపాటి రమణ, గూడెల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామపంచాయతీ కార్యక్రమం

**నిడదవోలు జనవరి 5( మనసులో మాట)..** నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కొత్తపల్లి అగ్రహారం గ్రామంలో రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామపంచాయతీలు కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో ఎన్ఆర్ఈజీఎస్ పేరు మార్పు మరియు పని దినములు 100 నుంచి 125 కి పెంచడం గ్రామంలో రోడ్ల పక్కన చెత్త వంటివి లేకుండా ప్రతిరోజు రోడ్లను తుడిచి పారిశుధ్యం వంటి కార్యక్రమాలు చేపట్టాలని గ్రామసభ తీర్మానించడం అయినది ప్రజలు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి పారిశుధ్య కార్మికుని బండిలో వెయ్యాలని రోడ్ల పక్కన వేయవద్దని గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు వివరించడమైనది ఈ కార్యక్రమంలో ఉప మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరెడ్డి గ్రామ సర్పంచ్ బండారు వెంకటరమణ నిడదవోలు నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు అబ్బిశెట్టి సత్తిరాజు గ్రామ టిడిపి అధ్యక్షులు బర్రె దొరస్వామి గ్రామ అభివృద్ధి అధికారి భాను కుమార్ మరియు గ్రామ ప్రజలు కూటమి నాయకులు గ్రామ పాల్గొన్నారు.

## అండగా నిలిచిన దాతలకు వాకర్స్ యోగా అండ్ లాఫింగ్ క్లబ్

# కృతజ్ఞతా సత్కారం

### - వృద్ధులకు పించన్ల పంపిణీ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 5:** వాకర్స్ యోగా అండ్ లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థకు 15 వసంతాల కాలగమనంలో ఆండగా నిలిచిన దాతలకు కృతజ్ఞతాపూర్వకంగా చిరు సత్కారం చేశారు. అలాగే వృద్ధులకు పించన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఎస్కేవీటీ డిగ్రీ కాలేజీ ఆనంద్ గార్డెన్స్ లో క్లబ్ అధ్యక్షుడు శనపతి సత్తిబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన లాలాచెరువు శ్రీ బాలాజీ టైర్స్ అధినేత జీఎన్కే రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త తమనంపూడి రామిరెడ్డి, మెయిన్ రోడ్డు- తాడితోట ఎస్ఎస్ మాల్ అధినేత బీఎన్ డీబీఎస్ సింగ్, విశిష్ట అతిథులుగా ఎం శ్రీనివాసరావు, వీ బాబ్జి రామకృష్ణ, సూరపురెడ్డి తాతారావు, దుబ్బిరెడ్డి చిన వెంకట్రావు, ఎండీ రెహమాన్ ఖాన్ లను క్లబ్ సెక్రటరీ గుబ్బల గంగా



భవాని వేదికపైకి ఆహ్వానించి సభకు పరిచయం చేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి నిర్విరామంగా వృద్ధులకు పించన్లు, విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని, ఈ సంస్థ ద్వారా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా జరగడానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని సభకు తెలియజేశారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా వృద్ధులు ఒక్కొక్కరికి రూ.500లు చొప్పున 80 మందికి రూ.42,500లు అందజేశారు. భేరి రత్నాంబ కుమార్తె భేరి భారతి వృద్ధ మహిళలకు చీరలు, సంయుక్త కార్యదర్శి రొక్కం అప్పారావు వృద్ధులకు అల్పాహారం అందజేశారు. క్లబ్ సభ్యుడు పీ శ్రీనివాసరావు వృద్ధులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొట్లూరి రామబ్రహ్మం, మావూరి రామకృష్ణ, బొల్లా సత్తిబాబు, రొక్కం గోపాలరావు, శీలం రామకృష్ణ, లంకే శ్రీదేవి, భేరి వరుణ్, భేరి భారతి, ఉప్పులూరి కాశీ విశ్వనాథం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆద్యంతం క్లబ్ వ్యవస్థాపకుడు పామర్తి గోపాలరావు ఆధ్వర్యంలో కొనసాగింది.

## రాష్ట్ర మంత్రులతో తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాదాకృష్ణ భేటీ

- మంత్రులు జనార్ధన్‌రెడ్డి, అచ్చెన్నాయుడులను కలిసిన ఎమ్మెల్యే ఆరిమిల్లి రాదాకృష్ణ
- అభివృద్ధి పనులపై చర్చించిన ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ




తణుకు..జనవరి 05..(మనసులో మాట) రాష్ట్ర మంత్రులతో తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సోమవారం భేటీ అయ్యారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఆర్అండ్బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని కలిసి ఎమ్మెల్యే రాధాకృష్ణ తణుకు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడిని కలిసి ఎమ్మెల్యే రాధాకృష్ణ తణుకు నియోజకవర్గానికి సంబంధించి రానున్న రోజుల్లో యూరియా అవసరాలు, వ్యవసాయ యాంత్రీకరణ వంటి అంశాలపై మంత్రితో ఎమ్మెల్యే రాధాకృష్ణ చర్చించారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి..

### తర్వాతే సంక్రాంతి వేడుకలు జరపండి

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను సిపిఐ నేతల డిమాండ్

పిఠాపురం, ( మనసులో మాట) జనవరి 5:రాబోయే సంక్రాంతి పండుగ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గానికి విచ్చేస్తున్న పిఠాపురం శాసనసభ్యుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముందుగా పేద ప్రజల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం పిఠాపురంలోని 24వ వార్డులో 'సిపిఐ వార్డు వార్డు పర్యటన ' కార్యక్రమంలో భాగంగా భారీ సంతకాల సేకరణ చేపట్టారు.ఈ సందర్భంగా సాకా రామకృష్ణ మాట్లాడుతూ, పేదవాడి ఇళ్ల స్థలాల సమస్యను గాలికి వదిలేసి ఎన్ని సంబరాలు చేసినా అవి వృధా అని విమర్శించారు. పట్టణంలో ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్న బాధితుల



కోసం ఇప్పటికే వందలాది ఎకరాల భూమిని సేకరించడం జరిగిందని, ఆ స్థలాలను తక్షణమే లబ్ధిదారులకు అప్పగించాలని కోరారు. సంక్రాంతి సంబరాలకు వస్తున్న ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ స్వయంగా ఆ భూములను పరిశీలించి, అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలు పరిష్కరించకుండా కేవలం వేడుకలు జరుపుకోవడం వల్ల పేదలకు ఎలాంటి ఉపయోగం ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పండు, షేక్ అబ్దుల్, నాగబాబు, చంటి పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొని సంతకాల సేకరణకు మద్దతు తెలిపారు.

## త్యాగరాజ ఆరాధన ఉత్సవాలలో బ్రహ్మశ్రీ పసర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మచే

# ప్రవచనాలు



**అనపర్తి (మనసులో మాట) జనవరి 5:** శ్రీ శారద సంగీత కళా సమితి అనపర్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 27వ శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలు, స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో నాలుగో రోజు సోమవారం కార్యక్రమంగా, నిన్నటి కార్యక్రమానికి కొనసాగింపుగా ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది.కార్యక్రమానికి ముందుగా సౌజన్య కర్త అమ్మిరెడ్డి ఆయిల్స్ అధినేత శ్రీ సబ్బెళ్ళ అమ్మిరెడ్డి, ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్ అధినేత సత్తిసుబ్బారెడ్డి , బ్రహ్మశ్రీ పసర్లపాటి శ్రీనివాస బంగారయ్యశర్మ జ్యోతిప్రదీపనం కావించారు. నిన్నటి కార్యక్రమానికి కొనసాగింపుగా ఆర్షవిద్యాతపస్వి బ్రహ్మశ్రీ పసర్లపాటి శ్రీనివాస బంగారయ్యశర్మ ద్వారా "ఆదిశంకరులు - శ్రీ శృంగేరి శారదా పీఠ వైభవం" అనే అంశం మీద అత్యద్భుతమైన ఆధ్యాత్మిక ప్రవచనం జరిగినది. ఈ ప్రవచనంలో ఆది శంకరులు మార్గనిర్దేశం చేసినట్టు ప్రస్తుత కాలంలో ధర్మ పరిరక్షణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఉద్బోధించారు .ఈ కార్యక్రమం అమ్మిరెడ్డి ఆయిల్స్ అధినేత సబ్బెళ్ళ అమ్మిరెడ్డి సౌజన్యంతో నిర్వహించుకోవడం జరిగింది.కార్యక్రమానంతరం సౌజన్య కర్త అమ్మిరెడ్డి ఆయిల్స్ అధినేత సబ్బెళ్ళ అమ్మిరెడ్డి, ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్ అధినేత సత్తిసుబ్బారెడ్డి, బ్రహ్మశ్రీ శ్రీనివాస బంగారయ్యశర్మ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తమలంపూడి చినఆదిరెడ్డి, సమితి సభ్యులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# పిఠాపురం రైల్వే స్టేషన్‌లో ఘోరం

### రైలు ఢీకొని గుర్తుతెలియని వృద్ధుడు మృతి....

పిఠాపురం, (మనసులో మాట) జనవరి 5 : పిఠాపురం రైల్వే స్టేషన్ పరిధిలో సోమవారం జరిగిన ఒక విషాద సంఘటనలో సుమారు 65 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తుతెలియని వృద్ధుడు రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. పిఠాపురం రైల్వే స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వృద్ధుడిని గుర్తుతెలియని రైలు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన శరీరం ఛిద్రమై, ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. మృతదేహం వద్ద ఎటువంటి గుర్తింపు ఆధారాలు లభించలేదు. సమాచారం అందుకున్న సామర్లకోట రైల్వే పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి, మృతుడి వివరాలు, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి ఆచూకీ తెలిసినవారు సామర్లకోట రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
మంగళవారం 6 జనవరి 2026


# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన పరిటాల శ్రీరామ్



ధర్మవరం జనవరి 5 (మనసులో మాట) వైయస్సార్ సిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బెదిరింపులు, దౌర్జన్యాలతో పెట్టుబడులు రాకుండా చేశారని.. ఇప్పుడు అధికారం పోయాక కూడా అదే దోరణితో వ్యవహరిస్తున్నారని వైసీపీ అధినేత జగన్ పై ధర్మవరం తెదేపా ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ విమర్శలు చేశారు. ధర్మవరం పార్టీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. తాడిమర్రి, ధర్మవరం, బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాలకు చెందిన 33మంది లబ్ధిదారులకు 12లక్షల 90 వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలు, గ్రామాల ముఖ్య నాయకుల పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు శ్రీరామ్ తోపాటు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున సాయం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. పేద వర్గాలను దృష్టిలో ఉంచుకుని.. మెడికల్ కళాశాలల నిర్మాణాన్ని వేగవంతంగా చేయాలని పీపీపీ మోడల్లో చేపడితే దాన్ని జగన్ రెడ్డి అడ్డుకుంటున్నారన్నారు. టెండర్ల ప్రక్రియలో పాల్గొంటే అరెస్టులు చేస్తామని బెదిరిస్తున్నారన్నారు. ఇప్పటికే ప్రజలు 11సీట్లకు పరిమితం చేశారని.. రానున్న రోజుల్లో అవి కూడా లేకుండా చేస్తారని శ్రీరామ్ స్పష్టం చేశారు.



## రావులపాలెంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే పై బలిజ సంఘం నాయకుడు ఫైర్

**పలమనేరు జనవరి 5 (మనసులో మాట) :** రాష్ట్ర కాపునాడు నాయకుడు డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రావులపాలెం వైసిపి మాజీ ఎమ్మెల్యే శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని స్థాపించే క్రమంలో అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి నీచ రాజకీయాలు చేయకూడదని హితవు పలికారు. ఒకప్పుడు ఎన్టీఆర్ విగ్రహాన్ని, వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని స్థాపించే క్రమంలో తాము అన్ని విధాలుగా సహాయ సహకారాలు చేపట్టామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అదేవిధంగా నీ దిగజారుడుతనానికి ఇది నిదర్శనమని తెలిపారు. శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్దకు వచ్చి క్షమాపణలు చెప్పేంతవరకు నీ వెంట బలిజ సంఘం పయనిస్తుందన్నారు. తాను అన్ని కులస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ అందరిని కలుపుకొని వెళతానని తెలిపారు. అదేవిధంగా తాము రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్తామని తెలిపారు.

## జిల్లా స్పోర్ట్స్ అధ్యక్షులుగా ఎన్నికైన ఆర్. డి. వెంకటేశ్వర ప్రసాద్



ధర్మవరం జనవరి 5 (మనసులో మాట) ఉమ్మడి జిల్లా స్పోర్ట్స్ అధ్యక్షులుగా ధర్మవరం పట్టణవాసి ఆర్. డి. వెంకటేశ్వర ప్రసాద్ రాష్ట్ర కార్యదర్శి రామచంద్ర ఉత్తర్వులు మేరకు ఎన్నికయ్యారు. ఈ నియామక పత్రమును శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం అసోసియేషన్ సమావేశంలో అందించడం జరిగింది. అనంతరం మిత్రులు, శ్రేయోభిలాషులు వెంకటేశ్వర ప్రసాద్ కు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికైన వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా క్రీడల అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణాను అరికట్టి న్యాయం చేయండి.. సర్పంచులు విన్నపం.

**ధర్మవరం జనవరి 5 (మనసులో మాట)..** ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని బత్తలపల్లి మండలం ఘర్షణ పల్లి దంపెట్ల లో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా అవినీతిలపై గరిసినపల్లి సర్పంచ్, దంపట్ల సర్పంచ్, గ్రామ ప్రజలు ఆర్డీవో మహేష్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్రావతి నదిలో ఐదు గ్రామాల ప్రజలు బోర్లు వేసుకొని చాలా సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్నారని, ఈ రెండు గ్రామపంచాయతీలకు త్రాగునీరు సరఫరా చేయు బోర్లు కూడా ఈ నదిలోనే కలవు అని తెలిపారు. కానీ గత కొద్ది రోజులుగా రాత్రి పగలు తిప్పల ద్వారా అధిక లోడుతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని తెలిపారు. దీనివల్ల గ్రామ ప్రజలకు అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఉప్పరపల్లి గ్రామ చెరువు కట్ట అధిక లోడుతో టిప్పర్లు వెళ్లడం వలన చెరువు గుంతలు పడి చెరువు కట్ట తెగే ప్రమాదం ఉందని తెలిపారు. కావున ఈ అక్రమాలను అరికట్టి బాధ్యులపై చర్యలు చేపట్టాలని కోరుతూ సహజ వనరులను నది పరివాహక ప్రాంత రైతులను గ్రామ ప్రజలకు త్రాగునీటి వనరులను కాపాడవలసినదిగా వారి కోరారు. స్పందించిన ఆర్డీవో మాట్లాడుతూ తగిన విచారణ చేపట్టి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ .. ప్రచార ఆర్భాటాల్లో ఉన్న శ్రద్ధ,

# పారిశుధ్య కార్మికుల ఆకలి కేకలపై లేదా?

### ప్రభుత్వ ఉత్తర్వుల ఉల్లంఘన ఆరోగ్య భద్రత అలవెన్సును జీతంగా చూపుతూ పారిశుధ్య కార్మికుల హక్కుల హరణ!



**బత్తలపల్లి జనవరి 5 (మనసులో మాట)..** బత్తలపల్లి మండలంలో పారిశుధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై బహుజన సమాజ్ పార్టీ గళమెత్తింది. సోమవారం నాడు పారిశుధ్య కార్మికులతో కలిసి బీఎస్పీ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు పడుతున్న ఇబ్బందులపై వినతి పత్రం సమర్పించడం అయినది. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ సాకె వినయ్ కుమార్ మాట్లాడుతూ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ మీడియా ప్రచారాలు, ఆర్భాటాలపై చూపుతున్న శ్రద్ధ, ప్రాణాలను పణంగా పెట్టి పారిశుధ్య విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులపై కనికరం లేకుండా ప్రభుత్వం ప్రవర్తిస్తోందని తీవ్ర ధ్వజమెత్తారు. పభుత్వ ఉత్తర్వుల జీవో ఎంఎస్ నెంబర్ 151 , 28.09.2018, జీవో ఎంఎస్ నెంబర్ 57 తేదీ13.02.2024 నుంచే పారిశుధ్య కార్మికులకు కనీస వేతన పెంపు అమల్లోకి వచ్చినప్పటికీ, ఈ జీవోల అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని విమర్శించారు. బత్తలపల్లి మండలంలో ఇప్పటివరకు 12,000 కనీస వేతనం అమలు చేయకపోవడం పారిశుధ్య కార్మికులకు 6000 ఇచ్చి సరిపెట్టుకోవడంలో ఆంతర్యమేముతోని తెలపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే 6000 వృత్తి ఆరోగ్య భద్రత అలవెన్స్ వేతనం కాదని, ఇది పారిశుధ్య కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం మాత్రమే ఇచ్చే ప్రత్యేక అలవెన్స్ అని గుర్తు చేశారు. ఈ అలవెన్సును జీతంగా చూపడం చట్టవిరుద్ధమని, ప్రతి పారిశుధ్య కార్మికుడికి 12000 కనీస వేతనం, 6000 ఆరోగ్య భద్రత అలవెన్స్ కలిపి మొత్తం 18000 చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని డిమాండ్ చేశారు. బత్తలపల్లి గ్రామం జాతీయ రహదారి పరిధిలో ఉండటంతో పారిశుధ్య కార్మికులకు ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయని, అందువల్ల భద్రతా జాకెట్లు, హెల్మెట్లు, గ్లౌజులు, బూట్లు, ప్రతిబింబించే పరికరాలు తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. బత్తలపల్లి గ్రామం లో 6000 కుటుంబాలు నివసిస్తున్నందున పారిశుధ్య పనుల భారం అధికంగా ఉందని, కార్మికులు విశ్రాంతి లేకుండా పని చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ వేతనాలు, అలవెన్సులు ఇవ్వకపోవడం తీవ్ర అన్యాయమని తెలిపారు. ఈ అంశాలపై ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెంటనే స్పందించి ఈ జీవోలను అమలు చేయడంలో చొరవ చూపి పారిశుధ్య కార్మికులను ఆదుకోవాలని బీఎస్పీ పార్టీ డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి జీవోల అమలులో నిర్లక్ష్యం వీడి పారిశుధ్య కార్మికులకు న్యాయం చేయాలని, లేకుంటే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు కార్యదర్శి సాకె హరి రామాంజనేయులు ప్రజా నాయకులు చంద్రశేఖర్ గురుస్వామి పారిశుధ్య కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### దళిత భూముల పరిరక్షణకు పోరాటం బుక్కరాయసముద్రం

# రెవెన్యూ అక్రమాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు...

### న్యాయం చేయకపోతే తహసీల్దార్ కార్యాలయ ముట్టడి దాసగానిపల్లి కుళ్లాయప్ప



**బుక్కరాయసముద్రం జనవరి 5 (మనసులో మాట)..** అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలంలో దళితుల భూములపై జరుగుతున్న అక్రమాలు, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం, అగ్రవర్ణ కులాలకు అనుకూలంగా సాగుతున్న వ్యవహారాలపై ఎస్సీ జన సంఘం, మాదిగ మహాశక్తి నాయకులు కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం వద్ద నాయకులు మాట్లాడుతూ రెవెన్యూ అధికారులకు రా అసైన్మెంట్ చట్టంపై అవగాహన ఉందా లేదా ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. దళితుల భూములను అగ్రవర్ణ కులాలకు కట్టబెట్టే ప్రయత్నాలు అన్యాయమని తీవ్రంగా ఖండించారు. బుక్కరాయసముద్రం మండలంలో తాసిల్దారుగా పనిచేసిన అన్వర్ హుస్సేన్ 1982లో కేకే అగ్రహారం గ్రామంలో ఒక దళిత మహిళకు ప్రభుత్వం ఇచ్చిన డి పట్టా భూమిని తన అమ్మగారి పేరుతో ఆన్లైన్‌లో అక్రమంగా ఎక్కించుకొని, పోలీసులతో దళితులను భూమిలోకి రానివ్వకుండా అడ్డుకున్నారని తెలిపారు. ఈ ఘటనపై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జంతలూరు గ్రామం సర్వే నెంబర్లు 276/1, 276/4లోని భూమిని 2023లో దంతలూరు మాదిగలకు ఇంటి పట్టాల కోసం కేటాయించినప్పటికీ, ఆ భూమికి ఏర్పాటు చేసిన ప్రదర్శన బోర్డును వీఆర్వో కుమారస్వామి తొలగించి అధికారులను తప్పుదారి పట్టించారని ఆరోపించారు. దీనిపై ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం దళితులపై జరుగుతున్న అన్యాయమని పేర్కొన్నారు. కలెక్టర్, ఆర్డీవోలకు రిపోర్టులు పంపామని చెబుతున్న బుక్కరాయసముద్రం రెవెన్యూ అధికారులు, ఆ రికార్డులను గ్రామస్తులకు కానీ పత్రికలకు కానీ చూపడం లేదని, వీఆర్వో కుమారస్వామిని కాపాడేందుకే కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఇంకా మాట్లాడుతూ బుక్కరాయసముద్రం మండలంలోని సర్వే నెంబరు 51లో మూడు ఎకరాల తొంభై ఆరు సెంట్ల ప్రభుత్వ భూమిని రాజకీయ నాయకులు కబ్జా చేసినప్పటికీ, ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను కూడా రెవెన్యూ అధికారులు బేఖాతరు చేస్తున్నారని ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారం దళితులపై సాగుతున్న వ్యవస్థాగత అన్యాయమని, దళితుల భూములు దళితులకు వచ్చే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. న్యాయం చేయకపోతే బుక్కరాయసముద్రం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షులు దాసగానిపల్లి కుళ్లాయప్ప హెచ్చరించారు. ఈ ఫిర్యాదు కార్యక్రమంలోఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షులు దాసగానిపల్లి కుళ్లాయప్ప,ఎస్సీ జన సంఘం రాష్ట్ర ఇంచార్జ్ మాల్యవంతం రాంప్రసాద్,ఎస్సీ జన సంఘం ఆంధ్రకర్ణాటక ఇంచార్జ్ సాకే కుళ్లాయప్ప మాదిగ మహాశక్తి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిన్న ఆంజనేయులు పాల్గొన్నారు.

### ధర్మవరం మండలంలోని

# గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామ సభలు

### - ఎంపీడీవో సాయి మనోహర్



**ధర్మవరం జనవరి 5 (మనసులో మాట)..** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూఈ గ్రామ సభలలో ముఖ్యంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీబీ గ్రామ జి)గా పేరు మార్చిన నేపథ్యంలో, ఆ పథకంపై గ్రామస్తులకు విస్తృత అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామాలలో మౌలిక వసతుల అభివృద్ధి, ఉపాధి కల్పన, సహజ వనరుల పరిరక్షణ వంటి అంశాలపై గ్రామ సభలలో చర్చ నిర్వహించామన్నారు. అలాగే, విబి- గ్రాము - జికింద పనిచేస్తున్న ఉపాధి కూలీలకు ప్రస్తుతం కల్పిస్తున్న 100 రోజుల ఉపాధిని 125 రోజుల వరకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గ్రామ సభలలో వివరించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి అదనపు పని దినాలు కల్పించి, గ్రామీణ ప్రజల ఆర్థిక స్థితి మెరుగుపర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇక "స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీ" కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో పరిశుభ్రత, పారిశుధ్యం, ఘన మరియు ద్రవ వ్యర్థాల నిర్వహణ, బహిరంగ మల విసర్జన రహిత గ్రామాల సాధన, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రజా ప్రదేశాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. గ్రామాలను సంపూర్ణంగా శుభ్రమైనవిగా తీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ఈ లక్ష్య సాధనకు ప్రతి గ్రామస్తుడు బాధ్యతతో ముందుకు రావాలని మండల అభివృద్ధి అధికారి , ఉప మండల అభివృద్ధి అధికారి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రావులచెరువు ,మల్లకల్వ గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో తాను పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ ప్రత్యేక గ్రామ సభల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువ కావడంతో పాటు, గ్రామాభివృద్ధిలో ప్రజాస్వామ్య భాగస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



### ఉపాధి హామీ పనులతో

# గ్రామాల అభివృద్ధి

గంగాధర నెల్లూరు, జనవరి 5 (మనసులో మాట):ఉపాధి హామీ పని దినాలు 125 రోజులు పెంచడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ అన్నారు. సోమవారం గంగాధర నెల్లూరు మండలం నెల్లేపల్లి పంచాయతీలో వికాసిత్ భారత్ జి రామ్ జి పథకం ప్రారంభోత్సవం పారిశుధ్య గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కొరకు ఉపాధి హామీ పనులను 125 రోజులు పొడిగించారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో రానున్న రోజుల్లో గ్రామ పంచాయతీలు మరింత అభివృద్ధికి నోచుకుంటుందని అన్నారు. అనంతరం గ్రామంలో పరిశుభ్రత పరిసరాలను గ్రామ ప్రజలు శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు. అనంతరం వికాసిత్ భారత్ జి రామ్ పథక పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు, ప్రజలు, పాల్గొన్నారు.

### ప్రకృతి వ్యవసాయ విధానాన్ని

# రైతులు పాటించాలి




**పలమనేరు జనవరి 5( మనసులో మాట) :** పలమనేరు మండలం మొరం గ్రామమునందుపి ఏ. ఏం. ఏం. కే.వీ పతకం కృందా సోమవారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా వానరుల కేంద్రం చిత్తూరు వి.మాధవి, పలమనేరు వ్యవసాయ శాఖ సిబ్బంధితో ప్రకృతి వ్యవసాయ విధానం పై అవగాహన కల్పించారు. రైతులు పర్యవరణాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ అది కేవలం ప్రకృతి వ్యవసాయం తోనే సాధ్యం అవుతుందిఅనితెలియచేశారు. ఘనాజీవమృతం,ద్రవ జీవామృతం, బీజామృతం, పుల్లటి మజ్జిగ,మొదలైన కషాయాలు ,ద్రవణాల తయారీ విధానం గురించి తెలియ చేశారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ విస్తరణ అధికారి కుమార్ నాయుడు,ఆత్మ బి.టి.ఎం.సుకుమార్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంధి రాజమ్మ,రైతుసేవా కేంద్రం సిబ్బంధి శ్రీనివాస్ పాల్గొన్నారు.

### మల్లేనిపల్లి ఆశా కార్యకర్త ఎంపికకు సహకరించిన

# శ్రీరామ్‌కు అభినందనలు

### గ్రామస్థాయిలో ఆరోగ్య సేవలకు ఆశా వర్కర్లు వారధులు
### - పరిటాల శ్రీరామ్



**ధర్మవరం జనవరి 5 (మనసులో మాట)..** రూరల్ మండల పరిధిలోని మల్లేనిపల్లి గ్రామానికి సంబంధించి ఆశా కార్యకర్తగా వసంతమ్మ ఎంపికైన నేపథ్యంలో, ఆశా కార్యకర్తలు పట్టణంలోని ఎర్రగుంట పార్టీ కార్యాలయంలో ధర్మవరం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆశా కార్యకర్త వసంతమ్మ ఎంపికకు సహకరించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ, ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ స్థాయిలో ఆరోగ్య సేవలు మరింత పటిష్టంగా ఉండాలన్న సంకల్పంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆశా వర్కర్ల నియామక ప్రక్రియను చేపట్టిందన్నారు. గ్రామస్థాయిలో ఆరోగ్య వ్యవస్థకు ఆశా వర్కర్లు ప్రాణంగా మారుతున్నారని పేర్కొన్నారు. గర్భిణీ మహిళల సంరక్షణ, మాతృశిశు ఆరోగ్యం, టీకాల కార్యక్రమాలు, పోషణపై అవగాహన కల్పన వంటి అంశాల్లో ఆశా వర్కర్ల సేవలు అమూల్యమైనవని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆరోగ్య సంస్కరణలు ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, గొట్లూరు సింగిల్ విండో చైర్మన్ మేకల రామాంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి విజయసారథి, మల్లేనిపల్లి చంద్ర, విజయ్ చౌదరి, అమరా సుధాకర్, పోతుకుంట రమేష్, వాల్మీకి అశోక్, ఓబులేసు, బలరాం, డీలర్ రాము తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

తెలంగాణ

హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం

మంగళవారం 06 జనవరి 2026


# సభను తప్పుదోవ పట్టించిన సీఎం

## స్పీకర్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిర్యాదు



**హైదరాబాద్, జనవరి 5 :** సీఎం రేవంత్‌రెడ్డిపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. నదీ జలాలపై చర్చ సమయంలో సభను తప్పుదోవ పట్టించారని పేర్కొంటూ సభాహక్కుల ఉల్లంఘన కింద ఫిర్యాదు చేశారు. అపెక్స్ కౌన్సిల్ సమావేశం మినిట్స్, రాయలసీమ ఎత్తిపోతల పనుల నిలిపివేత, కృష్ణా జలాల్లో తాత్కాలిక ఒప్పందంపై సీఎం రేవంత్‌రెడ్డి తప్పుదోవ పట్టించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్పీకర్ సూచన మేరకు ఎమ్మెల్యేలు శాసనసభ కార్యదర్శికి నోటీసులు అందజేశారు.



మహిళా సాధికారతకు సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేస్తున్నామన్నారు. మహిళా సాధికారత, సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు.

## మహిళా సాధికారితకు

# పెద్దపీట

### మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి

## ఉచిత బస్సుతో మహిళలకు దక్కిన భరోసా

### ప్రతి మహిళను సభ్యురాలుగా చేర్చాలన్నదే లక్ష్యం

### ఇందిరమ్మ క్యాంటీన్ల కోసం వడ్డీలేని రుణాలు

### అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో సీతక్క సమాధానం

**హైదరాబాద్, జనవరి 5:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నాలుగవ రోజు ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుపై సభ్యులు ప్రశ్న లేవనెత్తగా.. మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. ప్రతి మహిళ ఎస్‌జీహెచ్ సభ్యురాలుగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని వెల్లడించారు. 15 సంవత్సరాలు దాటిన బాలికల నుంచి పండు ముదుసలి వరకు మహిళా సంఘం సభ్యులుగా చేర్చుతున్నామని తెలిపారు. కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 250 ఇందిరమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేశామని తెలంగాణ మంత్రి సీతక్క తెలిపారు. క్యాంటీన్ల నిర్వహణ, పెట్టుబడి కోసం స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు 10 రోజులపాటు హైదరాబాద్‌లో శిక్షణ ఇచ్చామ న్నారు. పట్టణ ప్రాంతాల్లో 130 క్యాంటీన్లు చేసినట్లు వివరించారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది సీఎం రేవంత్‌రెడ్డి సంకల్పమని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేశామని మంత్రి సీతక్క గుర్తు చేశారు. ఇది మహిళలకు భద్రతతో పాటు ఆర్థికంగా ఉపశమనాన్ని కలిగించే కీలక నిర్ణయమని పేర్కొన్నారు. మహిళల జీవనాన్ని సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మ హిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి సీతక్క చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు అవసరమైన అవకాశాలు, వనరులు కల్పిస్తూ వారి ఆర్థిక బలాన్ని పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. 15 సం వత్సరాలు దాటిన బాలికల నుంచి వృద్ధ మహిళల వర కు అందరినీ మహిళా సంఘాల్లో సభ్యులుగా చేర్చుతున్నామని తెలిపారు. ఈ విధంగా మహిళలందరినీ ఒక వ్యవస్థలోకి తీసుకువచ్చి అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యమన్నారు. అదేవిధంగా కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యాంగ మహి ళల కోసం ప్రత్యేక మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. వీరి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించి.. వారికి ఆర్థిక, సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అయితే సోమవారం కూడా బీఆర్ఎస్ సభకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. శాసనసభ, శాసనమండలి సమావేశాలకు హాజరుకావొద్దని బీఆర్ఎస్ నిర్ణయం తీసుకుంది. సభలో ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం ఇవ్వటంలేదని.. అందుకు నిరసనగా బీఆర్ఎస్ అసెంబ్లీని బహిష్కరించిన విషయం తెలిసిందే.



# వరద జలాల పేరుతో అసలుకు ఎసరు

- 480 టీఎంసీలకు మించి వాడుకునేందుకు ఏపీ ప్రయత్నం
- సుప్రీంలో తెలంగాణ వాదనలు

**న్యూఢిల్లీ, జనవరి 5:** గోదావరిలో వరద జలాల పేరుతో అసలు జలాలకు ఎసరు పెట్టాలని ఏపీ ప్రయత్నిస్తోందని సుప్రీంకోర్టులో తెలంగాణ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. ఏపీ నిర్మిస్తున్న పోలవరం -నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు కేసు విచారణ సోమవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట జరిగింది. తెలంగాణ తరఫున సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. నల్లమల సాగర్ ద్వారా గోదావరి జలాల్లో అవార్డు ప్రకారం కేటాయించిన 480 టీఎంసీలకు మించి వాడుకునేందుకు ఏపీ ప్రయత్నిస్తోందన్నారు. వరద జలాల పేరుతో నీటిని తరలించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. 200 టీఎంసీలు తరలించేందుకు ఏపీ ప్రయత్నిస్తు న్నదని చెప్పారు. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రమని, అనేక ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. వరద జలాలు అనేది ఎక్కడా లేదని అన్నారు. ముఖ్యంగా గోదావరి నదిలో తెలంగాణకు ఉన్న 968 టీఎంసీల నీటి వాటాకు ఈ ప్రాజెక్టు వల్ల ముప్పు పొంచి ఉ ఒదన్నారు. కేంద్ర జల సంఘం ఇచ్చిన ఆదేశాలను కూడా ఏపీ పట్టించుకోవడం లేదు అని సింఘ్వీ వాదించారు. ఈ ప్రాజెక్టుపై తక్షణమే స్టే ఇవ్వాలని కోరారు. ఏపీ తరఫున ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ.. ఈ ప్రాజెక్టు ఇంకాప్రాథమిక దశలోనే ఉందని, కేవలం డీపీఆర్, సర్వేల కోసం మాత్రమే టెండర్లు పిలుస్తున్నా మని ఆయన స్పష్టం చేశారు. నా ఇల్లు నేను కట్టుకుంటే పక్కవారికి అభ్యంతరం ఏంటీ అనే ఆసక్తికరమైన ఉదాహరణతో రోహత్గి తన వాదన వినిపించారు. రాయలసీమ వంటి కరవు ప్రాంతాలకు నీటిని అందించడమే తమ లక్ష్యమని ఇందులో ఎలాంటి ఉల్లంఘనలు లేవని స్పష్టం చేశారు. సముద్రంలోకి వృథాగా పోతున్న జలాలను వాడుకోవడమే తమ ఉద్దేశమని తెలిపారు. ఇరు వర్గాల వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను పరిష్కరించుకునే అవకాశాలను పరిశీలించాలని సూచిస్తూ తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేశారు. అయితే ఏపీ ఉల్లంఘనలకు పాల్పడటానికి సిద్ధమైందనేది ఆరోపణ అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. కమిటీ ఏర్పాటు చేశారని మీరే చెబుతున్నారని, అన్ని విషయాలపై నివేదిక ఇవ్వనీయండని తెలంగాణ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సుప్రీంకోర్టు సూచించింది. సివిల్ సూట్‌లో జోక్యం చేసుకుని నిలుపుదల చేసే అధికారం సుప్రీంకోర్టుకు ఉందా? అని సీజేఐ ప్రశ్నించారు. ఈ సందర్భంగా తమకు మధ్యంతర ఉపశమనం కల్పించాలని సింఘ్వీ కోరారు. ఏపీ కేవలం ప్రాజెక్టు నివేదిక కోసమే టెండర్లు పిలవాలని చూస్తోందని సీజేఐ అన్నారు. జాతీయ ప్రాజెక్టుల విషయంలో కేంద్రానికి న్యాయ పరిధి ఉంటుందన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా ఎందుకు పరిష్కరించుకోకూడదని సీజేఐ సూచించారు. ఆంధ్రప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. భవిష్యత్తులో చేపట్టే ప్రాజెక్టు నివేదికపై అభ్యంతరం ఏంటి? నా ఇల్లు - నేను కట్టుకోవాలనుకుంటే మీకు అభ్యంతరం ఏంటి? నా భూభాగంలో చేపట్టే ప్రాజెక్టు నివేదిక తయారు చేసుకుంటే అభ్యంతరం ఎందుకో? సీమలో కరవు ప్రాంతానికి నీటిని తీసుకెళ్లడానికే ప్రాజెక్టు ప్రతిపాదన. ఎక్కడా.. ఏ ఉత్తర్వులు, తీర్పులు ఉల్లంఘనలు ఈ ప్రాజెక్టులో లేవు' అని రోహత్గి వాదించారు. పరివాహక ప్రాంత రాష్ట్రాల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా సీజేఐ సూచించారు. అయితే, ఈ ప్రాజెక్టు వల్ల ఏ ఒక్క రాష్ట్రానికి నష్టం జరగదని ముకుల్ రోహత్గి వాదించారు. తెలంగాణ మాత్రం గోదావరిపై వందల ప్రాజెక్టుల నిర్మిస్తోందని ఏపీ తరఫున మరొక న్యాయవాది జగదీప్ గుప్తా వాదనలు వినిపించారు. ఇరు వాదనలు విన్న సుప్రీంకోర్టు తదుపరి విచారణను ఈ నెల 12కు వాయిదా వేసింది. అందరి అభిప్రాయాలతోనే తదుపరి విచారణ కొనసాగిస్తామని సీజేఐ వెల్లడించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు ఊరట

## ప్రభుత్వ పటిషన్ కొట్టివేసిన సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ, జనవరి 5:** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్పీని సుప్రీం ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావును విచారించేందుకు అనుమతి ఇవ్వాలంటూ సుప్రీం కోర్టులో తెలంగాణ సర్కార్ పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. అయితే గతంలోనే తన ఫోన్‌ను ట్యాప్ చేయించా రంటూ మాజీ మంత్రి హరీష్ రావుపై రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు అయ్యింది. దీన్ని సవాల్ చేస్తూ హరీష్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా.. సరైన ఆధారాలు లేనందున ఈ కేసును కొట్టివేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం సుప్రీంలో విచారణ జరుగగా.. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోబోమని జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం తేల్చిచెప్పింది. ఎస్ఎల్పీలో జోక్యం చేసుకునేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. రాధాకిషన్‌రావు, హరీశ్‌రావులకు వ్యతిరేకంగా ప్రభుత్వం వేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో గతంలో దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసినట్లు జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం గుర్తుచేసింది.

# పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తున్నాం

## ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి లేఖ రాశాం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, జనవరి 5:** పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను తాము అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చూపిస్తున్న లేఖ ఈ ప్రాజెక్టులకు సంబంధించినది కాదని క్లారిటీ ఇచ్చారు. పోలవరం- నల్లమల్ల ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి తామే లేఖ రాశామని ప్రస్తావించారు. తమ అభిప్రాయాన్ని జీఆర్ఎంబీ కూడా సమర్థించిందని గుర్తుచేశారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. పోలవరం- నల్లమల్ల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టులో తెలంగాణ వాదనలను బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సూచించామని పేర్కొన్నారు. ఈ కేసును వచ్చే సోమవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసిందని తెలిపారు. రిట్ పిటిషన్‌లో కాదని.. సూట్ పిటిషన్‌లో రావాలని తమకు సుప్రీంకోర్టు సూచించిందని అన్నారు. ఈ కేసులో స్టే ఇవ్వాలని సుప్రీంకోర్టును వచ్చే సోమవారం కోరుతామని తెలిపారు. వచ్చే విచారణకు తాను కూడా ప్రత్యక్ష్యంగా హాజరవుతానని స్పష్టం చేశారు. ఒకటి, రెండు రోజుల్లో మరోసారి న్యాయవాదులతో సమావేశం అవుతామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేశారని స్పష్టం చేశారు. గతంలో ఈ పథకం ఆగిపోయి ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు చెప్పలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ఒత్తిడి వల్లే ఏపీ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆపేసిందని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ హయాంలో కృష్ణ-గోదావరి జలాల్లో తెలివి ఎక్కువ.. పని తక్కువ అని చెప్పుకొచ్చారు. అతి తెలివితో బీఆర్ఎస్ తెలంగాణకు భారీ నష్టం చేసిందని ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో పాలమూరు - రంగారెడ్డిని జూరాల నుంచి శ్రీశైలానికి మార్చి, తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు కాళేశ్వరాన్ని మార్చి భారీ నష్టం చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.






# నిలదీస్తామని పారిపోయారు

## చర్చ పెడితే తోకముడిచారు

### బీఆర్ఎస్ గైర్హాజరుపై మండిపడ్డ భట్టి, శ్రీధర్ బాబు

**హైదరాబాద్,జనవరి 5:** ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామని బీఆర్ఎస్ నాయకులు ఎందుకు అసెంబ్లీ నుంచి జారుకున్నారని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీరాలు పలికిన ఎమ్మెల్యేలు.. ఇప్పుడు సభ నుంచి తోకముడిచారని ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సభాపతిని అవమానపరిచేలా వ్యవహరించిన బీఆర్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. బీఏసీ సమావేశంలో యక్ష ప్రశ్నలు వేసిన ఆ పార్టీ నాయకులు.. ఇప్పుడు అసలు కనిపించట్లేదన్నారు. "శాసన సభలో ముఖ్యమైన అంశాలపై చర్చ జరిగే సమయంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు గైర్హాజరు కావడం సరికాదు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకే ప్రభుత్వం సభలో కృష్ణా జలాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఏర్పాటు చేసింది. దీనిపై అభ్యంతరాలు ఉంటే సభలో చెప్పాలి కానీ, బయట చెప్పడం సమంజసం కాదు‘అని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. ఇకపోతే బీఏసీలో అన్ని అంశాలపై చర్చించాలని భారత రాష్ట్ర సమితి పట్టుబట్టిందని, వారి కోరిక మేరకు అన్ని అంశాలపై చర్చ పెడుతున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అయితే, పాలమూరు - రంగారెడ్డిపై చర్చ పెడితే బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ భయపడిపోయారని భట్టి విమర్శించారు. ఇబ్బంది అయిన రోజున వాకౌట్ చేశారంటే ఫర్వాలేదు కానీ.. మిగతా రోజులు ఎందుకు సభకు రాలేదని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకంపై చర్చ బీఆర్ఎస్‌కు ముఖ్యం కాదా? అని ఎద్దేవా చేశారు. సభ ఎన్ని రోజులు నడపాలనేది స్పీకర్ పరిధిలోని అంశమని తెలిపారు. బీఏసీకి చెందిన ఏ నిర్ణయమైనా స్పీకర్ పరిధిలోనే ఉంటుందన్నారు. మండలిలో ఎమ్మెల్సీ కవిత భావోద్వేగానికి లోనైంది నిజమేనని, ఆమె ఏం మాట్లాడారో రికార్డు అయ్యాయని తెలిపారు.

# బంగ్లా ఘటనలతో క్రికెట్‌కు ముడిపెట్టవద్దు

## అలా అయినే హసీనాను వెనక్కి పంపండి

### ఎంఐఎం అధినేత ఓవైసీ డిమాండ్



**హైదరాబాద్, జనవరి 5:** బంగ్లాదేశ్‌లో హిందువులపై మారణకాండలు జరుగుతున్న నేపథ్యంలో బీసీసీఐ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ టీమ్ నుంచి ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను రిలీవ్ చేయాలని దాని సహ యజమాని బాలీవుడ్ స్టార్ షారుఖ్ ఖాన్‌కు ఆదేశాలు జారీ చేసింది. బీసీసీఐ తీసుకున్న ఈ నిర్ణయాన్ని కొంతమంది రాజకీయ నాయకులు తప్పుబడుతున్నారు. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ రాజకీయాలను, క్రీడలను కలపొద్దని హితవు పలికారు. ఇప్పుడు ఎమ్ఐఎమ్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ.. రెహ్మాన్‌కు మద్దతుగా నిలిచారు. అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. 'పహల్గామ్ దాడి తర్వాత మనం పాకిస్థాన్‌తో ఏషియా కప్ క్రికెట్ ఆడాము. మీరు బంగ్లాదేశ్ పేసర్‌ను వెనక్కు పంపించేశారు. ఓ బంగ్లాదేశీ మహిళ ఇండియాలో నివసిస్తోంది. ఆమెను కూడా వెనక్కు పంపండి. ఎందుకు ఆమెను ఇండియాలోనే నిలిపి వేశారు? బంగ్లాదేశ్‌లో స్థిరత్వం ఇండియాకు ముఖ్యం. చైనా, పాకిస్థాన్ బంగ్లాదేశ్‌లో యాక్టీవ్‌గా ఉన్నాయి. మనం దాని గురించి కూడా బాగా ఆలోచించాలి' అని అన్నారు. కాగా, బంగ్లాదేశ్‌లో 2024 జులై, ఆగస్టు నెలల్లో జరిగిన మారణహోమానికి కారణం అప్పటి ప్రధాని షేక్ హసీనానేనంటూ ఆమెను ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్-1 దోషిగా తేల్చింది. హసీనాకు మరణ శిక్ష విధించింది. హసీనాకు మరణ శిక్ష వేయడాన్ని ఆమె కుటుంబసభ్యులు తీవ్రంగా తప్పుబట్టారు. రాజకీయ కుట్రలో భాగంగానే ఇంతకు తెగించారని మండిపడ్డారు. తన తల్లి ఇండియాలో క్షేమంగా ఉంటుందని ఆమె కుమారుడు సజీబ్ వాజెద్ జోయ్ స్పష్టం చేశాడు.

# కవిత ఆరోపణలపై చర్యలు తీసుకోవాలి

### టీబీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు



**హైదరాబాద్, జనవరి 5 :** కల్వకుంట్ల కవిత పార్టీ స్థాపించే అంశం ఆమె వ్యక్తిగతమని టీబీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడుతూ.. రాజకీయ పార్టీ పెట్టే స్వేచ్ఛ అందరికీ ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్, హరీష్‌రావు, కేటీఆర్‌పై కవిత ఆరోపణల ఆధారంగా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. అందుకు సంబంధించిన ఆధారాలు ఇవ్వడానికి కవిత సిద్ధంగా ఉన్నా.. చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య అంతర్గత ఒప్పందం కుదిరిందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్‌ను కాపాడుతోంది.. సీఎం రేవంత్‌రెడ్డేనని బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఆరోపించారు.

# వ్యక్తిగా వెళుతున్నా.. శక్తిగా తిరిగి వస్తా

- బీఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు
- ప్రశ్నిస్తే.. కారణం లేకుండా బయటకు పంపారు
- హరీష్ రావు అవినీతికి అంతు లేదు
- సిద్ధిపేట తదితర కలెక్టరేట్లు ఒక్క వానకే కూలాయి
- కింది నాయకులు దురాగతాలను పట్టించుకోని కేసీఆర్
- ఇదే నాచివరి ప్రసంగం అంటూ మండలిలో భావోద్వేగం
- కొత్త రాజకీయ వేదిక రాబోతోందంటూ కవిత వెల్లడి



**హైదరాబాద్, జనవరి 5:** బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌పై కక్షతో బిజెపి నన్ను జైలులో పెట్టించిందని ఆరోపించారు. శాసనమండలిలో ఇదే తన చివరి ప్రసంగం అంటూ మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత.. సంచలన కామెంట్స్ చేశారు. ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని.. బలమైన శక్తిగా మళ్లీ చట్ట సభల్లోకి వస్తానంటూ కవిత శపథం చేశారు. తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్‌కు కవిత విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 3న ఛైర్మన్ ఫార్మాట్‌లో రాజీనామా చేశానని తెలిపారు. సోమవారం తెలంగాణ శాసనమండలి సమావేశాలకు కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆమె.. ఇదే తన చివరి ప్రసంగం అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఇదే సమయంలో తన రాజకీయ భవిష్యత్‌పై, తాను ఎదుర్కొన్న పరిస్థితులపై, బీఆర్ఎస్ పార్టీపై హాట్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పార్టీపై ఊహించని రీతిలో విరుచుకు పడ్డారు కవిత. తన కింద నాయకులు చేస్తోన్న దురాగతాలను కేసీఆర్ గమనించడం లేదన్నారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చటాన్ని తాను అంగీకరించ లేదన్నారు. తెలంగాణలో ఏం సాధించిందని.. బీఆర్ఎస్ జాతీయ రాజకీయాలకు వెళ్లిందంటూ తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. బీజేపీ తనను జైలుకు పంపితే.. బీఆర్ఎస్ నాయకులు తనకు అండగా నిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒంటరిగా మూడేళ్లు ఈడీతో తాను పోరాటం చేశానన్నారు. పార్టీ అధినేత కేసీఆర్‌ను విమర్శిస్తే పెద్ద నాయకులు ఎందుకు మాట్లాడటం లేదంటూ కవిత సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్‌ను కాపాడుకోలేని పార్టీ ఉంటే ఎంత? పోతే ఎంత? అని అన్నారు. హరీష్ రావు అవినీతి పరుడంటూ కవిత ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీ రాజ్యాంగం పెద్ద జోక్ అని సెటైర్లు వేశారు. పార్టీ నడిపే పద్ధతి ఇది కాదని.. నైతికత లేని పార్టీ బీఆర్ఎస్ అంటూ శాసనమండలి సాక్షిగా దుమ్మెత్తిపోశారు. కనీసం సంజాయిషీ కూడా అడగకుండా తనను సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. 'నా ఇద్దరి కొడుకుల మీద ఒట్టు వేసి చెప్తోన్న.. బీఆర్ఎస్‌తో నాది ఆస్తుల పంచాయితీ కాదు.. ఆత్మగౌరవ పంచాయితీ' అని కవిత స్పష్టం చేశారు. 'ప్రశ్నిస్తే.. బీఆర్ఎస్ పార్టీలోని కొందరు నాపై కక్ష కట్టారు. బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. పదవుల కోసం బీఆర్ఎస్ పార్టీలోకి పోలేదు. పార్టీలో.. ప్రభుత్వంలో అవినీతిని ప్రశ్నించాను. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయాయి. ఉద్యమకారులకు ఆర్థికసాయం చేద్దామంటే నా మాట వినలేదు. ఇసుక దందాల కోసమే నేరెళ్ళ దురాగతం జరిగింది. తెలంగాణ వచ్చాక కూడా బోధన్ షుగర్ ఫ్యాక్టరీ తెరవకపోవటం అవమానకరం. సొంత సంస్థ జాగృతి ద్వారా తెలంగాణ ఉద్యమంలో పనిచేసి గుర్తింపు సంపాదించుకున్నాను. బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కావాల్సిన పరిస్థితి ఉంది. ఉద్యమకారులు మాటలు కేసీఆర్‌కు చేరనివ్వటం లేదు. నిజామాబాద్ ఎంపీ టికెట్ కోసం బీఆర్ఎస్‌ను అడుక్కోలేదు. ఉద్యమంలో పార్టీలకు అతీతంగా కష్టపడ్డాను. తెలంగాణ జాగృతి సంస్థతో రాజకీయాల్లోకి వచ్చాను. బతుకమ్మ పండుగను ముందుకు తీసుకెళ్ళాను. నీళ్ళ విషంలో గత పాలకులు చేస్తోన్న తప్పునే.. ప్రస్తుత పాలకులు చేస్తున్నారు.' అంటూ సంచలన కామెంట్స్ చేశారు కవిత. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ నిర్వహించామని.. ఆ తర్వాత నుంచి తనపై ఆంక్షలు మొదలయ్యాయని ఎమ్మెల్సీ కవితఅన్నారు. వ్యక్తి స్వేచ్ఛను ఎలా హరిస్తారనే బాధ, ఆవేదనతో ఈ మాటలు చెబుతున్నట్లు తెలిపారు. శాసన మండలిలో ఆమె మాట్లాడుతూ భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. పార్టీ, ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ప్రశ్నించా. అమరువీరుల స్తూపం మొదలు కలెక్టరేట్ల వరకు అన్ని నిర్మాణాల్లోనూ అవినీతి జరిగింది. ఒక్క వర్షానికే సిద్దిపేటలో కలెక్టరేట్ కొట్టుకుపోయింది. తెలంగాణ ఉద్యమకారులకు పింఛను ఇవ్వాలని పార్టీలో కోరాను. అమరవీరులను బీఆర్ఎస్ ఎప్పుడూ గుర్తించలేదు. నీళ్లు, నిధులు, నియామకాలనూ పట్టించుకోలేదు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని ఎన్నోసార్లు అడిగాను. ఆ పరిశ్రమ తెరిపించలేకపోవడం నాకు అవమానకరం. కేసీఆర్‌ను అడిగే ధైర్యం నాకే ఉందని ఎన్నో విషయాలు అడిగా. కాళేశ్వరం విషయంలో ఆయనపై వచ్చిన ఆరోపణలపై పార్టీలో ఉన్న ఒక్క పెద్ద నాయకుడు కూడా మాట్లాడలేదు. అందుకే ప్రెస్‌మీట్ పెట్టి బలంగా మాట్లాడాను. అవినీతిపరుల పేరు చెప్పాను‘అని కవిత అన్నారు. ఈ క్రమంలో కవిత కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో కొత్త రాజకీయ వేదిక రాబోతోందని చెప్పారు. రాజకీయ పార్టీగా తెలంగాణ జాగృతి మారుతుందని ఆమె ప్రకటించారు. ‘ఉద్యమ ద్రోహులకు బీఆర్ఎస్ రాజకీయ పునరావాస కేంద్రంగా మారింది. రాష్ట్రంలో ఓ కొత్త రాజకీయ వేదిక రాబోతోంది. విద్యార్థులు, నిరుద్యోగులు, అన్నివర్గాల కోసం పనిచేస్తా. అవమానభారంతో పుట్టింటి నుంచి అన్ని బంధనాలు తెంచుకుని మీకోసం వస్తున్నా.. ఆశీర్వదించండి. తెలంగాణ జాగృతి.. రాజకీయ పార్టీగా మారుతుంది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తాం. కచ్చితంగా గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతా. వ్యక్తిగా సభ నుంచి వెళ్తున్నా.. రాజకీయ శక్తిగా తిరిగివస్తా‘ అని కవిత వ్యాఖ్యానించారు.

# రాష్ట్రంలో విస్తృతంగా సోలార్ పవర్

- వ్యవసాయ రంగానికి కూడా సోలార్ విద్యుత్ వినియోగం
- పీఎం సూర్య ఘర్ పథకానికి ప్రజల్లో స్పందన అంతంత మాత్రమే
- మండలిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్, జనవరి 5:** రాష్ట్రంలో సోలార్ పవర్‌ను విస్తృతంగా అందుబాటులోకి తీసుకు రావాలన్న దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గృహ అవసరాలకే కాకుండా వ్యవసాయ రంగానికి కూడా సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో పలు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. శాసన మండలిలో ఈ అంశంపై మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకానికి ప్రజల నుంచి అనుకున్నంత స్థాయిలో స్పందన రావడం లేదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉచిత విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలో సోలార్ ప్యానెల్స్ కోసం ఇంటి మీద రూఫ్ ఏర్పాటు చేయాల్సి రావడం కూడా ప్రజలు వెనకడుగు వేయడానికి కారణమవుతోందని చెప్పారు. పీఎం కుసుమ్ పథకాన్ని మరింత ప్రభావవంతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో కొడంగల్, బొనకల్ మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా సోలార్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత సబ్సిడీ అందుతుందని, మొత్తం పథకం వ్యయం సుమారు రూ.519 కోట్ల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రెడ్కో నోడల్ ఏజెన్సీగా పనిచేస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, అదేవిధంగా 20 లక్షల విద్యుత్ కనెక్షన్లను పీఎం సూర్య ఘర్ పథకంతో అనుసంధానం చేయాలనే అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి చర్చించామని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు పొలాల్లో సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ, లీజు భూముల్లో ఈ సదుపాయం కల్పించలేమని కేంద్ర నిబంధనలు స్పష్టం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. ఈ కారణంగా రైతులు కూడా పీఎం కుసుమ్ పథకంపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదన్నారు. అయినప్పటికీ సాధ్యమైనంత వరకు ఈ పథకాలను అమలు చేసి సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు బీజేపీ సభ్యులు సహకరించాలని కోరారు. 'ట్రాన్స్ ఫార్మర్స్, వ్యవసాయ పంపు సెట్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకున్నారు. 3,48,462 మంది దరఖాస్తు చేసుకున్నారు. 75 పైచిలుకు ట్రాన్స్ ఫార్మర్స్ మంజూరు చేశాం. విద్యుత్ శాఖలో చాలా సంస్కరణలు తీసుకు వచ్చాము. 1912 కు ఫోన్ చేస్తే ఎలక్ట్రికల్ అంబులెన్స్ ద్వారా ఫిర్యాదు చేసిన ప్రాంతానికి వెళ్లి సమస్య పరిష్కారం చేస్తారు. అడిగిన వారికి ట్రాన్స్ ఫార్మర్స్ ఇస్తున్నాం. గత కొంతకాలంగా విద్యుత్ శాఖలో ప్రజా బాట నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తున్నాం. గత ఏడాది 56807 బూటఇ పరిధిలో కొత్త కనెక్షన్లు, ఎన్పిడీసీఎల్లో 41 086 కనెక్షన్లు.. మొత్తంగా 97893 కొత్త కనెక్షన్లు ఇచ్చాము. ఈ ఏడాదిలో మరో 20 వేల కొత్త కనెక్షన్లు ఇస్తాం. రాష్ట్రంలో ట్రాన్స్ ఫార్మర్స్ కొరత లేదు' అని డిప్యూటీ సీఎం చెప్పారు.

# అమెరికాలో హైదరాబాద్ యువతి హత్య

### చెన్నైలో ఆమె మాజీ ప్రియుడు అర్జున్ అరెస్ట్

**హైదరాబాద్, జనవరి 5:** అమెరికాలో హైదరాబాద్ యువతి గోడిశాల నిఖిత హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అనుమానితుడిగా ఉన్న ఆమె మాజీ బాయ్‌ఫ్రెండ్ అర్జున్ శర్మను ఇంటర్‌పోల్ పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అతడిపై అమెరికా పోలీసులు అరెస్టు వారెంట్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో నిఘా అధికారుల నుంచి అందిన కచ్చితమైన సమాచారంతో ఇంటర్‌పోల్ పోలీసులు తమిళనాడులో అనుమానితుడిని అరెస్ట్ చేశారు. అతడిని అమెరికాకు అప్పగించేందుకు అధికారిక ప్రక్రియ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. నిఖిత మృతి వార్త తెలియగానే ఆమె తండ్రి ఆనంద్ కన్నీరుమున్నీరయ్యారు. తన కుమార్తె మృతదేహాన్ని స్వదేశానికి తీసుకొచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయం చేయాలని అభ్యర్థించారు. ఇక, మీడియాలో వస్తున్నట్లుగా అనుమానితుడు అర్జున్ శర్మ.. తన కుమార్తె మాజీ బాయ్‌ఫ్రెండ్ కాదని తెలిపారు. అతడు చాలా మంది నుంచి అప్పులు తీసుకున్నట్లు చెప్పారు. 27 ఏళ్ల నిఖిత మేరీల్యాండ్‌లో అనుమానాస్పద రీతిలో మృతిచెందిన సంగతి తెలిసిందే. డిసెంబరు 31 నుంచి కన్పించకుండా పోయిన ఆమె మృతదేహాన్ని జనవరి 3న అర్జున్ శర్మ అపార్ట్‌మెంట్‌లో గుర్తించారు. ఆమె శరీరంపై కత్తిపోట్లు ఉన్నట్లు అమెరికా పోలీసులు తెలిపారు.

# తెలంగాణలో విద్యావ్యవస్థ చిన్నాభిన్నం

### ఏబీవీపీ మహాసభల్లో బండి సంజయ్



**హైదరాబాద్, జనవరి 5:** బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో, కాంగ్రెస్ రెండేళ్ల పాలన ఫలితంగా తెలంగాణలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ చిన్నాభిన్నమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో 6 వేల స్కూల్స్ మూసివేస్తే కాంగ్రెస్ పాలనలో వాటిని తెరవకపోగా ఒక్క ఏడాదిలోనే 1500 స్కూల్స్ మూసివేశారని చెప్పారు. ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు ఇస్తామని గాలికొదిలేశారని, ఫీజు రీయంబర్స్ మెంట్ రాక కాలేజీలు మూతపడుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయంబర్స్ మెంట్ కోసం తాము మద్దతిచ్చినా కొన్ని కాలేజీ యాజమాన్యాలు మాత్రం ప్రభుత్వానికి భయపడి రాజీ పడుతున్నాయన్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్ విషయంలో విద్యార్థులను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రాష్ట్రంలో విద్యా సమస్యలపై ఏబీవీపీ చేస్తున్న ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ శంషాబాద్ లోని ఎస్సాస్సార్ కన్వెన్షన్ లో సోమవారం ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సభలకు రాష్ట్ర విద్యార్థి పరిషత్ అధ్యక్షులు హెచ్ సీయూ ప్రొఫెసర్ రావుల క్రిష్ణ, కార్యదర్శి రాంబాబు, కర్నె రామచందర్, గీతాసింగ్, భీమనపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు



# పేద విద్యార్థులకు అండగా 'సందయ్య ట్రస్ట్'.

## విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ

### నిపుణులతో రూపొందించిన 'ఆల్ ఇన్ వన్' పుస్తకాల అందజేత

- వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం: బీజేపీ నేత రవికుమార్ యాదవ్
- ప్రతిభావంతులకు పై చదువుల కోసం ఆర్థిక సాయం చేస్తామని హామీ



**శేరిలింగంపల్లి, జనవరి 05 (మనసులో మాట):**

పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి తోడ్పాటు అందించడంలో సందయ్య మెమోరియల్ ట్రస్ట్, ఆర్.కే.వై ఫౌండేషన్ ఎప్పుడూ ముందుంటాయని ఆ సంస్థల బాధ్యులు, బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్‌ఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలనే లక్ష్యంతో సోమవారం మియాపూర్ జడ్.పి.హెచ్. హైస్కూల్, మక్తా మహబూబ్ పేట్ ఎంపిపి పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా 'ఆల్ ఇన్ వన్' స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**200 మంది విద్యార్థులకు లబ్ధి**

గత కొన్ని సంవత్సరాలుగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రవికుమార్ యాదవ్ తెలిపారు. ఇందులో భాగంగా నేడు సుమారు 200 మంది విద్యార్థినీ, విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. రానున్న పరీక్షలను దృష్టిలో ఉంచుకొని, అనుభవజ్ఞులైన నిపుణులైన ఉపాధ్యాయుల సలహాలు, సూచనలతో ఈ మెటీరియల్‌ను ప్రత్యేకంగా రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు.

**మా నాన్నగారి బాటలోనే..**

ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ.. "మా కుటుంబంలో అందరికీ విద్య అంటే చాలా ఇష్టం. మా నాన్నగారు, మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఎప్పుడూ కృషి చేసేవారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, సమాజానికి, వారి కుటుంబానికి మంచి పేరు తేవాలని ఆయన ఆశించేవారు. ఆయన వారసుడిగా నేను కూడా ఏటా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్నాను," అని తెలిపారు.

**ప్రతిభావంతులకు ఆర్థిక భరోసా**

విద్యార్థులు ఈ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని రవికుమార్ యాదవ్ కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మంచి ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు, తమ ట్రస్ట్ ద్వారా పై చదువుల కోసం ఆర్థిక సహకారం కూడా అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలి రెడ్డి, శ్రీకాంత్, బీజేపీ నాయకులు నాగేశ్వర్ గౌడ్, ఆకుల లక్ష్మణ్, మాణిక్ రావు, మనోహర్, రవి గౌడ్, గణేష్ ముదిరాజ్, రాజేష్ గౌడ్, పట్టాభిరామ్, పద్మ, రెడ్డెమ్మ, సురేష్, శ్రీనివాస్, విజయేందర్, శివరాజ్, రాము, శివారెడ్డి, భాషా శివ, పవన్, నాగులు తదితరులు పాల్గొన్నారు.



# రాఘవపట్నం అంగన్వాడిలో 'అన్నప్రాసన' వేడుక

**చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**పోషకాహారం ఆవశ్యకతపై తల్లులకు అవగాహన**

**పాల్గొన్న సర్పంచ్ భవాని అరవింద్ గౌడ్**

**గొల్లపెల్లి, జనవరి 05 (మనసులో మాట):**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం-2లో సోమవారం అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ మరియు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడి సిబ్బంది చిన్నారులకు శాస్త్రోక్తంగా అన్నప్రాసన చేశారు. పోషకాలపై అవగాహన ఈ సందర్భంగా లబ్ధిదారులకు, తల్లులకు ఆరోగ్య సూత్రాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు వంటి బలవర్ధకమైన ఆహారం ఎంత ముఖ్యమో వివరించారు. వైద్యుల సూచనల మేరకు తగు జాగ్రత్తలు తీసుకుంటూ, పోషక విలువలు ఉన్న ఆహారాన్ని పిల్లలకు అందించాలని సూచించారు. పాల్గొన్న వారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్, ఉప సర్పంచ్ సిరవేణి రవి, వార్డు సభ్యులు బుర్ర తిరుపతి, కోమల్ల హనుమంతు, ఎంఢ్రికాయల గంగాధర్, కాళ్ళ జమున చంద్రశేఖర్, శ్రీపతుల లత శంకరయ్య, అంగన్వాడి టీచర్లు రమాదేవి, వి.రమాదేవి, ఏఎన్ఎం రజిత, ఆశావర్కర్లు, చిన్నారుల తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి సర్పంచ్
# సహపంక్తి భోజనం



- పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

**గొల్లపెల్లి, జనవరి 05 (మనసులో మాట):**

ప్రజాప్రతినిధులు ప్రజలతో మమేకమైనప్పుడే సమస్యలు తెలుస్తాయని నిరూపిస్తూ, జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామ సర్పంచ్ శోభన్ సోమవారం ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ (గ్రాస్) పాఠశాలకు వెళ్లిన ఆయన, విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడి వారి మంచి చెడుల గురించి చర్చించారు. అనంతరం మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో కలిసి కూర్చొని భోజనం చేశారు. నాణ్యత పాటించాలి.. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ, వారికి అందుతున్న ఆహారం రుచి, నాణ్యతను సర్పంచ్ స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆహారం పట్ల పాఠశాల సిబ్బంది తగు జాగ్రత్తలు వహించాలని, పరిశుభ్రమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అంగన్‌వాడీల పరిశీలన.. అనంతరం గ్రామంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను సర్పంచ్ సందర్శించారు. అక్కడ పిల్లలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన వంటి కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని సమయానికి అందించాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏటీఎంలో చోరీకి యత్నం.. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న పోలీసులు

- డయల్ 100 సమాచారంతో అప్రమత్తమైన మియాపూర్ పోలీసులు
- హఫీజ్‌పేట్ ఎస్‌బీఐ ఏటీఎంలో ఘటన



**శేరిలింగంపల్లి, జనవరి 05 (మనసులో మాట):**

ఏటీఎం కేంద్రాలే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. మాదాపూర్ జోన్ మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హఫీజ్‌పేట్, మార్తాండనగర్‌లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఏటీఎం వద్ద ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. డయల్ 100తో దొరికిపోయాడు.. ఏటీఎం వద్ద గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పదంగా ఉంటూ దొంగతనానికి ప్రయత్నిస్తున్నట్లు 'డయల్ 100' ద్వారా పోలీసులకు సమాచారం అందింది. దీంతో వెంటనే స్పందించిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ చోరీకి యత్నిస్తున్న వి. కాటమయ్య (24) అనే యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు అనంతపురం జిల్లా, అక్కంపల్లి మండలం, జార్జ్‌పేట్ గ్రామానికి చెందినవాడని పోలీసులు గుర్తించారు. ప్రజల భద్రతే ముఖ్యం: ఏసీపీ నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా మియాపూర్ ఏసీపీ సీహెచ్ వై శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజల భద్రతే తమకు ముఖ్యమని స్పష్టం చేశారు.

## పారిశుద్ధ్య నిర్మూలన చర్యలు
# వేగవంతం చేయాలి

**ఎంపీడీవో శ్రీనివాస్ వర్మ**



**జగదేవపూర్ - మనసులో మాట:**

గ్రామంలో పారిశుద్ధ్య నిర్మూలన చర్యలు వేగవంతం చేపట్టాలని ఎంపీడీవో శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు. సోమవారం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో పర్యటించారు. గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న నర్సరీని స్థానిక సర్పంచ్ రజితతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ పిచ్చి మొక్కలు చెత్త చెదారం లేకుండా పారిశుద్ధ్య నిర్మూలన చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. నర్సరీలో నూతన మొక్కల పెంపకం, నర్సరీ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా వివిధ అభివృద్ధి పనులను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. అంతకుముందు ఎంపీడీవో శ్రీనివాస్ వర్మకు స్థానిక నూతన సర్పంచ్ రజిత, ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డిలు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ భూమయ్య, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, స్థానిక నాయకులు అశోక్, ఎల్లారెడ్డి, మహేందర్ రెడ్డి, కార్యదర్శి నరేందర్, టెక్నికల్ అసిస్టెంట్ సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ పార్వతి, పంచాయతీ సిబ్బంది లచ్చయ్య, రాములు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు భరోసా



**జగదేవపూర్ - మనసులో మాట:**

సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు భరోసా కలుగుతుందని ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ భూమయ్య గ్రామ ఉపసర్పంచ్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన కుడుదుల లింగం, బట్టు కావ్య, మన్నె రామాంజనేయులు ఇటీవల హాస్పటల్లో చికిత్స పొందారు. అనంతరం మాజీ సీఎం గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ కు దరఖాస్తు చేసుకున్నారు. ఉమ్మడి మెదక్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు చెక్కులను అందజేశారు. కుడుదుల లింగంకు రూ. 82వేలు, బట్టు కావ్యకు రూ. 15వేలు, మన్నే రామాంజనేయులుకు రూ. 21500 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ తో పేదల బతుకులకు భరోసా కలుగుతుందన్నారు. గ్రామంలో ఎవరైనా అనారోగ్య బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకున్నట్లయితే వెంటనే సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు అశోక్, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, నాయకులు ఎల్లారెడ్డి, అశోక్, లచ్చిరెడ్డి, సీతయ్య, నిఖిల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, సత్తయ్య, నాగరాజు, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లోత్తునూరులో నీటి కష్టాలకు చెక్

**ఏళ్లనాటి సమస్యను పరిష్కరించిన కొత్త సర్పంచ్**

**పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతులు చేయించిన ఆకుల సుమన్ గౌడ్**

**ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్నామని వాపోయిన గ్రామస్తులు**

**సమస్య దృష్టికి రాగానే తక్షణమే స్పందించిన సర్పంచ్**



**గొల్లపెల్లి, జనవరి 05 (మనసులో మాట):**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోత్తునూరు గ్రామంలో గత కొన్నేళ్లుగా ప్రజలను వేధిస్తున్న తాగునీటి సరఫరా, పైప్‌లైన్ లీకేజీ సమస్యలకు నూతన సర్పంచ్ ఆకుల సుమన్ గౌడ్ శాశ్వత పరిష్కారం చూపారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో వాటర్ పైప్‌లైన్‌లు దెబ్బతిని లీకేజీలు అవుతుండటంతో, నీటి సరఫరా సక్రమంగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే స్పందన.. సంవత్సరాల తరబడి కొనసాగుతున్న ఈ సమస్యను గ్రామస్తులు ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచ్ ఆకుల సుమన్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన వెంటనే స్పందించి, సంబంధిత సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లీకేజీలను వెంటనే రిపేర్ చేయించి, నీటి సరఫరాలో అవాంతరాలను తొలగించారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించిన సర్పంచ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ కరాటే పోటీల్లో
# దుబ్బాక విద్యార్థుల సత్తా

### 5 గోల్డ్ మెడల్స్ కైవసం

- హైదరాబాద్‌లో జరిగిన 30వ ఆల్ ఇండియా ఓపెన్ ఛాంపియన్‌షిప్
- విజేతలకు బహుమతులు అందజేసిన సినీ హీరో ఇంద్రసేన
- మహిళలకు ఆత్మరక్షణ విద్య ఎంతో అవసరమని సూచన




**దుబ్బాక, (మనసులో మాట):** హైదరాబాద్‌లోని ఎల్‌బీ ఇండోర్ స్టేడియంలో ఆదివారం (జనవరి 4) జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణానికి చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. విక్టరీ షాతోకన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన '30వ ఇన్విటేషన్ ఓపెన్ ఆల్ స్టైల్ చాంపియన్‌షిప్'లో దుబ్బాక చిన్నారులు ఏకంగా ఐదు గోల్డ్ మెడల్స్ సాధించి సత్తా చాటారు. ఈ మెగా టోర్నమెంట్‌లో వివిధ ప్రాంతాల నుంచి సుమారు 2000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇంతటి పోటీలోనూ యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు, మాస్టర్ బురాని శ్రీకాంత్ శిక్షణలో దుబ్బాక విద్యార్థులు అద్భుత ప్రదర్శన చేశారు. విద్యార్థులను తీర్చిదిద్దిన మాస్టర్ శ్రీకాంత్‌ను ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సినీ హీరో ఇంద్రసేన.. మెమెంటో, ఛాంపియన్‌షిప్ కప్‌తో ప్రత్యేకంగా అభినందించారు. విజేతలకు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసిన అనంతరం హీరో ఇంద్రసేన మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో మానసిక, శారీరక దృఢత్వంతో పాటు ఆత్మరక్షణ విద్య చాలా అవసరమని అన్నారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను దృష్టిలో ఉంచుకుని, ప్రతి అమ్మాయి కరాటే నేర్చుకొని తమను తాము కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. చదువుతో పాటు కరాటే వంటి విద్యలు నేర్చుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. పోటీల్లో దిశా స్కూల్‌కు చెందిన తన్విక, హరి శ్రీ, లోహిత; మాస్టర్ మైండ్ స్కూల్ విద్యార్థి విహాన్; గాయత్రి వివేకానంద విద్యాలయం విద్యార్థి మనశ్విన్ బంగారు పతకాలు సాధించారు. విజేతలను కరాటే మాస్టర్లు సురేందర్, నాగరాజు, బాబురావు, దిశా స్కూల్ హెడ్‌మాస్టర్ కమల్, యాదగిరి తదితరులు ఘనంగా అభినందించారు.

# విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తా

### కంజర్ల చంద్రశేఖర్ హామీ



**చిన్నశంకరంపేట, జనవరి 5 (మనసులో మాట):**

విశ్రాంత ఉద్యోగుల సహకారానికి, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, చిన్నశంకరంపేట సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ స్పష్టం చేశారు. సోమవారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు సర్పంచ్ చంద్రశేఖర్‌తో పాటు ఉప సర్పంచ్ భాను ప్రసాద్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలం సేవలందించి విశ్రాంతి తీసుకుంటున్న ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా, వాటిని తీర్చేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎండి గౌస్, యాదగిరి, విశ్వనాథం, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# గజగట్లపల్లిలో నీటి కష్టాలు తీరుస్తా

### సర్పంచ్ నాగభూషణం హామీ



**చిన్నశంకరంపేట, జనవరి 5 (మనసులో మాట):**

చిన్నశంకరంపేట మండలంలోని గజగట్లపల్లి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని గ్రామ సర్పంచ్ నాగభూషణం హామీ ఇచ్చారు. గత కొంతకాలంగా గ్రామంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, దీనిని నివారించేందుకు ఆయన సోమవారం గ్రామంలోని వీధి వీధి తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్.డబ్ల్యూ.ఎస్) ఏఈ స్వప్నతో కలిసి గ్రామంలోని బోరు బావులను, పైపులైన్లను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాడైన బోరు బావులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించారు. పైపులైన్ల మరమ్మతులు, ఇతర అవసరాల కోసం ఏఈ స్వప్న అంచనాలు (ఎస్టిమేషన్) రూపొందించారు. త్వరలోనే పనులు పూర్తి చేసి నీటి సరఫరాను మెరుగుపరుస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# "కౌలాస్ కోట, నిజాం సాగర్, నాగన్న బావిని పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతాం

- "స్వదేశ్ దర్శన్ కింద నిజాం సాగర్ వద్ద రూ. 9.97 కోట్లతో ఎకో టూరిజం పనులు
- కౌలాస్ కోట అభివృద్ధికి రూ. 5 కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు
- శాసనసభలో ప్రకటించిన పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్/కామారెడ్డి, జనవరి 5 (మనసులో మాట):**

కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. కౌలాస్ కోట, నిజాం సాగర్, నాగన్న (మెట్ల) బావి వంటి చారిత్రక, ప్రకృతి రమణీయ ప్రదేశాలను పర్యాటక కేంద్రాలుగా మారుస్తామని స్పష్టం చేశారు. సోమవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో కౌలాస్ కోట, నిజాం సాగర్ పర్యాటకాభివృద్ధిపై జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు అడిగిన ప్రశ్నకు మంత్రి సవివరమైన సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సభకు వివరించారు. నిజాం సాగర్ వద్ద ఎకో టూరిజం హంగులు స్వదేశ్ దర్శన్ 2.0 లోని 'సీబీడీడీ' (ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్‌మెంట్) ఉప పథకం కింద 2025 సంవత్సరంలో కామారెడ్డి జిల్లాలోని నిజాం సాగర్ వద్ద ఎకో టూరిజం అభివృద్ధికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఇందుకోసం రూ. 9.97 కోట్లు కేటాయించి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. నిజాం సాగర్ యొక్క సహజసిద్ధ ప్రకృతి అందాలను ఏమాత్రం దెబ్బతీయకుండా, వాటిని కాపాడుతూనే ఒక స్థిరమైన, పర్యావరణ అనుకూల పర్యాటక కేంద్రంగా దీనిని తీర్చిదిద్దడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పనులు చురుగ్గా సాగుతున్నాయని మంత్రి సభ దృష్టికి తెచ్చారు. అత్యాధునిక సౌకర్యాలతో కాటేజీలు ఈ నిధులతో పర్యాటకుల కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి వివరించారు. ఇందులో భాగంగా 17 పర్యావరణ అనుకూల మాడ్యులర్ కాటేజీలు, రుచికరమైన వంటకాలతో కూడిన రెస్టారెంట్, డైనింగ్ సౌకర్యాలు, స్పా, వెల్నెస్ సెంటర్, సుందరమైన ప్రవేశ ద్వారాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పర్యాటకులకు ఆహ్లాదాన్ని పంచేలా ల్యాండ్‌స్కేపింగ్, నడక కోసం ప్రత్యేకమైన పాదచారుల మార్గాలు, ఇతర ప్రాథమిక మౌలిక సదుపాయాల పనులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయని వెల్లడించారు. కౌలాస్ కోటపై సమగ్ర అధ్యయనం చారిత్రక కౌలాస్ కోట ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, దీనిని ఒక ఏకీకృత పర్యాటక సర్క్యూట్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. ఇందులో భాగంగా 2025–26 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి వివరణాత్మక సాధ్యాసాధ్యాల అధ్యయనం (ఫీజిబిలిటీ స్టడీ) చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. పర్యాటక సామర్థ్యం, సందర్శకుల రద్దీని తట్టుకునే శక్తి, రవాణా అనుసంధానం, మౌలిక సదుపాయాల అవసరాలు, పర్యావరణ, వారసత్వ సంరక్షణ అంశాలు, ఆర్థిక సాధ్యత, 'పీపీపీ' (ప్రభుత్వ–ప్రైవేట్ భాగస్వామ్యం) వంటి అమలు నమూనాలపై ఈ అధ్యయనం జరుగుతుందని వివరించారు. ఈ నివేదిక ఆధారంగా తగిన ప్రతిపాదనలు రూపొందించి, దశలవారీగా పనులు చేపడతామని స్పష్టం చేశారు. కేంద్రానికి రూ. 5 కోట్ల ప్రతిపాదనలు పురావస్తు శాఖ పరిధిలోని చారిత్రక కౌలాస్ కోట సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి జూపల్లి చెప్పారు. గతంలోనే 13వ ఆర్థిక సంఘం నిధులతో రూ. 50 లక్షల అంచనా వ్యయంతో కొన్ని అత్యవసర సంరక్షణ పనులు చేపట్టామని గుర్తుచేశారు. ఇప్పుడు కోటను పూర్తిస్థాయిలో పునరుద్ధరించేందుకు, పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు రూ. 5 కోట్లు మంజూరు చేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక ప్రతిపాదనలు పంపినట్లు ఆయన సభకు తెలియజేశారు. యువతకు ఉపాధి – ప్రాంతీయ అభివృద్ధి జుక్కల్ అసెంబ్లీ నియోజకవర్గంలో పర్యాటక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ద్వారా స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. పర్యావరణ, వారసత్వ పర్యాటకాన్ని ప్రోత్సహించడం ద్వారా కామారెడ్డి జిల్లాలో సమతుల్య ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని, దీనికోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు.

# సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం





- భారీ ర్యాలీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు
- జంగరాయి సర్పంచ్ ఆవుల గోపాల్ రెడ్డికి గజమాలతో సత్కారం
- మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు ఆధ్వర్యంలో మెదక్‌కు పయనం
- బైక్ ర్యాలీలో పాల్గొన్న నూతన సర్పంచులు, కార్యకర్తలు

**చిన్నశంకరంపేట, జనవరి మనసులో మాట**

మెదక్ జిల్లా సర్పచచుల ఫోరచ అధ్యక్షుడిగా చిన్నశచకరచ పేట మచడలచ జచచరాయి గ్రామ సర్పచచ్ ఆవుల గోపాల్ రెడ్డి ఎచపికయ్యారుచ ఈ సచదర్భచగా సోమవారచ జిల్లా కేచద్రచలో జరిగిన ఆయన ప్రమాణ స్వీకారోత్సవానికి వెళ్లేచదుకు చిన్నశచకరచ పేట మచడలచ నుచచి కాచగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయిచచజమాలతో సత్కారచచచ ముచదుగా మచడల కేచద్రచలో గోపాల్ రెడ్డిని కాచగ్రెస్ రాష్ట్ర నాయకులుచ మాజీ ఎమ్మెల్యే టిచ హనుమచతరావుచ మాజీ సర్పచచుల ఫోరచ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డిచ కాచగ్రెస్ మచడల అధ్యక్షుడు సాన సత్యనారాయణచ జిల్లా నాయకులు రాజిరెడ్డి ఆధ్వర్యచలో ఘనచగా సన్మానిచచారుచ ఆయనకు చజమాల వేసి ప్రత్యేకచగా శుభాకాచక్షలు తెలిపారుచఅనచతరచ నాయకులుచ కార్యకర్తలుచ ఆయా గ్రామాల నూతన సర్పచచులు భారీ బైక్ ర్యాలీగా మెదక్ బయలుదేరారుచ తమ నాయకుడికి పదవి దక్కడచ పట్ల హర్షచ వ్యక్తచ చేశారుచ ఈ

# వైభవంగా నవాబ్ పేట మల్లన్న కళ్యాణం

- ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే రోహిత్ రావు
- మల్లన్న ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా
- ఆలయ నిర్వాహకుల ఘన స్వాగతం.. శాలువాతో సత్కారం
- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గొల్ల కురుమ సంఘం సభ్యులు



**మనసులో మాట-మెదక్**

జిల్లా కేంద్రమైన మెదక్, నవాబ్ పేటలో కొలువైన శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి మెదక్ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) రోహిత్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ నిర్వాహకులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ రావు దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవాబ్ పేట గొల్ల కురుమ సంఘం సభ్యులు, కాలనీవాసులతో కలిసి ఈ జాతరలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. మల్లన్న స్వామి ఆశీస్సులతో మెదక్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. స్వామివారి కళ్యాణంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ముత్యం గౌడ్, నవాబ్ పేట గొల్ల కురుమ సంఘం సభ్యులు, కాంగ్రెస్ పట్టణ నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖరీదైన బైకులే వీరి టార్గెట్

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా గుట్టు రట్టు





- రూ. 80 లక్షల విలువైన 21 'హై ఎండ్' బైక్‌లు స్వాధీనం
- చోరీ చేసిన బండ్లతో సొంతూరులో 'స్పేర్ పార్ట్స్' వ్యాపారమే లక్ష్యం
- ముగ్గురు అరెస్ట్.. వివరాలు వెల్లడించిన ఏసీపీ శ్రీనివాసరావు

**శేరిలింగంపల్లి, జనవరి 05 (మనసులో మాట):**

ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, దుకాణాల ముందు పార్క్ చేసిన ఖరీదైన (హై ఎండ్) బైక్‌లే లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును మియాపూర్ పోలీసులు రట్టు చేశారు. నిందితుల నుంచి రూ. 80 లక్షల విలువ చేసే 21 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మియాపూర్ ఏసీపీ వై. శ్రీనివాసరావు, ఎస్‌హెచ్ఓ శివప్రసాద్‌తో కలిసి సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

### కేటీఎం బైక్ చోరీతో తీగ లాగితే..

మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ఇంటి ముందు పార్క్ చేసిన కేటీఎం డ్యూక్ బైక్ చోరీకి గురైనట్లు బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించారు. ఆంధ్రప్రదేశ్ రాజమండ్రికి చెందిన నలందుర్గా శ్రీనివాస్ సాయి కిరణ్, గొట్టపు లీలా సాయిలను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేయగా, మరో నిందితుడు పురంశెట్టి విజయ శివసాయి ప్రసాద్‌ను ఏపీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠాలోని మరో సభ్యుడు గెడ్డం ప్రవీణ్ అలియాస్ బన్నీ పరారీలో ఉన్నాడు.

### స్పేర్ పార్ట్స్ దందా కోసం చోరీలు..

పట్టుబడిన నిందితులంతా స్నేహితులేనని, వీరికి గతంలో నేర చరిత్ర ఉందని పోలీసులు తెలిపారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ప్రధాన నిందితుడు నలందుర్గా శ్రీనివాస్ సాయి కిరణ్ చోరీలకు పథకం రచించాడు. సైబరాబాద్, సంగారెడ్డి పరిధిలో రాత్రి వేళల్లో రెక్కీ నిర్వహించి బైకులు దొంగిలించేవారు. ఇలా దొంగిలించిన బైక్‌ల విడిభాగాలతో తమ సొంతూరులో 'బైక్ స్పేర్ పార్ట్స్ హోల్‌సేల్ షాపు' ప్రారంభించాలనేది వీరి ఆలోచన. పట్టుబడకుండా ఉండేందుకు వాహనాల ఇంజిన్, ఛాసిస్ నంబర్లు కూడా మార్చేవారని విచారణలో తేలింది. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన క్రైమ్ డీఐ రమేష్ నాయుడు, డీఎస్ఐ నర్సింహారెడ్డి మరియు ఇతర సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

# వెనిజులాపై అమెరికా సామ్రాజ్యవాదాన్ని ఖండిద్దాం

### గజ్వేల్‌లో సిఐటియు నిరసన



**గజ్వేల్, జనవరి 5 (మనసులో మాట):**

వెనిజులా దేశంపై అమెరికా అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘించి దాడి చేయడాన్ని నిరసిస్తూ గజ్వేల్‌లో సిఐటియు (సి.ఐ.టి.యు) ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. వెనిజులా అధ్యక్షుడు నికోలాస్ మదురోను, ఆయన భార్యను అక్రమంగా నిర్బంధించడాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ పాల్గొని ప్రసంగించారు. వెనిజులాపై అక్రమంగా బాంబు దాడులు చేసి, దేశ అధ్యక్షుడిని, ఆయన భార్యను కిడ్నాప్ చేయడం ఉగ్రవాద చర్య అని మండిపడ్డారు. ఇది అంతర్జాతీయ న్యాయ సూత్రాలను తుంగలో తొక్కడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెనిజులా మత్తుమందులు సరఫరా చేస్తుందనేది కేవలం కుంటి సాకు మాత్రమేనని రవికుమార్ విమర్శించారు. వెనిజులాలో ఉన్న అత్యంత సారవంతమైన చమురు వనరులను ఆక్రమించుకోవడానికి గత 20 సంవత్సరాలుగా అమెరికా ప్రయత్నం చేస్తోందని, అందులో భాగమే తాజా ఉగ్ర దాడి అని ఆరోపించారు. అగ్ర రాజ్యాలు ఇలా దాడులకు తెగబడితే ప్రపంచంలో తీవ్ర అశాంతి నెలకొంటుందని, ఈ చర్యలను ప్రపంచమంతా ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, జిల్లా కమిటీ సభ్యులు వేణుగోపాల్, రంగారెడ్డి, అమ్ముల బాల నరసయ్య, నాయకులు మొగుళ్ళ రాజు, కొమ్ము స్వామి, చంద్రశేఖర్ రెడ్డి, రవికుమార్, వెంకట్రావు, మనోజ్ కుమార్, రాజులు, రమేష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న సాగర్ బాధితులకు అన్యాయం

- ప్రత్యేక వార్డులు కేటాయించాలి.. మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత



**గజ్వేల్, జనవరి 5 (మనసులో మాట):**

మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో మాజీ సర్పంచులు దామరంచ ప్రతాప్ రెడ్డి, కొలిచెలిమే స్వామి ఆధ్వర్యంలో బాధితులు అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో వార్డుల పునర్విభజన ప్రక్రియలో భాగంగా తమ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఓటర్లను వేర్వేరు వార్డుల్లో కలిపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ఎవరు ఏ వార్డు పరిధిలోకి వస్తారో తెలియక ప్రజలు తీవ్ర అయోమయానికి గురవుతున్నారని తెలిపారు. ఆర్ అండ్ ఆర్ కాలనీకి ప్రత్యేకంగా ఓటర్ల జాబితా తయారు చేయాలని, తమకు ప్రత్యేక వార్డులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం తమకు 6 వార్డులు కేటాయించడం సంతోషంగానే ఉన్నా, ఆ 6 వార్డులు పూర్తిగా తమ ముంపు గ్రామాల ప్రజలకే చెందేలా చూడాలని, ఇతరులతో కలపవద్దని అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో బాలకిషన్, నర్సింలు, పురుషోత్తం రెడ్డి, జహంగీర్, శ్రీనివాస్, కనక గౌడ్, తిప్పారమ్ కనకయ్య, నాగరాజు, పరుశురాం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



### లబ్ధిదారులకు అందజేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**దుబ్బాక, (మనసులో మాట):** దుబ్బాకలోని సి.ఎస్.ఆర్ క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి కష్టాల్లో ఉన్నా ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందన్నారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు సి.ఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఊరటనిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పేదలకు వరం 'ఉజ్వల' పథకం

### ఎంపీ రఘునందన్ రావు సహకారంతో గ్రామాభివృద్ధి
### సర్పంచ్ దివ్యభారతి



**చిన్నశంకరంపేట, జనవరి 5 (మనసులో మాట):**

ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఉజ్వల' ఉచిత గ్యాస్ పథకం పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని సర్పంచ్ దివ్యభారతి లింగ గౌడ్ అన్నారు. సోమవారం చిన్నశంకరంపేట మండలంలోని మడూర్, శాలిపేట గ్రామాల్లో లబ్ధిదారులకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దివ్యభారతి లింగాగౌడ్, కేతమ్మ నారాయణ పాల్గొని లబ్ధిదారులకు గ్యాస్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దివ్యభారతి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సామాన్యులకు మేలు చేస్తున్నాయని కొనియాడారు. మెదక్ పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) రఘునందన్ రావు సహకారంతో గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**దుబ్బాక, (మనసులో మాట):** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ, జనవరి 10న సూర్యాపేటలో జరగనున్న ఉద్యమకారుల మహాసభ గోడ పత్రికను దుబ్బాకలో ఆవిష్కరించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాకలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర కమిటీ నాయకురాలు ఇంద్రక్క సమక్షంలో ఉద్యమకారుడు కాసారం కృష్ణ గౌడ్, ఉద్యమ కళాకారిణి ధనలక్ష్మి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంద్రక్క మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఉద్యమకారులందరూ పెద్ద ఎత్తున పాల్గొని, సూర్యాపేటలో జరిగే మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# కేసీఆర్ ఇంటి ముందు కాంగ్రెస్ ధర్నా ఓ డ్రామా

### మాజీ ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు దేవి రవీందర్, గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు



**గజ్వేల్, జనవరి 5 (మనసులో మాట):**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నివాసం ముందు కాంగ్రెస్ నేతలు చేసిన ధర్నా కేవలం రాజకీయ నాటకమని మాజీ ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు దేవి రవీందర్, గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు విమర్శించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. గజ్వేల్ అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్‌కు సవాల్ విసిరారు. మల్లన్న సాగర్ పనులను అడ్డుకున్నది కాంగ్రెస్సేనని, ఇప్పుడు బీఆర్ఎస్ హయాంలో మంజూరైన 180 కోట్ల నిధులను కొడంగల్‌కు మళ్లించారని మండిపడ్డారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కళ్యాణ్ నగర్ నర్సింగరావు, గొడుగు స్వామి, మాజీ సర్పంచ్ బచ్చలి మైపాల్, చిక్కుడు నర్సింలు, సంతోష్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 8 మందికి జైలు

### గజ్వేల్ సీఐ రవికుమార్



**గజ్వేల్, జనవరి 5 (మనసులో మాట):**

మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 8 మందికి ఒక రోజు జైలు శిక్ష పడింది. గజ్వేల్ పట్టణంలోని పిడిచెడ్, తూప్రాన్, క్యాసారం ఎక్స్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతాల్లో గజ్వేల్ సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఇటీవల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 12 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వారిని సోమవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్ ముందు హాజరుపరచగా.. విచారణ జరిపిన న్యాయమూర్తి 8 మందికి ఒక రోజు జైలు శిక్ష విధించారు. మిగిలిన 4 మందికి కలిపి రూ. 40 వేలు (ఒక్కొక్కరికి 10 వేలు) జరిమానా విధించారు. ప్రమాదాల నివారణకే రోజూ తనిఖీలు చేస్తున్నామని, మద్యం తాగి వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సీఐ రవికుమార్ హెచ్చరించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఏ రాజకీయ నాయకుడు మా గ్రామానికి రావొద్దు

## పెద్ద హరివాణం గ్రామస్తులు హెచ్చరిక....

తమ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని పెద్ద హరివాణం గ్రామస్తుల నిరసన

గత కొద్ది రోజులుగా రిలే దీక్షలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

తాజాగా ఏ రాజకీయ నాయకుడు మా గ్రామానికి రావద్దు అంటూ బోర్డు ఏర్పాటు చేసిన వైనం




కర్నూలు జిల్లా, ఆదోని -2 మండలంలోని పెద్ద హరివాణం గ్రామస్తులు ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. తమ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించేంత వరకు ఏ రాజకీయ నాయకుడినీ గ్రామంలో అడుగు పెట్టనివ్వకూడదని గ్రామస్తులంతా తీర్మానించారు. ఈ మేరకు ఆదివారం గ్రామ సరిహద్దులో బోర్డును ఏర్పాటు చేసి తమ నిరసనను తెలియజేశారు. రాష్ట్రంలోనే అతిపెద్ద మండలమైన ఆదోని మండలాన్ని నాలుగు మండలాలుగా విభజించాలని గత సంవత్సరం నుండి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. శాసనసభలో ఈ అంశంపై ప్రస్తావించారు. ఈ క్రమంలో కొద్ది రోజులుగా పెద్ద హరివాణం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ గ్రామస్థులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. అయితే, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆదోని మండలాన్ని రెండు మండలాలుగా విభజిస్తూ ఆదోని, పెద్ద హరివాణం మండలాలుగా ప్రకటించింది. ఇందులో ఆదోని మండలంలో 24 గ్రామాలు, పెద్ద హరివాణం మండలంలో 22 గ్రామాలను కేటాయించింది. అయితే 16 గ్రామాల ప్రజలు .. పెద్ద హరివాణం మండల కేంద్రంలో విలీనాన్ని వ్యతిరేకిస్తూ దీక్షలు చేయడంతో ప్రభుత్వం వెనకడుగు వేసి పెద్ద హరివాణం మండలం కాకుండా ఆదోని - 1, ఆదోనీ -2 మండలంగా ప్రకటించింది. ఈ నిర్ణయంపై పెద్ద హరివాణం గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ గత వారం రోజులుగా నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఆందోళనలో భాగంగా ఆదివారం గ్రామానికి చెందిన పలువురు మండల కేంద్రం ఏర్పాటు కోసం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మండల సాధన కమిటీ అధ్యక్షుడు ఆదినారాయణ రెడ్డి, మధులు మాట్లాడుతూ.. తమ గ్రామాన్ని మండలంగా ప్రకటించి గెటిజ్ నోటిఫికేషన్ ఇచ్చి ఇప్పుడు ఆదోని - 1, ఆదోనీ -2 మండలాలుగా ప్రకటించడం దారుణమన్నారు. నాయకులు తమను, తమ గ్రామాన్ని మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఏ పార్టీ రాజకీయ నాయకులు తమ గ్రామంలోకి రావడానికి వీల్లేదని స్పష్టం చేశారు. తిరిగి మండల కేంద్రంగా ప్రకటించే వరకు ఉద్యమం ఆగదని పేర్కొన్నారు

---

# చరిత్ర సృష్టించిన భారత్

## వరి ఉత్పత్తిలో తొలి స్థానం రెండో స్థానానికి చైనా

150 మిలియన్ టన్నుల బియ్యం ఉత్పత్తితో ప్రపంచానికి అన్నం పెట్టే దేశంగా భారత్

ప్రపంచ వ్యవసాయ రంగంలో భారత్ సరికొత్త చరిత్రను లిఖించింది. వరి ధాన్యం (=అన్నం) ఉత్పత్తిలో ఇప్పటివరకు అగ్రస్థానంలో ఉన్న చైనాను అధిగమించి, ప్రపంచంలోనే అతిపెద్ద వరి ఉత్పత్తిదారుగా భారత్ అవతరించింది. ఈ విషయాన్ని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సోమవారం ఢిల్లీలో అధికారికంగా ప్రకటించారు.మంత్రి వెల్లడించిన వివరాల ప్రకారం, భారత్ 150.18 మిలియన్ టన్నుల బియ్యాన్ని ఉత్పత్తి చేయగా, చైనా ఉత్పత్తి 145.28 మిలియన్ టన్నులకే పరిమితమైంది. ఇది భారత వ్యవసాయ రంగం సాధించిన చారిత్రక విజయంగా కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.





ప్రపంచ వ్యవసాయ రంగంలో భారత్ సరికొత్త చరిత్రను లిఖించింది. వరి ధాన్యం ఉత్పత్తిలో ఇప్పటివరకు అగ్రస్థానంలో ఉన్న చైనాను అధిగమించి, ప్రపంచంలోనే అతిపెద్ద వరి ఉత్పత్తిదారుగా భారత్ అవతరించింది. ఈ విషయాన్ని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సోమవారం ఢిల్లీలో అధికారికంగా ప్రకటించారు.మంత్రి వెల్లడించిన వివరాల ప్రకారం, భారత్ 150.18 మిలియన్ టన్నుల బియ్యాన్ని ఉత్పత్తి చేయగా, చైనా ఉత్పత్తి 145.28 మిలియన్ టన్నులకే పరిమితమైంది. ఇది భారత వ్యవసాయ రంగం సాధించిన చారిత్రక విజయంగా కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఒకప్పుడు ఆహార కొరతతో ఇబ్బంది పడిన భారత్, నేడు ప్రపంచ దేశాలకు బియ్యం సరఫరా చేసే స్థాయికి చేరుకోవడం గర్వకారణమని చౌహాన్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా భారత వ్యవసాయ పరిశోధన మండలి అభివృద్ధి చేసిన 25 రకాల పంటలకు చెందిన 184 కొత్త అధిక దిగుబడి వంగడాలను మంత్రి విడుదల చేశారు. వాతావరణ మార్పులు, కరువు పరిస్థితులు, నేలల లవణీయత వంటి సవాళ్లను తట్టుకునేలా ఈ విత్తనాలను రూపొందించామని ఆయన తెలిపారు. గత 11 ఏళ్లలో మొత్తం 3,236 అధిక దిగుబడినిచ్చే వంగడాలకు ఆమోదం తెలిపినట్లు గుర్తుచేశారు. భారత్ ప్రస్తుతం ప్రపంచ మార్కెట్లకు బియ్యాన్ని ఎగుమతి చేసే ప్రధాన దేశంగా మారిందని మంత్రి వెల్లడించారు. ఈ కొత్త వంగడాలు త్వరితగతిన రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దేశాన్ని వ్యవసాయరంగంలో మరింత స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దేందుకు పప్పుధాన్యాలు, నూనెగింజల ఉత్పత్తిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని వ్యవసాయ శాస్త్రవేత్తలకు సూచించారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ప్రైవేట్ విత్తన కంపెనీల సమిష్టి కృషి ఫలితంగానే ఈ ఘన విజయం సాధ్యమైందని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. భారత రైతుల కృషి, శాస్త్రవేత్తల పరిశోధనలు కలిసి దేశాన్ని ప్రపంచ వ్యవసాయ శక్తిగా నిలబెట్టాయని ఆయన ప్రశంసించారు



## టెన్నిస్ అసోసియేషన్ నుంచి వైదొలిగిన జకోవిచ్

సెర్బియన్ టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. తాను ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్ నుంచి వైదొలుగుతున్నట్లు తాజాగా ప్రకటించాడు. అయితే ఈ అసోసియేషన్?ను నొవాక్ ఆరేళ్ల కిందట వాసెక్ పోస్పిసిల్?తో కలిసి స్థాపించాడు. టెన్నిస్ ప్లేయర్లకు కెరీర్ పరంగా మద్దతుగా నిలుస్తూ, సహాయం చేయాలన్న ఉద్దేశంతో ఇది స్థాపించారు. అయితే ఇప్పుడు అసోషియేషన్‌లో పారదర్శకత లోపించిందని సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు. అందుకే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని తెలిపాడు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ షేర్ చేశాడు. ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్ల్ అసోసియేషన్? నుంచి పూర్తిగా తప్పుకోవాలని అనుకుంటున్నాను. చాలా ఆలోచించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నా. టెన్నిస్ ప్లేయర్లకు మద్దతు, ఇండిపెండెంట్ వాయిస్ ఇచ్చేందుకు వాసెక్?తో కలిసి నేను ఈ ఆర్గనైజేషన్ స్థాపించినందుకు గర్విస్తున్నా. కానీ, అసోసియేషన్?లో పారదర్శకత లోపించింది. ప్రస్తుతం సంస్థ నడుస్తున్న విధానాలతో నేను ఇకపై ఏకీభవించలేనని అర్థమైపోయింది• అని జకోవిచ్ పోస్ట్?లో రాసుకొచ్చాడు. అలాగే ఇకపై తన పూర్తి దృష్టంతా టెన్నిస్ కెరీర్?, కుటుంబంపైనే ఉంటుందని చెప్పుకొచ్చాడు. •ఇకపై నా ఫోకస్ మొత్తం టెన్నిస్ కెరీర్?, నా కుటుంబం, నా విలువలను ప్రతిబింబించే క్రీడలకు నా వంతు సహాకారం అందిస్తాను. ఇందులో కొనసాగుతున్న క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. కానీ ఈ అసోసియేషన్‌తో నా ప్రయాణం మాత్రం ఇక్కడితో ముగిసింది• అని జకోవిచ్ పేర్కొన్నాడు. తన తోటి ఆటగాడు వాసెక్? పోస్పిసిల్?తో కలిసి జకోవిచ్ 2019లో ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్‌ను స్థాపించారు. ప్రొఫెషనల్ టెన్నిస్‌ను నిర్వహిస్తున్న తీరుపై ఆటగాళ్లలో అసంతృప్తి పెరగడంతో దీనికి స్థాపించారు. ఈ ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్ అనేది పురుష, మహిళా టెన్నిస్ ఆటగాళ్ల సంఘం. ఈ సంస్థ క్రీడా పాలక సంస్థలతో సంబంధం లేకుండా ఆటగాళ్లకు స్వేచ్ఛనివ్వడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో ఉమెన్స్ టెన్నిస్ అసోసియేషన్, ఇంటర్నేషనల్ టెన్నిస్ ఫెడరేషన్ , ఇంటర్నేషనల్ టెన్నిస్ ఇంటిగ్రిటీ ఏజెన్సీ ఉన్నాయి. ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్‌ను ప్రారంభానికి ముందు, ఆటగాళ్లు ప్లేయర్ కౌన్సిల్ ద్వారా ప్రాతినిధ్యం వహించేవారు. ఇది పర్యటన నిర్మాణంలో ఒక సలహా సంస్థగా ఉండేది. అయితే ఆటగాళ్లు తమ స్వరాన్ని, ఆందోళనలను వ్యక్తపరిచేందుకు ఒక బలమైన, స్వతంత్ర వేదిక అవసరమని జకోవిచ్ భావించాడు. దీంతో 2019లో వైదొలిగి ఈ అసోసియేషన్?కు ప్రారంభించాడు. తాజాగా ఇందులో నుంచి కూడా బయటకు వచ్చేశాడు.

## ఇకపై వైట్‌వాష్‌లు ఉండవు.. టెస్టుల్లో సర్జికల్ స్ట్రైకులే..

భారత టెస్టు క్రికెట్‌లో గత కొంతకాలంగా ఎదురవుతున్న పరాజయాలకు అడ్డుకట్ట వేయాలని టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నడుం బిగించారు. సొంతగడ్డపై సౌతాఫ్రికాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో 0-2తో వైట్‌వాష్‌కు గురైన తర్వాత, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకూడదని గిల్ ఒక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశారు. దీని కోసం ఆయన ఏకంగా బీసీసీఐ ముందు ఒక భారీ డిమాండ్ ఉంచారు. గిల్ తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. గత 13 నెలల కాలంలో టీమిండియా సొంతగడ్డపై రెండుసార్లు టెస్ట్ సిరీస్‌లలో ఘోరంగా ఓడిపోయింది. ముఖ్యంగా సౌతాఫ్రికా చేతిలో ఎదురైన ఓటమి బీసీసీఐని ఆలోచనలో పడేసింది. ఈ నేపథ్యంలో సెలెక్టర్లు, టీమ్ లీడర్‌షిప్ గ్రూప్‌తో బోర్డు నిర్వహించిన సమీక్ష సమావేశంలో శుభ్‌మన్ గిల్ తన మనసులోని మాటను బయటపెట్టారు. కేవలం నాలుగు రోజుల ముందు ప్రాక్టీస్ చేసి మైదానంలోకి దిగడం వల్ల ఫలితాలు రావడం లేదని, అందుకే ఇకపై ప్రతి టెస్ట్ సిరీస్‌కు ముందు కనీసం 15 రోజుల ట్రైనింగ్ క్యాంప్ ఉండాలని గిల్ డిమాండ్ చేశారు. గతేడాది ఆసియా కప్ ముగిసిన కేవలం 4 రోజులకే టీమిండియా వెస్టిండీస్‌తో టెస్ట్ మ్యాచ్ ఆడాల్సి వచ్చింది. అలాగే దక్షణాఫ్రికాతో సిరీస్ ముందు కూడా గిల్, ఇతర టెస్ట్ స్పెషలిస్ట్ ఆటగాళ్లు ఆస్ట్రేలియా నుంచి వచ్చిన 4 రోజులకే మ్యాచ్‌లోకి దిగారు. ఇలాంటి బిజీ షెడ్యూల్ వల్ల ఆటగాళ్లకు రెడ్ బాల్ క్రికెట్‌కు అలవాటు పడే సమయం దొరకడం లేదని గిల్ వాదిస్తున్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం.. గిల్ ప్లానింగ్ పట్ల బీసీసీఐ, సెలెక్టర్లు చాలా సంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. గిల్ విజన్, క్లారిటీ చూసి బోర్డు కూడా అతనికి మద్దతుగా నిలిచే అవకాశం ఉంది. భారత జట్టు బిజీ షెడ్యూల్ మధ్య 15 రోజుల క్యాంప్ నిర్వహించడం కత్తి మీద సామే. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పరిమిత ఓవర్ల సిరీస్‌లలో బిజీగా ఉంటే, ఈ రెడ్ బాల్ క్యాంప్ బాధ్యతలను వివిఎస్ లక్ష్మణ్ కు అప్పగించే ఆలోచనలో కూడా బోర్డు ఉంది. గిల్ డిమాండ్ గనుక అమలైతే, భారత టెస్ట్ జట్టు మరింత పటిష్టంగా తయారవుతుందని మాజీ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు.

# జనవరి 9 నుంచి మహిళా ప్రీమియర్ లీగ్ ప్రారంభం

### 5 జట్ల మధ్య జరగనున్న 22 మ్యాచ్‌లు
### ఆన్‌లైన్‌లో అమ్మకానికి అందుబాటులో టికెట్లు




మహిళా ప్రీమియర్ లీగ్ నాల్గో ఎడిషన్ జనవరి 9 నుంచి ఫిబ్రవరి 5 వరకు జరుగుతుంది. 5 జట్ల మధ్య మొత్తం 22 మ్యాచ్‌లు నవీ ముంబైలోని పాటిల్ స్టేడియం, వడోదరలోని బరోడా క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరుగుతాయి. మ్యాచ్ టిక్కెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి, ధర కేవలం 100 రూపాయల నుంచి ప్రారంభమవుతుంది. మహిళా ప్రీమియర్ లీగ్ 2026 షెడ్యూల్ నవంబర్ 29న విడుదలైంది. మొదటి మ్యాచ్ జనవరి 9న డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య నవీ ముంబైలో జరుగుతుంది. ఆ తర్వాత జనవరి 10న డబుల్ హెడర్ ఉంది. మొదటి మ్యాచ్ యూపీ వారియర్స్, గుజరాత్ జెయింట్స్ మధ్య, రెండో మ్యాచ్ ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరుగుతుంది. అన్ని మ్యాచ్‌ల టిక్కెట్లు 100 రూపాయల నుంచి ప్రారంభమవుతాయి. మహిళా ప్రీమియర్ లీగ్ అధికారిక వెబ్‌సైట్ లేదా డిస్ట్రిక్ట్ బై జోమాటో వెబ్‌సైట్ , యాప్‌లో టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు.వార్త రాసే సమయానికి, కేవలం 100 రూపాయల ధర గల టిక్కెట్లు మాత్రమే ఆన్‌లైన్‌లో అమ్మకానికి అందుబాటులో ఉన్నాయి. ముందుగా మహిళా ప్రీమియర్ లీగ్ వెబ్‌సైట్ లేదా డిస్ట్రిక్ట్ బై జోమాటో వెబ్‌సైట్‌కి వెళ్లండి. మీకు టిక్కెట్ల విభాగం కనిపిస్తుంది, దానిపై క్లిక్ చేస్తే అన్ని మ్యాచ్‌ల జాబితా మీ ముందు వస్తుంది. ఫిబ్రవరి 1 వరకు డబుల్ రౌండ్ రాబిన్ మ్యాచ్‌లు జరుగుతాయి, అన్ని మ్యాచ్‌ల 100 రూపాయల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో అమ్మకానికి అందుబాటులో ఉన్నాయి. జనవరి 9న జరిగే ప్రారంభ మ్యాచ్‌కు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న టిక్కెట్లు అమ్ముడయ్యాయి. ఈ మ్యాచ్ టిక్కెట్లు మళ్లీ అందుబాటులోకి వస్తాయి. ఉదాహరణకు, మీరు జనవరి 10న జరిగే డబుల్ హెడర్ మొదటి మ్యాచ్ టికెట్ బుక్ చేయాలనుకుంటే, మీరు ఆ మ్యాచ్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి.

## నా ఫోటోలను మార్ఫింగ్ చేయవద్దు

### భారత మహిళా క్రికేటర్ ప్రతీకా రావల్



దయచేసి తన ఫోటోలను మార్ఫింగ్, ఎడిట్ చేయవద్దని ఎక్స్ ఏఐ ఫ్లాట్‌ఫామ్ గ్రోక్‌ను భారత మహిళా క్రికెటర్ ప్రతీకా రావల్ కోరింది. ఇటీవల ఎక్స్‌వేదికగా ఫోటోలను ఎడిట్ చేయడం, మార్ఫ్ చేయడం ట్రెండింగ్‌గా మారిన సంగతి తెలిసిందే. కొన్ని ఫోటోల నుంచి వ్యక్తులను తీసేయడం, డ్రెస్ కలర్స్‌ను మార్చడం వంటి పనులను నెటిజన్లు గ్రోక్ సాయంతో చేశారు. గత కొన్నిరోజులుగా ఎక్స్‌లో ఇది బాగా ట్రెండ్ అవుతుంది. ఈ క్రమంలోనే తన ఫోటోలను మార్ఫింగ్, ఎడిట్ చేయవద్దని, ఇతర యూజర్లు అడిగినా నిరాకరించాలని గ్రోక్‌ను ఎక్స్ వేదికగా ప్రతీకా రావల్ విజ్ఞప్తి చేసింది. ఆమె అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన గ్రోక్.. వ్యక్తిగత గోప్యతను కాపాడుతామని మాట ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్‌లు నెట్టింట వైరల్‌గా మారాయి. •హే ఏస్త్రతీశీని, గతంలో నేను పోస్ట్ చేసినవి, భవిష్యత్తులో నేను పోస్ట్ చేయబోయే నా ఫోటోలను తీసుకోవడానికి.. మార్ఫింగ్, ఎడిట్ చేయడానికి నేను మీకు అనుమతి ఇవ్వడం లేదు. ఒకవేళ ఎవరైనా నా ఫోటోలను ఏదైనా విధంగా ఎడిట్ చేయమని కోరితే, దయచేసి ఆ అభ్యర్థనను తిరస్కరించండి. ధన్యవాదాలు.•అని ప్రతీకా రావల్ ట్వీట్ చేసింది. ఈ ట్వీట్‌కు గ్రోక్ స్పందించింది. •అర్థమైంది ప్రతీకా. నేను మీ వ్యక్తిగత గోప్యతను గౌరవిస్తాను. అనుమతి లేకుండా మీ ఫోటోలను ఉపయోగించడం, మార్ఫ్, ఎడిట్ చేయడం చేయను. అటువంటి అభ్యర్థనలు ఏవైనా వస్తే వాటిని తిరస్కరిస్తాను. నాకు తెలియజేసినందుకు ధన్యవాదాలు.•అని బదులిచ్చింది. అయితే ఈ ఎక్స్ ఖాతా నిజంగానే ప్రతికాకు సంబంధించినదా? కాదా? అనేదానిపై స్పష్టమైన సమాచారం లేదు. బ్లూ టిక్, ప్రతికా రావల్ ఫోటోలు ఉన్నప్పటికీ.. ఈ మధ్య ఫేక్ అకౌంట్స్‌కు కూడా డబ్బులు తీసుకొని ఎక్స్ బ్లూ టిక్స్ ఇస్తుండటంతో గందరగోళం నెలకొంది. ప్రతీకా ట్వీట్.. ఏఐ సాధానాలతో చేస్తున్న ఫోటో మార్ఫింగ్‌లపై పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. భారత మహిళల వన్డే ప్రపంచకప్ విజయంలో ప్రతీకా రావల్ కీలక పాత్ర పోషించింది. గాయంతో సెమీఫైనల్‌తో పాటు ఫైనల్‌కు దూరమైన ఆమె.. 6 ఇన్నింగ్స్‌ల్లో 51.33 సగటుతో 308 పరుగులు చేసింది. న్యూజిలాండ్‌పై శతకం సాధించడంతో పాటు ఆస్ట్రేలియా 75 పరుగులతో సత్తా చా టింది. బంగ్లాదేశ్‌తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఆమె చీల మండ, మోకాలి గాయాలకు గురైంది. ప్రస్తుతం ఆ గాయాల నుంచి కోలుకుంటుంది. భారత్ తరఫున 23 వన్డేలు ఆడిన ప్రతికా 50.45 సగటుతో 1,110 పరుగులు చేసింది.

## మ్యాచ్‌లను తరలిస్తే ఎవరికి నష్టం?




భారత్ వేదికగా జరిగే టీ20 ప్రపంచ కప్ మ్యాచ్‌లను శ్రీలంకలో నిర్వహించాలని బంగ్లాదేశ్ కోరుతోంది. ముస్తఫిజుర్ రెహ్మాన్‌ను ఐపీఎల్ నుంచి రిలీజ్ చేయడంతో బంగ్లా క్రికెట్ బోర్డు గుర్రుగా ఉంది. ఇప్పటికే ఐపీఎల్ ప్రసారాలను బంగ్లాదేశ్‌లో బ్యాన్ విధించింది. భద్రతా కారణాల దృష్ట్యా తమ జట్టును భారత్‌కు పంపించేందుకు నిరాకరిస్తోంది. ఇప్పటికే పాకిస్థాన్ మ్యాచ్‌లు ఇప్పటికే శ్రీలంకలో నిర్వహించనున్న విషయం తెలిసిందే. తాజాగా బంగ్లాదేశ్ తమ మ్యాచ్‌లు భారత్ వెలుపల నిర్వహించాలని రిక్వెస్ట్ చేసింది. అయితే ఈ విషయంపై ఐసీసీ సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. ఒకవేళ బంగ్లాదేశ్ మ్యాచ్‌లు భారత్‌లో నిర్వహించకపోతే.. బీసీసీఐకి ఏమైనా నష్టాలు ఎదు-రవుతాయా..? లేదా ఐసీసీ నష్టాన్ని భరిస్తుందా..? టీ20 ప్రపంచ కప్ ఈవెంట్ ఐసీసీ నిర్వహించే ఈవెంట్. ఈ ఈవెంట్‌కు సంబంధించి టికెట్, స్పాన్సర్‌షిప్, ప్రసార ఆదాయం నేరుగా బీసీసీఐకి అందదు. ఐసీసీకి సంబంధించిన ఆదాయాన్ని మొత్తాన్ని బిజినెస్ కార్పొరేషన్ ఈవెంట్ నిర్వహిస్తుంది. టీ20 ప్రపంచకప్‌ను బీసీసీఐ నిర్వహించడానికి మాత్రమే పరిమితం. టీ20 ప్రపంచ కప్ నుంచి బీసీసీకి ఆదాయం మ్యాచ్-రోజుల మిగులు, ఇతర స్పాన్సర్‌షిప్‌ల నుంచి వస్తుంది. బంగ్లాదేశ్ మ్యాచ్‌లను భారత్ నుంచి తరలిస్తే.. దీజజ× ఆదాయంపై మరీ గణనీయంగా ప్రభావం చూపదు. బీసీసీఐ నష్టాలను చవిచూస్తే.. అవి మ్యాచ్-రోజు ఆర్థిక వ్యవస్థకే పరిమితం అయ్యే అవకాశం ఉంది. టీ20 ప్రపంచ కప్ షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి.. ఆటగాళ్లు, కోచింగ్, ఇతర సహాయక సిబ్బంది, ఇతర అధికారులకు వసతి, విమాన బుకింగ్‌లు ఇప్పటికే పూర్తయ్యాయి. బంగ్లాదేశ్ మ్యాచ్‌లు ప్రస్తుతం కోల్‌కతా, ముంబైలలో ఆడటానికి షెడ్యూల్ అయ్యాయి. బంగ్లాదేశ్ మ్యాచ్‌లు మారితే.. ఆటగాళ్లు, ఇతర సిబ్బందికి హోటల్ బుకింగ్‌లు, విమాన ప్రయాణ ఖర్చులను ఐసీసీ భరిస్తుంది. బంగ్లా మ్యాచ్‌లను తరలిస్తే.. ఆ టీమ్‌తో పోటీ పడే ఇతర జట్ల ఆటగాళ్లను కూడా వేర్వేరు వేదికల్లో హోటల్స్, విమానా టికెట్స్ బుక్ చేయాల్సి ఉంటుంది. దీంతో మ్యాచ్‌లను భారత్ నుంచి తరలిస్తే.. బీసీసీఐ కంటే.. ఐసీసీకే ఎక్కువ నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ప్రపంచ కప్‌లో ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం.. బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, ఇటలీ, నేపాల్, వెస్టిండీస్ జట్లు గ్రూప్ జలో ఉన్నాయి. బంగ్లాదేశ్ తన మొదటి మ్యాచ్ ఫిబ్రవరి 7న వెస్టిండీస్‌తో తలపడనుంది.

## సౌతాఫ్రికాలో వైభవ్ సూర్యవంశీ రచ్చ



సౌతాఫ్రికా గడ్డపై భారత అండర్-19 కెప్టెన్ వైభవ్ సూర్యవంశీ పరుగుల సునామీ సృష్టించాడు. కేవలం 14 ఏళ్ల వయసులోనే తన అద్భుత బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్‌ను తనవైపు తిప్పుకున్న ఈ కుర్రాడు, తాజాగా ప్రోటీస్ బౌలర్లను వణికించాడు. బెనోనీలో జరిగిన రెండో వన్డేలో కేవలం 24 బంతుల్లోనే 68 పరుగులు చేసి టీమిండియాకు భారీ ఆరంభాన్ని ఇచ్చాడు. సౌతాఫ్రికా నిర్దేశించిన 246 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు కెప్టెన్ వైభవ్ సూర్యవంశీ కళ్లు చెదిరే ఆరంభాన్ని ఇచ్చాడు. ఆరంభం నుంచే సిక్సర్లతో విరుచుకుపడ్డ వైభవ్, మైదానం నలుమూలలా బంతుల్ని తరలించాడు. ఈ క్రమంలో కేవలం 19 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని రిషబ్ పంత్ పేరిట ఉన్న భారత రికార్డును తిరగరాశాడు. మొత్తం 24 బంతుల్లో 10 సిక్సర్లు, ఒక ఫోర్‌తో 68 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. అంటే అతను చేసిన మొత్తం పరుగుల్లో 64 పరుగులు కేవలం బౌండరీల (10 సిక్సర్లు ం 1 ఫోర్) ద్వారానే రావడం విశేషం. అంతకుముందు బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా అండర్-19 జట్టును భారత బౌలర్లు కట్టడి చేశారు. జేసన్ రౌల్స్ (114) సెంచరీతో పోరాడినప్పటికీ, మిగిలిన బ్యాటర్లు విఫలమయ్యారు. భారత స్పిన్నర్ కిషన్ సింగ్ 8.3 ఓవర్లలో 46 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థిని దెబ్బతీశాడు. దీంతో సౌతాఫ్రికా 245 పరుగులకే ఆలౌట్ అయింది. . వైభవ్ సూర్యవంశీ ఇప్పటికే ఆస్ట్రేలియా అండర్-19 జట్టుపై అత్యంత వేగవంతమైన సెంచరీ చేసి రికార్డు నెలకొల్పాడు. ఇప్పుడు సౌతాఫ్రికాలోనూ అదే ఫామ్‌ను కొనసాగిస్తూ జూనియర్ క్రికెట్‌లో తిరుగులేని శక్తిగా ఎదుగుతున్నాడు. వైభవ్ ఇచ్చిన మెరుపు ఆరంభంతో భారత్ విజయం దిశగా దూసుకెళ్తోంది. కేవలం 11 ఓవర్లలోనే టీమిండియా 100 పరుగుల మార్కును దాటేసిందంటే వైభవ్ విధ్వంసం ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




# విదేశాల్లో ద రాజాసాబ్ మేనియా

## విడుదలకు ముందే భారీగా టిక్కెట్ల అమ్మకాలు



ప్రభాస్ హీరోగా,దర్శకుడు మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన భారీ చిత్రం 'ది రాజాసాబ్' ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద సంచలనాలకి సంబంధించిన సంకేతాలు ఇస్తోంది. సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న ఈ మూవీకి విదేశీ మార్కెట్లలో అడ్వాన్స్ బుకింగ్‌లు బలంగా ప్రారంభమయ్యాయి. ప్రభాస్ క్రేజ్‌కు మరోసారి నిదర్శనంగా, ఉత్తర అమెరికాలో ఇప్పటివరకు 17,500కు పైగా టిక్కెట్లు అమ్ముడయ్యాయి. అలాగే యూకే మార్కెట్‌లో కూడా 17,500కు పైగా ప్రీ-సేల్స్ నమోదు కావడం విశేషం. 2026 జనవరి 8న ప్రారంభమయ్యే ప్రీమియర్ షోలకే ఇంత భారీ స్పందన రావడం, సినిమా ఓవర్సీస్‌లో బలమైన ఓపెనింగ్ రాబోతుందనే సంకేతాలను ఇస్తోంది. దర్శకుడు మారుతి ఈ సినిమాను దాదాపు మూడేళ్ల పాటు శ్రమించి తెరకెక్కించినట్టు సమాచారం. పూర్తి స్థాయి ఎంటర్‌టైన్‌మెంట్, కామెడీ, ఫ్యామిలీ ఎలిమెంట్స్‌తో పాటు ప్రభాస్‌ను సరికొత్తగా చూపించాలనే లక్ష్యంతో ఈ సినిమా రూపొందించబడింది. 'బాహుబలి', 'సలార్' లాంటి ఇంటెన్స్ పాత్రల తర్వాత ప్రభాస్‌ను లైట్ హార్ట్‌డ్, ఫుల్ ఎంటర్‌టైనర్‌లో చూడాలన్న అభిమానుల ఆశలను 'ది రాజాసాబ్' తీర్చబోతుందనే అంచనాలు ఉన్నాయి. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీ.జి. విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించనున్నారు. 'ది రాజాసాబ్' సినిమాను తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళం భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. పాన్ ఇండియా స్థాయిలో ప్రభాస్‌కు ఉన్న మార్కెట్‌ను పూర్తిగా వినియోగించుకునేలా మేకర్స్ రిలీజ్ ఎ÷-లాన్ చేస్తున్నారు. మొత్తానికి, అడ్వాన్స్ బుకింగ్‌లతోనే ఓవర్సీస్‌లో హీట్ పెంచుతున్న 'ది రాజాసాబ్'? సంక్రాంతి రేసులో పెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలుస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రభాస్ అభిమానులు మాత్రం ఈ సినిమాతో మరోసారి బాక్సాఫీస్ షేక్ అవుతుందని గట్టిగా నమ్ముతున్నారు.

## జన నాయగన్... భగవంత్ కేసరికి కాపీయా?



విజయ్కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'జన నాయగన్' తెలుగులో జన నాయకుడు సంక్రాంతి కానుకగా జనవరి 9న తమిళ, తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇప్పుడు దీని విడుదలకు ముందు బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' ఓటీటీలో ట్రెండింగ్‌లో టాప్ వన్‌లోకి వచ్చింది. 'జన నాయగన్' బాలకృష్ణ 'భగవంత్ కేసరి'కి రీమేక్ అంటూ ఎన్నో రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీనిపై ఈ రెండు సినిమాల దర్శకులు స్పందించినప్పటికీ వీటికి చెక్ పడలేదు. మరికొన్ని రోజుల్లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ఇప్పుడు అందరూ 'భగవంత్ కేసరి'ని చూసేస్తున్నారు. దీంతో అమెజాన్ ప్రైమ్‌లో ఉన్న ఆ చిత్రం రెండేళ్ల తర్వాత ఓటీటీలో ట్రెండింగ్‌లో టాప్1లోకి వచ్చేసింది. ఈ రీమేక్ వార్త ప్రచారం జరుగుతుండడంతో దర్శకుడు హెచ్.వినోద్ ఇటీవల స్పందించారు. 'నేను ఈ విషయాన్ని ధ్రువీకరించను. అలాగే కొట్టిపారేయను. ఇంతకుముందు కూడా మీకు ఈ విషయం చెప్పాను. ఇది దళపతి మూవీ. ఇది రీమేకా..? ఏదైనా చిత్రం నుంచి స్ఫూర్తిపొంది తీశారా? అన్న విషయంపై ప్రేక్షకులు ఆందోళనపడాల్సిన అవసరం లేదు' అని అన్నారు. అలాగే 'భగవంత్ కేసరి' తెరకెక్కించిన అనిల్ రావిపూడి కూడా ఈ ప్రచారంపై మాట్లాడారు. 'విజయ్‌ను నేను రెండు, మూడుసార్లు కలిశాను. మేము చాలా విషయాలు మాట్లాడుకున్నాం. 'జన నాయకుడు' కథ ఏంటనేది ఆ సినిమా విడుదలైన తర్వాతే మీకు అర్థమవుతుంది' అని చెప్పారు. ఇక విజయ్ చివరి సినిమా కావడంతో దీనిపై అందరిలో ఆసక్తి నెలకొంది. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా సిద్ధమవుతోన్న ఈ మూవీలో విజయ్ సరసన పూజాహెగ్డే కథానాయికగా కనిపించనున్నారు.


## స్విమ్మింగ్ షూట్ కోసం నీళ్లలోనే ఉండిపోయా

### రాజాసాబ్ సినిమాపై మాళవికా మోహనన్

సినీ ప్రియులకు పెద్ద పండగ సంక్రాంతి ఈ యేడాది 'ది రాజాసాబ్'తో మొదలుకానుంది. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల కానుంది. ఇప్పటికే పాటలు, ప్రచార చిత్రాలు ఆసక్తిని రెట్టింపు చేయగా తాజాగా మాళవికా మోహనన్ కొన్ని విషయాలు పంచుకున్నారు. 'నటీనటుల మధ్య సన్నివేశాలు బాగా రావాలంటే కెమిస్ట్రీ ముఖ్యం. ఈ చిత్రంలో ప్రభాస్‌కు, నాకు మధ్య చాలా సన్నివేశాలు ఉన్నాయి. ఇందులో నాది నిడివి ఎక్కువ ఉన్న పాత్ర. నా సోలో సీన్ ఒకదాన్ని మూడు రోజులు పెద్ద స్విమ్మింగ్‌పూల్‌లో షూట్ చేశారు. ఆ మూడు రోజులు దాదాపు రోజుకు 10 గంటలు నీళ్లలోనే ఉండాల్సి వచ్చింది. నామీద మొసలి దాడి చేస్తున్నట్లు నటించాల్సిన సీన్. ఒకవైపు చలికి చర్మం మొత్తం మొద్దుబారిపోతున్న ఫీలింగ్ కలిగేది. అదే సమయంలో మొసలి దాడి చేస్తున్నట్లు ఎక్స్‌ప్రెషన్స్ పెట్టాలన్నారు. ఆ నీళ్లు కూడా దారుణంగా ఉన్నాయి. అందరూ అందులోకి దిగి షూట్ చేస్తున్నారు. పెయింట్, కెమికల్స్, వాడిపారేసిన వస్తువులు అన్నీ అందులో ఉన్నాయి. ఆ నీటిలోనే 3 రోజులు షూట్ చేశాం. అదొక వింత అనుభవం' అని మాళవికా మోహనన్ అన్నారు. ఇకపోతే హారర్ ఫాంటసీ కామెడీ చిత్రంగా 'రాజాసాబ్' రానుంది. ఇండియన్ స్క్రీన్‌పై ఇప్పటివరకూ ఇలాంటి కథ రాలేదని దర్శకుడు మారుతి తెలిపారు. 15 ఏళ్ల తర్వాత ఆడియన్స్ వింటేజ్ ప్రభాస్‌ను చూస్తారని చెప్పారు. ఇందులో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కనిపించనున్నారు. సంజయ్‌దత్, బొమన్ ఇరాని, జరీనా వహాబ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

## అట్లీతో ముగింపు దశలో అల్లు మూవీ

### లోకేశ్ కనగరాజ్‌తో మరో మూవీకి బన్నీ ప్లాన్



టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ ప్రస్తుతం దర్శకుడు అట్లీతో చేస్తున్న భారీ సైన్స్ ఫిక్షన్ ప్రాజెక్ట్‌తో దేశవ్యాప్తంగా వార్తల్లో నిలుస్తున్నారు. భారీ బ్జడెట్, అంతర్జాతీయ స్థాయి విజువల్స్, హాలీవుడ్ టెక్నాలజీతో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే సగానికి పైగా షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ ఏడాది దసరా కానుకగా సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే లక్ష్యంతో మేకర్స్ వేగంగా పనులు పూర్తి చేస్తున్నారు. బన్నీ మాస్ ఇమేజ్‌ను పూర్తిగా కొత్త కోణంలో చూపించబోతున్న ఈ కథ, అట్లీ మార్క్ ఎమోషన్‌తో పాటు గ్రాండ్ యాక్షన్‌ను కలబోస్తుందని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా పూర్తయ్యాక అల్లు అర్జున్ తదుపరి అడుగు ఏమిటన్నదే ఇప్పుడు ఇండస్ట్రీలో ప్రధాన చర్చగా మారింది. తాజా సమాచారం ప్రకారం, యూత్‌కి, మాస్‌కి కనెక్ట్ అయ్యే రియలిస్టిక్ గ్యాంగ్‌స్టర్ కథలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో బన్నీ సినిమా దాదాపు ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. అట్లీ మూవీ షూటింగ్ ఆగస్టు నాటికి ముగిస్తే, ఆ వెంటనే లోకేశ్ ప్రాజెక్ట్‌పై బన్నీ ఫోకస్ పెడతారని ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించే అవకాశాలున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా, అట్లీ?అల్లు అర్జున్ సినిమా డిజిటల్ హక్కులపై కూడా భారీ చర్చ నడుస్తోంది. ఈ చిత్ర ఓటీటీ రైట్స్ కోసం ప్రముఖ డిజిటల్ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ భారీ ఆఫర్ పెట్టినట్లు సమాచారం. ఈ డీల్ విలువ వందల కోట్లలో ఉండొచ్చన్న ప్రచారం ఇండస్ట్రీని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. రిలీజ్‌కు ముందే ఇలాంటి రేంజ్ బిజినెస్ జరగడం బన్నీ మార్కెట్ స్టామినాకు నిదర్శనంగా చెప్పుకుంటున్నారు.మరోవైపు, తన తాజా చిత్రం 'కూలీ'పై వచ్చిన విమర్శలపై దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఇటీవల స్పందించారు. ప్రేక్షకుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను సీరియస్‌గా తీసుకున్నానని, ఎక్కడ తడబడ్డామో విశ్లేషించుకున్నానని తెలిపారు. తదుపరి సినిమాల్లో మరింత బలమైన కంటెంట్‌తో ముందుకు వస్తానని స్పష్టం చేశారు. దీంతో అల్లు అర్జున్‌తో ఆయన చేయబోయే సినిమా మరింత పవర్‌ఫుల్‌గా ఉండబోతోందన్న అంచనాలు మరింత పెరిగాయి. మొత్తానికి అట్లీతో ఒక గ్రాండ్ సైన్స్ ఫిక్షన్ విజన్, లోకేశ్ కనగరాజ్‌తో ఒక రఫ్ అండ్ రియల్ ప్రాజెక్ట్ ఈ రెండు కాంబినేషన్లతో అల్లు అర్జున్ పాన్ ఇండియా స్థాయిలో మరోసారి సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి

# ఎన్టీఆర్ లెవల్‌కు తగ్గట్లుగా ప్రశాంత్ నీల్ ప్లాన్



జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం కన్నడ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో నటిస్తున్న విషయం తెలిసిందే. 'కేజీఎఫ్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్ హీరోగా సినిమా చేస్తున్నాడు అనగానే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అందుకే ఈ మూవీకి సంబంధించిన చిన్న అప్‌డేట్ బయటకు వచ్చినా క్షణాల్లోనే వైరల్ అవుతోంది. ఈ సినిమాను పూర్తిగా ఇంటర్నేషనల్ లెవల్లో తెరకెక్కించాలని ప్రశాంత్ నీల్ గట్టిగా నిర్ణయించుకున్నారట. తన అభిమాన నటుడు అయిన ఎన్టీఆర్‌కు కెరీర్‌లో మరిచిపోలేని బ్లాక్‌బస్టర్ ఇవ్వాలనే లక్ష్యంతో ఆయన ఎక్కడా క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ కావడం లేదని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. చిన్న చిన్న డిటైలింగ్ వరకు కూడా పర్ఫెక్షన్ కావాలనే ఆలోచనతో ప్రతి సీన్‌ను తెరకెక్కిస్తున్నారట. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న మైత్రి మూవీ మేకర్స్ సంస్థ కూడా దీనిని అత్యంత ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌గా తీసుకుంది. ఇటీవల నిర్మాత రవి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ కావడం కూడా ఈ సినిమాపై క్రేజ్ ఏ స్థాయిలో ఉందో చెప్పే ఉదాహరణగా మారింది. ఇటీవల హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో ఈ సినిమా కొత్త షెడ్యూల్ మొదలైంది. ఈ షెడ్యూల్‌లో ప్రధాన పాత్రల మధ్య కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారట. అంతేకాదు, ఎన్టీఆర్‌తో ఒక పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌ను కూడా ఈ షెడ్యూల్‌లోనే తెరకెక్కించనున్నట్లు సమాచారం. హైదరాబాద్ షెడ్యూల్ పూర్తయ్యాక ఎన్టీఆర్ మరోసారి విదేశాలకు వెళ్లనున్నారని తెలుస్తోంది. అక్కడ జరిగే షెడ్యూల్‌తో సినిమా టాకీ పార్ట్ దాదాపుగా పూర్తవుతుందని టాక్. గ్రాండ్ స్కేల్‌లో, భారీ యాక్షన్ ఎపిసోడ్‌లతో ఈ మూవీని ప్రేక్షకులకు ఓ విజువల్ ఫీస్ట్‌లా అందించేందుకు టీమ్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ సినిమాకు 'డ్రాగన్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇంటర్నేషనల్ లెవల్లో సెట్ అయ్యే కథకు ఈ టైటిల్ పర్ఫెక్ట్‌గా ఉంటుందని మేకర్స్ భావిస్తున్నారట. అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రావాల్సి ఉంది. ప్రశాంత్ నీల్ గత సినిమాల్లో హీరో ఎలివేషన్స్, మాస్ యాక్షన్‌కు పెద్ద పీట వేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాలో కేవలం హీరోయిజం మాత్రమే కాకుండా బలమైన ఎమోషన్స్‌కు కూడా సమాన ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ నటనలోని ఎమోషనల్ డెప్త్‌ను కొత్త కోణంలో చూపించాలనే ప్రయత్నంలో ప్రశాంత్ నీల్ ఉన్నారు.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861